
30-11Pg1exHMNWJQE:Layout 1 11/30/22 12:57 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
30-11-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 300, పేజీలు : 10+6 వెల : 6.50

ఉజ్జయిని బయలు దేరిన రాహుల్ జోడోయాత్ర
కులాల కుమ్ములాటలో ఆప్ సీఎం అభ్యర్థి గాద్వి ఎదురీత 5లో

## కరోనా వాక్సిన్‌తో మరణిస్తే మా బాధ్యత కాదు




### 'సుప్రీం'లో కేంద్రం అఫిడవిట్

**న్యూఢిల్లీ, నవంబరు 29:** కరోనా రక్షణ టీకా తీసుకున్న తర్వాత ఏవైనా తీవ్ర దుష్ప్రభావాలు ఎదురైతే అందుకు తమ బాధ్యత ఉండబోదని సుప్రీం కోర్టుకు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కరోనా టీకా తీసుకున్న వ్యక్తి ≫2

## రేపటి నుంచి రిటైల్ డిజిటల్ రూపాయి

### పైలట్ ప్రాజెక్టుగా 4 బ్యాంకుల్లో షురూ

**ముంబయి:** దేశంలో డిజిటల్ రూపాయిని వాడుకలోకి తెచ్చేందుకు ఆర్‌బిఐ మరో అడుగు ముందుకు వేయనున్నది. డిసెంబర్ 1 నుంచి రిటైల్ డిజిటల్‌రూపాయిని పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించనున్నట్లు ఆర్‌బిఐ ≫2



# 'పోలవరం' నిధులకు కేంద్రం ఓకే

### 15 రోజుల్లో నివేదికను ఇవ్వాలని కేంద్ర జలసంఘం ఆదేశం

### భూసేకరణ, నిర్వాసితుల పునరావాసం, పనులకు రూ.7,300కోట్లు విడుదల చేయాలి: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్ పనులను సత్వరమే పూర్తి చేయడానికి కేంద్రం సానుకూలరీతిలో స్పందించిందని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేయడానికి వీలు అడ్‌హాక్(ముందస్తు) నిధులు ఇవ్వడానికి కేంద్రం చర్యలు చేపట్టిందని తెలిపారు.పోలవరం ప్రాజెక్టు సంబంధించిన పనుల్లో ఎదరవుతున్న అంశాలను ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి సీఎం జగన్ వివిధ సందర్భాల్లో కలుసుకున్నప్పుడు,ఇటీవల విశాఖ పర్యటన సందర్భంలోను నేరుగా వివరించారు. సవరించిన అంచనాలకు అనుగుణంగా ప్రాజెక్టుకు నిధులు కేటాయింపు చేయాలని కోరారు.అడ్‌హాక్ నిధులివ్వాలని కోరుతూ సీఎం జగన్ చేసిన ప్రతిపాదనలకు కేంద్రం నుంచి స్పందన లబించింది. తొలి,మలి దశ పనులను పూర్తి చేయడానికి ఏ మేరకు నిధులు అవసరమో గుర్తించి 15 రోజుల్లోగా నివేదికను ఇవ్వాలని కేంద్ర జలసంఘం(సీడబ్ల్యుసీ),పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ(పీపీఏ)లను ఉన్నత స్థాయి కమిటీ ఆదేశించింది.ఈ నివేదికను అనుసరించి నిధులు విడుదల చేయాలని కేంద్రమంత్రి మండలికి కేంద్ర జలశక్తి, ఆర్థిక శాఖలు ప్రతిపాదనలు పంపనున్నాయి.ఇప్పటి వరకు ప్రభుత్వం ఖర్చు చేసిన నిధులను రీఎంబర్స్‌మెంట్ చేయడం, మార్చి వరకు భూసేకరణ,నిర్వాసితులు,పునరావాసం,పనులు చేయడానికి రూ.7,300కోట్లు విడుదల చేయాలని గతంలో జలవనరుల శాఖ కేంద్రానికి ప్రతిపాదనలు పంపించింది.దీనిపై కేంద్ర జల్‌శక్తి శాఖ కార్యదర్శి పంకజ్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ ఢిల్లీలో సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకుంది.పోలవరాన్ని పూర్తి చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు.తక్షణం ప్రభుత్వానికి నిధులు విడుదల చేయాలనే ఏకాభిప్రాయం వ్యక్తం చేసింది. ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను పరిశీలించి, తొలి,మలి దశ పూర్తికి ఏ మేరకు నిధులు అవసరమో నివేదిక ఇవ్వాలని సీడబ్ల్యుసీ,పీపీఏలను ఆదేశించింది.ఈ అంశాన్ని అధికారులు సీఎం జగన్‌కు వివరించిన సందర్భంలో ఈ విషయంలో అన్ని కోణాల్లో సమగ్ర అధ్యయనం చేయాలని



ముఖ్యమంత్రి ఆదేశించారు.కేంద్రమంత్రి మండలి ఆమోదముద్ర వేస్తే అడ్‌హాక్ పోలవరానికి నిధుల విడుదలకు మార్గం తేలికవుతుంది. రూ.10 వేల కోట్లను అడ్‌హాక్‌గా విడుదల చేసి, నిధుల కొరత లేకుండా చేయాలన్నారు.డిజైన్లను త్వరితగతిన ఆమోదిస్తే పోలవరాన్ని సత్వరమే పూర్తి చేయవచ్చునని ప్రధాని నరేంద్రమోడీకి సీఎం వైఎస్ జగన్ విజ్ఞప్తి చేసారు.అడ్‌హాక్ నిధుల విడుదలతో పాటు సీఎం జగన్ లేవనెత్తిన అంశాలపై చర్చించడానికి ప్రధాని మోడ ఆదేశాల మేరకు కేంద్రం కమిటీని ఏర్పాటు చేసింది.ఈ కమిటీలో రెండు సార్లు రాష్ట్ర కమిటీ సమావేశమైన విషయాన్ని అధికారులు సీఎం జగన్ దృష్టిలో పెట్టారు.,ఈ సమావేశాలలో అడ్‌హాక్‌గా పోలవరానికి నిధులిచ్చేందుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించింది. ఇందుకు సంబంధించిన ప్రతిపాధనలను పంపాలని కేంద్ర జల్‌శక్తి కేంద్ర కమిటీ ఆదేశించింది.ప్రధాని నరేంద్రమోడీకి సీఎం జగన్ పోలవరం గురించి వివరించిన సందర్భంలో 2013 నాటి భూసేకరణ చట్టం వల్ల పోలవరం ప్రాజెక్టు ఖర్చు గణనీయంగా పెరిగింది. ఏప్రిల్ 1, 2014 అంచనాల మేరకే పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇస్తామని కేంద్ర ఆర్థికశాఖ 2016లో తెలియచేసింది. 2014 తర్వాత పెరిగిన ప్రాజెక్టు వ్యయాన్ని ఇక్కడ పరిగణలోకి తీసుకోలేదు. అంతేకాకుండా అప్పటి వరకు ఇరిగేషన్ కాంపోనెంట్ రూపంలో చేసిన ఖర్చులను మినహాయించారు. దీని వల్ల పెరిగిన ప్రాజెక్టు అంచనాల భారం అంతా రాష్ట్ర ప్రభుత్వం మీదే పడుతోంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో సెక్షన్–90లో పేర్కొన్న స్ఫూర్తికి ఇది పూర్తిగా విరుద్ధం. ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమై ఏళ్లు గడుస్తున్న నేపథ్యంలో వ్యయం కూడా పెరుగుతుంది. ప్రాజెక్టు ఖర్చులో అధిక భాగం 2013 నాటి భూసేకరణ చట్టం అమలుకే వ్యయం చేయాల్సి ఉంటుంది. చట్ట ప్రకారం ముంపు ప్రాంతాల నుంచి తరలించాల్సిన కుటుంబాలకు ప్యాకేజీలను కూడా విస్తరించాల్సి ఉంది. ఇవన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి తీవ్ర భారం. భూ సేకరణ, ఆర్ అండ్ ఆర్ రూపేణా సవరించిన అంచనాలకు కేంద్ర ప్రభుత్వ సంస్థలే ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఆ మేరకు నిధులు ఇచ్చేందుకు తిరస్కరించడం ప్రాజెక్టుకు తీవ్ర విఘాతం కలిగిస్తుంది. అంతేకాకుండా పోలవరం ప్రాజెక్టులో కేవలం ఇరిగేషన్ భాగానికి మాత్రమే నిధులు ఇస్తామని కేంద్రం చెబుతోంది. ఏ నీటి ప్రాజెక్టులోనైనా రెండు రకాల భాగాలు ఉంటాయి. ఒకటి ఇరిగేషన్ కాగా, రెండోది విద్యుత్ ఉత్పత్తి. తాగునీరు అనేది ఇరిగేషన్‌లోనే ఒక అంతర్భాగం. దేశంలో ఏ జాతీయ ప్రాజెక్టు నిర్మాణంలోనైనా ఇప్పటి వరకు దీన్నే పాటిస్తున్నారు. ఈ విషయాల్లో మీరు జోక్యం చేసుకుని తగిన ఆదేశాలు ఇవ్వాలి. ప్రాజెక్టు పూర్తి ఆలస్యం అయితే ఖర్చు విపరీతంగా పెరిగిపోయే ప్రమాదం ఉంది. 2017-18 ధరల సూచీ ప్రకారం పోలవరం అంచనా వ్యయాన్ని రూ.55,657 కోట్లుగా నిర్ణయించాలి. అంతేకాకుండా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన దాదాపుగా రూ.3000 కోట్ల పెండింగ్ బిల్లులను మంజూరు చేసేలా ఆర్థిక శాఖకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.ఈ నేపథ్యంలో తొలి,మలి దశ పనులను పూర్తి చేయడానికి ఏ మేరకు నిధులు అవసరమో గుర్తించి 15 రోజుల్లోగా నివేదికను ఇవ్వాలని కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ),పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ(పీపీఏ)లను ఉన్నత స్థాయి కమిటీ ఆదేశించింది.ఈ నివేదికను అనుసరించి నిధులు విడుదల చేయాలని కేంద్రమంత్రి మండలికి కేంద్ర జలశక్తి, ఆర్థిక శాఖలు ప్రతిపాదనలు పంపనున్నాయి. దీంతో ≫2




## ఇవ్వాళ్టికి రాజధాని అమరావతే

### ప్రభుత్వ సలహాదారు సజ్జల

### న్యాయపరమైన అంశాలకు అనుగుణంగా మూడు రాజధానుల బిల్లు తెస్తాం

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వానికి ఇప్పటికి అమరావతే రాజధానిగా కొనసాగుతుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.రాజధానిపై అమరావతిపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని ఆయన వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజధానిపై అసెంబ్లీలో ప్రభుత్వం బిల్లులు ఉపసంహారించుకున్న నేపథ్యంలో ఏపీ హైకోర్టు తీర్పుపై ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు.మూడు రాజధానులపై గతంలో తెస్తామని చెప్పిన బిల్లులను వెనక్కి తీసుకున్నట్లు చెప్పారు.లేని చట్టంపై గతంలో హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. శాసన రాజధాని ≫2



## ఎక్స్ అఫీషియో ప్రధాన కార్యదర్శిగా సమీర్‌శర్మ

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ ఎక్స్ ఆఫీషియో ప్రధాన కార్యదర్శిగా సమీర్ శర్మ నియమితులయ్యారు. ఆయన బుధవారంతో సీఎస్‌గా నిర్వహిస్తున్న అధికార పదవి నుంచి పదవి విరమణ చేస్తున్నారు.ఆయన సేవలను వినియోగించుకునేందుకు ఏపీ ప్రభుత్వం ఆయన కోసం ఏపీ ప్రభుత్వం రాష్ట్ర ఎక్స్ ఆఫీషియో ప్రధాన కార్యదర్శి పదవిని ఏర్పాటుచేసింది.సమీర్‌శర్మ సీఎం కార్యాలయంలో కొత్తపోస్టు బాధ్యతలను నిర్వహిస్తారు. ఇదే సందర్భంలో నేటితో పదవి విరమణ చేయనున్న ప్రణాళికా సంఘం ఎక్ అఫిషియో కార్యదర్శి విజయకుమార్‌కు మరో అవకాశం కల్పించింది.ఆయనను స్టేట్‌డెవలప్ మెంట్ ప్లానింగ్‌సొసైటీ సీఇవోగా నియమించింది.



## దేశ ప్రజలందరూ హిందువులే!

### ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్‌భగవత్

**దర్భంగ(బీహార్), నవంబరు 29:** భారత్‌లో నివసించే ప్రజలందరూ కూడా హిందువులేనని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్‌భగవత్ వెల్లడించారు. దేవభూమిలో నెలకొన్న విభిన్న సంస్కృతులతో దేశంపరిఢ విల్లుతున్నదని అన్నారు. సంస్కృతంలో పాడే ప్రవచనాలన్నీ కూడా భరతమాతనుప్రస్తుతిస్తూనే ఉంటాయని, హిందూ సంస్కృతిని ప్రతిబింబించేవిగా ఉంటుందని అందువల్లనే దేశం మొత్తం హిందూ సంస్కృతితో ఉన్నదేనని సర్‌సంఘ్ చాలక్ మోహన్‌భగవత్ అన్నారు. ≫2

## వివేకా హత్య కేసు తెలంగాణకు బదలీ

### 'సుప్రీం' ఆదేశం



**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణ తెలంగాణకు బదిలీ అయింది.ఈ కేసులో మంగళవారం సుప్రీం కోర్టు తీర్పు వెలువరించింది. కేసును హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టుకు బదిలీ చేస్తున్నట్లు సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. ఈ విచారణపై హతుడైన వివేకానందరెడ్డి కుమార్తె,భార్య అసంతృప్తిగా ఉన్నందున ప్రాథమిక హక్కులను పరిగణనలోకి తీసుకుని కేసును కడప న్యాయస్థానం నుంచి హైదరాబాద్ బదిలీ చేస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంఆర్‌షా వెల్లడించారు.ఈ తీర్పు సందర్భంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మరణించిన వ్యక్తి కుమార్తె.భార్యత సుప్రీం కోర్టు వరకు రావడమంటే ఈ కేసులో ఎన్ని కుట్ర కోణాలు దాగి ఉన్నాయో అర్ధమవుతాయని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. దీనిపై విచారణ జరిపిన సుప్రీం కోర్టు తీర్పులో పేర్కొంది.విచారణపై హతుడి భార్య,కుమార్తెలు అసంతృప్తిగా ఉన్నందున ప్రాథమిక హక్కులను పరిగణనలోకి తీసుకుని కేసును బదిలీ చేస్తున్నామన్నారు.హత్య కేసులో సాక్ష్యాధారాలను ధ్వంసం చేసిన ఆధారాలున్నాయని కోర్టు వ్యాఖ్యానించింది. ఇలాంటి పరిస్థితి రావడం దురదృష్టకరమని వ్యాఖ్యానించింది.ఈ కేసులో దురాలోచనతో కూడిన కీలక కుట్ర ఉందని కోర్టు అభిప్రాయపడింది. అదే సమయంలో కేసును తారుమారు చేయడంతోపాటు అన్ని రకాల సాక్ష్యాలను ధ్వంసం చేసారన్నది.ఈ పరిణాయాలన్నింటిలో ఉన్న కుట్ర కోణం బయటకు రావాలంటే తదుపరి విచారణ కొనసాగాలన్నారు. కడపలో స్థానికంగా ఉన్న పరిస్థితుల్లో విచారణ జరగడం కంటే బయట రాష్ట్రంలో కొనసాగమే సముచితంగా భావిస్తున్నామని కోర్టు వ్యాఖ్యానించింది.అందుకే కేసును హైదరాబాద్‌కు బదిలీ చేస్తున్నాయని తీర్పులో ≫2



మంగళవారం హైదరాబాద్‌లో షర్మిలను అరెస్టు చేస్తున్న పోలీసులు



షర్మిల కారులో ఉండగానే టోయింగ్ వెహికిల్‌తో తరలిస్తున్న దృశ్యం

# షర్మిల అరెస్టు, బెయిల్

### ప్రగతిభవన్ ముట్టడి ఉద్రిక్తం

### మధ్యాహ్నం నుంచి హైదరాబాద్‌లో హైటెన్షన్

### షర్మిల కారులో ఉండగానే టోయింగ్ వెహికిల్‌తో పిఎస్‌కు తరలింపు

### పంజాగుట్ట పిఎస్‌లో షర్మిల సహా ఆరుగురిపై కేసు

### పాదయాత్రకు హైకోర్టు అనుమతి, తెలంగాణ సిఎం కెసిఆర్‌పై వ్యాఖ్యలు చేయొద్దని సూచన

### న్యాయం గెలిచింది: విజయమ్మ, దీక్ష విరమణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్29:** నాంపల్లి కోర్టులో వైయస్సార్ టిపి అధ్యక్షురాలు వైయస్ షర్మిలకు ఊరట దక్కింది. మంగళవారం రాత్రి కోర్టు ఆమెకు బెయిల్ మంజూరు చేసింది. షర్మిలతో పాటు మరో ఐదుగురికి న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. సిఎం క్యాంప్ ఆఫీస్ ముందు న్యూసెన్స్ క్రియేట్ చేయడంతో పాటు డ్యూటీలో ఉన్న పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని ఎస్ఆర్ నగర్ పోలీసులు కేసులు పెట్టారు. షర్మిలతో పాటు వైఎస్ఆర్‌టీపీకి చెందిన మరో ఐదుగురిపై కేసులు నమోదు చేశారు. షర్మిలకు బెయిల్ మంజూరు కావడంతో విజయ మ్మ దీక్షను విరమించారు. న్యాయం గెలిచిందని చెప్పారు. దీంతో లోటస్‌పాండ్‌లో వైఎస్సార్టీపీ కార్యకర్తలు సంతోషంతో కేరింతలు, నినాదాలు చేశారు. షర్మిల అరెస్ట్‌తో ≫2

## 'లడ్డూ' తయారీ కష్టాలు తీరేనా!?





### పోటు కార్మికులు యాదాద్రివైపు చూపు?

### 300మంది తొలగింపుపై సర్వత్రా నిరసన

**తిరుమల,నవంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత భక్తులు అంతే ప్రియంగా, పవిత్రంగా స్వీకరించే లడ్డూతయారీకి కష్టాలు కలగనున్నాయా!?, ఇందుకు యేళ్ళ తరబడి పోటులో పనిచేస్తున్న 300 మంది కాంట్రాక్టు కార్మికులను నిలిపివేయడమే కారణమా!!అనే ప్రశ్నలు తిరమలకొండపై చర్చనీ యాంశంగా మారాయి. ఉన్నఫళంగా టిటిడిలో యేళ్ళ తరబడి అనుభవం ఉన్న పోటు కార్మికుల అవసరాన్ని గుర్తించి, వారిని కొనసాగించాల్సిన విషయాన్ని పక్కనపెట్టేశారనే విమర్శలు లేకపో లేదు. ఈ నేపద్యంలో తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం తరువాత తెలంగాణలో యా దాద్రి ఆలయాన్ని ఆ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకుని అభివృద్ధిచేసి నిర్వహిస్తుండటంతో రానున్న రోజుల్లో పోటు విస్తరణ జరిగి దేవాదాయశాఖ పరిధిలో లడ్డూప్రసాదాలకు డిమాండ్ పెరుగుతుందనేది చర్చ జరుగుతోంది. తొలగించిన పోటు కార్మికుల్లో సుమారు 30మంది వరకు యాదాద్రి ఆలయానికి వెళ్ళే ప్రయత్నాలు మొదలుపెట్టారనే సమాచారం వినిపిస్తోంది. ధార్మికసంస్థ టిటిడిలో ఏ విభాగంలో అయినా ఔట్‌సోర్సింగ్ విధానంలో ఏజెన్సీక్రింద తీసుకున్నా సమర్థవంతంగా సేవలందిస్తారు కానీ లడ్డూ తయారీ పోటులో బయటి వ్యక్తులు, అనుభవం లేనివారిని తీసుకోవడం కుదరదు. ఇప్పుడు పనిచేస్తున్నా పోటు కార్మికులకు అనుభవం, ప్రాధాన్యత ఉంది. లడ్డూ తయారీలో నిపుణులుగా మారారు. ఈ సమ యంలో పోటు కార్మికులను తొలగించడం టిటిడి తప్పిదంగా భావిస్తున్నారు. లడ్డూకౌంటర్లలో లడ్డూల విక్రయాలకు అవాంతరం కలగడంతో తాజాగా సోమవారం సాయంత్రం, రాత్రి భక్తులు గంట సమయం నిరీక్షించడం, ఏకంగా కొందరు భక్తులు సహనం కోల్పోయి డిప్యూటేషన్‌పై వచ్చిన ఉద్యోగులపై మాటల పర్వం మొదలుపెట్టారు. దీంతో లడ్డూకౌంటర్ల వద్ద రగడ మొదలైంది. లడ్డూకౌంటర్లలో ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి చేదోడువాదోడుగా శ్రీవారి సేవకులు సహాయం ఉన్నా అనుభవం ఉండటంతో భక్తుల సంఖ్య పెరిగినానిమిషాల్లోభక్తులకులడ్డూలు అందించేవారు. ఇప్పుడు డిప్యూటేషన్ ఉద్యోగులు సకాలంలో భక్తులకు లడ్డూలు అందించడంలో సమస్యలు ఎదుర్కొంటున్నారు. అయితే ఇదే పరిస్థితి కొనసాగితే లడ్డూల డిమాండ్ కొరత ఏర్పడే అవకాశం లేకపోలేదనేది టిటిడి వర్గాల సమాచారం. ఓ వైపు వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమ ≫2



ఉపాధ్యాయుడు పరంధామయ్య

## గురువే కీచకుడు!

### బాలికలపై వేధింపులు, పైశాచికత్వం

### అడ్డుకున్న గ్రామస్థులు

### ఉపాధ్యాయుడిపై కేసు

**దొరవారిసత్రం, నవంబరు 29 ప్రభాతవార్త:** తల్లితండ్రి గురువు అంటారు పెద్దలు. అయితే గురువే కీచ కుడిగా మారి బాలికలను వేధింపులకు గురిచేస్తున్నాడు. గురువు అంటే పిల్లల ఎదుగుదలకు పునాది. క్రమశిక్షణకు మారుపేరు. విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేయాల్సిన వారు. అలాంటి గురువు మద్యానికి బానిసగా మారి బాలికల భవిష్యత్‌ను నాశనం కావడానికి కారణమవుతున్నాడు. పాఠశాలలో ఉన్న మహిళా ఉపాధ్యాయులు, బాలికలు అతన్ని చూస్తేనే భయభ్రాంతులకు గురవుతున్నారు. వివరాలిలా ఉన్నాయి. తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం ఆనేపూడి ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు పసల పరంధామయ్య చేష్టలతో ఎంతోమంది ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ క్రమంలో పాఠశాలలో చదువుతున్న బాలికల పట్ల కిరాతకంగా వ్యవహరిస్తున్నాడు. దానికితోడు మద్యం మత్తులో ఉంటూ బాలికల బుగ్గలపై కొరకడం, పిల్లలను లాగడంతో పాటు పైశాచికంగా వ్యవహరిస్తున్నాడు. ఒకరిద్దరు కాదు..సుమారు పాఠశాల మొత్తం ఒక్కసారిగా తిరగబడటంతో ఆ కీచక ఉపాధ్యాయుడి నిజస్వరూపం బయటపడింది. పిల్లల తల్లిదండ్రులు, స్థానికులు ఉపాధ్యాయుడిపై తిరగబడ్డారు. అతన్ని బంధించి స్థానిక పోలీసులకు, విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని ఎంఇఒ దారా మస్తానయ్య పరిశీలించి అక్కడ పిల్లల పట్ల ఉపాధ్యాయుడు వ్యవహరిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఎంఇఒను'ప్రభాతవార్త' వివరణకోరగా ఉపాధ్యాయుడు పరంధామయ్య పిల్లల పట్ల వ్యవహరిస్తున్న తీరువాస్తవమని తెలిపారు. ≫2

30-11Pg2exHMNWJQE:Layout 1 11/30/22 12:51 AM Page 1






న్యూఢిల్లీలో జరిగిన 59వ ఆసియా పసిఫిక్ బ్రాడ్‌కాస్టింగ్ యూనియన్ సమావేశంలో కేంద్రమంత్రి అనురాగ్‌సింగ్

# షర్మిల అరెస్టు, బెయిల్

రోజంతా హైదరాబాద్‌లో హై టెన్షన్ క్రియేట్ అయ్యింది. సోమవారం వరంగల్ జిల్లా నర్సంపేటలో టిఆర్‌ఎస్ దాడి ఘటన నేపథ్యంలో ఆమె ప్రగతిభవన్ ముట్టడికి యత్నించగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. నర్సంపేట దాడిలో ధ్వంసమైన కారును సెల్ఫ్‌డ్రైవింగ్ చేస్తూ ప్రగతిభవన్ వెళ్తున్న షర్మిలను సోమాజిగూడ చౌరస్తాలో పోలీసులు అడ్డుకున్నారు. ఈక్రమంలో వాహనం దిగాలని పోలీసుల కోరినా ఆమె వినలేదు. డోర్‌లాక్ చేసుకుని కారులోనే ఉండిపోయారు. అయితే షర్మిలకు పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ఆమె వినిపించుకోలేదు. దీంతో పోలీసులు షర్మిల డ్రైవింగ్ సీట్‌లో కూర్చుని ఉండగానే టోయింగ్ వెహికల్ సాయంతో కారును మధ్యాహ్నం 2 గంటలకు ఎస్‌ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.
షర్మిలను ఎస్‌ఆర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించడంతో అక్కడ కూడా హైటెన్షన్ ఏర్పడింది. స్టేషన్ దగ్గరకు వైఎస్సార్టీపీ కార్యకర్తలు,అభిమానులు తరలివచ్చారు. అక్కడికి చేరుకున్న తర్వాత కూడా కారు డోరు తీయడానికి షర్మిల నిరాకరించడంతో అద్దాలు ధ్వంసంచేసి కారు తలుపులు తీసి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోపలికి తరలించారు. ఇంతలో వైఎస్సాఆర్‌టిపి కార్యకర్తలు, షర్మిల అభిమానులు పోలీసులు తీరుకు నిరసనగా ఆందోళనకు దిగారు. ఆమెను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దీంతో వైఎస్సాఆర్‌టిపి కార్యకర్తలపై లాఠీఛార్జీ చేశారు. దీంతో ఒక్కసారిగా అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. పోలీసులు కార్యకర్తల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. పోలీస్‌స్టేషన్ పక్కనే ఉన్న బిల్డింగ్‌పై ఇద్దరు యువకులు షర్మిలను విడిచిపెట్టాలంటూ, వదలకపోతే బిల్డింగ్‌పై నుండి కిందకు దూకేస్తామంటూ నినాదాలు చేశారు. దీంతో పోలీసులు నానా తంటాలు పడి వారిని కిందకు దించారు. ఇలా మధ్యాహ్నం 12.30 గంటల నుండి సాయంత్రం 7:30 వరకు ఎస్సార్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిసరప్రాంతాల్లో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. మరోవైపు రోడ్డుపై షర్మిల ట్రాఫిక్ అంతరాయం కలిగించారంటూ 3 సెక్షన్ల (ఐపిసి 353,333, 321) కింద ఆమెపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. షర్మిలతో పాటు మరో ఆరుగురిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

**షర్మిలను చూసేందుకు వచ్చిన అనిల్**

షర్మిల అరెస్ట్ విషయం తెలుసుకున్న ఆమె భర్త అనిల్ కుమార్ షర్మిలను చూడటానికి ఎస్‌ఆర్‌నగర్ పిఎస్‌కు వచ్చారు. పోలీస్‌స్టేషన్‌లోకి వెళ్ళి దాదాపుగా రెండు గంటలపైనే ఉండి వచ్చారు. ఆమెకు అమీర్‌పేట గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది మెడికల్ పరీక్షలు నిర్వహించారని ఆయన తెలిపారు. బంగారు తెలంగాణ కాదు అవినీతి తెలంగాణ అయ్యిందని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని మహిళపై ఇలాంటి చర్యలు తీసుకోవడం సరైన పద్ధతి కాదని షర్మిల భర్త అనిల్‌కుమార్ మండిపడ్డారు.

**విజయమ్మ హౌజ్ అరెస్ట్....ఇంటి వద్దే దీక్ష,**

ప్రగతిభవన్ ముట్టడి ఉద్రిక్తంగా మారడటంతో వైఎస్ షర్మిలను పోలీసులు అరెస్ట్ చేయగా..ఎస్సార్‌నగర్ పిఎస్‌లో ఉన్న షర్మిలను చూడటానికి బయలుదేరిన విజయమ్మను లోటస్‌పాండ్ దగ్గర పోలీసులు అడ్డుకుని హౌస్ అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా ఆమె అటు వంరగల్‌లో దాడి, హైదరాబాద్‌లో కారును క్రేన్‌తో ఈడ్చుకెళ్లడాన్ని తీవ్రంగా ఖండించారు. పోలీసులు దురహంకారంతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

# 'పోలవరం' నిధులకు కేంద్రం ఓకే

పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి కేంద్రం స్పందించినట్లయింది.దీని వలన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లోను కదలిక ఏర్పడుతుంది. ఇప్పటి వరకు ప్రాజెక్ట్‌కు సంబంధించి సాంకేతిక కారణాలతో ఆగిన పనులను వేగవంతం చేసేందుకు మార్గం సుగమం అయింది.మరో వైపు పోలవరం కుడి కాల్వ సామర్ధ్యాన్ని 17633 క్యూసెకు ల నుంచి 50వేల క్యూసెక్కులకు పెంచేందుకు వీలుగా చర్యలను చేపట్టాలని, ఆ దిశలో కార్యచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు మరో పర్యాయం జారీ చేసారు. కాలువ సామర్ధ్యాన్ని పెంచడం ద్వారా గోదావరి వరద జలాలు వృధా సముద్రంలో కలువకుండా ఒడిసి పట్టుకోవచ్చునని జగన్ అధికారులకు తెలిపారు.ఈ విధంగా గోదావరి జలాలను దుర్భిక్ష ప్రాంతాలైన రాయలసీమ,పల్నాడుకు తరలించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని అధికారులకు సీఎం జగన్ స్పష్టం చేసారు.పోలవరం కుడి కాల్వను వెడల్పు చేయడం ద్వారా నీటిని 50వేల కూసెక్కుల నీటిని విజయవాడ ప్రకాశం బ్యారేజీకి తరలించి,అక్కడినుంచి రాయలసీమ,పల్నాడుకు నీటిని తరలించాల్సి వుంటుంది.ఇందుకు అనుగుణంగా కుడి కాల్వ 161మీటర్లు వెడల్పు చేయాల్సి వుంటుంది.లోతును ఆరు మీటర్లు పెంచాల్సి వుంటుంది. సాంకేతిక నిపుణలు తెలిపిన ఈ విషయాన్నే అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి వివరించారు.తదనుగుణంగా ఆదేశాలు తీసుకోవాలని జారీ చేసారు.దీనివలన కుడి కాల్వ సామర్ధ్యం 50వేల కూసెక్కులకు పెరుగుతుందని సీఎం అధికారులకు వివరించారు.కాల్వను కుడి వైపున 95.6మీటర్లు విస్తరించడం ద్వారా 181మీటర్లుకు వెడల్పు చేయవచ్చునని అధికారులు అభిప్రాయానికి అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి జగన్ స్పష్టం చేసారు.ఈ పనుల చేపట్టేందుకు కొత్తగా 1767 ఎకరాలను సేకరించాల్సిన అవశ్యకతను అధికారులు సీఎం జగన్‌కు వివరించగా, ఆ దిశలో కార్యచరణ వెంటనే జరగాలని సీఎం జగన్ కీలక ఆదేశాలు జారీ చేసారు.కాలువను వెడల్పు చేయడం,లోతు పెంచడంతో పాటు లైనింగ్ పనులకు సుమారు రూ.12,100కోట్లు అంచనా అవుతుందని ఇప్పటికే సాంకేతిక అధికారుల కార్యచరణను రూపొందించినట్లు సీఎం జగన్ స్పష్టం చేసారు.సీఎం జగన్ మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు కుడి కాల్వకు అనుసంధానం చేసే జంట సోరంగాల సామర్ధ్యాన్ని 50వేల కూసెక్కులకు పెంచే పనులకు ప్రతిపాదనలను చేసినట్లు అధికారులు సీఎం జగన్‌కు సమాచారాన్ని అందజేసారు.
ప్రకాశం బ్యారెజీకీ గ్రావిటీ ద్వారా తరలించే 50వేల క్యూసెక్కులను నీటి యాజమాన్య పద్ధతుల ద్వారా కృష్ణా డెల్టా, నాగార్జున సాగర్ కుడి కాల్వ,పల్నాడు, వెలిగొండ ప్రాజెక్టు ఆయకట్టు, రాయలసీమ,నెల్లూరు జిల్లాల అవసరాలు తీర్చే విధంగా ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు.

# రిటైల్ డిజిటల్ రూపాయి

తెలిపింది. ఎస్‌బిఐ, ఐసిఐసిఐసహా నాలుగు బ్యాంకులు ఇందులో పాల్గొంటాయి. సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ(సిబిడిసి)గా వ్యవహరించే డిజిటల్ రూపాయికి సంబంధించిన పైలట్ ప్రాజెక్టును టోకు విభాగంలో నవంబర్ 1న ప్రారంభించింది. తాజాగా రిటైల్ విభాగంలో దీనిని ప్రారంభించనున్నారు.
రిటైల్ డిజిటల్ రూపాయి ప్రయోగంలో భాగంగా ఎంపిక చేసిన ప్రాంతాల్లోని వినియోగదారులు, వ్యాపారుల సమూహాల మధ్య ఈ లావాదేవీలను నిర్వహించనున్నారు. వీటిని బ్యాంకుల ద్వారా జారీ చేస్తామని, బ్యాంకులు అందించే డిజిటల్ వ్యాలెట్ సాయంతో వ్యక్తులు లావాదేవీలు నిర్వహించాలని ఆర్‌బిఐ తెలిపింది. వ్యక్తులు, వ్యక్తుల మధ్య..వ్యక్తులు, వ్యాపారుల మధ్య ఈ లావాదేవీలు నిర్వహించవచ్చునని ఆర్‌బిఐ పేర్కొంది. నగదు లావాదేవీల పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకం, భద్రతనూ రిటైల్ డిజిటల్ రూపాయి విషయంలోనూ తీసుకురానున్నట్లు ఆర్‌బిఐ తెలిపింది.
తొలుత ముంబయి, ఢిల్లీ, బెంగళూర్, భువనేశ్వర్ నగరాల్లో ఈ ప్రయోగాలు నిర్వహించనున్నారు. భవిష్యత్‌లో మరిన్ని బ్యాంకులు, మరిన్ని ప్రాంతాలకు ఈ ప్రయోగాలను విస్తరించనున్నట్లు ఆర్‌బిఐ తెలిపింది. సిబిడిసి అనేది ప్రస్తుత కరెన్సీ నోట్లకు డిజిటల్ రూపం మాత్రమేనని, వాటికి ప్రత్యామ్నాయం కాదని, ప్రస్తుత నగదు కూడా కొనసాగుతుంవదని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. అదనపు చెల్లింపు సౌకర్యాల కల్పనకే సిబిడిసిని తీసుకువస్తున్నట్లు ఆర్‌బిఐ ఇప్పటికే వెల్లడించింది. ప్రపంచంలోని పలు దేశాల కేంద్ర బ్యాంకులు సిబిడిసిలపై ఆసక్తి చూపుతున్నాయి. కొన్ని దేశాల్లో ఇప్పటికే టోకు, రిటైల్ విభాగాల్లో ప్రయోగాత్మక ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి.



ఆగ్రాలో మంగళవారం మనవతాసాయం ఉపద్రవనివారణ కసరత్తు 'సమన్వయ్ 22' సిబ్బందితో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాటామంతి

# మా బాధ్యత కాదు

మరణించినట్లయితే సివిల్ కోర్టులో పిటిషన్ దాఖలుచేసి పరిహారం కోరడమే మార్గమని పేర్కొంది. ఈ మేరకు అఫిడవిట్ దాఖలు చేసింది. గతేడాది కరోనా టీకా తీసుకున్న అనంతరం ఇద్దరు వేర్వేరు యువతులు మరణించారు. దీంతో వారి తల్లిదండ్రులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనికి స్పందనగా కేంద్ర ప్రభుత్వం అఫిడవిట్ చేసింది. కరోనా టీకాలు తీసుకున్న అనంతరం చోటు చేసుకున్న మరణాలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని పిటిషనర్లు కోరారు. టీకాలు తీసుకున్న తర్వాత తీవ్ర దుష్ప్రభావాలు ఎదురైతే వెంటనే గుర్తించి సత్వర చికిత్స అందించే ప్రోటోకాల్ కోసం డిమాండ్ చేశారు. ఇద్దరు యువతుల మరణాలపై కేంద్రం సంతాపం వ్యక్తం చేసింది. ఈ మరణాలు కరోనా టీకాల వల్లేనని ఈ ఒక్క కేసులోనే నేషనల్ ఎఇఎఫ్‌ఐ కమిటీ గుర్తించినట్లు పేర్కొంది. జరిగిన నష్టంపై సివిల్ కోర్టును ఆశ్రయించి, పరిహారం కోరే హక్కు ఉంటుందని స్పష్టం చేసింది. 2022 నవంబరు 19 నాటికి 219.86 కోట్ల కరోనా టీకా డోసులు ఇవ్వగా, 92,114 కేసుల్లో దుష్ప్రభావాలు కనిపించినట్లు తెలిపింది. ఇందులో 89,332 కేసులు స్వల్ప స్థాయివేనని వివరించింది. 2,782 కేసుల్లో తీవ్ర దుష్ప్రభావాలు తలెత్తాయని తెలిపింది.

## మాదక ద్రవ్యాలతో భారత్‌లోకి పాక్ డ్రోన్

**కూల్చివేసిన భారత మహిళా బలగాలు**

**న్యూఢిల్లీ, నవంబరు 29:** ఇరు దేశాల మధ్య శాంతి స్థాపనకు భారత్ ఎంతగా ప్రయత్నిస్తున్నదో, పాకిస్థాన్ అంతగా ఉగ్రవాద చర్యలకు పాల్పడుతూనే ఉంది. భారత సరిహద్దు ప్రాంతాలకు తన డ్రోనులను పంపుతూ సరి హద్దు బలగాలపై దాడుల చేయడం, లేదా మన దేశంలోని తన అనుచరులకు ఆయుధాలు, మాదకద్రవ్యాల సరఫరాను కొనసాగిస్తూనే ఉంది పాక్. సోమవారం రాత్రి కూడా అదే తరహాలో మాదక ద్రవ్యాలను మన దేశంలోకి తరలించేందుకు ప్రయత్నించింది పాక్. అయితే సరిహద్దు భద్రతా దళానికి చెందిన మహిళా బృందం పాక్‌కు చెందిన డ్రోన్‌ను కూల్చివేశారు. పంజాబ్‌లోని అమృత్‌సర్ జిల్లాలో 3.1కిలోల మాదక ద్రవ్యాలతో భారత్‌లోకి దూసు కెళ్తున్న పాక్ డ్రోన్‌ను కాల్చివేసి డ్రగ్స్ స్మగ్లింగ్ ప్రయత్నాన్ని విఫలం చేసినట్లు బిఎస్‌ఎఫ్ అధికారులు తెలిపారు.

**వారం - వర్జ్యం**

30-11-2022 బుధవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తి అనూరాధ
సప్తమి మ.01-18; ధనిష్ఠ ఉ.11-56
వర్జ్యం సా.06-43 ల 08-13
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

**వార్తాఫలం**

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి అవుతాయి.
**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ప్రయాణం లాభిస్తుంది.
**మిథునం:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.
**కర్కాటకం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. శుభ వార్తలు వింటారు.
**సింహం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. నూతన వ్యక్తులతో పరిచయం.
**కన్య:** విలువైన వస్తువులు కొనుగోలు చిరు వ్యాపారులకు పోటీ ఏర్పడుతుంది.
**తుల:** విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. విందు-వినోదాల్లో పాల్గొంటారు.
**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి. మిత్రులను కలుసుకుంటారు.
**ధనుస్సు:** దుర్వ్యసనాలకు దూరంగా వుండాలని నిశ్చయించుకుంటారు.
**మకరం:** కోర్టు వ్యవహారాలు అనుకూలం. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సామాన్యం.
**కుంభం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. సొంతింటి కల నెరవేరే సూచన.
**మీనం:** ఆలోచనలు ఫలిస్తాయి. అనుకున్న పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# దేశ ప్రజలందరూ హిందువులే!

ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో భగవత్ మాట్లాడుతూ వలంటీర్ల నిస్వార్థ సేవలను దేశ పౌరులు స్ఫూర్తిగా తీసుకోవాలనిసూచించారు. ప్రజలు మనం హిందూస్థాన్‌లో నివసిస్తున్నామని గ్రహించాలని, వారంతా హిందువులేనని, ఇతర అన్ని గుర్తింపు చిహ్నాలు కూడా హిందూత్వంతోనే ముడిపడి ఉన్నాయని అన్నారు. శతాబ్దాల చరిత్ర ఉన్న హిందూసంస్కృతి రానురాను విభిన్న ప్రాంతాలకు వ్యాపించి విభిన్న సంస్కృతులను తీసుకువచ్చిందన్నారు. ప్రజలందరినీ ఏకంచేస్తున్నది హిందూత్వమేనన్నారు. మేఘాలయలోని షిల్లాంగ్‌లోనూ, ఛత్తీస్‌ఘడ్‌లోని సుర్గుజా జిల్లాలోనూ ఆయన ఇవే వ్యాఖ్యలుచేసారు. భారత్‌లో నివసించేవారు ఏమత విశ్వాసాలు అనుసరించినా వారు హిందువేల అవుతారని ఎందుకంటే భారత్‌లోని వారంతా ఒకే డిఎన్‌ఎను పంచుకుంటున్నారని వివరించారు.

# వివేకా హత్య కేసు తెలంగాణకు బదలీ

సుప్రీం కోర్టు తెలిపింది.వివేకా హత్య కేసు విచారణకు స్థానిక యంత్రాంగం సహకరించడం లేదని సీబీఐ సుప్రీం కోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో సీబీఐ పేర్కొంది.దీంతో పాటు సాక్షులు బెదిరింపు సహా ఇతరంశాలను వివేకా కుమార్తె వైఎస్ సునీత,భార్య సౌభాగ్యమ్మ సైతం తన పిటిషన్‌లో ప్రస్తావించారు.ఈ పరిణామాల నేపథ్యంలో కేసు విచారణను హైదారాబాద్ సీబీఐ కోర్టుకు సుప్రీం కోర్టు బదలీ చేసింది.

# గురువే కీచకుడు!

ఈ రిపోర్టును డిఇఒకు పంపుతామని, డిఇఒ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు. క్రమశిక్షణ నేర్పాల్సిన ఉపాధ్యాయుడే మద్యానికి బానిసై క్రమశిక్షణ తప్పి పిల్లల భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టేస్తున్నాడని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఉపాధ్యా యుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదం డ్రులు డిమాండ్ చేశారు. ఇదిలావుంటే ఈ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు రెండురోజుల క్రితం ఉపాధ్యాయుడు పరంధామయ్య తీరుపై ఎంఇఒకు ఫిర్యాదు చేసినట్లు చెప్తున్నారు.



విద్యార్థులను విచారిస్తున్న ఎంఇఓ మస్తానయ్య

# ఇవ్వాల్టికి రాజధాని అమరావతే

అమరావతిలోను ఉంటుందన్నారు.అదే రాజధాని అవుతుందన్నారు.రాజధానిపై ప్రభుత్వ వైఖరికే సుప్రీం నిర్ణయంఉందని భావిస్తున్నట్లు చెప్పారు.సుప్రీం కోర్టు హైకోర్టుపై,పిటిషనుదారులపైన చేసిన కీలక వ్యాఖ్యలును చాలా కీలకంగా తీసుకోవాలన్నారు.ప్రభుత్వం మూడు రాజధానులకు రాష్ట్ర ప్రభుత్వానికి కట్టుబడి ఉందన్నారు.రాజధాని అమరావతి పూర్తి కావాలంటే రూ.లక్షలు కోట్లు అవసరమని పేర్కొన్నారు. అమరావతిలో పెట్టిన పెట్టుబడులు వృథా కాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ఇవ్వాల్టి రాష్ట్ర రాజధాని అమరావతేనన్నారు.త్వరలోనే న్యాయ ప్రక్రియకులోబడి మూడు రాజధానులపై చట్టం తీసుకొస్తామని వెల్లడించారు.ఈ విషయంలో కోర్టులు ఎలా వ్యవహరిస్తాయో చూసి చట్టం విషయమై ముందుకెళ్తామన్నారు. వివేకానంద హత్య కేసులో బాధితులకు న్యాయం జరగాలని సీఎం జగన్ కుటుంబం కోరుకుంటుందన్నారు.రాష్ట్రంలో పారదర్శక విచారణ జరగడం లేదని వారంటున్నారని,విచారణ ఎక్కడ జరిగినా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారు.వివేకా హత్య కేసు నిందితులకు శిక్ష పడాలన్నదే తమ కోరిక అన్నారు. వివేకా హత్య కేసులో జగన్ ఉన్నారని కుట్రదారులు చూపించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.వైఎస్ షర్మిల పట్ల జరిగిన ఘటనను వ్యక్తిగతంగా తనకు బాధ కలిగించిందన్నారు. సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యల తీవ్రతను తగ్గించి చంద్రబాబు అనుకూల మీడియా పడుతున్న తాపత్రాయం చూస్తే వారెంతటి విషంజల్లు తున్నారో అర్థం చేసుకోవాలన్నారు.న్యాయచట్టాల పరిధిలో ఆలోచించి,సాంకేతికంగా పకడ్బందిగా శాసనసభలో మూడు రాజధానుల బిల్లు తెస్తామన్నారు.

# 'లడ్డూ' తయారీ కష్టాలు తీరేనా!?

లకు వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవడం, భక్తుల రద్దీకి తగ్గట్లు లడ్డూప్రసాదాల తయారీలో కీలకమైన బూందీ తయారీకి అధు నాతన యంత్రపరికరాలు వినియోగించాలనే ఆలోచన టిటిడి అధికారుల్లో ఉంది. ప్రస్తుతం 24గంటలూ తిరుమల బూందీపోటులో కార్మికులు పనిచేస్తున్నా రోజుకు సరాసరి 4.50లక్షల వరకు లడ్డూలు మాత్రమే తయారుచేస్తున్నారు. 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు(చిన్నలడ్డూలు)తో బాటు 200 రూపాయలు కల్యాణోత్సవం లడ్డూలు(పెద్దవి) 2వేల వరకు,వడలు 1500వరకు తయారు చేస్తున్నారు. తిరుమల బూందీపోటులో అధునాతన సాంకేతికతను వినియోగించుకునేందుకు ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్‌కు చెందిన పరిజ్ఞానంపై అధ్యయనం చేశారు. సుదీర్ఘకాలంగా తిరుమల పోటు లో 80మంది వరకు టిటిడి శాశ్వత కార్మికులు పనిచేస్తుండగా వీరితోబాటు 616మంది వరకు ఔట్‌సోర్సింగ్ విధానంలో సేవలందిస్తున్నారు. ఇంతమంది కార్మికులు 24గంటలూ పోటులో షిఫ్టులవారీగా విధులు నిర్వహిస్తున్నా రోజుకు సరాసరి 4.50లక్షల వరకు లడ్డూలు మాత్రమే తయారుచేయగలుగుతున్నారు. తిరుమలలో భక్తుల రద్దీ పెరిగితే ఒక్కో భక్తునికి 2నుంచి 4లడ్డూలు మాత్రమే విక్రయిస్తున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. దీనిపై సామాన్యభక్తులు శ్రీవారి లడ్డూప్రసాదం కోసం డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ విషయాలపై ఆలయ వర్గాలుగానీ, పోటు వర్గాలు కానీ మీడియాతో సమాచారం అందించడానికి నోరుమెదపడం లేదు.

**కరోనా సమాచారం**

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 64.67కోట్లు
మరణాలు-66.38 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 215
మరణాలు - 1

**తెలంగాణలో**
తాజా కేసులు- 9
మృతులు -0

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:29/11/22

DAY - SINGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 143638
2nd Prize Rs.7000/- 30107
3rd Prize Rs.3500/-
17071 20191 32253 35433 42939
63457 67131 69853 71763 87716
4th Prize Rs.200/-
0521 1703 3682 4984 6983 7277 8251
8411 9295 9487
5th Prize Rs.100/-
0614 3248 4473 4810 6178 6786 7364
8043 9102 9293
6th Prize Rs.50/-
0050 1459 2689 4152 5906 7600 9059
0093 1558 2882 4394 5945 7693 9082
0355 1649 2893 4410 5965 7754 9152
0510 1739 3009 4514 6032 7798 9158
0560 1821 3034 4518 6529 7987 9341
0650 1912 3159 4777 6557 8030 9360
0727 1935 3404 5011 6607 8054 9389
0838 2123 3699 5083 6767 8176 9427
0920 2208 3731 5090 7134 8183 9602
0926 2259 3790 5152 7209 8370 9901
0963 2265 3826 5261 7213 8531
0989 2545 3843 5358 7438 8555
1051 2596 3892 5464 7545 8707
1096 2661 3908 5616 7560 8825
1125 2677 4131 5800 7597 8911

DAY - KUIL SERIES Dr No:163
1st Prize Rs.100000/- 675124
2nd Prize Rs.7000/- 52538
3rd Prize Rs.3500/-
00579 05870 16404 18379 23772
51650 52073 74026 84428 85919
4th Prize Rs.200/-
0712 1191 1415 3893 5802 6289 7843
8559 9075 9674
5th Prize Rs.100/-
1061 2902 3526 5474 5864 6293 6881
7267 7825 9768
6th Prize Rs.50/-
0055 1487 3169 4419 5992 7120 8518
0074 1651 3226 4472 6008 7140 8672
0245 1775 3334 4552 6127 7146 8722
0377 1800 3363 4556 6211 7151 8792
0391 1806 3548 4626 6248 7251 8916
0563 1951 3554 5053 6260 7401 9132
0604 2072 3649 5101 6280 7430 9378
0807 2106 3874 5408 6334 7477 9408
0828 2466 3894 5490 6424 7486 9618
0914 2576 3998 5592 6645 7531 9914
0962 2609 4147 5715 6752 7789
1128 2807 4171 5737 6776 7901
1157 2811 4310 5793 6833 8169
1188 2819 4340 5810 6888 8293
1353 3072 4418 5820 7060 8435

**ROSA DEER SUPER TUESDAY**
DrawDate on:29/11/22

DAY - ROSA SERIES Dr No:163
1st Prize Rs.100000/- 295685
2nd Prize Rs.7000/- 38846
3rd Prize Rs.3500/-
01318 36654 60487 66092 79256
83860 84179 94230 95738 95837
4th Prize Rs.200/-
2567 2924 4417 5018 5072 5782 6252
7184 8955 9677
5th Prize Rs.100/-
0035 0603 0835 2240 3417 3550 3586
4834 5785 6400
6th Prize Rs.50/-
0065 1126 3067 4615 6295 7499 8803
0073 1257 3327 4639 6385 7505 8860
0116 1265 3419 4729 6526 7767 8964
0124 1428 3636 5114 6539 7881 9073
0148 2206 3837 5191 6544 7917 9136
0216 2301 3904 5269 6570 8091 9283
0304 2357 4106 5654 6723 8220 9351
0315 2496 4111 5667 6725 8337 9394
0385 2498 4192 5709 6740 8382 9484
0643 2649 4305 5899 6744 8538 9505
0755 2745 4341 5965 6781 8578
0800 2873 4355 6011 6837 8579
0820 2892 4489 6197 6897 8611
0895 2918 4512 6225 7357 8615
1001 3023 4553 6255 7393 8658

DAY - DEER SERIES Dr No:163
1st Prize Rs.100000/- 593612
2nd Prize Rs.7000/- 42910
3rd Prize Rs.3500/-
06769 21113 25639 34796 53888
56634 58447 67473 85389 92133
4th Prize Rs.200/-
0199 0743 2476 2719 3334 5730 6401
8114 8706 9743
5th Prize Rs.100/-
0395 1321 1510 2832 3490 3574 3747
6426 7149 9013
6th Prize Rs.50/-
0108 1361 2925 4744 6213 7481 8933
0146 1556 3140 4879 6259 7516 8988
0227 1600 3219 5076 6638 7550 9006
0263 1635 3270 5237 6643 7762 9187
0268 1739 3625 5303 6758 7902 9312
0382 1909 3663 5353 6801 7950 9439
0427 2051 3825 5519 6919 7986 9485
0513 2213 3980 5645 6929 8012 9624
0523 2365 4085 5731 6992 8073 9769
0791 2375 4145 5774 7138 8280 9854
1066 2377 4177 5804 7151 8315
1071 2447 4202 5812 7173 8427
1167 2603 4275 5910 7188 8491
1231 2634 4439 5927 7297 8634
1257 2845 4589 6067 7397 8808

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:29/11/22

DAY - THANGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 787596
2nd Prize Rs.7000/- 01632
3rd Prize Rs.3500/-
06807 11491 23000 27004 27625
27763 29783 73802 94216 97689
4th Prize Rs.200/-
0021 0172 0402 1266 1946 5247 6361
7564 9049 9886
5th Prize Rs.100/-
0673 1207 2882 3253 3746 6520 6668
7355 7873 9648
6th Prize Rs.50/-
0088 1503 3286 4199 6112 7398 9155
0174 1541 3313 4549 6144 7403 9232
0227 1952 3370 4560 6329 7438 9249
0258 2018 3375 4630 6336 7465 9450
0274 2030 3398 4831 6482 7524 9719
0309 2082 3454 5232 6488 7952 9725
0404 2149 3487 5313 6532 7974 9865
0706 2263 3496 5425 6543 7991 9876
0878 2278 3502 5668 6918 8063 9893
0960 2303 3634 5735 6953 8100 9952
1118 2338 3867 5791 7001 8261
1264 2394 3947 5839 7110 8365
1271 2733 3953 5978 7170 8822
1327 2919 3998 5981 7352 9055
1335 3043 4195 6045 7379 9128

DAY - VAIRAM SERIES Dr No:22
1st Prize Rs.50000/- 482759
2nd Prize Rs.7000/- 03039
3rd Prize Rs.3500/-
16203 19518 29132 30265 34351
40672 59468 74654 82222 85676
4th Prize Rs.200/-
2251 4205 5198 5788 6000 8141 8671
8788 9224 9762
5th Prize Rs.100/-
0313 0371 0995 1290 1386 4779 5723
7160 7762 7972
6th Prize Rs.50/-
0028 1565 2704 4115 6049 7940 8924
0080 1627 2858 4260 6155 7971 9010
0175 1697 3014 4425 6197 8008 9014
0310 1717 3115 4521 6500 8011 9165
0333 1741 3116 4634 6615 8207 9373
0354 1820 3164 4758 7067 8217 9442
0422 1886 3176 4803 7084 8218 9593
0546 1892 3223 5011 7161 8282 9751
0975 2160 3298 5039 7221 8293 9765
1076 2237 3335 5080 7602 8442 9821
1111 2291 3468 5214 7647 8502
1250 2334 3494 5388 7724 8784
1281 2389 3499 5556 7804 8818
1428 2601 3940 5569 7814 8820
1489 2649 4066 5657 7910 8874

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:29/11/22

DAY - NALLANERAM SERIES Dr No:163
1st Prize Rs.50000/- 428185
2nd Prize Rs.7000/- 64102
3rd Prize Rs.3500/-
19074 22294 42118 47636 53896
64600 69815 70871 94336 94751
4th Prize Rs.200/-
1158 1557 1714 3582 3619 5068 5098
7700 8832 9596
5th Prize Rs.100/-
0093 0252 0980 4562 5405 5590 8281
8828 8969 9424
6th Prize Rs.50/-
0136 1863 2763 4068 6127 7783 9174
0201 2010 2862 4216 6181 7900 9218
0282 2034 3056 4315 6222 7904 9241
0446 2139 3141 4377 6229 7983 9279
0885 2207 3205 4386 6439 8055 9583
1011 2219 3250 4394 6464 8126 9671
1016 2231 3481 4511 6551 8134 9696
1031 2302 3496 4514 6773 8158 9774
1061 2374 3573 4639 6776 8225 9848
1116 2383 3632 4880 6910 8270 9909
1128 2473 3642 4991 7211 8409
1281 2525 3712 5196 7237 8410
1343 2597 3797 5338 7258 8451
1366 2678 3834 5901 7487 8632
1468 2679 4008 6070 7743 8752

DAY - MANI SERIES Dr No:22
1st Prize Rs.50000/- 533674
2nd Prize Rs.7000/- 26414
3rd Prize Rs.3500/-
00159 00659 14150 51710 61373
63094 64657 64958 66645 76456
4th Prize Rs.200/-
2561 2754 3678 5284 5298 6962 7647
7879 8161 8521
5th Prize Rs.100/-
0885 1053 1056 1211 1642 1723 2412
6011 7381 9362
6th Prize Rs.50/-
0089 1001 2788 4357 5013 6917 8671
0167 1002 3059 4363 5023 6926 8672
0225 1093 3068 4414 5024 7061 8700
0307 1121 3079 4473 5175 7417 8779
0422 1444 3081 4531 5513 7463 9208
0464 1624 3168 4581 5660 7493 9454
0580 1771 3200 4587 5855 7613 9748
0600 1817 3415 4702 5886 7798 9782
0623 1821 3490 4832 6043 7863 9973
0649 1937 3527 4847 6044 8143 9977
0771 2136 3616 4877 6344 8244
0814 2410 3644 4907 6506 8259
0831 2508 3899 4917 6561 8427
0929 2611 4031 4922 6686 8616
0930 2740 4285 4962 6845 8638

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:29/11/22

DAY - KUMARAN SERIES Dr No:163
1st Prize Rs.50000/- 835938
2nd Prize Rs.7000/- 23795
3rd Prize Rs.3500/-
07269 11662 15376 25681 26378
43175 62913 75906 76403 99971
4th Prize Rs.200/-
2209 2742 4436 5258 5514 5783 7946
8715 9034 9740
5th Prize Rs.100/-
0724 0796 1074 2653 3967 4856 8588
8839 9302 9450
6th Prize Rs.50/-
0205 1240 2788 4669 6232 7382 8961
0239 1351 2888 4726 6381 7505 9061
0290 1389 2895 4819 6388 7604 9401
0348 1424 2903 4924 6397 7609 9521
0408 1478 2915 5125 6462 7667 9594
0446 1836 2983 5338 6728 7901 9654
0457 1892 3297 5472 6760 7908 9729
0494 1926 3333 5539 6766 8028 9861
0531 2072 3335 5628 6772 8057 9910
0601 2294 3432 5678 7005 8072 9960
0823 2304 3655 5721 7084 8150
0914 2329 3802 5790 7137 8250
0949 2375 4101 6081 7211 8280
1082 2381 4196 6106 7222 8699
1209 2760 4619 6156 7373 8805

DAY - VISHNU SERIES Dr No:163
1st Prize Rs.50000/- 838162
2nd Prize Rs.7000/- 56747
3rd Prize Rs.3500/-
04734 06399 36013 43363 48248
60589 67595 71025 83689 95979
4th Prize Rs.200/-
0112 1394 1588 2340 3368 5045 6736
6816 7201 8847
5th Prize Rs.100/-
0152 0818 2044 2099 3112 3537 6033
7049 8627 9349
6th Prize Rs.50/-
0123 0922 2640 4319 5732 7163 8548
0191 0923 2696 4335 5739 7183 8629
0275 1017 2763 4507 5754 7391 8862
0288 1126 2937 4793 5881 7448 8882
0364 1225 3332 4853 6140 7482 8916
0523 1702 3433 4854 6171 7574 9141
0549 1721 3555 4903 6203 7714 9170
0663 1750 3609 4918 6221 7770 9423
0695 1839 3920 5073 6234 7777 9441
0699 1941 3999 5265 6374 7822 9450
0777 2125 4181 5292 6476 7871
0823 2140 4186 5487 6874 7884
0834 2171 4193 5575 6927 8438
0843 2522 4254 5692 6948 8443
0882 2588 4315 5703 7005 8466

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:29/11/22

SWARNALAXMI SERIES Dr No:163
1st Prize Rs.50000/- 468808
2nd Prize Rs.7000/- 92528
3rd Prize Rs.3500/-
13439 13812 24115 35247 46116
57681 68321 79413 81217 81535
4th Prize Rs.200/-
0960 1054 2058 6911 7793 8013 8887
9069 9153 9154
5th Prize Rs.100/-
0169 1133 1487 3906 5193 6244 7515
7964 8080 8879
6th Prize Rs.50/-
0033 2113 3530 5291 6486 7624 9077
0124 2274 3563 5518 6575 7647 9139
0144 2343 3582 5587 6807 7732 9214
0264 2463 3629 5600 6862 7823 9274
0301 2473 3651 5643 6901 7897 9381
0331 2494 3711 5771 6910 7905 9416
0504 2696 3953 5885 7120 8056 9471
0513 2819 4095 5914 7138 8176 9509
0684 2939 4237 5968 7185 8278 9725
0724 2975 4287 6016 7256 8351 9950
0757 3005 4366 6142 7327 8434
0928 3096 4704 6146 7333 8477
1471 3309 5074 6237 7350 8521
1776 3420 5154 6271 7451 8688
1946 3499 5202 6295 7564 8807

DAY - LION SERIES Dr No:22
1st Prize Rs.50000/- 745673
2nd Prize Rs.7000/- 91351
3rd Prize Rs.3500/-
12248 12667 23444 34445 34991
45979 56769 67170 78852 89680
4th Prize Rs.200/-
0003 1246 1678 2728 2887 3592 3968
8706 9002 9761
5th Prize Rs.100/-
0226 2061 3585 3707 5772 6150 6885
7050 8090 8739
6th Prize Rs.50/-
0089 1458 3296 4806 5646 7507 9001
0200 1523 3409 4878 5757 7558 9105
0217 1607 3453 4886 5867 7629 9124
0237 1688 3506 4993 5892 7725 9161
0324 1690 3529 4998 5915 7954 9436
0526 1748 3532 5136 5966 7995 9442
0610 1886 3557 5149 6084 8099 9465
0643 2045 3988 5160 6301 8257 9614
0690 2243 4017 5236 6414 8376 9670
0813 2317 4094 5297 6519 8382 9910
1074 2600 4147 5327 6770 8411
1238 2701 4428 5407 7045 8472
1345 2924 4484 5433 7177 8628
1356 2960 4561 5473 7265 8854
1391 3246 4790 5585 7319 8855

30-11Pg3exHMNWJQE:Layout 1 11/30/22 11:58 PM Page 1



# నరసాపురం, భీమవరంలో కేంద్రమంత్రి పర్యటన



రైల్వేస్టేషన్‌లో డబ్లింగ్ పనులు పరిశీలించిన కేంద్రమంత్రి వి.మురళీధరన్

**నరసాపురం - ప్రభాతవార్త :** కేంద్ర విదేశీపార్లమెంటరీ వ్యవహారాలశాఖ సహాయమంత్రి ప్రవాస యోజన ఎ.పి.పరిశీలకులు వి. మురళీధరన్ మంగళవారం నరసాపురం భీమవరం ప్రాంతాల్లో పర్యటించారు. తొలుత ఆయన భీమవరం వచ్చి అక్కడ పాస్‌పోర్టు సేవాకేంద్రాన్ని సందర్శించారు. ఇన్‌చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి దాసిరాజు విశాఖపట్నం అసిస్టెంట్ పాస్‌పోర్టు అధికారి భాస్కరరావు, గ్రాంటింగ్ అధికారి ఫణికుమార్ కేంద్ర మంత్రిని స్వాగతించారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు మంత్రిని కలిసి పాస్‌పోర్టు కార్యాలయంలో మౌలిక వసతుల కల్పనకై విజ్ఞప్తిచేసారు. మంత్రి రైల్వే డబ్లింగ్ అండర్ పాస్ పనులను పరిశీలించి పలు సూచనలు చేసారు. ప్రైవేటు హోటల్స్‌లో మంత్రి బిజెపి ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు వినతిపత్రం ఇచ్చారు. ఉండిరోడ్డు రైల్వేగేట్ వద్ద ఆర్‌వోబి మంజూరయ్యాయని శృంగవృక్షం వద్ద కూడా ఆర్వోబి నిర్మాణాలను పరిశీలించారు. ఆక్వారంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. టిడ్కో ఇళ్ల వద్ద కేంద్రమంత్రి మురళీధరన్‌ను జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి కలిసి మాట్లాడారు. ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతించారు. టిడ్కో గృహాల వివరాలను తెలియజేసారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు. టిడ్కో గృహాల వద్ద గడ్డి పిచ్చిమొక్కలు పెరగడం వల్ల పాముల సమస్యలు ఎక్కువయ్యాయని గృహ సముదాయ మార్గంలో తాగుబోతుల వీరంగం ఎక్కువైందని పలువురు ఆవేదన వ్యక్తం చేసారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ పికెట్ ఏర్పాటు చేస్తామన్నారు. మంచినీటి సదుపాయం మెరుగుపరుస్తామన్నారు. జిల్లా ఎస్పీ యు. రవి ప్రకాష్, టిడ్కో ఇఇ స్వామినాయుడు, కమీషనర్ శివరామకృష్ణ, తహశీల్దారు రవికుమార్, పాగా సత్యనారాయణ, మాలతీరాణి, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఉన్నమట్ల కబర్ది, నారిన తాతాజి, శుభాష్‌రాజ్, కె.వెంకటరెడ్డి, కె.రవికుమార్, ఎస్.ఉమామహేశ్వరి, పి.వి.రాఘవులు, ఐ.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి నరసాపురం వచ్చారు. స్థానిక రైల్వేస్టేషన్‌లో ఆయన డబ్లింగ్ పనులపై రైల్వే అధికారులతో మాట్లాడారు.

నరసాపురం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు మంత్రిని కలిసి నరసాపురం 31వ వార్డు స్టేషన్‌పేట రోడ్డును పునరుద్ధరించాలని రోడ్డు పూర్తిగా మూసివేయడం వల్ల రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని తెలిపారు. జక్కం శ్రీమన్నారాయణ, 31వ వార్డు కౌన్సిలర్ పాలూరి బాబ్జి, శ్రీమతి మోచర్ల సత్యకృష్ణ, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుగంగమ్మల జాతరకు దక్షిణకైలాసం ముస్తాబు

**శ్రీకాళహస్తి, నవంబరు 29 ప్రభాతవార్త:** ఓ వైపు చలి,మంచు దడపుట్టిస్తుంటే మరో వైపు జారత కమిటీలు ఏర్పాట్లులో తలమునకలై ఉన్నారు. డిసెంబర్ నెల 10 రాత్రి చాటింపు కార్యక్రమాలకు సిద్ధం చేస్తున్నారు. డిసెంబర్ 13,14 తేదుల్లో జాతర నిర్వహించుటకు సిద్ధం చేస్తున్నారు.ఇప్పటికే ఏడుగంగమ్మలు నిల్చు స్థలంలో కన్నులు మిరుమిట్లు కొల్పొనట్లు ముస్తాబు చేస్తున్నారు. రంగు రంగుల పూల అలంకారాలతో ముస్తాబు చేస్తున్నారు.రెండేళ్లగా కోవిడ్ నిబంధనలతో ఏకాంతంగా నిర్వహించిన జాతర ఈ సారి భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. ఆధ్యాత్మిక క్షేత్రంగా దక్షిణకైలాసంగా భాసిల్లుతున్న శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతర అత్యంత వైభవంగా నిర్వహించడానికి సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. రాష్ట్రంలోనే శ్రీకాళహస్తి పట్టణంలో నిర్వహించే ఏడుగంగమ్మల జాతర అత్యంత ప్రసిద్ధి చెందింది. ఎక్కడైనా జాతరలు వేసవికాలంలో నిర్వహించడం ఆనవాయితీ. అయితే శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతరను శీతాకాలంలో డిసెంబర్ మొదటి, లేదా రెండోవారంలో నిర్వహించడం ప్రత్యేకత. అంతేకాక జాతర అంటే మూలస్థానంలో అమ్మవారిని కొలువుదీర్చి పూజలు నిర్వహించి సంబరాలు నిర్వహించుకోవడం జరుగుతుంది. అయితే గంగాజటాధరుడు కొలువుదీరిన దక్షిణకైలాసంలో గంగమ్మతల్లి ఏడు రూపాలుగా భక్తులకు దర్శనమిస్తూ ఏడు ప్రాంతాల్లో కొలువుదీరి భక్తజన కొంగుబంగారంగా భాసిల్లుతూ కోరిన కోర్కెలుతీర్చే అమ్మవారిగా విశ్వరూపిణిగా దర్శనమివ్వడం ఈ ఏడుగంగమ్మల జాతర ప్రత్యేకత. ఏడు గంగమ్మల జాతరను ఆయా జాతర కమిటీలు ఏర్పడి పోటాపోటీగా గంగమ్మలను అలంకరించేందుకు చర్యలుతీసుకుంటున్నారు. ఈనేపథ్యంలో ఆయా జాతర కమిటీల ఆధ్వర్యంలో పట్టణంలో వివిధ ప్రాంతాల్లో గంగమ్మ కొలువుదీరే మూలస్థానాలందు ప్రత్యేకంగా చలువపందిళ్ళు వేసి విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబుచేస్తున్నారు. అలాగే అమ్మవారు కొలువుదీరిన ఏడుగంగమ్మల ఆలయాన్ని ఇప్పటికే సర్వాంగ సుందరంగా రంగులతో తీర్చిదిద్ది ఆకర్షణీయంగా విద్యుత్ దీపాలతో వెలుగులు నింపుతున్నారు. చలువపందిళ్ళు వేసి భక్తులకోసం ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తున్నారు. అలాగే ఆయా జాతర కమిటీల ఆధ్వర్యంలో తమ తమ గంగమ్మలను ప్రత్యేకంగా విభిన్నంగా ఉండేలా భక్తులను ఆకట్టుకునేలా చేసేందుకు అమ్మవారి వాహనాలను రూపుదిద్దుతున్నారు. ఈఏర్పాట్లతో శ్రీకాళహస్తి పట్టణంలో జాతర సంబరాలు నెలకొన్నాయి.



ఏడుగంగమ్మల ఆలయంలో అలంకరణ (ఫైల్)

**జాతర చాటింపు:** ఏడుగంగమ్మల జాతర సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత పట్టణంలో చాటింపు వేయనున్నారు. గంగమ్మ ఆలయంలోను మరియు ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం నగరివీధిలో ఉన్న తెట్టురాయి వద్ద పూజలు జరిపి కుంభం వేసే కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. అనంతరం పట్టణ పురవీధుల్లో జాతర చాటింపును సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహిస్తారు. చాటింపు తర్వాత పట్టణం విడిచి బయటి ప్రాంతాల్లో నిద్రచేయరాదన్న సంప్రదాయాన్ని స్థానికులు పాటిస్తున్నారు.

# అట్టహాసంగా ప్రగతి భవన్ ప్రారంభోత్సవం



ప్రగతి భవన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు తదితరులు

**పలాస (శ్రీకాకుళంజిల్లా), నవంబరు 29 ప్రభాతవార్త:** సమర్ధవంతమైన నాయకత్వానికి చిరునామా రాష్ట్ర యువ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అని ఇటువంటి నాయకత్వాన్ని ఏ నాయకుడు వదులుకోరని, జగన్మోహన్‌రెడ్డి క్యాబినేట్‌లో మంత్రి స్థానం ఆయనది పదిలమని జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. పలాస నియోజకవర్గంలో ప్రజల కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులకి విస్తృతమైన సేవలు అందించేందుకు రాష్ట్ర పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నూతనంగా నిర్మించిన ప్రగతి భవన్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ సీదిరి అప్పలరాజు జగన్మోహన్‌రెడ్డి పిలుపుతో రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రజల కోసమే నిరంతరం పరితపించడం నిజమైన నాయకత్వం పరిమకు నిలువటద్దమని కొనియాడారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల మధ్యకు వెళ్తున్న సందర్భంలో ఈ విషయం తేటతెల్లమవుతుందన్నారు. జిల్లాలో వైసిపి నాయకత్వం ఐక్యతగా పని చేయాలని కోరారు. రేపు ఎన్నికల్లో శ్రీకాకుళం జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయనుందని జోష్యం చెప్పారు. రాష్ట్రంలో ఓట్లు కోసం పాలన జరగడం లేదని, భావి తరాల భవిష్యత్తు కోసం విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నారని వివరించారు. రాష్ట్ర ప్రజలు ఇటువంటి నాయకత్వం శాశ్వతంగా కోరుకోవాలని అన్నారు. వైద్యునిగా అడుగుపెట్టిన నాటినుంచి రాజకీయాల్లో రాష్ట్ర మంత్రిగా నిలబెట్టిన వరకు నా కోసం ఆహర్నిశలు శ్రమించే నా కార్యకర్తలు, అభిమానులే నా బలం.. బలహీనత అని రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ప్రగతి భవన్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకి మరింత ఉన్నతమైన సేవలు అందించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులకు అండగా ఉండేందుకు ఈ ప్రగతి భవన్ కార్యాలయం ప్రారంభించామని చెప్పారు. కార్యకర్తల కోసం బలంగా నిలబడతానని, ఎల్లవేళలా నా తలుపులు తెరిచే ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయ సాయిరాజ్, నియోజకవర్గ వైసిపి పరిశీలకులు సూర్యరాజు, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పివిసతీష్, అగ్రికల్చర్ డైరెక్టర్ మల్లా రవికుమార్, మందస, వజ్రపుకొత్తూరు మండలాల ఎంపిపిలు డొక్కరి దానయ్య ఉప్పరపల్లి నీలవేణి ఉదయ్‌కుమార్, సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావు, అందాల శేషగిరి, పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ మధు కేశ్వరరావు, సొర్ర ఢిల్లీరావు, అగ్గున సూర్యారావు, పైల చిట్టిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ బోర బుజ్జి మీసాల సురేష్, యువజన నాయకులు మామిడి నరసింహామూర్తి, మున్సిపల్ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, పలాస నియోజకవర్గ నలుమూలల నుంచి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు, పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నరేగా బిల్లుల చెల్లింపు వ్యవహారంలో ప్రభుత్వ పిటిషన్లు కొట్టివేత

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (నరేగా) బిల్లుల చెల్లింపు వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దాఖలు చేసిన రివ్యూ పిటిషన్లు హైకోర్టు పిటిషన్లు హైకోర్టు కొట్టివేసింది. నరేగా పథకం కింద తమకు చెల్లించాల్సిన బిల్లులు పెండింగ్ ఉన్నాయన్నారు.గతంలో కాంట్రాక్టర్లులో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసారు.పిటిషన్లపూ విచారణ చేపట్టిన హైకోర్టు పెండింగ్ బిల్లుల చెల్లించాలని గతంలో తీర్పునిచ్చింది.ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం 102 రివ్యూ పిటిషన్లు దాఖలు చేసింది.కాంట్రాక్టర్లు పెద్ద మొత్తంలో బిల్లుపెట్టారని దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. పిటిషన్లు రివ్యూ చేయాలని కోరారు.గతంలో పూర్తి స్థాయిలో పరిశీలించిన తరువాతే ఎమ్ బుక్ ఎంట్రీ చేస్తారు కదా అని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం 102 రివ్యూ పిటిషన్లు కొట్టివేస్తూ తీర్పు వెల్లడించింది.

**మాజీ మంత్రి నారాయణ బెయిల్ రద్దు పిటిషన్ తీర్పు రిజర్వు:** ఏపీ హైకోర్టు మాజీ మంత్రి నారాయణ బెయిల్‌రద్దుపై దాఖలైన పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిపింది.ఈ కేసులో తదుపరి విచారణ వచ్చేంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించింది.

# బిసి వసతిగృహాలకు చేరిన దుప్పట్లు, జింఖానాలు

## అల్లూరి జిల్లా ఇన్‌చార్జి డిబిసి అధికారిణి రాజ్యలక్ష్మి



జిల్లా ఇన్‌చార్జి డిబిసి రాజ్యలక్ష్మి

**రాజవొమ్మంగి, నవంబరు 29, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల ఆరు బిసి వసతిగృహాల్లో ఉంటూ చదువుకొంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు దుప్పట్లు, జింఖానాలు వచ్చాయని అనకాపల్లి డిడి, అల్లూరి జిల్లా ఇన్‌చార్జి డిబిసి అధికారిణి రాజ్యలక్ష్మి ప్రభాతవార్తకు తెలిపారు. జిల్లాల విభజనతో బిసి వసతిగృహాల విద్యార్థులు అవస్థలు అంటూ వార్తలో ప్రత్యేక కథనం వెలువడింది. జిల్లాల విభజన జరిగిన తరువాత అల్లూరి జిల్లాలో అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారిని ఇప్పటివరకూ నియామకం జరుగలేదు. దీనివల్ల వసతిగృహాల డైట్ బిల్లులు, వెల్ఫేర్ ఆఫీసర్లు, వర్కర్లు జీతాలను అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసరు చేయాలని డిబిసి రాజ్యలక్ష్మి అన్నారు. ఎబిసి పేరు ట్యాగ్ కావాల్సి ఉంది. అల్లూరిజిల్లాలో చింతూరు, రంపచోడవరం, రాజవొమ్మంగి, కొయ్యూరు, చింతపల్లిల్లో బాలికల వసతిగృహాలు, రాజవొమ్మంగిలో అదనంగా బాలురు వసతిగృహంతో బాటు కళాశాల విద్యార్థులకు వసతిగృహం కొనసాగుతుంది. చలికాలంలో విద్యార్థినీ, విద్యారున్థలు దుప్పట్లు, జింఖానాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, జీతాలు, డైట్ బిల్లులు ఇబ్బందులు, కొరవడిన తనిఖీలు అంటూ పేర్కొనడం జరిగింది. 6 వసతి గృహాల్లో ఉంటూ చదువుకొంటున్న 262 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికీ దుప్పటి, జింఖానా వంతున సంబంధిత వసతిగృహాలకు చేరాయని ఇన్‌చార్జి డిబిసి రాజ్యలక్ష్మి తెలిపారు. విద్యార్థులు సమస్యలపై కనీసం తనిఖీలు చేసే నాధుడే లేరు.

# పలువురు ఐఎఎస్ అధికారుల బదిలీ

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలువురు ఐఎఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య నియమితులయ్యారు.ఇప్పటి వరకు ఈ స్థానంలో ఉన్న జవహర్‌రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులయిన సంగతి తెలిసిందే! వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా మధుసూధన్‌రెడ్డి, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా ప్రవీణ్ ప్రకాష్, ఆర్‌అండ్‌బి కార్య దర్శిగా ప్రద్యుమ్న,వ్యవసాయశాఖ కమిష నర్‌గా రాహుల్ పాండే, హౌసింగ్ స్పెష ల్ కార్యదర్శి మహ్మద్ దివాన్‌ను నియమించారు. బుడితి రాజశేఖర్ సెలవు నుంచి తిరి గొచ్చాక జీఏడీ రిపోర్టుచేయాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.

# 1,060 దేవాలయాల నిర్మాణానికి ఏర్పాట్లు: మంత్రి కొట్టు




**సచివాలయం, నవంబరు29, ప్రభాతవార్త:** దేవాదాయ శాఖ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది మొత్తం 1400 దేవాలయాలు నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. మంగళవారం సచివాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లో భక్తుల సౌకర్యార్థం రూ.10 లక్షలతో నిర్మించుకోడానికి నిధులు కేటాయిస్తున్నామన్నారు. ఆయా గ్రామాల ప్రజల సహకారంతో దేవాలయాన్ని విస్తరించుకునే అవకాశాన్ని కూడా కల్పిస్తామని రూ.8 లక్షలతో గుడిని రూ.2 లక్షలతో విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. 340 దేవాలయాలకు సంబంధించి స్వచ్ఛంద సంస్థ సహకారంతో నిర్మించేందుకు ప్రతిపాదనలు ఉన్నాయని అన్నారు. విగ్రహాలకు సంబంధించి తితిదే ద్వారా 25 శాతం రాయితీ ఉందని తెలిపారు. దేవాలయాల నిర్మాణానికి ప్రత్యేక ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ల సహకారంతో త్వరిగతిన పూర్తి చేస్తామన్నారు.

**పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు అర్థరహితం**

జనసేన పార్టీ నేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రభుత్వంపై చేసే విమర్శలు అర్ధరహితమని, యువకులను సినీ అభిమానులకు రెచ్చగొట్టే ధోరణిలో వ్యవహరించడం సరికాదన్నారు. యువకులను ఉగ్రవాదులుగా ప్రేరేపించే మాటలు చెబుతూ వారిని పెడదోవ పట్టే చర్యలు చేపట్టడం ఆయనకు మంచిది కాదని వారి జీవితాలతో ఆడుకోవడం మానుకోవాలని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులపై విమర్శలు చేసే ముందు ఆయన పార్టీలో ఉన్న నేతలు పార్టీని ఎటు తీసుకెళతారో గమనించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజలు వైఎస్సార్ సీపీకి పరిపాలన చేసే అవకాశం కల్పించారని ఆ తరువాత నిర్వహించిన పంచాయతీ మండల పరిషత్ మున్సిపాలిటీ, కార్పోరేషన్‌లతో సైతం బ్రహ్మరథం పట్టారని తెలిపారు. మూడు రాజధానుల విషయంలో సుప్రీం కోర్టు వ్యాఖ్యలు ప్రతిపక్షానికి చెంపపెట్టులాంటిదన్నారు. అధికార వికేంద్రీకరణకు ఈ విషయంలో సీఎం జగన్ ప్రభుత్వం ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రజాస్వామ్యబద్ధంగా కొన్ని నిర్ణయాలు తీసుకుందని వాటిని ప్రతిపక్షాలు కూడా స్వాగతించాల్సిన అవసరం ఉందన్నారు.

# సుప్రీం తీర్పు టిడిపి నేతలకు చెంప పెట్టు

## మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి

**అనంతపురం, నవంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్‌లో మూడు రాజధానుల ఏర్పాటు అంశంపై సుప్రీం కోర్టు తీర్పు తెలుగుదేశంపార్టీకి చెంప పెట్టు అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. బెలుగుప్ప మండల కాలువ పల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రెస్ మీట్‌నిర్వహించారు. వికేంద్రీకరణపై సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వులను స్వాగతిస్తున్నట్లు చెప్పారు. రాజధాని ఎక్కడ ఉండాలో నిర్ణయించే పూర్తి అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే అనే విషయం సుప్రీం తీర్పుతో బలపడిందన్నారు. కోర్టు తీర్పుతోనైనా చంద్రబాబుకు కనువిప్పు కలగాలని మాజీ ఎమ్మెల్యే అన్నారు. అమరావతిలో ఇన్‌సైడ్ ట్రేడింగ్‌కు పాల్పడి చంద్రబాబు తన పార్టీ నేతలతో భూములు కొనిపించి భావితరాలకు అన్యాయం చేసేలా వ్యవహరించారన్నారు. అంతేకాక రియల్టర్లు, పెయిడ్ ఆర్టిస్టులతో చంద్రబాబు అమరావతి యాత్ర చేయించారన్నారు. బాబు ఇకనైనా ప్రజలను రెచ్చగొట్టి మూడు ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. వికేంద్రీకరణే తమ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభిమతమని ప్రాంతీయ అసమానతలు లేకుండా రాష్ట్రంలో మూడు రాజధానులు ఏర్పాటు చేసి మూడు ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. మూడు రాజధానులు ఏర్పాటైతే వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమకు న్యాయం జరుగుతుందన్నారు.

# ఆనందనిలయం బంగారుతాపడంపై నేడు కీలక నిర్ణయం

## ఉద్యోగులకు బ్రహ్మోత్సవ బహుమానంపై ప్రకటన

## పోటు కార్మికుల కొనసాగింపుపై చర్చ జరిగే అవకాశం

## నేడు టిటిడి పాలకమండలి సమావేశం

**తిరుమల,నవంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు, అత్యంత సంపన్నవంతమైన దేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఆనందనిలయం బంగారు తాపడం చేసే అంశంపై కీలకంగా చర్చ జరగనుంది. ఇప్పటికే ఈ విషయంపై అధికారులు సూచనప్రాయంగా నిర్ణయించినా ఇందుకు వైఖానస ఆగమోక్తంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆనందనిలయం స్వర్ణమయం విషయంలో అనుసరించాల్సిన ఆగమ నిబంధనలు అనుగుణంగా ఈ బంగారుతాపడం పనులు చేపట్టాల్సి ఉంది. కొన్ని దశాబ్దాల తరువాత ఇప్పుడు ఆనందనిలయం పేలవంగా కనిపిస్తుండటంతో బంగారుతాపడం చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇందుకు దాదాపు వందకిలోల బంగారు అవసరమవు తుందని, అయితే భక్తుల సంఖ్య ప్రస్తుతం లక్షమంది వరకు వస్తుండటంతో దర్శనాలు నిలుపుదల చేయలేని పరిస్థితి ఉంది. బంగారుతాపడం పనులకు ఖచ్చితంగా బాలాలయం చేపట్టి ఆ తరువాత స్వామి వారు కొలువైన ఆనందనిలయం తాపడం పనులు మొదలుపెట్టాల్సి ఉంది. ఈ విషయంపై బుధవారం తిరుమలలో జరగనున్న పాలకమండలి సమావేశంలో కీలకంగా చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. 2023 నూతన సంవత్సరంలో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆనందనిలయం, మహాద్వారం,గోపురం బంగారుతాపడం మయం చేయాల్సిన పనులు మొదలు పెట్టేందుకు సన్నాహాలు చేయనున్నారు. అలాగే టిటిడి ఉద్యోగులు, సిబ్బందికి 2022 బ్రహ్మోత్సవ బహుమానం విడుదల చేయడంపై చర్చించి ప్రకటన చేసే అవకాశం ఉంది. శాశ్వత ఉద్యోగులకు 16వేలు రూపాయలు ,ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులుక 8వేల రూపాయలు బహుమానంగా అందించనున్నారు. ఈ ప్రతిపాదనలు బోర్డు తీర్మానం చేసి ఆ పై ప్రభుత్వ ఆమోదానికి పంపనున్నారు. కోట్లాదిమంది భక్తుల ఆరాధ్యదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటిపవిత్రమైన, ప్రాధాన్యత ఉన్న లడ్డూప్రసాదం తయారీలో అవసరమైన సుమారు 300మందిపైగా కాంట్రాక్టు కార్మికులను తొలగించడంతో లడ్డూతయారీకి ఇబ్బంది కలుగుతోంది. ఈ కార్మికులను టిటిడి ఔట్‌సోర్సింగ్ సొసైటీ క్రింద తీసుకునే విషయంగా చర్చించినా అందుకు కాంట్రాక్టు విధానంలో కార్మికులు ఎవరూ కూడా సుముఖంగా లేరనేది తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే లడ్డూప్రసాదాల విషయంపై భక్తులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత ఈ ఏడాది ఆఖరు పాలకమండలి సమావేశం కావడంతో తీసుకోనున్న నిర్ణయాలు, ఆమోదం ఇంకా మరికొన్ని ప్రాధాన్యత అంశాలు ఉన్నాయి. ఇప్పటికే స్వామివారి లడ్డూప్ర సాదాల తయారీలో కీలకమైన బూందీతయారీకి అధునాతన యంత్రపరికరాలు వినియోగించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయం తీసుకుని అడుగులేస్తోంది. వీటన్నిటిపై టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి, పాలకమండలి సభ్యులు ఎలా ముందుకు వెళతారనేది చర్చ మొదలైంది.



# దక్షిణ కైలాసానికి పెరుగుతున్న కన్నడ భక్తులు



శివయ్యను దర్శించుకుని వస్తున్న కన్నడ ప్రముఖులతో ఎంఎల్‌ఏ మధుసూధన్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,నవంబరు 29 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి కన్నడ భక్తుల ఆగమనం పెరుగుతుంది. ఓ వైపు రాజకీయ నాయకులు, మరో వైపు సినీ ప్రముఖులు, ఇంకొక వైపు పారిశ్రామికవేత్తలు,శాస్త్రవేత్తలు విచ్చేసి స్వామి అమ్మవార్ల సేవలో పాల్గొంటున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం కర్నాటకకు చెందిన ప్రముఖ సినీనటుడు, రాజకీయ నాయకుడు స్వామి అమ్మవార్ల సేవకు వచ్చారు. వారికి స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి స్వతహాగా దర్శన ఏర్పాట్లు చేసారు. ఇటీవల కాలంలో కర్నాటక నుంచి వచ్చే అతిధులకు శాసనసభ్యులే ఆతిధ్యమిస్తున్నారు.ఆలయ ప్రాధాన్యతను వివరిస్తూ ఆలయాభివృద్ధికి సంబంధించిన పనులకు విరాళాలను సేకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కర్నాటకకు చెందిన ప్రముఖుల రాక పెరుగుతుంది. గతంలో ప్రధాన మంత్రి హోదాలో దేవేగౌడ్ ఆలయానికి వచ్చి పూజలు జరిపించుకున్నారు. మరో ఏడాది ఆయన జన్మదిన వేడుకలను ఇక్కడే జరిపించుకున్నారు.ఓ సామాన్య భక్తునిలా ఇక్కడి నిత్యాన్నదపథకంలో భోజనం చేసారు. భక్తుల మధ్య తన జన్మదిన వేడుకలను జరిపించుకున్నారు. కాగా కర్నాటకు చెందిన గాలి జనార్ధన్‌రెడ్డి కుటుంబం ఆల యానికి ఎన్నో పథకాల ద్వారా విరాళాలు అందించారు.నేడు అమ్మవారికి అలంకరిస్తున్న బంగారు చీర ఆభరణాలు వారి కుటుంబం అందించినవే.

**శివయ్యసేవలో కన్నడ సూపర్‌స్టార్ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం కర్ణాటకలో సూపర్‌స్టార్‌గా వెలుగొందుతున్న హీరో దర్శన్, బొమ్మనహళ్ళి శాసనసభ్యుడు సతీష్‌రెడ్డిలు వారి సహచరులతో విచ్చేసారు.వారికి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆలయ పరిపాలనా భవనాల వద్ద స్వాగతం చెప్పారు. ఆలయంలో నిర్వహించే కాలసర్పదోష నివారణ పూజలను జరిపించుకున్న వారికి స్వామి అమ్మవార్ల ఆలయంలో అంతరాలయ దర్శనాలు ఏర్పాటు చేసారు.ఆలయ ప్రాధాన్యత గురించి వివరించారు. అంతేకాక ఒక్కొక్క విగ్రహానికి సంబందించిన చరిత్రను వారికి వివరించారు. ఆలయంలో తాను చేపట్టిన అబివృద్ధి గురించి వివరించారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వారికి వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.అలాగే అతిధులకు శ్రీకాళహస్తి కలంకారి కళాఖండాన్ని అందించి కలంకారి కళ ప్రాధాన్యతను వారికి వివరించారు.ఏర్పాట్లను ఎసి మల్లికార్జున్ ప్రసాద్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, శ్రీనివాసరాజులు, సూపరిటెంటెండెంట్ విజయసారధిలు పర్యవేక్షించారు.

# రూ.కోటి విరాళాల దాతలకు ఒకరోజు ఉదయాస్తమానసేవ దర్శనం!

## ప్రయోజనాలు హర్షణీయమంటున్న దాతలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అల వైకుంఠంలోని శ్రీమహావిష్ణువే ఇల కలియుగవైకుంఠంలో శ్రీవేంకటేశ్వరునిగా అవతరించి, భక్తుల కోర్కెలను నెరవేర్చుతున్నాడు. రోజురోజుకూ ఏడకొండలస్వామి దర్శనానికి భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగిపోతుంటంతో క్షణకాలం దివ్యమంగళరూపాన్ని దర్శనం చేసుకుంటేనే భక్తులు తన్మయత్వంతో పులకించిపోతారు. అలాంటిది ఏకంగా తెల్లవారు జాము నుంచి రాత్రి వరకు జరిగే ఆర్జితసేవలన్నిటిలో పాల్గొనే భాగ్యం కలిగితే ఆ భక్తుల ఆనందానికి అవధుల్లేవు. ఇప్పుడు అలాంటి సేవ దాతలైన భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం కల్పిస్తోంది. ఇందుకు దాతలు కోటి రూపాయలు విరాళాలిస్తే శనివారం నుంచి గురువారం వరకు రోజంతా ఆలయంలోపల మూల విరాట్టు వద్ద జరిగే సుప్రభాతసేవ, తోమాల ,అర్చన, ప్రోటోకాల్ విఐపి బ్రేక్, సంపంగి ప్రాకారంలో కల్యాణోత్సవం, ఆలయం వెలుపల నిర్వహించే ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, డోలోత్సవం, సహస్రదీపాలంకార"ఈ సేవల్లో పాల్గొనే భాగ్యం అవకాశం కల్పించింది. 20 ఏళ్ళ పాటు దాతలకుఈ సౌకర్యం లభిస్తుంది. ఏడాదిలో ఒకరోజు దాతతోబాటు ఆరుమంది భక్తులకు ఆలయంలో రోజంతా జరిగే సేవల్లో పాల్గొనే ఈ మహద్భాగ్యం లభిస్తుంది. భక్తులకు పట్టు కండువా, పట్టురవికె, ఒక పెద్ద లడ్డు, 25 చిన్నల డ్డూలు, 5వడలు బహుమానంగా అందిస్తారు. ఇలా వచ్చిన నిధులతో తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతిలోని శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదయాలయం వైద్యశాలను సూపర్‌స్పెషాలిటీగా నిర్మించేందుకు. పేదచిన్నారుల గుండె శస్త్రచికిత్సలు, గుండె మార్పిడి వంటి అత్యాధునికమైన వైద్యం ఉచితంగా అందించేందుకు వినియోగిస్తుంది. టిటిడి వద్ద 300వరకు ఉదయాస్తమాన సేవ టిక్కెట్లు అందుబాటులో వున్నాయి. నిజంగా దాతలు పేద చిన్నారుల ప్రాణదాతలుగా నిలిచిపోతారు.

వార్త

రాజకీయాలలో ఆత్మహత్యలు తప్ప హత్యలు ఉండవు.

–జాన్ లాసెటర్

–జలగం వెంగళరావు

# కాలుష్యమేఘాలు!

కాలుష్యనివారణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యం కాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను జటిలం చేస్తున్నాయి.ఫలితంగా పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది.దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు అనేక వ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధుల బారినపడి మంచానికే పరిమితమై అసువులు బాస్తున్నారు. కాలుష్యమేఘాలు అంతకంతకు కమ్ముకోవడం ఆందోళన కలిగిస్తున్నది. నగరాల పరిస్థితి రోజురోజుకు మరింత దారుణంగా తయారవుతున్నది. వాయు, నీటికాలుష్యం నగర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మరోకపక్క రోజు రోజుకు గ్రామాల నుండి నగరాలకు వలస వచ్చేవారు ఎక్కువ కావడం సమస్యను మరింత జటిలం చేస్తున్నది. ఇక మురికివాడల నిర్మూలనకు పాలకులు ఎంత ప్రయత్నం చేస్తున్నా మరోకపక్క కొత్తకొత్తవి పుట్టుకు వస్తూనే ఉన్నాయి. స్వచ్ఛభారత్ పేరుతో కేంద్రం దేశంలో పరిశుభ్రతను ఒక ఉద్యమంలా చేపడుతున్నాసాక్షాత్తు దేశరాజధాని ఢిల్లీతోపాటు ఇరవై రెండు నగరాలు మురికి వాడల జాబితాలో చేరడం దురదృష్టకరం. ప్రపంచ వ్యాప్తంగా గుర్తించిన ముప్పైకాలుష్య పీడిత నగరాలలో ఇరవైరెండు భారతదేశంలోనే ఉన్నాయి. అత్యంత కాలుష్యపీడిత రాజధాని నగరంగా ఢిల్లీ అగ్రస్థానంలో ఉంది. వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్డు–2020 పేరిట ఒక సంస్థ రూపొందించిన ఆ నివేదిక గతంలో ప్రపంచవ్యాప్తంగా విడుదలై విస్తుపోయే విషయాలు వెల్లడించింది.ఢిల్లీ వాయుకాలుష్యం రానురాను పెరిగిపోతున్నదనే విషయాన్ని స్పష్టం చేసింది. ఢిల్లీ వాయువు నాణ్యత 2019 కంటే ఆ మరుసటి యేడాది 15 శాతం పెరిగింది. దేశంలో ఆరుమెట్రో నగరాలు ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, ముంబయి, హైదరాబాద్‌లలో జరిపిన సర్వేలలో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. నీటి, గాలి నాణ్యత, వాతావరణంలో మార్పులు, అటవీ విస్తీర్ణం, చెత్తనిర్వహణ తదితర అంశాలపై జరిపిన ఆ సర్వేలో వాయు కాలుష్యం నగరజీవి ఊపిరితిత్తులకు పోట్లుపొడుస్తుందనే విషయం వెలుగుచూసింది. కొన్ని నగరాల్లో వాయుకాలుష్యం పరిమితికి మించి తీవ్రస్థాయిలో ఉన్నట్లుగా బయటపడింది. ఇంకొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి, వాయుకాలుష్యంతో పాటు నిర్మాణరంగం వల్ల పీల్చేగాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు బయటపడింది. ఇక వాహనకాలుష్య పరిస్థితి పరిమితులు దాటిపోయింది. హైదరాబాద్ నగర శివారులోని పరిశ్రమలు,గాలిలో వదులుతున్న కాలుష్యాలకు అడ్డూఆపు లేకుండాపోతున్నది. దాదాపు నాలుగైదు దశాబ్దాలుగా కొనసాగుతున్న మూసీ ప్రక్షాళన ఇంకా ఒక కొలిక్కిరాలేదు. ఇప్పటికీ కొన్ని పరిశ్రమలు మూసీలో వదులుతున్న పారిశ్రామిక వ్యర్థాలు పర్యావరణానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి.ఒకనాడు తాగునీరు అందించిన అనేక నీటి వనరులు ఇప్పుడు పూర్తిస్థాయిలో కాలుష్య కాసారంగా మారి వెదజల్లుతున్న దుర్వాసనలు చుట్టు పక్కల ప్రాంతాల వారికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఇక హైదరాబాద్ నగరమే కాదు దేశంలోని అనేక నగరాల్లో వాహన కాలుష్యం అదుపుతప్పుతున్నది. వాహన కాలుష్యాన్ని నివారించేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడంలేదు. ఎప్పటికప్పుడు చట్టాలు మారుస్తున్నా,జరిమానాలు విధిస్తున్నా వాహన కాలుష్యం మాత్రం అడ్డూఅదుపు లేకుండా పెరిగిపోతున్నది. వాస్తవంగా 1993లో మొదటిసారిగా వాహన కాలుష్య నియంత్రణకు కాలుష్య నియంత్రణ మండలి ఎసిబిని ఏర్పాటు చేశారు.అప్పటి నుంచి అధికారుల మీద అధికారులను నియమిస్తున్నా, నిబంధనలను రూపొందిస్తున్నా, మార్పులు చేస్తున్నా ఆశించిన ఫలితాలు రావడం లేదు. చట్టాలన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఫలితంగా వాతావరణంలో కార్బన్ మోనాక్సైడ్, నైట్రిక్ ఆక్సైడ్,దుమ్ముధూళి పెరిగిపోతున్నది. వాహనాల సంఖ్య పెరిగే కొద్దీపర్యావరణం అంతా కలుషితమైపోతున్నది. పెట్రోలు లాంటిఇంధనాలలో జరుగుతున్న కల్తీ ఈ కాలుష్యాన్ని మరింత పెంచిపోషిస్తున్నది. ఈ కల్తీని నిరోధించేందుకు అధికారగణం తీసుకుంటున్న చర్యలు ఫలితాలు ఇవ్వడంలేదు. మొత్తంమీద తీవ్రస్థాయిలో వెలువడుతున్న వాయుకాలుష్యంతో పర్యావరణం విషతుల్యమై ప్రజలు అనేక వ్యాధులబారిన పడుతున్నారు.భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కాలుష్యం తీవ్రసమస్యగా తయారవుతున్నది. వాయుకాలుష్యం వల్ల ప్రపంచవ్యాప్తంగా యేటా దాదాపు తొంభైలక్షల వరకు అర్ధాంతర మరణాలు సంభవిస్తున్నట్లు అధికారరికార్డులే వెల్లడిస్తున్నాయి. అల్పాదాయ, మధ్యాదాయ దేశాలకు ఈ కాలుష్య ప్రభావం తీవ్రంగా ఉంది. అంతకుముందు ఒక విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధన శాస్త్రజ్ఞులు చేసిన అధ్యయనంలో భారత్ 132 దేశాలకంటే అట్టడుగునున్నట్లు బయటపడింది. భారత్‌లో వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సిన స్థాయికంటే ఐదురెట్లు అధికంగా ఉంది. శ్వాసకోశ సమస్యల నుంచి కేన్సర్ దాకా అనేకవ్యాధులకు కారణమవుతున్నది. ప్రత్యేకించి భావితరం బాలబాలికల బతుకుదీపాలను కాలుష్యం చిదిమేస్తున్నట్లు వెల్లడయింది. అయిదేళ్ల లోపు బాలబాలి కల్లో పద్నాలుగుశాతం శ్వాససంబంధిత వ్యాధులకు చికిత్స పొందుతూ ఆస్పత్రుల్లోనే కన్నుమూస్తున్నారు.వాయుకాలుష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూ గుండెజబ్బులకు, పక్షవాతానికి, ఊపిరితిత్తుల కేన్సర్‌కు మూలం అవుతున్నది. ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ కాలుష్యభూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉంది. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి జరగాలి.

వినోదం కోసం కొంత సమయాన్ని కేటాయించలేని వ్యక్తి త్వరలో అనారోగ్యానికి సమయాన్ని కేటాయించవలసి వస్తుంది.



సామ్ లెవన్‌సన్

పాలకులు సాధారణంగా ప్రజల వంటివారు కారు. పాలకులు మంచివారైతే ప్రజలు కూడా మంచివారుగా ఉంటారు.



చాణక్యుడు

# ప్రజావాక్కు



## చైనాని వదలని కరోనా భూతం

కరోనా మహమ్మారి తాను మూడేళ్ల క్రితం తొలుత ఉనికిలోకి వచ్చిన దేశం చైనాని ఇంకా వీడిపోవడం లేదు. ప్రపంచదేశాల్ని రెండేళ్ల పట్టిపీడించిన మహమ్మారి ప్రస్తుతానికి అన్ని చోట్లా అదుపులోనే ఉన్నా చైనాలో మాత్రం వేలకొద్దీ కేసులు ఇప్పటికీ నమోదవుతున్నాయి. మిగతా దేశాలు కరోనాతో సహజీవనం అన్న లైన్‌లో దాన్నిఎదుర్కోగా చైనా మాత్రం దాన్ని ఢీకొట్టడం అన్నలైన్ తీసుకుంది. జీరో కొవిడ్ విధానం అమలు చేస్తూ అందులో భాగంగా పెద్దఎత్తున టెస్టింగ్ చేయడం, లాక్‌డౌన్‌లు అమలు చేయడంలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తోంది. బహుశా ఆ విధానం సరైనది కాదు. తాత్కాలికంగా బాగా పనిచేసిన విధానాన్ని దీర్ఘకాలికంగా అమలు చేయడంవల్ల నష్టమే ఎక్కువ. నెలల తరబడి లక్షలాది మంది ఇళ్ల దాటలేని స్థితిలోనే ఉండడం,ఆర్థికంగానే కాకుండా ఆరోగ్యపరంగా కూడా చిక్కుల్ని తెస్తుంది.మిగతా దేశాలు భిన్నమైన విధానం పాటించడం వల్ల ప్రజల్లో వైరస్‌చెలామణి అయి తన ప్రభావాన్ని కోల్పోయింది.

–డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## ఉద్యోగులంటే చులకన భావం తగదు!

అవసరమైతే కాళ్లు పట్టుకునే నైపుణ్యం ఉండాలని సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ ఉద్యోగులకు సూచించడం వారి అధికార దురహంకారానికి అద్దంపడుతున్నది. ఉద్యోగుల్లో మంత్రిగారికంటే ఉన్నత విద్యావంతులుంటారు.వారి మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేయడం మంత్రులకు తగదు. మంత్రులు ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు వారిసొంత డబ్బులు ఇవ్వడంలేదు.ప్రజలు చెల్లించినపన్నుల నుంచి ఇస్తున్నారు. ఆ ఇచ్చే వేతనాలు ఎప్పుడు వస్తాయో తెలి యదు. డి.ఎ బకాయిలు పేరుకుపోతున్నాయి. బాధ్యతారాహి త్యపాలనతో ఉద్యోగులకు నీతులుచెప్పే నైతికహక్కు కోల్పోయారు.

–జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## స్పష్టత లేని జనసేన!

రానున్న ఎన్నికల్లో తన వ్యూహంపై జనసేన పార్టీకి స్పష్టత లేనట్లు అర్థమవుతుంది. ప్రభుత్వవ్యతిరేక ఓటు చీలనీయమన్నారు.నాకే అధికారం ఇవ్వమని తాజాగా కోరుతున్నారు. ఇప్పుడు రాష్ట్రంలో పూర్తికాలం పనిచేస్తున్న ప్రతిపక్షం గత ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకిదిగి నలభైశాతం ఓట్లు సాధించిన విషయం పవన్ కళ్యాణ్‌కు తెలియనిది కాదు.ప్రధాని రోడ్ మ్యాప్ కోసం ఎదురు చూస్తున్నామని చెప్పి, ఇప్పుడు బిజెపి సహకారం అవసరం లేదన్నట్లు మాట్లాడుతున్నారు. నిలకడలేని ఆలోచనలతో ప్రజావిశ్వాసం పొందలేరు.

–కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## వైట్‌పేపర్ రివల్యూషన్

చైనీయులు దేశంలో తమకు ఏమాత్రం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లేవనిచెప్పేందుకు అనుసరిస్తున్నవైట్‌పేపర్ రివల్యూషన్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుంది. చైనాలో కొవిడ్‌ను కట్టడి చేసేందుకు జిన్‌పింగ్ ప్రభుత్వంతీసుకువచ్చిన జీరోకొవిడ్ పాలసీని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు.అక్కడివిద్యార్థులు, యువత ప్రభుత్వ తీరుకు నిరసనగా తెల్ల కాగితాలను ప్రదర్శిస్తూ నిరసనకు దిగుతున్నారు. కొవిడ్‌ను కట్టడి చేసేందుకు ఇళ్లకు తాళాలు వేసి నిర్బంధం చేసిన కారణంగా అక్కడి ఒక బహుళ అంతస్తుల భవనంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 10మంది ప్రాణాలు కోల్పోవడం విచారకరం. అక్కడి వాస్తవ పరిస్థితులను ప్రపంచానికి తెలియ చేయడానికి ప్రయత్నిస్తున్న విదేశీ మీడియా ప్రతినిధులను తిట్టికొట్టి వేధించడం, తిప్పి పంపడం వంటి చర్యలు దారుణం. నిరసనకారుల హక్కులను కాలరాస్తూ వారిపై ఉక్కుపాదం మోపడాన్ని ఐక్యరాజ్యసమితి అడ్డుకోవాలి.

– చల్లాచంద్రశేఖర్ రెడ్డి కలువాయి, నెల్లూరుజిల్లా

## వెయ్యినోటు ముద్రించాలి

2016లో నోట్లరద్దులో భాగంగా రద్దుఅయిన వెయ్యి రూపాయల నోటుని ఇప్పటివరకు ప్రభుత్వం తిరిగి ముద్రించకపోవడం ప్రజలకి అసౌకర్యం కలిగిస్తోంది. రద్దు చేసిన ఐదు వందల నోటుతోపాటు కొత్తగా రెండు వేల నోటుని వెంటనే ముద్రించిన ప్పటికీ వెయ్యినోటుని మాత్రంప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు విడుదల చేయలేకపోయిందో అర్థం కావడం లేదు. గత రెండేళ్ల క్రితమే రెండువేల నోటుని ముద్రించడం ఆపేశామని రిజర్వు బ్యాంక్ ప్రకటించింది. వెయ్యి నోటు చెలామణిలో లేక అనేక వ్యాపారలావాదేవీల్లో ప్రజలు చాలారకాల ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజల కనీస అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని కేంద్రప్రభుత్వం వెంటనే కొత్త వెయ్యి రూపాయల నోటుని తయారు చేసి విడుదల చేయాలి.

–పసునూరి శ్రీనివాస్,మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

## భర్తీ చేయకుండా బదలీలా?

రాష్ట్ర హైకోర్టులోఇప్పటికే ఆరుగురు న్యాయమూర్తుల పోస్టులు భర్తీ చేయవలసి ఉండగా ఇద్దరు న్యాయమూర్తులను ఆకస్మాత్తుగా బదలీ చేయడం ఆశ్చర్యంగా ఉంది. నిజానికి రాష్ట్ర హైకోర్టులో వ్యాజ్యాలు అనూహ్యంగా పెరిగిపోతున్నాయి. ఆపైన కోర్టుతీర్పుల ఉల్లంఘన కేసులు నాలుగువేల పైమాటే! వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ఈ విధంగా ఆకస్మిక బదలీలు చేయడం సరైన నిర్ణయంకాదు. పారదర్శకత లేని నిర్ణయాలతో వ్యవస్థలపై ప్రజల విశ్వాసం సన్నగిల్లుతుంది.

–గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పటిష్టమైన ఎన్నికల సంస్కరణలే శరణ్యం

**భారతదేశంలో అత్యంతకీలకమైన బాధ్యతలు కల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌లు స్వతంత్రంగా వ్యవహరించడానికి పని చేయడానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకానికి కొలీజి యం వ్యవస్థ ఉన్నట్లుగానే ఎన్నికల కమిషనర్లను నియమించడా నికి ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా ఎన్నికల కమిషన్‌పై వస్తున్న ఆరోపణలకి స్వస్తి పలకడంతోపాటు ఆ వ్యవస్థ మరింత పారదర్శకంగా పనిచేసే అవకాశం కల్పించినట్లు అవుతుంది. మహాకవి ఆరుద్ర చెప్పినట్లు భారతదేశ రాజకీయాలు మేడిపండు లాంటివి కాబట్టి మేడిపండు లాంటి రాజకీయాల నుండి మేలిమి ఆశించడం దురాశ అవుతుందేమో.**



డాక్టర్ తిరునవారి శేషు

భారతదేశం లాంటి ఒక అతిపెద్ద ప్రజాస్వామిక దేశానికి ఎన్నికలను నిర్వహించడానికి ఎన్నికలను నియంత్రించడానికి రాజ్యాంగబద్ధమైన ఒక స్వతంత్ర ప్రతిపత్తి గల ఎన్నికల కమిషన్‌ని ఏర్పాటు చేసినవారు 324 ఆర్టికల్ ద్వారా 1950లో ఏర్పాటైన భారత ఎన్నికల కమిషన్ ఇప్పటివరకు 17 పర్యాయాలు లోక్‌సభ ఎన్నికలను రాష్ట్రాల శాసనసభ ఎన్నికలతో పాటు అనేక ఇతర ఎన్నికలను నిర్వహించింది. 1952 నుండి ఇప్పటివరకు భారత ఎన్నికల కమిషన్‌కి 25మంది ప్రధాన ఎన్నికల కమిషనర్లుగా వ్యవహరించారు.1989 వరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఎన్నికల కమిషన్ తరువాత ప్రధాన ఎన్నికల కమిషనర్‌తోపాటు మరో ఇద్దరు కమిషనర్లను నియమిస్తున్నారు. 72 సంవత్సరాల భారత ఎన్నికల కమిషన్ చరిత్రలో ఎన్నికల నిర్వహణలో ఎన్నికల కమిషన్‌పైన ఎన్నికల ప్రధాన కమిషనర్లపైన అనేక రకాల ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. ఎన్నికలను పారదర్శకంగా నిబంధనల మేరకు నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ విఫలమవుతుందని అధికారంలో ఉన్న పార్టీకి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుని ఎన్నికల తేదీలను నిర్ణయిస్తుందనే ప్రధానమైన ఆరోపణలను ఎన్నికల కమిషన్ ఎదుర్కొంటుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలు తమకి అనుకూలంగా వ్యవహరించే అధికారులను ఎన్నికల కమిషనర్లుగా నియమిస్తున్నారనే ఆరోపణలు ఉన్న నేపథ్యంలో భారత ఎన్నికల కమిషన్‌కి కమిషనర్లను నియమించడానికి ఒక స్వతంత్ర ప్రతిపత్తి గల వ్యవస్థను ఏర్పాటు చేయాలనే పిటిషన్‌పైన కెఎం జోసెఫ్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులుగల సుప్రీంధర్మాసనంలో వాదనలు జరుగుతున్న సందర్భంలోనే ఎన్నికల కమిషనర్‌గా అరుణ్ గోయల్‌నీ నియమించడం ఆ నియామకంపై సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేయడంతో మరోసారి ఎన్నికల కమిషనర్ల నియామకంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంది. రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన సంస్థలు పారదర్శకంగా ప్రభుత్వాల ఒత్తిడికి లోను కాకుండా నిష్పక్షపాతంగా స్వయం ప్రతిపత్తితో పనిచేసినప్పుడే ఆయా సంస్థల గౌరవం పెరుగుతుంది.రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన ఆర్థికసంఘం ఎన్నికల కమిషన్ కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ అంతరాష్ట్ర మండలి మహిళా కమిషన్‌సుప్రీంకోర్టు లాంటి సంస్థలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీల కనుసన్నలలో వారి ప్రయోజనాలు కాపాడటానికి పనిచేస్తున్నాయనే ఆరోపణలు గతంలో అనేక సందర్భాలలో వస్తూనే ఉన్నాయి. రాజ్యాంగబద్ధమైన ఈ సంస్థలు నిష్పక్షపాతంగా రాజ్యాంగం కల్పించిన అధికారంతో పని చేసినప్పుడు సమాఖ్యస్ఫూర్తికి ప్రమాదం ఏర్పడదు. అలాగే ఆయా సంస్థలు ఔన్నత్యం ఇనుమడిస్తుంది. ప్రజాస్వామిక దేశాలలో ఎన్నికల ద్వారానే ప్రభుత్వాలు ఏర్పడతాయి. కాబట్టి ఎన్నికల కమిషన్ లాంటి రాజ్యాంగబద్ధమైన సంస్థలు ఏవిధమైన ఆరోపణలకి తావు లేకుండా ఎన్నికలు నిర్వహించడమే కాదు నిష్పక్షపాతంగా తన విధులను నిర్వర్తించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. పార్టీల ప్రభావాలకు దూరంగా పనిచేసినప్పుడే బహుళ పార్టీ వ్యవస్థ ఉన్న మనలాంటి దేశంలో ఎన్నికలు సక్రమంగా నిర్వహించబడతాయి. భారత ఎన్నికల కమిషన్‌కి 10వ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా వ్యవహరించిన టిఎన్ శేషన్ ఎన్నికల సంస్కరణలను తీసుకురావడంలోనూ ఎన్నికలకమిషన్‌కి ఒక ప్రత్యేకమైన గుర్తింపు తీసుకురావడంలోనూ తనదైన ముద్రవేశారు అనే చెప్పాలి. మూడు దశాబ్దాలక్రితం ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా తాను తీసుకొచ్చిన



అనేక ఎన్నికల సంస్కరణలు రాజకీయ పార్టీలలో రాజకీయ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాయి అనటంలో అతిశయోక్తి లేదు. ఓటర్ ఐడికార్డు అనుమతి లేకుండా గోడలపై రాయడం, మైకులు వాడటంపై నిషేధం. ఎన్నికలలో ఖర్చుకి పరిమితి విధించడం మతపరమైన ప్రదేశాలలో, విద్యాసంస్థలలో ఎన్నికల ప్రచారంపై నిషేధం సంస్థాగత ఎన్నికలు నిర్వహించని పార్టీల గుర్తింపు రద్దు లాంటి సంస్కరణలు భారతదేశ ఎన్నికల విధానంలో కొంత మేరకు ప్రక్షాళన జరిగిందనే చెప్పాలి. భారత ఎన్నికల కమిషన్ చరిత్రలో టిఎన్ శేషన్ తీసుకువచ్చినా సంస్కరణలు తన తరువాత ప్రధాన ఎన్నికల కమిషనర్లుగా వ్యవహరించిన ఎంఎస్‌గిల్ జేఎం లింగ్డో టిఎస్ కృష్ణమూర్తిలు కూడా అమలు చేశారు. ప్రస్తుతం ఎన్నికల ప్రధాన కమిషనర్, కమిషనర్ల నియామక ప్రక్రియపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా ఎన్నికల కమిషన్‌కి శేషన్ లాంటి ఒక ప్రధాన ఎన్నికల కమిషనర్ కావాలని వ్యాఖ్యానించిందంటే ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా టిఎన్ శేషన్ ఎంత సమర్థవంతంగా నిజాయితీగా పనిచేశారో అర్థంచేసుకోవచ్చు. దరిదాపు80 కోట్లకుపైగా ఓటర్లు ఉన్న భారతదేశం లాంటిఅతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల నిర్వహణ అంత తేలికైనవిషయం కాదు. ఎన్నికలను పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించడానికి ఎన్నికల కమిషన్ మరిన్ని కఠినమైన సంస్కరణలు తీసుకు రావలసిన అవసరం ఉందనే భావనవ్యక్తం అవుతుంది. ముఖ్యంగా ఓటర్ల నమోదులో జరుగుతున్న అవకతవకలు ఎన్నికల సమయంలో పార్టీలు అభ్యర్థులు నిబంధనలను అతిక్రమించి పెడుతున్న ఖర్చుని ఓటర్లకి పంచుతున్న మద్యం, డబ్బులను నియంత్రించడంలో ఓటర్లను ఆకర్షించడానికి వివిధ రూపాలలో పెడుతున్న ప్రలోభాలను అసాధ్యమైన హామీలను ఇవ్వడం లాంటి విషయాలలో కేంద్ర ఎన్నికల సంఘం మరిన్ని సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రంలోఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రలోభ పెట్టడానికి ఒక పార్టీ ఐదువేల రూపాయలు, మరొకపార్టీ నాలుగువేల రూపాయలు ఓటర్లకు పంచిందని పార్టీలు ఇచ్చిన డబ్బులు తీసుకున్నామని ప్రచార మాధ్యమాల సాక్షిగా ప్రజలు చెపుతున్నా ఆ పార్టీలపై చర్యలు చేపట్టలేని అచేతన స్థితిలో ఎన్నికల కమిషన్ ఉండిపోయిందనే భావన సామాన్య ప్రజలలో కలుగుతుంది. కాబట్టి ప్రస్తుతం ఉన్న నిబంధనలను పూర్తిస్థాయిలో అమలు చేయడానికి పౌర సమాజం ఆశిస్తున్న విధంగా ఎన్నికల సమయంలో పార్టీలు, అభ్యర్థులు ఇస్తున్న హామీలను ప్రలోభాలను నియంత్రించడానికి కొత్త సంస్కరణలు తీసుకురావడానికి ఎన్నికల కమిషన్ కమిషనర్లు స్వతంత్రంగా రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి. దేశంలో తరచూ ఎన్నికలు జరగడం వలన ఎన్నికల నిర్వహణప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుంది.కాబట్టి కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికల విధానాన్ని ప్రతిపాదిస్తుంది. అయితే ఈ జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఎన్నికల నిర్వహణ సంస్కరణలను తీసుకొచ్చే బాధ్యత ఎన్నికల కమిషన్‌దే. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా పారదర్శకంగా పనిచేయాలన్నా, నిబంధనలను కఠినంగా అమలు చేయాలన్నా సుప్రీంకోర్టు భావిస్తున్నట్లుగా కమిషనర్ల ఎంపిక విధానంలో మార్పులు చేయాల్సిన అవసరంఉంది. రాయ్ బరేలి లోక్‌సభ స్థానంలో ఇందిరాగాంధీపై పోటీ చేసి ఓడిపోయిన రాజ్ నారాయణ ఇందిరాగాంధీ ఓటర్లను ప్రలోభపెట్టి గెలిచింది కాబట్టి తన ఎన్నికను రద్దు చేయాలని అలహాబాద్ హైకోర్టుకి వెళ్లిన సందర్భంలో అలహాబాద్ హైకోర్టు అప్పటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ ఎన్నికను రద్దుచేస్తూ రాజ్ నారాయణ గెలిచినట్టుగా తీర్పునివ్వడంతోపాటు ఇందిరాగాంధీ ఆరు సంవత్సరాల పాటు ఏ ఎన్నికలలో పోటీ చేయరాదని తీర్పుని ఇవ్వడం జరిగింది.ఇప్పుడు సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా అదే ప్రశ్నను లేవనెత్తుతుంది. ప్రధానమంత్రితో ఎన్నికల కమిషన్ తలపడే సందర్భం వస్తే ప్రధానిపై ఆరోపణలు వస్తే ప్రధాన ఎన్నికల కమిషనర్ చర్యలు తీసుకోగలరా?భారతదేశంలో అత్యంతకీలకమైన బాధ్యతలు కల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌లు స్వతంత్రంగా వ్యవహరించడానికి పని చేయడానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకానికి కొలీజియం వ్యవస్థ ఉన్నట్లుగానే ఎన్నికల కమిషనర్లను నియమించడానికి ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా ఎన్నికల కమిషన్‌పై వస్తున్న ఆరోపణలకి స్వస్తి పలకడంతోపాటు ఆ వ్యవస్థ మరింత పారదర్శకంగా పనిచేసే అవకాశం కల్పించినట్లు అవుతుంది. మహాకవి ఆరుద్ర చెప్పినట్లు భారతదేశ రాజకీయాలు మేడిపండు లాంటివి కాబట్టి మేడిపండు లాంటి రాజకీయాల నుండి మేలిమి ఆశించడం దురాశ అవుతుందేమో. ●

# అమెరికాతో పోటీపడుతున్న ఉత్తర కొరియా

కనుమ ఎల్లారెడ్డి

ఉత్తర కొరియా ఇది గతంలో రష్యా ఆధీనంలో ఉండేది. 1948 సెప్టెంబర్ 9న కమ్యూనిస్ట్ రాజ్యాంగా గుర్తింపు పొందింది. విశ్వంలోనే అన్నీ రాజ్యాల కన్నా ఇటీవల ఉత్తరకొరియా అణుపరీక్షలు అన్ని దేశాలను కలవరపెడుతున్నాయి. అయితే అమెరికా ఎటువంటి కలవరపాటుకు గురికాలేదు. కాదు కూడా. ఎన్నో మార్లు ఉత్తర కొరియాను అణువిషయంలో ప్రశ్నించిన సరైన సమాధానం ఇవ్వని పరిస్థితి. అంటే ఒక దేశం అదుపు ఆజ్ఞలలో ఉండడం అనే ధోరణి కానవస్తోంది. ఇక్కడ అమెరికా తలచుకుంటే ఉత్తర కొరియాను ఉఫ్ మని ఊదిపారేస్తుంది. కానీ యుద్ధం, బెదిరింపులు మా లక్ష్యం కాదు అనే మిషతో అమెరికా ఉంది. ఉత్తర కొరియా కంటే భయంకరమైన సామర్థ్యం ఉన్న క్షిపణులు, అణుబాంబులు అగ్రరాజ్యం సొంతం. ఉట్టి బాహాట ప్రకటనలు ఆదేశం చేయదు. ఉత్తరకొరియా శక్తివంతమైన హ్వాసాంగ్–17 పరీక్ష విజయవంతం అయిందని చంకలు గుద్దుకుంటోంది. దానిని మించిన క్షిపణులు అమెరికా వద్ద ఉన్నాయి. అందుకే అమెరికా వేచి చూస్తోంది. ఇలాగే రెచ్చిపోతే మాత్రం ఉత్తరకొరియా తీవ్రంగా దెబ్బతినవలసి వస్తుంది. అటువంటి పరిస్థితి రాకూడదని అమెరికా నిర్ణయం ఉత్తర కొరియాను ఒక చూపు చూడాలంటే అమెరికాకు ఎంతో సమయం, కాలం పట్టదు. ఇప్పటికే రష్యా, ఉక్రెయిన్ యుద్ధంవల్ల పరిస్థితులు దారుణంగా తయారైనాయి. రేపు ఉత్తరకొరియా దండెత్తితే ప్రపంచమే అతలాకుతలం అవుతుంది. అందుకే అమెరికా, ఉత్తరకొరియా పట్ల సంయమనంతో వ్యవహరిస్తోంది. అది తెలియక ఉత్తరకొరియా అనేక బాలిస్టిక్ క్షిపణులు పరీక్షలు జరిపి అవి విజయవంతం అయితే మాకు ఎదురులేదు అని పరోక్షంగా అమెరికాను ఉద్దేశించి ఈ ప్రకటనలు చేశారు. ఉత్తర కొరియా వెనుక చైనా హస్తం కూడా ఉన్నట్లు దౌత్యకమవుతోంది. ఇది కాదనలేని సత్యం.



చైనా, ఉత్తరకొరియాను బాగా ప్రోత్సహించడం చేస్తోంది. అందుకు ఉత్తరకొరియా పేట్రేగిపోతోంది. ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా ఉండాలంటే 'యావ' ఉత్తరకొరియాకు ఎక్కువగా ఉన్నట్లు ఉంది. ఉత్తరకొరియా ఏ దేశానికి భయపడని రీతిలో ఆ దేశ శాస్త్రవేత్తలు ఐ.సి.బి.యం క్షిపణి ప్రయోగం అనగా ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి. భూమి ఆధారిత అణు సాయుధ క్షిపణి దాదాపు 5,600కి.మీ పరిధికలిగి ఉంది. ఇది చూసుకునే ఉత్తరకొరియా పేట్రేగిపోతోంది.ప్రస్తుతం విశ్వంలో ఈ క్షిపణులు ఉండేది రష్యా,చైనాలకు మాత్రమేఉన్నాయి. కాకపోతే ఈ క్షిపణి అమెరికాపై ప్రయోగించే సాహసం ఉత్తరకొరియా చేయకపోవచ్చు. ఒకవేళ చేసినా తదనంతర పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి.ఇది చరిత్ర చెప్పేసత్యం. రెండవ ప్రపంచ యుద్ధంలో అమెరికాలోని పెరల్ హార్బర్‌ను నాశనం చేసిన జపాన్ తదుపరి ఏమైందో అందరికి తెలిసిందే. హిరోషిమా, నాగసాకి భస్మీపటలం అయిపోయాయి.అందుకు ఉత్తరకొరియా జంకవచ్చు. మంచి సామర్థ్యం ఉన్న బాలిస్టిక్ క్షిపణిని తయారు చేసిన తమ దేశ శాస్త్రవేత్తలకు పదోన్నతులు ఇవ్వడం, వారి వేతనాలు పెంచడం అనేది ఆ దేశ స్థాయిని బట్టి ఉంటుంది. మంచిదే దేశ రక్షణకు, దేశ సార్వభౌమత్వం, దేశ గౌరవం కాపాడుకోవాలనే ఉత్తర కొరియా ఉండవచ్చు. ఈ దిశలో ఒక బలమైన దృఢమైన సైన్యం తయారు చేస్తున్నాం అని కిమ్ చెప్పడం గమనార్హం. ఇక అగ్రరాజ్యం మాపై కన్నెత్తి కూడా చూడదు అని ఉత్తర కొరియా తెలిపింది. ఉత్తరకొరియా,చైనా ఏరకమైన, ఎన్ని అణు పరీక్షలు జరిపినా అగ్రదేశం తొణకదు. మీరు చెప్పి చేస్తుంటే అది వేచి చూసి దెబ్బతీస్తుంది. ముందు హెచ్చరిక చేస్తుంది. వినకపోతే ఆదేశాలు కష్టాలలో పడవలసిందే. ఆర్థికంగా కూడా ఆయా దేశాలు నష్టపోవచ్చు. ఆ దేశాలు అస్థిరతకు కూడా గురికావచ్చు. అమెరికా చేసే పని ఇదే. ఇలా అన్ని దేశాలపై దాడి దాని లక్ష్యంకాదు.విధానం కాదు. ప్రతి దేశం సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలి. శాంతికోసం, విశ్వకళ్యాణం కోసం చేసే అణు పరీక్షలు మేము కాదనలేం.అయితే రెచ్చగొట్టే ధోరణి విజృంభిస్తే ఆ దేశం ప్రపంచ పటంలో నుంచి అదృశ్యం కావలసిందే. ఈ విషయాలు దేశాలు గ్రహించాలి. ●

# రోగనిర్ధారణ పరీక్షల దోపిడీని నియంత్రించేదెవరు?

లకావత్ చిరంజీవి నాయక్

ప్రైవేట్ ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు, ఆస్పత్రులు ఉన్నదే దోచుకునేందుకు అన్న చందంగా రోజురోజుకు అందినకాడికి దండుకుంటున్నారు. కొంచెం ఆరోగ్యం బాగోలేక ఆస్పత్రులకు వెళ్తేచాలు జేబుకు చిల్లుపడుతోంది. అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రైవేట్ టెస్టింగ్ ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు రెచ్చిపోతున్నాయి. కొన్ని చోట్ల వైద్యుల సూచనలు లేకుండానే స్కానింగ్‌లు, టెస్టులు చేసేస్తున్నారు. స్కానింగ్ సెంటర్లు, వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్‌లో అమాయక ప్రజలను నిట్టనిలువునా ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తూ ప్రజల దగ్గర నుండి వేలాది రూపాయలు అక్రమంగా, బహిరంగంగా వసూలు చేస్తున్నారు.ఆ దోపిడీని నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలి. అనుమతులులేకుండా స్కానింగ్‌సెంటర్ల ఏర్పాటు, అధిక ఫీజులు వసూళ్లు! యధేచ్ఛగా కొనసాగుతున్న దందా! సిటీలో వైద్యారోగ్యశాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో స్కానింగ్ సెంటర్లకు అడ్డూఅదుపు లేకుండాపోతుంది. స్కానింగ్ సెంటర్లు, నర్సింగ్‌హోమ్స్ నిబంధనలను లెక్క చేయడం లేదు. అధికారులకు వీలున్నప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఆయా సెంటర్ల మీద కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారు. కొంత మంది సిబ్బంది స్కానింగ్ సెంటర్ల నిర్వాహకుల నుంచి ముడుపులు తీసుకొని వీటివైపు కన్నెత్తి చూడటం లేదు. స్కానింగ్ సెంటర్లు, డయాగ్నోస్టిక్ సెంటర్లకు రెన్యువల్ ఉండదు. స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్‌ల్లో ధరల పట్టికలను ప్రదర్శించకుండా రిఫరల్ డాక్టర్లకు కమిషన్లు ఇచ్చి అందినంత దోచేస్తున్నారు. ఆర్థికంగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కొంతమంది స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు సిండికేట్‌గా మారి ధరలను పెంచారనే మాట అక్కడక్కడా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నియమ, నిబంధనల మేరకు ప్రజలకు సేవలందించాల్సిన ప్రైవేట్ ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు, ఆస్పత్రులు అందినంత దోచుకుంటున్నాయి. ప్రభుత్వం ఎన్ని నిబంధనలు విధించినా సరే వారి దోపిడీ మాత్రం ఏమాత్రం ఆగడం లేదు. ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకొని ఈ దోపిడీ దందా భారీగానే సాగుతోంది. అవసరాన్ని బట్టి ధరలను పెంచేసి ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. నగరాలలో, పట్టణాలలో, మండల కేంద్రంలోని, వీరి అవినీతికి అడ్డుఅదుపు లేకుండాపోతుంది. జ్వరాల సీజన్ ఉన్నప్పుడు ప్రజలను ముఖ్యంగా డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వివిధరకాల అనారోగ్యాలకు గురికావడంతో పేరు పొందిన జనరల్ మెడిసిన్, ఎం.డి డాక్టర్‌ను ఆశ్రయించడంతో



ప్రతి వైద్యుడు ఆ రోగిని పరీక్షించి అన్నిరకాల పరీక్షలు చేయించాలని వైద్యులకు అనుకూలంగా ఉన్నటువంటి ప్రైవేట్ ల్యాబ్‌కు పంపి పెదోళ్లనడ్డి విరుస్తున్నారు.ఇదే అదనుగా భావించి నిబంధనలకు విరుద్ధంగా ప్రజల దగ్గర నుండి అధికంగా డబ్బులు వసూలు చేస్తూ అటు ప్రైవేట్ వైద్యులకు తమ ల్యాబ్‌ల నుండి కమిషన్ పొందుతున్నారు. పరీక్షలలో ఎలాంటి వ్యాధి లక్షణాలు లేకున్నా కనీసం 500 రూపాయల నుండి 2000 రూపాయల వరకు మందులు రాస్తూ మెడికల్ షాపులో వచ్చే ఆదాయాన్ని పెంచి, మెడికల్ షాప్ నుండి కూడా కమిషన్ పొందుతున్నారు. కొన్ని ల్యాబ్‌లలో వివిధ పరీక్షలు నిర్వహిస్తే రక్తకణాల సంఖ్య తక్కువగా ఉన్నట్లు, మరికొన్ని పెద్దపెద్ద కార్పొరేట్ ఆస్పత్రులలో పరీక్షలు చేపిస్తే రక్త కణాలు అధికంగా ఉన్నట్లు ల్యాబ్ రిపోర్టులు వస్తున్నాయి. ఆయా ల్యాబ్‌లలో చూసి నిర్ధారించే వైద్యులు, టెక్నీషియన్లు, ప్రామాణికంగా నిర్ధారణ చేయకుండానే రిపోర్టులు ఇస్తూ ఉన్నారని రోగుల దగ్గరనుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆదేశాలను తుంగలోతొక్కి వైద్యులు రోగుల్లో భయాన్ని కలిగిస్తూ అక్రమంగా అందినకాడికి దోచుకుంటూ ఉన్నారు. అవసరం లేకుండా వైద్యులు స్కానింగ్, ఎక్సరే తప్పనిసరి అని రోగులనుకోరుతూ బలవంతంగా స్కానింగ్,ఎక్సరే చేయిస్తున్నారు. ఈ మధ్యకాలంలో రోజురోజుకు చిన్నపిల్లలకు విపరీతంగా జ్వరాలు, దగ్గు,జలుబు వివిధ రకాల అనారోగ్యాలకు గురి అవుతున్నారు. అయితే వారు తప్పని పరిస్థితుల్లో పిల్లల డాక్టర్ దగ్గరికి పోయినప్పుడు స్కానింగ్,ఎక్సరే రాస్తూ అక్రమంగా అధికంగా, బలవంతంగా తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తూ బిల్డింగ్‌ల మీద బిల్డింగులు నిర్మించుకుంటున్నారు. కొందరు వైద్యులు స్కానింగ్ ల్యాబ్ నిర్వాహకులు వైద్యాన్ని వ్యాపారంగా మార్చేస్తున్నారు. స్వల్పంగా దగ్గు, జలుబు, జ్వరం ఉంటే చాలు అవసరం లేకున్నా వాటిని ఆసరా చేసుకుంటున్నారు. ఫలితంగా సామాన్య ప్రజల జేబుకు చిల్లుపడుతుంది. అయితే ఇది దోపిడీ పర్వంపై ప్రజలు ఇబ్బందులపై గతంలో అధికారులు స్కానింగ్ సెంటర్ నిర్వాహకులతో చర్చలు జరిపి తక్కువ చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆదేశాలను సైతం తుంగలో తొక్కుతున్నారు. రాష్ట్రంలోని ప్రముఖ స్కానింగ్ సెంటర్‌లో, ల్యాబ్‌లలో నిర్వాహకులు అడ్డగోలుగా బిల్లులను తీసుకుంటూ ఆర్థికంగా, దోపిడీకి తెగబడుతున్నారు. కనీసం రిసిప్ట్ కూడా ఇవ్వకుండా ముక్కుపిండి మరీబిల్లులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. లక్షలాది రూపాయలు సంపాదిస్తూ అటు ప్రభుత్వం,ఇటు ప్రజలు, అధికారులను మోసం చేస్తున్న స్కానింగ్ సెంటర్‌లపై జిల్లాస్థాయి అధికారుల పర్యవేక్షణ లోపం తుతూ మంత్రంగానే జరుగుతుంది.తెలుగురాష్ట్రాల్లో అన్ని జిల్లాలలో, పట్టణకేంద్రాలలో స్కానింగ్ సెంటర్‌లో, ప్రైవేట్‌ల్యాబ్ లో జరుగుతున్న ఈ మోసాన్ని సంబంధిత అధికారులు దాడులు నిర్వహించి ఈ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలి. ●

30-11Pg5:Layout 1 11/30/22 12:00 AM Page 1



# కాంగ్రెస్ సభలోకి దూసుకొచ్చిన ఎద్దు బిజెపి కుట్రేనని విమర్శలు

**అహ్మదాబాద్, నవంబరు 29:** గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గడువు సమీపిస్తోంది. డిసెంబర్ 1వ తేదీన తొలి విడత, 5వతేదీన మలి విడత పోలింగ్ జరగనుంది. 8వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఇప్పటికే పోలింగ్‌ను ముగించుకున్న హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో కలిసి ఓట్లను లెక్కిస్తారు. ఈ రెండు రాష్ట్రాల్లో ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉంది. ఈ దఫా ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనేది 8వ తేదీన తేలిపోతుంది. తొలి విడత పోలింగ్‌కు ఈ సయాంత్రంతో గడువు ముగియబోతోంది. దీంతో అన్ని పార్టీలు తమ ప్రచార ఉధృతిని పెంచాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సొంత రాష్ట్రం కావడం వలకల అందరి దృష్టీ ఈ ఎన్నికలపైనే నిలిచింది. ఫలితాలు ఎలా ఉంటాయనేది ఉత్కంఠభరితంగా మారింది. బిజెపిని అడ్డుకోవడానికి కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ సర్వశక్తులు అడ్డుతున్నాయి. ఈ రాష్ట్రంలో బిజెపిని ఓడించగలిగితే దాని సానుకూల ప్రభావం 2024 నాటి సార్వత్రిక ఎన్నికలపై పడుతుందని భావిస్తోన్నాయి. గుజరాత్‌లో మొత్తం 182 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. వాటన్నింటికీ రెండు దశల్లో పోలింగ్ నిర్వహించడానికి కేంద్ర ఎన్నికల సంఘం ఇదివరకే నోటిఫికేషన్ జారీచేసిన విషయం విదితమే. డిసెంబర్ 1వ తేదీన 89 సీట్లు, 5వ తేదీన మిగిలిన 93 స్థానాలకు పోలింగ్‌ను షెడ్యూల్ చేసింది. మొత్తం 4,90,89,765 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. తమ అభ్యర్థులను ఎన్నుకోనున్నారు. ప్రచారం జోరుగా సాగుతోన్న నేపథ్యంలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. మోహసానాలో కాంగ్రెస్ ప్రచార సభ కొనసాగుతున్న సమయంలో ఓ ఎద్దు ఉన్నట్టుండి సభలో దూసుకొచ్చింది.



రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ వేదిక మీద ప్రసంగిస్తోన్న సమయంలో అనూహ్యంగా ఎద్దు కలకలం రేపింది. పరుగెత్తుకుంటూ వచ్చిన ఎద్దును చూసి, సభకు హాజరైన వారు గందరగోళానికి గురయ్యారు. తమ వైపు ఎక్కవ వస్తుందోనని భయపడ్డారు. దీనికి సంబంధించిన విడియోలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోన్నాయి. వేదిక ఎదురుగా కాసేపు నిల్చున్న తర్వాత ప్రజల మధ్యకు దూసుకెళ్లింది. దీనితో వారు కుర్చీలను ఎత్తిపట్టుకుని దారి ఇచ్చారు. దీన్ని బిజెపి కుట్రగా అభివర్ణించారు అశోక్ గెహ్లాట్. కాంగ్రెస్ పార్టీ సభలు, సమావేశాలు ఎక్కడ జరిగినా దాన్ని భగ్నం చేయడానికి బిజెపి నాయకులు అవులు, ఎద్దులను ఉద్దేశపూర్వకంగానే ఎదులుతుంటారని విమర్శించారు.

# మోడీజీ మీకేమైనా రావణుడిలా వందతలలున్నాయా?

## ప్రధానిపై ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే



**గాంధీనగర్, నవంబరు 29:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న క్రమంలో రాజకీయ పార్టీలు ప్రచార జోరు కొనసాగిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రధానమంత్రిని రావణుడితో పోలుస్తూ తీవ్ర విమర్శలు చేశారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే. ఎన్నికల ప్రచారం భాగంగా అహ్మదాబాద్‌లోని బెహ్రామ్‌పుర్‌లో నిర్వహించిన ర్యాలీలో ఈ మేరకు వ్యాఖ్యానించారు. దీంతో ఆయనపై బిజెపి వర్గాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. మేము మీ ముఖాన్ని కార్పొరేషన్ ఎన్నికలు, ఎమ్మెల్యే ఎన్నికలు, ఎంపి ఎన్నికలు సహా ప్రతిచోటా చూస్తున్నాం. మీకేమైనా రావణుడిలా వంద తలల ఉన్నాయా? మున్సిపాలిటీ, కార్పొరేషన్, ఎమ్మెల్యే సహా ఏ ఎన్నికల్లోనైనా మోడీజీ పేరుతో ఓట్లు అడుగుతుండటం గమనించాను. మోడీ మున్సిపాలిటీల్లోకి వెళ్లి పని చేస్తారా? మీకు అవసరమైనప్పుడు మోడీ వచ్చి సాయం చేస్తారా? అని ప్రశ్నించారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే. ఖర్గే వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు బిజెపి ఐటి సెల్ చీఫ్ అమిత్ మాలవియా. ఆయన వ్యాఖ్యలు ప్రధాని మోడీని అవమానించటమేనన్నారు. గుజరాత్ ఎన్నికల వేడిని తట్టుకోలేక కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాటలు అదుపుతప్పుతున్నాయి. దాంతోనే ప్రధాని మోడీని రావణుడితో పోల్చారు.
గుజరాత్‌ను, ఆ రాష్ట్ర బిడ్డను కాంగ్రెస్ అవమానిస్తూనే ఉంది అని ఆయన విమర్శించారు. మరోవైపు బిజెపి అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర సైతం ఖర్గేపై మండిపడ్డారు. పిఎం మోడీని రావణుడితో పోల్చడంతో యావత్ దేశం దిగ్భ్రాంతికి లోనైందన్నారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ తీరును సూచిస్తున్నాయని విమర్శించారు.

# భారత్‌తో కొత్త వాణిజ్య ఒప్పందం: రిషి సునాక్

**లండన్, నవంబరు 29:** భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి తమ దేశం కట్టుబడి ఉందని యుకే ప్రధాని రిషి సునాక్ తెలిపారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంతో సన్నిహిత సంబంధాలను పెంచుకోవాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని తమ నిర్ణయం ఉండనున్నట్లు పేర్కొన్నారు. ఆయన లండన్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ తన విదేశాంగ విధానాన్ని వివరించారు. స్వేచ్ఛా, పారదర్శకతల్లో బ్రిటన్ విధానాలకు కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. తాను రాజకీయాల్లోకి రాక ముందు ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు పెట్టానని సునాక్ వివరించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టడం తప్పనిసరన్నారు. 2050 చివరి నాటికి ఈ ప్రాంతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో సగం విలువ కలిగి ఉంటుందని, అదే ఐరోపా-ఉత్తర అమెరికా కలిపి కేవలం నాలుగో వంతు మాత్రమేనని సునాక్ చెప్పారు. అందుకే యుకే ట్రాన్స్ పసిఫిక్ ఒప్పందం, సిపిటిపిపిల్లో చేరిందని, భారత్, ఇండోనేషియాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను చేసుకొనే అంశాన్ని పరిశీలిస్తోందన్నారు. మా తాతలు భారత్ నుంచి తూర్పు ఆఫ్రికా మీదుగా ఇక్కడకు వచ్చి స్థిరపడ్డారు. ఇటీవల కాలంలో హాంకాంగ్, అఫ్గానిస్థాన్, ఉక్రెయిన్‌ల నుంచి పలువురికి దేశంలో స్థానం కల్పించాం. ప్రజాస్వామ్య విలువలకు రక్షణగా మన దేశంలో నిలబడుతుంది అని పేర్కొన్నారు. చైనాతో యుకే సంబంధాలపై రిషి సునాక్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశంతో సంబంధాల విషయంలో స్వర్ణయుగం ముగిసిందని అభివర్ణించారు. అలాగని ప్రచ్ఛన్న యుద్ధ శైలిలో ఉండకూడదని, ఆధునిక ప్రపంచంలో చైనా పాత్రను తక్కువ చేయలేమని పేర్కొన్నారు. చైనా ఆందోళనకు వ్యతిరేకంగా అణచివేత వైఖరిని ఎంచుకొందన్నారు.



# లిఫ్ట్ ఇస్తే కళ్లలో కారం కొట్టి కారుతో పరార్!

## ఢిల్లీలోని నోయిడాలో విచిత్రం

**న్యూఢిల్లీ, నవంబరు29:** ఢిల్లీలో నలుగురు దుండగులు బరి తెగించారు. లిఫ్ట్ ఇచ్చిన వ్యక్తి కారునే కొట్టేశారు. అతడి కళ్లలో కారం కొట్టి, బలవంతంగా కారు ఎత్తుకుపోయారు. ఈ ఘటన నోయిడాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే నోయిడాలోని సెక్టార్93లో ఉండే ఓ వ్యక్తి ఢిల్లీలో పని చేస్తున్నాడు. కారులో వెళుతుండగా మధ్యలో నలుగురు వ్యక్తులు ఆపి లిఫ్ట్ అడిగారు. తాము కూడా ఢిల్లీకే వెళుతున్నామని చెప్పారు. ఛార్జీలు ఇవ్వాలన్న ఒప్పందం మేరకు వారిరి ఆ వ్యక్తి కారులోకి ఎక్కించుకున్నాడు. అయితే కొద్ది దూరం వెళ్లేసరికి ఆ నలుగురు కారు యజమాని కళ్లలో కారం కొట్టేసి కారును గురుగ్రామ్, హర్యానా వైపు మళ్లించారు. మధ్యలో కారు యజమానిని బలవంతంగా కిందకు తోసి కారును ఎత్తుకు పోయినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై నోయిడా సెక్టార్ 20 పోలీస్‌స్టేషన్‌లలో సెప్టెంబరు 23న జీరో ఎఫ్‌ఐఆర్ నమోదయింది. ఫేజ్ 2 పోలీస్‌స్టేషన్ పరిధిలో నిందితులు ఉన్నట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసు కున్నట్లు నోయిడా పోలీస్ ఖాన్ తెలిపారు.




# భారత్ ఎదుగుదల టెక్నాలజీతో ముడి పడి ఉంది: జై శంకర్

**న్యూఢిల్లీ, నవంబరు 29:** భారత ఎదుగుదల దేశీయంగా టెక్నాలజీ అభివృద్ధితో ముడిపడి ఉందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్ అన్నారు. విదేశీ వ్యవహారాల శాఖ, కార్నెగి ఇండియా సంయుక్తంగా ఢిల్లీఓ నిర్వహిస్తోన్న 'ది గ్లోబల్ టెక్నాలజీ' సదస్సులో ఆయన మాట్లాడుతూ, మన శక్తిని బట్టే సామర్థ్యాలను నిర్ణయించే విభిన్నమైన ప్రపంచంలో మనం ఉన్నామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత ప్రపంచంలో డేటా ప్రాముఖ్యాన్ని వెల్లడిస్తూ బ్రిటన్ గణిత శాస్త్రవేత్త క్లైవ్ హంబీ వ్యాఖ్యలను జైశంకర్ ఉటంకించారు. 18వ శతాబ్దంలో చమురు పోషించిన పాత్రను 21వ శతాబ్దంలో డేటా పోషిస్తోందని పేర్కొన్నారు. డేటా అత్యంత విలువైన వనరుగా జైశంకర్ అభివర్ణించారు. దానిని సరైన విధంగా వెలికితీయాలన్నారు. టెక్నాలజీ, గ్లోబలైజేషన్ ఆర్థిక విషయాలన్నది వాస్తవం. కానీ అవి రాజనీతిశాస్త్ర అంశాలు కూడా గత రెండేళ్లుగా మన డేటా ఎక్కడ ఉంటోందన్న అంశంపై భారత్ దృష్టిపెట్టింది అని వెల్లడించారు. టెక్నాలజీకి సంబంధించిన భౌగోళిక రాజకీయాంశాల్లో భారత్‌కు టెక్నాలజీ ఎవరు ఇస్తున్నారు, ఎవరు భాగస్వాములవుతున్నారు, మన మార్కెట్ ఎక్కడ ఉంది అనే అంశాలు నిర్ణయిస్తాయని పేర్కొన్నారు. ఈ సదస్సు మూడు రోజుల పాటు జరగనుంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 215, ఒక్కరు మృతి

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,72,068

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 215 కేసులు నమోదయ్యాయి. ఒక్కరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,72,068కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,36,471 మంది కోలుకోగా 4982మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,615కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,707కి చేరగా,79,86,861 మంది వరకు కోలుకున్నారు.1,48,406మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,26,118కి చేరింది.అందులో 67,52,899 మంది కోలుకున్నారు.71,492మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,162కి చేరింది.అందులో 40,29,259మంది కోలుకున్నారు.40,303మంది మరణించారు.

# చైనాలో మళ్లీ క్వారంటైన్ సెంటర్లు

**చైనా, నవంబరు 29:** కరోనా కేసులు మళ్లీ పెరుగుతుండడం, రోజు వారీ కేసులు 40వేలకుపైగా అటూ ఇటూగా నమోదవుతుండడంతో చైనా ప్రభుత్వం అప్రమత్తమైంది. పలు నగరాలలో క్వారెంటైన్ గదులు, ప్రత్యేక ఆసుపత్రుల నిర్మాణం చేపట్టింది. మేక్ షిఫ్ట్ పద్ధతిలో నిర్మిస్తున్న ఈ కట్టడాలను కరోనా బాధితులను క్వారెంటైన్‌లో ఉంచేందుకు ఉపయోగించనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. సుమారు 1.30 లక్షలకుపైగా జనాభా ఉన్న గ్వాంగ్జూ సిటీ శివార్లలో ప్రత్యేక ఆసుపత్రులను ప్రభుత్వం నిర్మిస్తోంది. దీనికి సంబంధించిన ఫొటోలు, విడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గ్వాంగ్జూ సిటీలో నిర్మిస్తున్న తాత్కాలిక ఆసుపత్రులు, క్వారెంటైన్ సెంటర్లలో 2.5 లక్షల మంది వైరస్ బాధితులకు ఆశ్రయం కల్పించవచ్చని ప్రభుత్వ అధికారులు వివరించారు. ఇటీవల సిటీలో కరోనా బారిన పడుతున్న వాళ్ల సంఖ్య పెరుగుతోందని, కేసుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని తెలిపారు. ప్రస్తుతం రోజువారీ కేసులు ఈ సిటీలోనే 7వేల దాకా నమోదవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చైనా రాజధాని బీజింగ్‌తో పాటు ఇతర మెగా సిటీల్లోనూ వైరస్ వ్యాప్తి ప్రమాదకరంగా పెరుగుతోందని సమాచారం. వైరస్ వ్యాప్తిని అడ్డుకోవడానికి అమలుచేస్తున్న జీరో కొవిడ్ పాలసీతోనూ ఉపయోగం లేకపోయిందని తెలుస్తోంది. పైగా జీరో కొవిడ్ పాలసీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున జనం రోడ్లపైకి వస్తున్నారు. దీని వల్ల కేసులు మరింత పెరుగుతున్నాయని, బాధితులలో లక్షణాలు కనిపించట్లేదని అధికారులు చెబుతున్నారు.



# కులాల కుమ్ములాటలో గాద్వి ఎదురీత

# ఖంబాలియా స్థానంలో ముక్కోణపుపోటీ

**ఖంబాలియా(గుజరాత్), నవంబరు 29:** గుజరాత్ అసెంబ్లీఎన్నికల్లో ఇపుడు అందరి ఫోకస్ ఆప్ సిఎం అభ్యర్థిపైనే పడింది. ఇసుగాన్ గాద్విపోటీచేస్తున్న ఖంబాలియా స్థానంలో త్రిముఖ పోటీ నెలకొంది. ప్రస్తుత సిట్టింగ్ అభ్యర్థి ఎమ్మెల్యే విక్రమ్ మాదమ్, బిజెపి ములుభాయ్ బేరాతో ఆయన గట్టిపోటీ ఎదుర్కొంటున్నారు. ప్రముఖ గుజరాతీ యాంకర్‌గాపేరుపొందిన గాద్వి ఆప్‌లోచేరకముందు నిరుద్యోగులు, ఉపాధికల్పన, గ్రామీణ సమస్యలపైనే ఎక్కువ కృషిచేసారు. సామాజిక సమీకరణాలపరంగా కూడా ఆయనకు గట్టిపోటీ ఎదురవుతోంది. మాదమ్ రాజకీయాలోల్ల సీనియర్ మాజీ లోక్‌సభ ఎంపి కూడా. అలాగే బేరా కూడా రాష్ట్ర మాజీ మంత్రిగాపనిచేసారు. వీరు ఆహిర్ కులానికి చెందినవారు. నియోజకవర్గంలోముస్లిం ఓట్లు కూడా గణనీయంగా ఉన్న ప్రాంతంలో ఆహిర్ ఓటర్లు కూడా ఎక్కువసంఖ్యలోనే ఉన్నారు. ఇక్క అభ్యర్థి విజయంపై కులప్రభావం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఆప్ అభ్యర్థి గాద్వి కులస్తులు ఇక్కడ తక్కువగానే ఉన్నారు. అందువల్లనే ఆయనకు కొంత సవాల్ అనే చెప్పాలి. ముస్లిం ఓటర్లు సహజంగానే కాంగ్రెస్‌వైపు ఎక్కువమందిపనిచేస్తారు. అయితే గాద్వి తానొకర రైతు బిడ్డనని, ప్రతి ఒక్కరి సంక్షేమంకోసం పనిచేస్తానని, కేవలం కులస్తులకోసం పనిచేయనని అందరి సంక్షేమం తనకు ముఖ్యమని పేర్కొన్నారు. ఆప్ నేత ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ మాట్లాడుతూ రికార్డుస్థాయిలో గాద్విగెలుస్తారని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్, బిజెపిలు మాత్రం పోటీ మా రెండుపార్టీలమధ్యనే ఉంటుందని, ఆప్ మూడోస్థానంలో ఉంటుందని జోస్యం చెపుతున్నారు. అయితే ఆప్ సభ్యులుమాత్రం మాపార్టీ ప్రవేశంతో రెండుపార్టీలు వణికిపోతున్నాయని చెపుతున్నారు. బిజెపి ఈ స2ఈటును 2007, 2012ల్లోకూడా గెలిచింది. 2014లో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలిచింది. ఆ తర్వాత 2017లో కూడా కాంగ్రెస్ పార్టీయే గెలిచింది. కంభాలియా దేవభూమి ద్వారక జిల్లాపరిధిలో ఉంటుంది. సౌరాష్ట్రప్రాంతంలోనికే వస్తుంది. రెండోదశ ఎన్నికల్లో ఈ సీటు పోలింగ్ జరుగుతుంది. ఓట్లలెక్కింపు డిసెంబరు 8వ తేదీ జరుగుతుంది.



# యూరప్‌లో 33 టన్నుల కొకైన్ పట్టివేత

## 6 దేశాల్లో 49 మంది అరెస్ట్

**దిహేగ్, నవంబర్ 29 :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఐరోపా పోలీసులు ఉక్కుపాదం మోపారు. యూరప్ దేశాల్లో మూడింట ఒకవంతు కొకైన్ వ్యాపారం నిర్వహించే ఓ భారీ మాదకద్రవ్యాల నెట్‌వర్క్‌ను ఛేదించారు. దీనికి సంబంధించి దుబాయ్‌తోపాటు వివిధ దేశాల్లో 49మందిని అరెస్ట్ చేశామని యూరోపోల్ వెల్లడించింది. ఆపరేషన్ డిజర్ట్ లైట్ పేరుతో నవంబర్ 8 నుంచి 19వరకు చేపట్టిన ఈ ఆపరేషన్‌లో దాదాపు 33 టన్నుల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపింది. ప్రపంచ మార్కెట్‌లో దీని విలువ వేలకోట్ల రూపాయల్లో ఉంటుందని అంచనా.. యూరప్‌లో కొన్ని డ్రగ్స్ ముఠాలు కలిసి ఓ నెట్‌వర్క్‌గా ఏర్పడ్డాయి. ఈ ముఠాల కనుసన్నల్లో యూరప్‌లోకి పెద్దమొత్తంలో కొకైన్ దిగుమతి అవుతోంది. ఈ ఆపరేషన్‌లో దుబాయ్‌లో నెదర్లాండ్స్, స్పెయిన్,ఫ్రాన్స్‌కు చెందిన ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. మరోవైపు స్పెయిన్‌లో 13మంది, ఫ్రాన్స్‌లో ఆరుగురు, బెల్జియంలో 10మంది, నెదర్లాండ్స్‌లో 14మందిని స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి సుమారు 33 టన్నుల డ్రగ్స్ జప్తు చేసినట్లు యూరోపోల్ పేర్కొంది. నెదర్లాండ్స్‌కు చెందిన ఓ అనుమానితుడిది ఈ నెట్‌వర్క్‌లో కీలకపాత్రగా భావిస్తున్నామని యూరోపోల్ తెలిపింది. ఆ నిందితుడు 2020,2021ల్లో వేల కిలోల కొకైన్‌ను తమ దేశంలోకి అక్రమంగా రవాణా చేశాడని నెదర్లాండ్స్ అధికారులు తెలిపారు. డ్రగ్స్ అక్రమ రవాణా కోసం ఈ ముఠాలు తీవ్ర నేరాలకు పాల్పడ్డాయని వారు తెలిపారు. దక్షిణ అమెరికా నుంచి బెల్జియంలోని యాంట్‌వెర్ప్, నెదర్లాండ్స్‌లోని రోటర్‌డ్యామ్ ఓడరేవుల ద్వారా వ్యాపారం సాగుతోందని పేర్కొన్నారు.




# శివసేన పార్టీ చీలిక వర్గాల వివాదంపై వచ్చే నెల 12న వాదనలు వింటాం: ఇసిఐ

**ముంబై, నవంబరు 29:** మహారాష్ట్రలోని రెండు శివసేన పార్టీకి చెందిన చీలిక వర్గాల వివాదంపై వాదనలు వినడానికి వచ్చే నెల 12వ తేదీని నిర్ణయించినట్లు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం పేర్కొన్నది. శివసేన పార్టీలోని రెండు చీలక వర్గాల వారు పార్టీ పేరు, ఎన్నికల చిహ్నామైన విల్లు, బాణం గుర్తు తమదంటే తమదని వాదులాడుకుంటున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నది. అయితే శివసేన పార్టీకి చెందిన రెండు వర్గాల వారిని నవంబరు 23వ తేదీకల్లా వారి వారి వాదనలకు బలపరిచే వివరాలు, డాక్యులమెంట్లను సమర్పించాల్సిందిగా కేంద్ర ఎన్నికల సంఘం గత నెల 8న, ఈ నెల 12న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. ఈ రెండు చీలిక వర్గాలకు కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి అవకాశం ఇస్తూ వచ్చే నెల 9వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఇంకేమైన డాక్యుమెంట్లు ఉంటే సమర్పించడానికి అనుమతి ఇచ్చింది.



# ఉజ్జయినికి బయలుదేరిన రాహుల్ జోడోయాత్ర

**సాన్వేర్(ఎంపి), నవంబరు 29:** రెండురోజుల విరామంతర్వాత భారత్‌జోడో యాత్రను ఎఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ ఇండోర్‌జిల్లాలోని సాన్వేర్ పట్టణం నుంచి ఉజ్జయినికి ప్రారంభించారు. రాహుల్‌తోపాటు ఇతర కాంగ్రెస్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్‌సింగ్; మాజీ ఎంపి ప్రేంచంద్ గుడ్డు, మాజీ రాష్ట్ర మంత్రి కమలేశ్వర్‌పటేల్‌లు కూడా రాహుల్ వెంట జోడోయాత్రలో పాల్గొన్నారు. ఉదయం ఆరు గంటలకే సాన్వేర్ పట్టణంనుంచి పాద యాత్రను ప్రారంభించారు. రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ప్రతినిదులు నూరిఖాన్, అర్జనా జైస్వాల్‌లు కూడా గాంధీతో జతకలిసారు. పాద యాత్రలో ఆయనతో పార్టీపరమైన చర్చలు జరిపారు. ఉదయం పది గంటలకు అల్పాహారం కోసం నినోరా గ్రామంలో కొద్దిసేపు ఆగింది. నినోరా సమీపంలోని జైన్ ఆధ్యాత్మిక ప్రాంగణాన్ని సందర్శిస్తారు. అనంతరం ఉజ్జయినిలోని మహాకాళేశ్వర్ దేవాలయాన్ని సందర్శిస్తారు. సాయంత్రం ఉజ్జయినిలో బహిరంగసభలో పాల్గొంటారు. మాల్వానిమార్ ప్రాంతంలో మొత్తం 380 కిలోమీటర్లు జోడోయాత్ర కొనసాగుతుంది. మధ్యప్రదేశ్‌లోనే మొత్తం 12 రోజులు కొనసాగుతుంది. అనంతరం వచ్చేనెల 4న రాజస్థాన్‌లోకి ప్రవేశిస్తుంది.
మహారాష్ట్ర నుంచి ఈనెల 23వ తేదీ గాంధీ కొనసాగిస్తున్న జోడోయాత్ర బుర్హాంపూర్ జిల్లాలోకి ప్రవేశించింది.

# చైనాలో ఫుట్‌బాల్ మ్యాచ్ ప్రసారాల పైనా ఆంక్షలు!

**బీజింగ్, నవంబర్ 29 :** చైనాలో కరోనా కేసుల నియంత్రణ కోసం ఆ దేశ ప్రభుత్వం ఆంక్షల్ని మరింత కఠినం చేస్తోంది. ఖతార్ వేదికగా జరుగుతున్న ఫుట్‌బాల్ మ్యాచ్‌ల ప్రసారాలపైనా ఆంక్షలు విధించింది. అందులో భాగంగా మాస్క్ ధరించని ప్రేక్షకుల ముఖాలను ప్రసారాల్లో దగ్గరగా చూపించొద్దని చైనాలోని బ్రాడ్‌కాస్టింగ్ సంస్థలను ఆదేశించింది. ఆదివారం జరిగిన జపాన్..కోస్టారికా మ్యాచ్‌కు సంబంధించి మాస్క్ లేకుండా గ్యాలరీలో కేరింతలు కొడుతున్న ప్రేక్షకుల వీడియోలను చూపించకుండా..ఆటగాళ్లు, స్టేడియంలోని అధికారుల దృశ్యాలను మాత్రమే సిసిటివి స్పోర్ట్స్ ప్రసారం చేసింది. చైనా సోషల్ మీడియా యాప్‌లలో ప్రత్యక్ష ప్రసారమైన మ్యాచ్‌కీ..టివి ఛానళ్లలో ప్రసారమైన మ్యాచ్‌కీ మధ్య వ్యత్యాసం ఉండటాన్ని పలువురు యూజర్లు సోషల్ మీడియాలో పోల్చి చూపారు. ఇటీవల చైనాలో కరోనా కేసులు పెరుగుతుండటంతో ఆ దేశ ప్రభుత్వం తమ జీరో కొవిడ్ విధానంలో భాగంగా కఠిన ఆంక్షల్ని అమలు చేస్తోంది. లాక్‌డౌన్, క్వారంటైన్ నిబంధనల్ని తిరిగి అమలులోకి తెచ్చింది.



# ప్రపంచంలో 64.67 కోట్ల వైరస్ కేసులు 66.38 లక్షలమంది మృతులు

**జెనీవా, నవంబరు 29:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ విస్తరిస్తూనే ఉంది. అగ్రరాజ్యాలకంటే చిన్న దేశాల్లోనే ఈ వైరస్ వ్యాప్తి కలవరం కలిగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా మంగళవారం నాటికి మొత్తం 64.67 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.38 లక్షలమందిచనిపోయారు. మరో 36,370 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.51కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.49 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం 23.79 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.60 లక్షలమందిచనిపోయారు. మరో 7607 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.53 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.91 కోట్లమందికి కరోనాసోకి 15.64 లక్షలమందిచనిపోయారు. మరో 8065 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.45 కోట్లకు పైగా నమోదుకాగా మరో 29.54 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.89 కోట్లమందికివైరస్ సోకి వారిలో 14.97 లక్షలమంది చనిపోయారు. మరో 9545 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.03 కోట్లకుపైగా నమోదుకాగా మరో 71.22 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.50 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 13.35 లక్షలమందిచనిపోయారు. 10,167 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.31 కోట్లకుపైగా నమోదు కాగా వారిలో 5.69 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులురన్నారు.

# కాల్పుల విరమణను ఉల్లంఘించిన పాక్ తాలిబన్ టిటిపి

**ఇస్లామాబాద్,నవంబర్ 29 :** పాకిస్థాన్ ప్రభుత్వంతో కుదుర్చుకున్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని విరమిస్తున్నట్లు నిషేధిత తెహ్రీక్ ఎ తాలిబన్ పాకిస్థాన్(టిటిపి) ప్రకటించింది. దేశ వ్యాప్తంగా (పాకిస్థాన్‌లో) దాడులకు పాల్పడా లంటూ తమ ఫైటర్లను ఆ సంస్థ ఆదేశించింది. పాకిస్థాన్ సైన్యం తమ దేశంలోని ముజాహిదీన్లకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టినందున టిటిపి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొంది. సాయుధ పోరాటం ద్వారా పాక్‌లో అధికారంలోకి రావాలని టిటిపి ప్రయత్నిస్తోంది. వరుస దాడులతో పాక్ ప్రభుత్వానికి కునుకులేకుండా చేస్తోంది. ఈ ఏడాది జూన్‌లో పాక్ ప్రభుత్వంతో టిటిపి కాల్పుల విరమణ ఒప్పందం చేసుకుంది. అయితే, ఒప్పందాన్ని ఉల్లంఘించారంటూ ఇరుపక్షాలు పరస్పరం ఆరోపించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే టిటిపి ప్రకటన రావడం గమనార్హం. టిటిపి అనేది పలు ఇస్లామిక్ సాయుధ మిలిటెంట్ సంస్థల కూటమి. దీనిని పాకిస్థాన్ తాలిబన్ సంస్థగా అభివర్ణిస్తారు. పాక్ సైన్యానికి వ్యతిరేకంగా 2007లో బైతుల్లా మెహసూద్ దీనిని స్థాపించాడు. అఫ్గానిస్థాన్‌లోని తాలిబన్లది, టిటిపిది ఒకటే భావజాలం. టిటిపికి అల్‌ఖైదాతోనూ సంబంధాలున్నాయి. టిటిపి ఉగ్రవాదులు అఫ్గాన్ సరిహద్దుల్లో ఆశ్రయం పొందుతూ పాక్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు ఈ సంస్థ పాక్‌లో పదుల సంఖ్యలో హింసాత్మక ఘటనలకు పాల్పడి వందలమందిని బలితీసుకుంది. ముఖ్యంగా పాక్ సైనిక శిబిరాలు, చెక్‌పోస్టులపై టిటిపి మెరుపు దాడులు చేసి పెద్దసంఖ్యలో సైనికులను హతమార్చింది.

30-11Pg6exHMNWJQE-f:Layout 1 11/30/22 12:11 AM Page 1



# స్టేట్ బ్యాంక్ సిబ్బంది చేతివాటం
## కస్టమర్ ఖాతా నుండి రూ.42 లక్షలు విత్‌డ్రా

**తాడేపల్లిగూడెం,నవంబర్29,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్.బి.ఐ) బ్రాంచిలో ఇద్దరు ఉద్యోగులు చేతివాటం ప్రదర్శించి ఒక ఖాతాదారుడు ఖాతా నుంచి రూ.42 లక్షలు అక్రమంగా కాజేశారు. దీనికి సంబంధించి ఇద్దరు బ్యాంకు ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. తాడేపల్లిగూడెం



అ రెస్టయిన బ్యాంకు ఉద్యోగులు

టౌన్ పోలీస్ సర్కిల్ స్టేషన్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో భీమవరం డిఎస్పీ బందారు శ్రీనాథ్ ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. తాడేపల్లిగూడెం పట్టణం సుబ్బారావుపేటకు చెందిన యెలిశెట్టి నరసింహారావుకు అతని చెల్లితో కలిపి ఎస్.బి.ఐ. మెయిన్ బ్రాంచిలో బ్యాంకు ఖాతా ఉంది. ఈ ఖాతాలో సుమారు రూ.43 లక్షలు వరకు నగదు ఉండేది. అయితే ఖాతాదారుడు ధ్యానం చేసుకునేందుకు గాను పుట్టపర్తి సాయిబాబా సన్నిధికి వెళ్లారు. ఈ ఏడాది (2022) ఫిబ్రవరిలో తిరిగి వచ్చి బ్యాంకుకు వెళ్లి ఖాతాలో చూసుకోగా రూ.43 లక్షలకు గాను రూ.42 లక్షలు లేకపోవడాన్ని గుర్తించారు. దీంతో ఈ విషయాన్ని పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఆ ఖాతాకు ఎటువంటి ఫోన్ నెంబరు లింకు గాని, ఎ.టి.ఎం. గాని లేదని గుర్తించారు. ఇది గమనించిన బ్యాంకు ఉద్యోగులు రాయచోటి జిల్లా గాలివీడు ఎస్.బి.ఐ. బ్రాంచిలో పరిచయం ఉన్న అప్పలరాజు, పవన్‌కుమార్ అనే అసిస్టెంట్ మేనేజర్ పూసపాటి వెంకట నవీన్‌కుమార్ అనే క్లర్క్ సహాయంతో ఆ ఖాతాకు దుండగులు చెప్పిన ఫోన్ నంబర్ ను అనధికారికంగా, బ్యాంకు నియమావళిని ఉల్లంఘించి ఖాతాకు లింక్ చేశారు. అనంతరం ఆ ఫోన్ నెంబర్ సహాయంతో 27-యుపిఐ ట్రాన్సాక్షన్ ద్వారా నగదును వివిధ రాష్ట్రాలలో దుండగులు పరిచయస్తులైన వారి ఖాతాలకు బదిలీ చేసి నగదును కాజేసినట్లు పోలీసులు దర్యాప్తులో తేలింది. బ్యాంకు ఉద్యోగులు ప్రమేయంతోనే ఈ నగదు కాజేసినట్లు గుర్తించారు. ఈ విషయాన్ని బ్యాంకు యాజమాన్యానికి తెలియజేసి ఆర్‌బిఐ నియమ,నిబంధనల మేరకు ఫిర్యాదుదారుడికి ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని బ్యాంకు యాజమాన్యంతో పోలీసులు సంప్రదింపులు జరిపారు.

దీంతో కాజేసిన రూ.42 లక్షలు మొత్తాన్ని తిరిగి చెల్లించారు. ఈ కేసులు నిందితులు కోసం పోలీసులు హర్యానా, ఢిల్లీ, అస్సాం రాష్ట్రాలలో విచారించి వారి వివరాలను సేకరించారు. ఈ కేసులు ప్రధాన నిందితులైన బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్, క్లర్క్ లను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకుని నిందితులను అరెస్టు చేసిన తాడేపల్లిగూడెం పట్టణ సి.ఐ. నాగరాజును, ఎస్ఐలు గరగ జ్యోతి ప్రసాద్, బోనగిరి రాజు లను, సిబ్బందిని డిఎస్పీ బందారు శ్రీనాథ్ అభినందించారు.




సీమ జిల్లాలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్న రైల్వే జిఎం ఎకె జైన్

# సీమ జిల్లాలో రైల్వే జిఎం విస్తృత తనిఖీలు
## పలు చోట్ల ప్రశంసలు - మరికొన్ని చోట్ల అక్షింతలు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 29 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తన వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం గుంతకల్లు రైల్వే సుడిగాలి పర్యటన చేశారు. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ పర్యటనలో పలు చోట్ల ప్రశంసలు, మరికొన్ని చోట్ల అక్షింతలతో మొత్తం మీద జీఎం పర్యటన మిశ్రమంగా కొనసాగింది. నిర్ణీత కార్యక్రమం ప్రకారం ఆయా విభాగాల జోనల్ ప్రిన్సిపల్ ఉన్నతాధికారులైన శ్రీనివాసరెడ్డి, పిడి మిశ్రా, అమిత్‌గోయెల్, ధనుంజయులు, జి.జాన్‌ప్రసాద్, నీరజ్ అగర్వాల్, ఎ.వెంకట్‌రెడ్డి, ద్వివేది, రవీంద్రనాథ్‌రెడ్డి, డా.డి.రామారావు, రాజీవ్ కిషోర్, సిన్హా, రాజారాం, అమరేంద్ర, గుంతకల్లు డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డిలతో కలిసి గుత్తిలో కొత్తగా నిర్మించిన బైపాస్ రైల్వే లైన్ రైళ్ల రాకపోకల వివరాలను, రైలు మార్గం సామర్థ్యాన్ని, ఎల్‌సి గేట్ సెంటర్ 179ను, ట్రాక్షన్ సబ్ స్టేషన్‌లను తనిఖీలు నిర్వహించారు. జూటూరు-కోమలీల మధ్య పెన్నార్ వంతెనను, తాడిపత్రి రైల్వే కాలనిని, కొండాపురం వాటరింగ్ పాయింట్లను, కొండాపురం-ముద్దనూరు-ఎర్రగుంట్లల మధ్య 39.46 కిలోమీటర్లను వేగనిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఎర్రగుంట్ల యార్డులో గూడ్స్ రైళ్ల నిర్వహనను, కొత్తగా నిర్మించిన రన్నింగ్ రూమ్, ఆర్‌పిఎఫ్ బ్యారెక్స్, పార్కును ప్రారంభించారు. కడపలో రైల్వే స్టేషన్, ఆరోగ్య కేంద్రంలో తనిఖీలు చేశారు. కడప-పుల్లంపేట-అనంతరాజు పేట మధ్య 24 కిలోమీటర్ల మేర వేగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కోడూరు రైల్వే స్టేషన్, యార్డు, రేణిగుంటలో సి అండ్ డబ్ల్యూ డిపో, క్రూ బుకింగ్ లాబీ, రన్నింగ్ రూంలలో తనిఖీలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గుంతకల్లు రైల్వే డివిజన్‌కు చెందిన ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు బాలాజీ కిరణ్, ప్రశాంత్‌కుమార్, తులసీరాం, జయశంకర్ చౌహాన్, కుందా ప్రదీప్‌బాబు, సుదర్శనరెడ్డి, గంగరాజు, పుష్పరాజ్, మురళీ కృష్ణ, శివప్రసాద్ ప్రొటోకాల్ అధికారి మురళీధర, ఆయా విభాగాల సంబంధిత అధికారులు సీనియర్ సబార్డినేట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిన్న రాకెట్.. నేడు లాంచ్‌ప్యాడ్



# అంతరిక్ష రంగంలో మరో మైలురాయి

**శ్రీహరికోట (తడ), నవంబర్ 29 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రైవేటు రంగానికి పెద్దపీట వేస్తోందనడానికి మరో గుఘన'కార్యం మొదలైంది. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ స్టార్టప్ వారు మన శ్రీహరికోట నుంచి విక్రమ్-ఎస్ పేరుతో తొలి ప్రైవేటు రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించారు. ప్రస్తుతం చెన్నైకి చెందిన స్టార్టప్ అగ్నికుల్ వారు ఏకంగా షార్‌లో తమ సొంత లాంచ్‌ప్యాడ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ చిన్న లాంచ్‌ప్యాడ్ నుంచి డిసెంబర్‌లో అగ్నికుల్‌కు చెందిన రాకెట్ నింగికి ఎగరనుంది. ప్రైవేటు అంతరిక్ష పరిశోధనా రంగ అంకుర సంస్థలలో అగ్నికుల్ కాస్మోస్ కూడా ముఖ్యమైనది. షార్ నుంచి అగ్నిబాణ్ పేరుతో సొంతంగా ప్రయోగ వేదికను వీరు నిర్మించుకున్నారు. దీనితో పాటు మినీ మిషన్ కంట్రోల్ సెంటర్ కూడా ఈ సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటైంది. ఇటీవల ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ వీటిని ప్రారంభించి అగ్నికుల్ ప్రతినిధులతో మాట్లాడారు. దేశంలో మొట్టమొదటి రాకెట్‌ను తెలంగాణకు చెందిన స్కైరూట్ తయారు చేయగా, మొట్టమొదటి లాంచ్‌ప్యాడ్‌ను తమిళనాడుకు చెందిన అగ్నికుల్ నిర్మించుకుంది. భారతదేశం మొట్టమొదటిసారి ఒక ప్రైవేటు వారి లాంచ్‌ప్యాడ్ నుంచి అంతరిక్షంలోకి రాకెట్లను పంపడం డిసెంబర్‌లో మొదలుకానుంది. మొన్నటి స్కైరూట్ వారి రాకెట్ శ్రీహరికోటలోని సౌండింగ్ రాకెట్ కాంప్లెక్స్ నుంచి అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. ఇప్పుడు అగ్నికుల్ వారి రాకెట్ వారి సొంత లాంచ్ ప్యాడ్ నుంచి ఎగరనుంది. అయితే ఈ రెండు రాకెట్ల ప్రయోగాల సమయంలో ఇస్రోకు చెందిన రాడార్లు, టెలిమెట్రి, టెలికమాండ్ వంటి సాంకేతిక సహాయం అందిస్తున్నాయి. అగ్నికుల్ వ్యవస్థాపకుడు శ్రీనాథ్ రవిచంద్రన్ ఆధ్వర్యాన ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అగ్నికుల్ రాకెట్ అగ్నిబాణ్ 100 కిలోల బరువు ఉన్న ఉపకరణాలను 700 కిలోమీటర్ల ఎత్తుకు తీసుకెళ్లాలని ప్రయత్నిస్తోంది. 2017లో శ్రీనాథ్ రవిచంద్రన్, ఎస్‌విఎం మొయిన్, ప్రొఫెసర్ ఎస్ఆర్ చక్రవర్తి, అగ్నికుల్ కాస్మోస్ ప్రైవేట్ లిమిటెడ్ అంకుర సంస్థను స్థాపించారు. ఇన్‌స్పేస్‌తో డిసెంబర్ 2020లో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ఇస్రో ఆధ్వర్యాన సొంత రాకెట్లు, సొంత లాంచ్‌ప్యాడ్‌ను అగ్నికుల్ నిర్మించుకుంది.

# విశాఖ నుంచి శబరిమలకి ప్రత్యేక రైళ్లు
## 4 విశాఖ, 5 కొళ్లం నుంచి ప్రారంభం

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 29 ప్రభాతవార్త** కరళ రాష్ట్రం శబరిమలైలో వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లే భక్తుల సౌకరార్యర్థం రైల్వే శాఖ, విశాఖపట్నం నుంచి రాష్ట్రం మీదుగా కొళ్లం విశాఖపట్నంల మధ్య ప్రత్యేక వారాంతపు ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి కొళ్లాం వెళ్లే నెంబర్ 08567 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు డిసెంబర్ 04, 11, 18, 25, జనవరి 01, 08, 15 తేదీల్లో ప్రతి సోమవారం మధ్యాహ్నం 12 :55 గంటలకు బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో కొళ్లం నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08568 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు కొళ్లం నుంచి డిసెంబర్ 05, 12, 19, 26 జనవరి 02, 09, 16 తేదీల్లో ప్రతి సోమవారం రాత్రి 8:45 గంటలకు కొళ్లాం నుంచి బయల్దేరి, విశాఖపట్నంకు మంగళవారం రాత్రి 11:50 గంటలకు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గం మధ్యలో దువ్వాడ, సామర్ల కోట, రాజమండ్రి, తాడేపల్లి గూడెం, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి జోలారుపేట, సేలం ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం, కొట్టాయం, చెంగనసేరి తిరువళ్ల, చెంగనూరు, మవెలికెర, కన్యాకుల, సస్థకోట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# ప్రధానమంత్రి యశస్వి స్కాలర్‌షిప్‌లకు ఎంపికైన శ్రీచైతన్య విద్యార్థులు



చైతన్యరామ్, భీమాల సిరిల్

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** జాతీయ స్థాయిలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ద్వారా కేంద్ర సామా జిక న్యాయం, సాధికారత మం త్రిత్వశాఖ వారు దేశవ్యాప్తంగా ప్రధాన మంత్రి యంగ్ అచీవర్స్ స్కాలర్‌షిప్ అవార్డ్ స్కీమ్ ఫర్ వైబ్రెంట్ ఇండియా(పీఎం య శస్వి) ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి శ్రీచైతన్య స్కూల్ సఖినేటిపల్లి బ్రాంచ్ నుంచి భీమాల సిరిల్(ఈడబ్ల్యూఎస్ కేటగిరి) మరియు శ్రీచైతన్య స్కూల్ రాజమండ్రి ఐపీఎల్ బ్రాంచ్ నుంచి ఎ చైతన్యరామ్(ఓబీసీ కేటగిరి) స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌లు సాధించి స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. వీరి ద్దరికి ఒక్కొక్కరికి సంవత్స రానికి రూ. 1,25,000 స్కాలర్‌షిప్‌ను కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యా ర్థులకు శ్రీచైతన్య స్కూల్ డైరక్టర్ సీమ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య స్కూల్ డైరక్టర్ సీమ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, రీసెర్చ్ ఓరియంటెడ్ టీచింగ్ మెథడాలజీ, పటిష్టమైన అకడ మిక్ ప్రోగ్రామ్స్, మైక్రో లెవల్ టీచింగ్ సిస్టమ్, అంకిత భావంకారణమన్నారు.



# వైఎస్సార్సీ రాయలసీమకు ద్రోహం చేస్తోంది: సీమ టిడిపి నేతలు

**రేణిగుంట, నవంబరు 29 ప్రభాతవార్త:** వైకాపా ప్రభుత్వం రాయలసీమకు ద్రోహం చేస్తుందని రాయలసీమ టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ అభివృద్ధి హక్కుల రక్షణ కోసం రేణిగుంట పాత చెక్‌పోస్టు సమీపంలోని ఓ ప్రైవేటు హోటళ్ళలో మంగళవారం సీమ జిల్లాల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో నేతలు వైకాపా ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డిపై ఘాటుగా విమర్శలు చేశారు. ప్రభుత్వం రాయలసీమకు ఏం చేసిందంటూ ప్రశ్నించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధి కోసం 10,740 కోట్లు ఖర్చు పెట్టిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం 2,700 కోట్లు మాత్రమే ఖర్చుచేసిందన్నారు. హైదరాబాద్‌లో ఉన్న కృష్ణా, రివర్ బోర్డు ప్రధాన కార్యాలయంను రాయలసీమ వాసుల గొంతు నొక్కి కర్నూల్‌కు బదులు విశాఖపట్నంలో పెట్టడం వైకాపా ప్రభుత్వానికి రాయలసీమపై ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర, సీమ, జిల్లాల ప్రధాన నేతలు కాల్వ శ్రీనివాసులు, కోట సూర్య ప్రకాష్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, పయ్యావుల కేశవ్, కిషోర్‌కుమార్‌రెడ్డి, సోమిశెట్టి వెంకటేశ్వరులు, బీసీ జనార్ధన్‌రెడ్డి, పనబాక లక్ష్మి, బొజ్జల సుధీర్‌రెడ్డి, సుగుణమ్మ, నరసింహయాదవ్, దోమలపాటి రమేష్, రెడ్డివారి గురువారెడ్డి, సూరా సుధాకర్‌రెడ్డి, హేమలత, ఎన్‌బీ సుధాకర్‌రెడ్డి, సప్తగిరి ప్రసాద్, శ్రీధర్‌వర్మ, స్థానిక నేతలు ముని చంద్రారెడ్డి, మహబూబ్ బాషా, చెర్లోపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి, కొరియర్ రవి, అడ్వకేట్ ఉదయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో సెమీక్రిస్మస్ వేడుకల గోడపత్రికలు ఆవిష్కరణ

**జగ్గయ్యపేట, నవంబర్ 29, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ పరిధిలోని హైవే ఫుడ్‌ప్లాజా వద్ద మంగళవారం ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ సెమీక్రిస్మస్ వేడుకల గోడపత్రికలను ఆవిష్కరించారు. వత్సవాయి మండలంలోని మక్కపేట, గోపినేని పాలెం, మంగొల్లు గ్రామాల్లో నిర్వహిస్తున్న సెమీక్రిస్మస్ వేడుకలను విజయవంతం చెయ్యాలని ఈసందర్భంగా విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఫాస్టర్ జోసెఫ్, వత్సవాయి మండల



గౌరవాధ్యక్షులు ఫాస్టర్ యేసుదయ, మేకల ఆనంద్‌కుమార్, క్రైస్తవ మైనార్టీ నాయకులు ఎం సురేష్, నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ సెక్రటరీ యంద్రాతి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# డిసెంబర్ 2నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..
## జిల్లాల్లో చంద్రబాబు పర్యటన

**మంగళగిరి, నవంబర్ 29, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రివర్స్ పాలన,ప్రజలు ఎదుర్కొం టున్న బాధలు,సమస్యలు,విధ ్వంసాలపై తెలుగుదేశం పార్టీ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి? పేరిట కార్యక్రమం తలపెట్టింది.గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు జరిగే ఈ కార్యక్రమాన్ని పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఏలూరు జిల్లాలోని దెందులూరు నియోజకవర్గంలో ప్రారంభిస్తారు.వివిధ వర్గాల ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలు తెలుసు కోవడం,ప్రజలతో చర్చించడం,ప్రజల తరుపున ప్రభుత్వాన్ని నిలదీసే అంశాలతో కార్యక్రమం సాగనుంది.ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు మూడు రోజుల పాటు మూడు జిల్లాల్లో రోడ్‌షోలు, సభల్లో పాల్గొననునా ్నరు.మొదటి రోజు దెందులూరు, చింతలపూడి, రెండోరోజు పోల వరం, కొవ్వూరు, మూడో రోజు నిడదవోలు, తాడేపల్లిగూడెం నియోజకవర్గాల్లో చంద్రబాబు పర్యటించనున్నారు. డిసెంబర్ 2నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులు,అసెంబీ ్ల,పార్లమెంట్ ఇన్‌చార్జీలు,నాయకులు ఈ కార్యక్రమాన్ని తమ తమ నియోజకవర్గాల్లో మొదలు పెడతారని నారా చంద్రబాబు పిలుపునిచ్చారు.

# సుప్రీం కోర్టు తీర్పు శ్రీభాగ్ ఒడంబడికకి స్ఫూర్తి - అనంతలో భారీ ప్రదర్శన

**అనంతపురం, నవంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో** మూడు రాజధానుల విషయంలో సుప్రీం కోర్టు వ్యాఖ్యలు శ్రీభాగ్ ఒప్పంద స్ఫూర్తిని కలగజేసిందని, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం, రాజకీయ పార్టీలు, సుప్రీం కోర్టు వ్యాఖ్యలను దృష్టిలో పెట్టుకుని మూడు ప్రాంతాలను ఏక కాలంలో అభివృద్ధి చేయాలని కోరుతూ, శ్రీభాగ్ ఒప్పంద భాగస్వాములైన అనంతపురం వాసులు కీర్తిశేషులు కల్లూరు సుబ్బారావు విగ్రహం నుంచి, పప్పూరు రామాచార్యుల విగ్రహం వరకు అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి అధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పుపై తీవ్రమైన వ్యాఖ్యలు చేయడం, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పుపై ఇది వరకే మాజీ హైకోర్టు న్యాయమూర్తులైన చంద్ర, శాసన వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీవ్రమైన జోక్యంచేసుకుందని, ఇది న్యాయవ్యవస్థకు మంచిది కాదని, న్యాయవ్యవస్థ తన పరిధులు దాటినట్లేననిచెప్పడం, ఆనాడే కలకలం రేపిందాన్నరు. అయినా ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. సుప్రీం కోర్టు న్నిటి రోజు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తమ పరిధిని దాటి, రాజధానిని నిర్మిండానికి కాల పరిమితులు విధించే అధికారం ఎవరిచ్చారని, మీరేమన్నా ప్లానర్లా..? ఇంజినీర్లా..? అని ప్రశ్నించడాన్ని బట్టి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో తీర ఉప చెప్పిన ఆ నాటి జడ్జిలు ఆత్మవలోకము చేసుకోవాలని, ఇప్పటికైనా ఈ రాష్ట్రంలో అన్ని రాజకీయ పక్షాలు ఏకకాలంలో మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే ఆలోచనకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణ, కార్యదర్శి హనుమన్న, సభ్యులు వెంకటసుబ్బయ్య, కెపి.కుమార్, అశ్వర్థనారాయణ, శ్రీదేవి, రాజేశ్వరి, అనిల్‌కుమార్ గౌడ్, భాస్కర్, గంగప్ప, రెడ్డప్ప, రమేష్, నబిరసూల్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కల్లూరు సుబ్బారావు విగ్రహానికి మానవ హక్కుల భాషా పూలమాలలు వేసి ప్రదర్శనను ప్రారంభించారు. పప్పూరు రామాచార్యులు విగ్రహానికి వెంకట సుబ్బయ్య, పూలమాలలు వేసి ప్రదర్శన కార్యక్రమాన్ని ముగించడం జరిగింది.




# సర్పంచులపై బుసకొడుతున్న వైఎస్సార్సీ పతనం తప్పదు: లోకేష్

**మంగళగిరి, నవంబర్ 29, ప్రభాతవార్త :** పంచాయితీల విధులు,నిధులు మింగేసిన సర్కారు తీరుపై శాంతియుతంగా సర్పంచులు నిరసన తెలిపే కార్యక్రమాన్ని పోలీసు బలగాలతో భగ్నం చేయడం జగన్‌రెడ్డి సర్కారు నియంతృత్వ తీరుకి అద్దం పడుతోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక ్తంచేశారు.తిరుపతిలో ప్రారంభించిన "గ్రామాల అభివృద్ధికై సర ్పంచుల సమర శంఖారావం" కార్యక్రమానికి హాజరు కాకుండా చాలామంది సర్పంచులను ఎక్కడకక్కడే నిర ్భందించారని మరికొందర్ని అరెస్టు చేశారని,తిరుపతిలో పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్,ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మి ఇతర నేతలను అరెస్టు చేయడాన్ని లోకేష్ ఖండించారు.ఏపి సర్కారు ఖజానాకి మళ్లించిన రూ.8660కోట్ల ఆర్థిక సంఘం నిధులు తిరిగి సర్పంచుల పిఎఫ్ఎంఎస్ ఖాతాల్లో జమచేయాలని,గ్రామ సచివాలయాలను సర్పంచుల ఆధ్వర్యంలోనికి తీసుకురావాలని,సర్పంచులు ఏంపిటీసీలకు రూ.15వేలు,ఎంపిపీలు-జెడ్పిటీసీలకు రూ.30000లు గౌరవవేతనం ఇవ్వాలని,నరేగా నిధులు కూడా గతంలో మాదిరి సర ్పంచులకు ఇవ్వాలని,పాత పద్ధతిలోనే పంచాయతీలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలనే న్యాయమైన డిమాండ్ల సాధనకి తలపెట్టిన సర్పంచుల శంఖారావాన్ని ఉక్కుపాదంతో అణిచివేసిన సర్కారు పతనం తప్పదని హెచ్చరించారు.నిధులు,హక్కుల కోసం పార్టీలకు అతీతంగా సర ్పంచ్‌ల సంఘం,పంచాయతీ చాంబర్ చేస్తున్న న్యాయమైన పోరాటానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.



# శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 29, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో మార్గశిర మాసం సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా మంగళవారం ఆలయ స్థానాచార్యులు శ్రీ విష్ణుభట్ల శివప్రసాద శర్మ ఆధ్వర్యంలో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివార్ల కళ్యాణ్యం వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యముల నడుమ నిర్వహించడమైనది. అలాగే నిత్య పూజాధికాలైన రుద్రహోమం, కుంకుమ పూజ, శ్రీచక్ర నవావరణార్చన, సహస్ర దీపాలంకరణ తదితర పూజాధికాలు శాస్త్రోక్తంగా నిర్వహించారని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంభ తెలిపారు. అత్యధిక సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.



# గ్రామంలో కెమికల్ కాలుష్యం - ఆందోళనలో ప్రజానీకం

**జగ్గయ్యపేట, నవంబర్ 29, ప్రభాతవార్త :** కెమికల్ కర్మాగారాల కారణంగా, నిబంధనలు పాటించకుండా వాయు, జల కాలుష్యాలకు కారణమవుతున్న కర్మాగారాలపై యుద్ధప్రాతిపదికన అవసరమైన చర్యలు తీసుకుంటారా ? లేక గ్రామాన్ని ఖాళీచేసి వెళ్ళమంటారా అంటూ గ్రామీణ ప్రజానీకం ఆవేదన వ్యక్తంచేస్తోంది. మంగళవారం పదుల సంఖ్యలో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం షేర్‌మహ్మద్‌పేట నివాశితులు సిఎం, పిఎస్, జిల్లా కలెక్టర్ డిల్లీరావు, తదితర సంబంధిత ఉన్నతాధికారులతోపాటుకు విజ్ఞప్తిచేశారు. షేర్‌మహ్మద్‌పేట గ్రామ పంచాయితీ పరిధిలో రామచంద్రునిపేట గ్రామానికి పోవు మార్గంలో గ్రామానికి 1.5 కి.మీటర్ల దూరంలో, గ్రామ హైస్కూలుకు అర కిలోమీటర్ సమీపంలోగల గ్రీన్‌టెక్ ఎన్విరోసొల్యూషన్స్ కంపెనీ వలన కాలుష్యాన్ని భరించ లేక పోతున్నామని ప్రజలు వినతిపత్రంలో పేర్కొన్నారు. పనికి రాని వ్యర్థ పదా ర్థాలను తీసుకువచ్చి వాటిని బాగామండించి



రసాయాలు తయారుచేస్తున్నారని, ఈప్రక్రియలో విషవాయువులు వెలువడుతున్నాయని వివరించారు. వ్యర్థాలను భూమిలోకి వదులు తుండటం వలన భూగర్భ జలాలు రంగు, వాసన మారిపోయి కనీసం మొక్కలకు పోసేందుకు కూడా ఉపయోగపడని విధంగా బోరుపంపుల నుండి కెమికల్‌తో కూడిన నీరు వస్తుందని వివరించారు. ఇటీవల విషవాయువుల కారణంగా హైస్కూలు బాలలు కళ్ళు తిరిగి పడిపోవటం, వాంతలు చేసుకోవటంతో తీవ్ర అస్వస్థతతకు లోనై ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందాల్సి వచ్చిందని గుర్తుచేశారు. తాము ఎన్నిసార్లు ఫిర్యాదుచేసినా మా ఆరోగ్యం గురించి పట్టించుకునేవారు లేకపోయారని, సరైన అనుమతులు కూడా లేకుండా కర్మాగారం నడుపుతున్నారని ఆరోపించారు.



నగరంలోని చినవాల్తేరు, ఈస్ట్‌పాయింట్ కాలనీలో వున్న షిరిడి సాయిబాబా ఆలయంలో సుబ్రమ్మాణ్య షష్ఠి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. (ప్రభాతవార్త-విశాఖపట్నం)

## శ్రీభీమేశ్వరస్వామి వారి ఆలయంలో వల్లీదేవసేన

అల్లిపురం, నవంబర్ 29, ప్రభాతవార్త

వన్‌టౌన్ ఏరియాలో వేంచేసిన శ్రీ భీమేశ్వర స్వామి, రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఉపాలయంలో వేంచేసిన ఉన్న వల్లి దేవసేన సమేత శ్రీసు బ్రహ్మణ్యస్వామి వారి ఆల యంలో శ్రీస్వామివారికి అత్యంత ప్రతీకరమైన సు బ్రహ్మణ్య షష్ఠిని పురస్కరించుకొని ఆలయ అర్చకులు మురళీవారి బృందం అత్యంత వైభవంగా శ్రీ స్వామివారికి విశేష అభిషేకాలు, వివిధ రకాల పండ్లు రసములు, విశేష ఫలములతో అనేక రకములైన మిగతా11లో





### హౌసింగ్ డే విధిగా నిర్వహించి, యజ్ఞంలా

# పేదవారి ఇళ్ల నిర్మాణం జరగాలి

### రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



అనకాపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

హౌసింగ్ సంబంధించి ప్రతి మండలాలకు ఉన్న ప్రత్యేక అధికారుల పనితీరు మరింత బాధ్యతగా పనిచేయాలని, హౌసింగ్ డే విధిగా ఇళ్ళ నిర్మాణం జరగాలని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. అనకాపల్లి జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన జిల్లా గృహనిర్మాణ శాఖ సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, మంత్రి గుడివాడ అమర్నాధ్, ఎంపీ సత్యవతి, ఎమెమ్మెల్యేలు ఆదీప్‌రాజ్, పాయకరావుపేట గొల్ల బాబూరావు, సంబందిత జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### యు.డి.ఎ ప్రాంత ప్రజలకు

# సొంత స్థలాల్లో గృహ నిర్మాణానికి అనుమతి

-జిల్లాలో మంత్రులు చెప్పిన విషయాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు-జిల్లాలో గృహ నిర్మాణం జెట్ స్పీడ్‌తో జరగాలి

-సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలి : గృహ నిర్మాణ శాఖామంత్రి జోగీ రమేష్

అనకాపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ప్రాంతంలో స్వంత స్థలం కలిగి ఉన్న పేదలకు ఇంటి అనుమతిస్తామని గృహ నిర్మాణ శాఖామంత్రి జోగి రమేష్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశం మందిరంలో పేదలందరికీ ఇళ్ళు పథకంలో గృహ నిర్మాణాల ప్రగతిపై ఆయన సమీక్ష నిర్వహించారు. మంత్రి ఈ నేపధ్యంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 21 లక్షల ముప్పై వేల ఇల్లు నిర్మాణం జరుగుతున్నదని తెలిపారు. దేశంలో మంజూరు చేసిన ఇళ్లలో 20 శాతం ఆంద్రప్రదేశ్‌కి వచ్చాయని చెప్పారు. ప్రతి శనివారం హౌసింగ్ డే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అధికారులు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. ఉత్తరాంధ్ర ముఖ ద్వారమైన అనకాపల్లి జిల్లా అభివృద్ధిలో ముందుండాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందరికీ ఇల్లు సమకూర్చే బాధ్యత తీసుకోవాలన్నారు. సొంత ఇల్లు పొందిన పేదలందరికీ ముఖ్యమంత్రితో పాటుగా అధికారులను ప్రశంసిస్తారన్నారు. వచ్చే 7 నెలల్లో గృహ నిర్మాణాలు జెట్ స్పీడ్‌తో జరగాలన్నారు. నిధులు కొరత లేదని వెంటనే బిల్లుల చెల్లించడం జరుగుతున్నదని చెప్పారు. జిల్లా మంత్రులు బూడి ముత్యాల నాయుడు, గుడివాడ అమర్నాధ్, తెలిపిన విషయాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. నియోజవర్గం ప్రత్యేక అధికారులు ఎమ్మెల్యేలను కలిసి గృహ నిర్మాణంలో ఎదురయ్యే సమస్యలు తెలియజేయాలని వారి సలహాలు సూచనలు పాటించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి జిల్లాలో వివిధ మండలాల్లో ఇళ్ళ నిర్మాణాల పురుగతిని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గృహనిర్మాణ ప్రత్యేక కార్యదర్శి అజయ్‌జైన్ ప్రారంభోపన్యాసమిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేదలకు ముందుగా ఇళ్ళ పట్టాలు మంజూరు చేయడం మూలంగానే మన దేశంలో మంజూరైన ఇళ్లలో 20 శాతంమిగతా11లో





# తంగెడుబిల్లిలో జగనన్న కాలనీ నిర్మాణాలపై పర్యవేక్షణ

### గృహ నిర్వావాణ శాఖ మంత్రి జోగీ రమేష్

అల్లిపురం, నవంబర్ 29, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న ప్రతీ పేదవాడి సొంతింటి కళ అయిన జగనన్న ఇళ్ళు కాలనీలు నిర్మాణాలు పనులు ఏవిధంగా సాగుతున్నాయని తెలుసుకొనుటకై మంగళవారం ఆనందపురం మండలం తంగేడుబిల్లి పంచాయితీలో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు నేతృత్వంలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పరిశీలించారు. పరిశీనలో భాగంగా





లబ్ధిదారులకు ఇచ్చిన ఇళ్ళు నిర్మాణాలు ఎంత వరకూ చేపట్టారు వీరికి నావాశానుగుణంగా సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ విద్యుత్ సరఫరా తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఇళ్ళు నిర్మాణాలు చేపట్టే కాంట్రాక్టర్‌లతో ప్రభుత్వ అధికారులతో ఇళ్ళు నిర్మాణాలు విషయంపై చర్చించడం జరిగింది. అనంతరం మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోనే పేదవాడికి సొంతింటి కళ నేరవేర్చడం గొప్ప ప్రక్రియ అని ఆనంద్‌పురంలో సుమారుగా 16వేలకు పైగా ఇళ్ళు స్థలాలు ఇచ్చి ఇళ్ళు కట్టించి ఇవ్వడం సుమారుగా అది కేవలం ఒక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే చెందిందని అన్నారు. అనంతరం ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ జగనన్న ఇళ్ళు పట్టాలు ఇవ్వడమేమిగతా11లో

# నేవీ డే నేపథ్యంలో కో ఆర్డినేషన్ సమావేశం

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖ నగరంలో వచ్చేనెల 4వ తేదీన నేవీ డే సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ పోలీస్ అధికారులతో మంగళవారం కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో రాష్ట్రపతి విశాఖ పర్యటనలో పరస్పరం చేపట్టాల్సిన చర్యలు, ట్రాఫిక్, లైటింగ్, బారికేడింగ్, పార్కింగ్, ఐడి పాసులు తరితర అంశాలు చర్చించారు. ఈ సమావేశంలో నేవీ అధికారులు ఉదయ్ అగర్వాల్ డి.సి.పి 1 సునీల్ సుమిత్ గరుడ్ క్రైమ్ డి.సి.పి.జి నాగన్న, ఏడి.సి.పి ఎం ఆర్. కే. రాజు ఏ.డి.సి.పిడి గంగాధర్ ఏడి. సి.పి అరిపుల్లా ఏ. సి.పిఐలు, ఆర్,ఐలు అరిపుల్లా ఏ.సి.పిలు,సి.ఐలు, ఆర్.ఐలు, ఇతర అధికరులూ పాల్గొన్నారు



# 75వ వార్డు సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం





11లో

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ళు మంజూరు

### ఉత్తర నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష



ప్రభాతవార్త, విశాఖపట్నం

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ళు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని మాధవస్వామి కల్యాణ మండలం మాధవధారలో పలు అభివృద్ధి పనుల పురోగతిపై జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు, డిప్యూటీ మేయర్ కె.సతీష్‌తో కలిసి అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో చాలా పనులు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సుమారు 27 సమస్యలు మిగతా11లో

# 86వ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



గాజువాక, నవంబర్ 29, ప్రభాతవార్త

గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి 86వ వార్డు పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. కూర్మన్నపాలెంలో భరత్‌నగర్ కాలనీ, వుడా ఫేస్-7 కాలనీలలో అబివృద్ధి చేసిన పార్కులను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు కార్యదర్శి, 86వ వార్డులో ఇంచార్జి దామా సుబ్బారావు, వార్డు ప్రెసిడెంట్ మెడికల్‌బాబు, చేగొండి శ్రీను, పట్నాయక్, నిర్మలమ్మ, పెంటారావు, మెహన్, పరదేశి, సాయి, దేవా, మేస్త్రి శ్రీను, ప్రసాదు, మూర్తి , ఆర్మీ రాజు, కాశీం, నజీం , చోటు, కాలనీ పెద్దలు, మహిళలు వార్డు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# పంచకర్లకు శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ శ్రేణులు





అల్లిపురం, నవంబర్ 29, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమించబడిన పంచకర్ల రమేష్‌బాబుకు మంగళవారం శుభాకాంక్షలు తెలిపిన వారు బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధకార్, గాజువాక నియోజవకవర్గం ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి, పార్టీ ముఖ్యనాయకులు రవిరెడ్డి, సతీష్‌వర్మ, కాశి, బంగారయ్య, కార్పొరేటర్లు తోట పద్మావతి, ఉరుకుటి నారాయణరావు, అప్పలరత్నం విల్లూరి భాస్కర్‌రావు, చెన్న జానికిరామ, బోద్దు నరసింహపాత్రుడు, ఊరుకుటి చందు, రాజాన రామారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యూవి ఎన్ ఎం రాజా, మాజీ కార్పొరేటర్ హేమలత, వెంగలరావు, కొప్పళవెంకటరావు, ఉమామహేశ్వర్‌రావు, విజేఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, కార్యవర్గం సభ్యులు జిల్లా పద్మశాలి అసోసియేషన్ నాయకులు చిక్క సత్యనారాయణ, కోలిపాక అప్పారావు, శ్రీను, క్లఊరు సత్యప్రసాద్, పార్టీ ముఖ్య నాయకులు మదాడ్ల మణికంఠ, చోద్దేటి గంగా మహేష్, బొద్ద గోవింద్, దుప్పలపూడి శ్రీనివాసరావు, మద్దాల అప్పారావు, నాగిశెట్టి శ్రీను, ధర్మల శ్రీను తదితరులు పాల్గొన్నారు.







## పంచకర్ల రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వైకాపా శ్రేణులు



ఆరిలోవ, నవంబర్ 29, ప్రభాతవార్త

విశాఖ జిల్లా అధ్యక్షులుగా నియమించబడిన పంచకర్ల రమేష్‌బాబును వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యలయంలో మంగళవారం 10వ వార్డు వైకాపా శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి సాలుతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, 10వ వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు, బొండా శ్రీను, గోవింద్, హరిబాబు, నాగేశ్వరరావు, యుగంధర్, కృష్ణ, దుర్గారావు, గురువులు తదితరులు పాల్గొన్నారు.



## చినగదిలి సాయిబాబా ఆలయంలో సుబ్రహ్మణ్య షష్ఠి

ఆరిలోవ, నవంబర్ 29, ప్రభాతవార్త

చినగదిలి శ్రీశ్రీశ్రీ నార్త్ షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో మంగళవారం సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి. వెకువజామున 4 గంటల నుండి పంచామృత అభిషేకాలు, పాలాభిషేకాలు, విశేష పూజలు ఆలయం పురోహితులు నగేష్ వర్మ నిర్వహించారు. ఆలయ చైర్మన్ వానపల్లి అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆరిలోవ, చినగదిలి, పెదగదిలి ప్రాంతాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## లగిశపల్లిలో ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన



పాడేరు, నవంబర్ 29,ప్రభాతవార్త

పాడేరు మండలం లగిశపల్లి సచివాలయం వద్ద నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు ఉచితంగా బిపి,షుగర్ నరీక్షలతో పాటు ఈసిజి వంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరం విశాఖపట్నంకు చెందిన మెడికవర్ ఆస్పత్రి యాజమాన్యం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. సుమారు మూడు వందలమంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ వైద్యశిబిరంలో వైద్య నిపుణులు డాక్టర్ బి.తేజశ్విని,డాక్టర్ లక్ష్మి గాయత్రి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేసారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎంపిడిఒ కె.నవీన్‌సాయి, క్యాంప్ కో ఆర్డినేటర్ హరి,క్యాంప్ ఇన్‌చార్జి సతీష్,లగిశపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ, ఎంపిటిసి లకే రామకృష్ణ పాత్రుడు,పసుపుల సత్యనారాయణ,ప్రధానోపాధ్యాయులు ఎస్.లోహితాస్యుడు, సిహెచ్ శివసాయి,ప్రకాష్, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, స్కూల్ స్టాఫ్,ఆశ వర్కర్లు,వాలంటీర్లు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయితీలకు జమచేయవలసిన నిధులు వెంటనే జమచేయాలి

### పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు



పాడేరు, నవంబర్ 29,ప్రభాతవార్త

గ్రామాలు అభివృద్ధికై సర్పంచుల సమర శంఖారావంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చాంబర్ ఆధ్వర్యంలో అలిపిరి నుంచి తిరుమల వరకూ కాలినడకన సర్పంచుల మెట్ల పాదయాత్ర మంగళవారం ప్రారంభించిన్నట్లు సమయంలో పోలీసులు యాత్రను అడ్డుకొని యాత్రను భగ్నం చేస్తూ చంద్రగిరి సర్కిల్ రామచంద్రాపురం పోలీస్ స్టేషన్‌కు ఉదయం తరలించి సాయంత్రం విడిచి పెట్టారని ఇది చాలా అన్యాయమని పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు పేర్కొన్నారు. సర్పంచుల 12 డిమాండ్లను నెరవేర్చాలని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని శ్రీ వెంకటేశ్వర స్వామి వద్దకు పాదయాత్రగా వెళ్లి ప్రార్థించడానికి వెళితే ఆ యాత్రను పోలీసులతో భగ్నం చేయించడం దుర్మార్గమైన చర్యని బొర్రా నాగరాజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం 14, 15వ ఆర్థిక సంఘం ద్వారా 12918 గ్రామ సర్పంచులకు పంపిన రూ/-8,660 కోట్లు తిరిగి వెంటనే పంచాయితీల సర్పంచుల ఖాతాలో ప్రభుత్వం జమ చేయాలని, గ్రామ సచివాలయాలు సర్పంచుల ఆధ్వర్యంలోకి తీసుకురావాలని, సర్పంచులు, ఎంపిటిసిలకు గౌరవ వేతనం 15వేల రూపాయలకు ఇవ్వాలని పాత పద్ధతిలో పంచాయితీలకు ఉచితంగా విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శాంతి యుతంగా పాదయాత్ర చేపట్టినప్పుడు యాత్రను భగ్నం చేయడం దారుణమని బొర్రా నాగరాజు అన్నారు. చామచంద్రాపురం పోలీస్ స్టేషన్‌కు పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మిముత్యాలరావు, పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రుప్రతాప్‌రెడ్డి సర్పంచులు, ప్రతినిధులు, చాంబర్ ప్రతినిధులు, తదితరులను స్టేషన్‌కు తరలించి సాయంత్రం విడిచిపెట్టినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు తెలిపారు.

## విద్యార్థుల మరణాలకు అధికారులదే బాధ్యత

### హాస్టళ్లలో హెల్త్ వర్కర్లను నియమించాలి -మండల టిడిపి నేతలు



కొయ్యూరు, నవంబర్ 29, ప్రభాతవార్త

హాస్టళ్లలో జరుగుతున్న విద్యార్థుల మరణాలకు ఆయా పాఠశాలల యాజమాన్యాలతో పాటు ఐటిడిఎఅధికారులే పూర్తిబాధ్యత వహించాలని మండలటిడిపి ప్రధానకార్యదర్శి తోటదొరబాబు, టిఎన్ఎస్ఎఫ్అధ్యక్షులు పోటుకూరి సన్యాసిరావు అభిప్రాయపడ్డారు. మంగళవారం మండల టిడిపినేతలు గొలిసింగితమ్మిబాబు, రామ్మూర్తి, వెంకన్నలతో కలిసి విలేఖరులతో మాట్లాడుతూ పాడేరు గురుకులంలోని మొదటిసంవత్సరం చదువుతున్న బాలిక కంటిపాటితోచెట్ మృతిచెందడం బాధాకరమన్నారు. మొన్నటికిమొన్న పాడేరు ఆశ్రమపాఠశాలలోనూ, తాజంగి కెజిబివిలోనూ విద్యార్థులు మృతిచెందిన విషయాన్ని గుర్తుచేసారు. విద్యార్థులవల్ల, వారి ఆరోగ్యంపట్ల పర్యవేక్షణలోపం పూర్తిగా ఉందని, దీనికి పాఠశాలల యాజమాన్యాలు, ఐటిడిఎఅధికారులు బాధ్యతవహించాలన్నారు. ఆశ్రమాల్లో మెనూ సక్రమంగా లేకపోవడం ఒకకారణమని, ప్రజాప్రతినిధులైన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎంపి మాధవి ఏమాత్రం స్పందించకపోవడం విడ్డూరమన్నారు. మృతుల తల్లిదండ్రులకు న్యాయచేయాలని డిమాండ్‌చేస్తూ, హాస్టళ్లలోనికి వెళ్లకుండా నిబంధనలు విధించడం సమంజసంకాదన్నారు.

## ఆడంబరంగా ఉమ్మడి జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీలు

### ప్రారంభించిన డిడి, ఎంపిపి - రాష్ట్రస్థాయి పోటీలకు 60 మంది ఎంపిక



కొయ్యూరు, నవంబర్29, ప్రభాతవార్త

మంగళవారం మండలకేంద్రంలోని కొయ్యూరు గిరిజనసంక్షేమబాలుర ఆశ్రమ పాఠశాల1 కేంద్రంగా ఉమ్మడి విశాఖ జిల్లాస్థాయి అండర్14, అండర్17 రెజ్లింగ్‌పోటీలు ఆడంబరంగా సాగాయి. పాడేరు టిడబ్ల్యుటిడి కొండలరావు, ఎంపిపి బడుగురమేష్ ముఖ్యఅతిధులుగా పాల్గొని ప్రారంభించిన ఈ రెజ్లింగ్ పోటీల్లో ఉమ్మడి జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన మొత్తం 225మంది విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొనగా, వారిలో 60మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. త్వరలో చిత్తూరుజిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఈ 60మంది విద్యార్థులు పాల్గొంటారు. ఈ సంధర్భంగా డిడి ఐ.కొండలరావు, ఎంపిపి బడుగు రమేష్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు రెజ్లింగ్‌లో చూపిస్తున్న ప్రతిభ అబ్బురపరుస్తోందని, భవిష్యత్‌లో



గిరిజన విద్యార్థులు మరింతస్థాయి పోటీల్లోరాణించి ఉన్నతశిఖరాలను అధిరోహిం చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తహశీల్దార్ తిరుమలరావు, ఎంఇఒ బోడంనాయుడు, ఎటిడబ్ల్యుఒ క్రాంతికుమార్, కొయ్యూరు సర్పంచ్ మాకాడబాలరాజు, స్థానికపాఠశాల హెచ్ఎం బిఎస్‌మూర్తి, పిడిలు అంబటినూకరాజు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు సిఎహెచ్‌పాఠశాల హెచ్ఎం మూర్తి, డిప్యూటివార్డెన్ భోజనవసతి కల్పించారు. అటుపై టిడబ్ల్యుడిడి కొండలరావును స్థానిక ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు దుశ్శాలువా కప్పి సన్మానించారు. ఇదిలా ఉండగా అటుపై డిడి మండల కేంద్రంలోని హాస్టళ్లను, కాకరపాడు పోస్టుమెట్రిక్ హాస్టల్‌ను సందర్శించారు.

## ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతాయి : మంత్రి అమర్నాథ్



అనకాపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

అనకాపల్లి మండలం అల్లిఖాండుపాలెం గ్రామం నందు రాష్ట్ర ఐటి పరిశ్రమల మంత్రి అమర్నాద్ గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండపీపీ గొలుసూరిబాబు, జానికిరామ్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతం సుగంధ ద్రవ్యాల సాగుకు నిలయం

### జిల్లాపరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర





అరకులోయ, నవంబర్ 29, ప్రభాతవార్త

గిరిజన ప్రాంతం సుగంధ ద్రవ్యాల సాగును నిలయమని ఉమ్మడి విశాఖ జిల్లాపరిషత్ అధ్యక్షురాలు జల్లిపల్లి సుభద్ర అన్నారు. మంగళవారం స్థానిక ప్రయివేటు హోటల్‌లో నిర్వహించిన మిరియాలు ఉత్పత్తులు కొనుగోలుదారుల, విక్రయదారుల రెండు రోజులు సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీచైర్మన్ సుభద్ర మాట్లాడుతూ సుగంధ ద్రవ్యాల సాగుకు గిరిజన ప్రాంతం అనుకూలంగా ఉంటుందని, దీనిని ప్రోత్సహిస్తే అల్లూరి సీతారామరాజు జిల్లా కేరళాను మించి పోతుందని చెప్పారు. గిరిజనులు అడవిపై ఆధార పడి జీవిస్తుంటారని అన్నారు. విపరీత వాతవరణ పరిస్థితులలో మిరియాలు, పసుపు, తేనే, కరక్కాయ వంటి అటవీ ఉత్పత్తులు సేకరించి గత్యంతరం లేక దళారులకు విక్రయించాల్సి వస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఐటిడిఏ సహకారంతో అంతర్జాతీయ ఖ్యాతిని ఆరి ్జంచే విధంగా సేంద్రీయ కాఫీ, మిరియాలను సాగు చేస్తున్నారని చెప్పారు. గిరిజనుల నుండి కాఫీ, మిరియాలు, పసుపు ఉత్పత్తులను కొనుగోలు చేయాలని సూచించారు. ప్రతీ ఆరు నెలలకు ఒకసారి కొనుగోలు విక్రయదారుల సదసుసలు నిర్వహించడం వలన దళారీ వ్యవస్థ తగ్గుముఖం పడుతుందని చెప్పారు. గిరిజన ప్రాంతంలో అటవీ ఉత్పత్తులు క్రయ, వి క్రయాలు జరిగితే గిరిజనులకు గిట్టుబాటు ధర అందుతుందన్నారు. జిల్లాలో అటవీ ఉత్పత్తులు దేశ సంపదగా మార్చడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లాకలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ఉత్పత్తులు చేతికి వచ్చిన వెంటనే విక్రయించ కుండా కొంతకాలం వేచి ఉంటే మంచి ధర వస్తుందని చెప్పారు. గిరిజన రైతులకు మార్కెటింగ్ సదుపాయాల కల్పనలో తగిన విధంగా సహాయ సహకారాలు అందించాలని కొనుగోలు దారులకు సూచించారు. మిరియాలకు కాఫీ కంటే అధిక ధర లభిస్తుందన్నారు. ఏజెన్సీలో 4800 మెట్రిక్ టన్నుల మిరియాలు, 90 వేల మెట్రిక్ టన్నుల పసుపు ఉత్పత్తి చేస్తున్నారని చెప్పారు. కాఫీ పళ్ళను గ్రేడింగ్ చేస్తే 60 రూపాయలకు విక్రయించవచ్చునన్నారు. మిరియాలకు కిలో 400 నుంచి 450 వరకు మార్కెట్‌లో ధర పలుకుతోందని చెప్పారు. రైతు ఉత్పత్తి దారుల సంఘాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఏజెన్సీలోని మండలానికి రెండు గ్రామాలను ఎంపిక చేసి మిరియాలు క్రయ విక్రయాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ గిరిజన రైతులకు ఆర్థిక సహాయం అందించి గిరిజన ఉత్పత్తులను కొనుగోలు చేయాలని సూచించారు. మండలంలో 30 వేల హెక్టార్లలో కాఫీ, 8 వేల హెక్టార్లులో మిరియాలు సాగు చేస్తున్నారని తెలిపారు. గత ఏడాది 15 వందల టార్పాలిన్లు, 80 మిరియాల నూర్పిడి యంత్రాలను రైతులకు పంపిణీ చేసినట్లు ఈ సందర్భంగా తెలియజేసారు. మిరియాల సేకరణకు నిచ్చెనలు సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారని ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు మాట్లాడుతూ 9 మండలాల్లో గిరిజన రైతులు మిరియాలు సాగు చేస్తున్నారని చెప్పారు. జిల్లా పరిదిలో స్పైసెస్ బోర్డు కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులకు నాణ్యమైన ఉత్పత్తులు చేసే విదంగా అవగాహన కలి ్పంచాలన్నారు. దళారీ వ్యవస్థ నిర్మూలనకు చర్యలు చేపట్టాలని చెప్పారు. అనంతరం కొనుగోలు దారులు, విక్రయదారులు గిరిజన రైతులతో గిట్టుబాటు ధరలపై జిల్లా కలెక్టర్ చర్చించారు. ఈ కార్యక్రమంలో సుగంధ ద్రవ్యాల బోర్డు డిప్యూటి డైరెక్టర్ డాక్టర్ జోజి మాధ్యూ, నితిన్ జోయ్, ఎన్‌సిడిసి రీజనల్ డైరెక్టర్ వి కె దుబాసి, సహాయ సంచాలకులు వి వి జీషన, సీనియర్ ఫీల్డు అధికారి బొద్దు కళ్యాణి, ఫుడ్ అండ్ ఆగ్రో మేనేజర్ వినయ్ సింగ్, పద్మాపురం సర్పంచ్ పెట్టిలి సుస్మిత, అరకు ఎంపిపి ఉషారాణి, ఎంపిటిసి కిల్లో కుమారి, పలువురు కొనుగోలుదారులు, గిరిజన రైతులు పాల్గొన్నారు.

## రెండవ విడత ఇళ్ల పట్టాల పంపిణీ



గాజువాక, నవంబర్ 29, ప్రభాతవార్త

జీవీఎంసీ 67వ వార్డు పెంటయ్యనగర్ సచివాలయంలో రెండవ విడత ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. అర్హులైన లబ్ధిదారులకు ముఖ్య అతిధిగా హాజరయిన డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రతీ పేదవాడికి ఇల్లు ఇవ్వాలనే ఉద్దేశ్యంతోనే ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టారని అర్హులైనవారందరికీ తప్పకుండా వస్తాయని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు పల్లా పెంటారావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## గీతం ఆటోమొబైల్ అప్లికేషన్ శిక్షణ ముగింపు



రుషికొండ, నవంబర్ 29, ప్రభాతవార్త

ఇంజనీరింగ్ సైన్స్ పరిశోధనలను ప్రోత్సహించడానికి అధ్యాపకులలో విద్యార్థులలో అవగాహన పెంచడానికి భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) ఏపీలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ద్వారా నిర్వహిస్తున్న స్తుతి కార్యక్రమంలో భాగంగా గత వారం రోజులుగా అధ్యాపకులకు నిర్వహిస్తున్న అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ అండ మ్యానుఫ్యాక్చరింగ్ మెథడ్స్ ఫర్ ఆటోమొబైల్ అప్లికేషన్ ్స శిక్షణ మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏయు మెరైన్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొ.వి వి ఎస్ ప్రసాద్ ముఖ్య అతిదిగా హజరై శిక్షణ పూర్తిచేసుకున్నవారికి సర్టిఫికేట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు నిరంతరం అధ్యయనం ద్వారా నైపుణ్యాలను పెంచుకోవాలని అందుకు స్తుతి వంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. గీతం మెకానికల్ ఇంజనీరింగ్ అధిపతి ప్రొ.వి శ్రీనివాస్ మాట్లాడుతూ గీతంలో జరుగుతున్న పరిశోధనలు అయన వివరించారు. ప్రాజెక్టు కోఆర్డినేటర్ డా.బళ్ళ శ్రీనివాసప్రసాద్ మాట్లాడుతూ గీతం స్తుతి ప్రాజెక్టులో నిర్వహించిన శిక్షణకు 4 రాష్ట్రాలకు చెందిన 32 మంది హజరయ్యారని తెలిపారు.న రానున్న రోజులలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో వృత్తి విద్యా కళాశాలలలోని విద్యార్థులకు అధ్యాపకులకు మరో 6శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. స్తుతి ప్రాజెక్టు నిర్వహణ ద్వారా భారత శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) గీతం ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ యూనిట్‌గా గుర్తించిందని తెలిపారు. భవిష్యత్తులో వివిధ కళాశాలలు చేపట్టే పరిశోధనా ప్రాజెక్టులను గీతంలో సమీక్షించి డిఎస్‌టి అనుమతికి పంపడం జరుగుతుందని వెల్లడించారు. అధ్యాపకులలో పరిశోధన కాంక్షను పెంచడం స్తుతి ప్రాజెక్టు అంతిమ లక్ష్యం అని ఆయన తెలిపారు. కార్యమ్రంలో శిక్షణ కార్యక్రమం కోఆర్డినేటర్ ప్రొ.డి శివప్రసాద్ డా. వి ఎన్ ఎన్ వెంకటరమణ, కార్యదర్శి డాక్టర్ పి శ్రీనివాసరావు, డా.సిహెచ్ శోభ పాల్గొన్నారు.

## విశాఖపట్నం - అరకు మధ్య ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, నవంబర్ 29 ప్రభాతవార్త

పండుగ రోజులు దృష్ట్యా డిమాండ్‌ను దృష్టిఒల ఉంచుకుని పర్యాటకులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి ఈస్ట్ కోస్ట్ రైల్వే విశాఖపట్నం -అరకు- విశాఖపట్నం మధ్య 3 డిసెంబర్ నుంచి 22 జనవరి వరకు ప్రతి శని, ఆది వారాల్లో దిగువ వివరించిన విధంగా ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించింది. రైలు నెం.08501 విశాఖపట్నం - అరకు ప్రత్యేక రైలు 3 డిసెంబర్ నుంచి 22 జనవరి వరకు శని, ఆది వారాల్లో 8.30 గం.కు విశాఖపట్నం నుంచి బయలుదేరి 11.30 గం.కు అరకు చేరుకుంటుంది. తిరుగు దశలో రైలు నుం. 08502 అరకు-విశాఖపట్నం ప్రత్యేక రైలు 3 డిసెంబర్ నుంచి 22 జనవరి వరకు శని, ఆది వారం మధ్యాహ్నం 2గం.కు అరకులో బయలుదేరుతుంది. ఇది విశాఖపట్నం సాయంత్రం 6గం.కు చేరుకుంటుంది. ఈ జంట రైళ్లలో ఐదు సెకండ్ క్లాస్ కోచ్‌లు, ఏడు జనరల్ క్లాస్ కోచ్‌లు, రెండు సెకండ్ క్లాస్ కమ్ లగేజీ కోచ్‌లు ఉంటాయి. ఈ జంట రైళ్లు విశాఖపట్నం- అరకు స్టేషన్ల మధ్య సింహాచలం, కొత్తవలస, బొర్రా గుహలు వద్ద ఆగుతాయి. ఈ ప్రత్యేక రైళ్లను ప్రజలు వినియోగించుకోవాలని సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి తెలిపారు.

## అత్యంత వైభవంగా శ్రీసుబ్రహ్మణేశ్వరస్వామి వారి కళ్యాణం



అల్లిపురం, నవంబర్ 29, ప్రభాతవార్త

రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల దేవాదాయ ధర్మదాయ శాఖ శ్రీ శివరామకృష్ణ దేవాలయం ప్రాంగణంలో ఉపాలయంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రతీకరమైన సుబ్రహ్మణ్య షష్టిని పురస్కరించుకొని ఆలయ అర్చకులు బులుసు సాయికృష్ణ శర్మ వారి బృందం అత్యంత వైభవంగా వార్షిక కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. స్వామివారి కళ్యాణతోత్సవంలో దంపతులు పాల్గొని కళ్యాణోత్సవంలో దంపతలు పాల్గొని కళ్యాణోత్సవం జరిపించుకున్నారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ వ్యాఖ్యతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బండారు ప్రసాద్, శేష వస్త్రములు, అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది, మన్మధరెడ్డి పాల్గొన్నారు.

## క్రీడా సంబరాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



నక్కపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేవిధంగా క్రీడాకారులకు ఎప్పుడూ మంచి జరిగేలా చూస్తుందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో 2022 క్రీడాసంబరాలు పోస్టర్‌ను ఆవిష్కరణ చేశారు. క్రీడలు పర్యాటకశాఖామంత్రి ఆర్‌కె రోజా అలాగే చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి క్రీడాకారులకు మంచి భవిష్యత్‌కు ఉపయోగపడేలా పలు కార్యక్రమాలు నిర్వహించే క్రమంలో వారు మాట్లాడుతూ క్రికెట్ బాట్మింటన్ ఖోఖో కబడ్డీ క్రీడా అంశాల్లో జిల్లా జోనల్ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులకు 50 లక్షల నగదు బహుమతి ఇవ్వనున్నట్టు జిల్లా స్పోర్ట్సు ఆథారిటీ అధికారి నగిరెడ్డి సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ పిడి కుందూరురాజు, కోచ్‌రాంబాబు, హాకీ కార్యదర్శి కొల్నాటి తాతాజీ నానాజీ పాల్గొన్నారు.

## కేరళ సాయిహాస్టల్‌కు నక్కపల్లి హాకీ క్రీడాకారుడు ఎంపిక



నక్కపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త

నక్కపల్లి బిఎస్‌హాకీ క్రీడాకారుడు 10వ తరగతి చదువుతున్న అల్లాడ దుర్గాప్రసాద్ కొల్లాం సాయి హాస్టల్‌కు ఎంపికైనట్టు బిఎస్ హాకీఫౌండర్ సూరిబాబు అలాగే కార్యదర్శి కొల్నాటి తాతాజీ తెలిపారు. గత మే నెల 10,11,12 తేదీల్లో కేరళ రాష్ట్రం కొల్లాం లాల్‌బహుదూర్ స్టేడియంలో అండర్-14 హాకీ సెలక్షన్సులో దుర్గాప్రసాద్ మంచి ప్రతిభ కనపరచడంతో ఎంపికైనట్టు తెలిపారు. నక్కపల్లికి హాకీ క్రీడాకారులు ఇలా ఎన్నో విజయాలు సాధించాలని అలాగే మంచి భవిష్యత్ ఉండాలని అధ్యక్షులు చిన్న అప్పారావు అన్నారు. ఈ సంధర్భంగా కోచ్ రాంబాబు రంజిత్ కొల్నాటి నానాజీ, రామచంద్రరావు, ప్రసాద్, స్కూల్ పిడిరాజు, గ్రామపెద్దలు క్రీడాకారులు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

## రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలే వైఎస్సార్ పార్టీని గెలిపిస్తాయి - వీసం రామకృష్ణ



నక్కపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలే వైఎస్సార్ పార్టీని గెలిపిస్థాయని ఓటర్ల వద్దకు వెళ్ళి ఓటువేయమని అడిగే హక్కు ఒక్క వైఎస్సార్ పార్టీకే ఉందని రాష్ట్రకాపు కార్పొరేషన్ డైరెక్టర్ విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు వీసం రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా వీసం రామకృష్ణ నక్కపల్లిలో విలేకరులతో మాట్లాడారు. విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకునిగా తనను నియమించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అలాగే పార్టీరాష్ట్రప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డికి, పార్టీ జిల్లా కో-ఆర్డినేటర్ సుబ్బారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కరణం ధర్మశ్రీలకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తనకు అప్పగించిన బాధ్యతలను నెరవేర్చేందుకు అవిరామంగా శ్రమిస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీ ప్రజల ఆశీస్సులతో అన్ని స్థానాలలోనూ అభ్యర్థులు గెలుపొందుతారన్న ఆశాభావం వీసం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఎన్నికల పరిశీలకునిగా తాను నియోజకవర్గంలో నాయకులను కార్యకర్తలను ఏకత్రాటిపై నడిపించి పార్టీ విజయానికి కృషిచేస్తానని వీసం రామకృష్ణ తెలియజేశారు.

## శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు



పాయకరావుపేట, నవంబర్ 29 ప్రభాతవార్త

శ్రీసుబ్రహ్మణ్యేశ్వర షష్టి సందర్భంగా మంగళవారం భక్తులు విశేషంగా స్వామి వారి ఆలయాలను దర్శించి ప్రత్యేకపూజలు ఆచరించారు. పాయకరావుపేట బృందావనంలో ఉన్న శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు స్వామి వారిని దర్శించి ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు. జిల్లాగ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, బొడ్డేటి సూరిబాబు, బ్యాంకు అప్పారావు, గొల్లపల్లినాగు, జగతాశ్రీను, వెలగా మహేష్, సర్వసిద్ధిహరనాద్, జాగురవి, మహేష్, సాయి, సింహాద్రి వీరంతా స్వామిని దర్శించిన వారిలో ఉన్నారు.

## జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ లబ్ధి

### 'గడప గడప' కార్యక్రమంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



గూడెంకొత్తవీధి, నవంబర్ 29, ప్రభాతవార్త

జగనన్న ప్రభుత్వంలో ప్రతీ గడపలోనూ లబ్ధి చేకూరుతుందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని వంచుల గ్రామ సచివాలయ పరిధిలోని కొడిసింగి, మురగడపల్లి, సిరిబాల, సమగెడ్డ, గుర్రాలగొంది, చెరపల్లి గ్రామాల్లో మంగళవారం గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులోభాగంగా 350 గడపలను సందర్శించి ప్రజలకష్టాలను అడిగితెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలను చూడకుండా తారతమ్యబేధం లేకుండా అర్హతున్న ప్రతీఒక్కరికీ ప్రతీఇంటికీ రాష్ట్రంలోని సంక్షేమపథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని ఆమె కొనియాడారు. పిల్లల దగ్గరనుండి వృద్ధుల వరకు వివిధ పథకాల రూపంలో అందించి, వారి ఆర్థికపురోభివృద్ధికి కృషిచేసిన ఏకైకప్రభుత్వం తమదన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయన్నారు. వీటిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో మరలా జగన్‌నే సిఎం చేయాలని కోరారు. గడపగడపకు వెళ్లిన ప్రతీచోట ఆమెకు విశేషాదరణ లభించింది. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి వనపల కాసులమ్మ, ఎంపిటిసి జోరంగి సరస్వతి, ఎంపిపి బోయినకుమారి, వైస్ఎంపిపిలు ఆనంద్, దేముడు, ఎంపిటిసిలు నాగమణి, వైస్‌సర్పంచ్ బొబ్బిలిలక్ష్మణ్, సర్పంచ్ రామకృష్ణ, కృష్ణారావు, లోవకుమారి, వసపరిప్రసాద్, వైస్‌చైర్మన్ ఇరమయ్య, బొబ్బిలిలక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ప్రతిష్ట దిగజారనియ్యకండి

### ఎస్పీకి వినతిపత్రం : మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్



అనకాపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

పోలీస్ ప్రతిష్ట దిగజారిన కూడదని మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్ అన్నారు. ఇటీవల అమర్నాధ్ వ్యవహార శైలి పోలీసుల ప్రతిష్ట బంగాం కలిగే విధంగా ప్రవహించడం సిగ్గుచేటు అన్నారు. అమర్నాధ్ పరిశ్రమల మంత్రి లా కాకుండా పోలీస్ బాస్‌లా వైసీపీ నాయకులు, కార్యకర్తలపై అవినీతి అక్రమాల దౌర్జన్యాలపై పోలీస్ శాఖకు వారు స్పందిస్తుంటే మంత్రి అమర్నాధ్ నే సంప్రదించాలని పోలీసు శాఖకు అదేశించడం హక్కుజారి చేయడం చూసు ్తుంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బ్రతికుందా లేక ఖూనీ చేస్తున్నారా అధికార పార్టీ నేతలపై ఫిర్యాదులురావడం సహజమైనవి సిగ్గు లేకుండా మంత్రి అమర్నాధ్ సమర్ధించడం వెనుక భూకబ్జాలు ఇసుక, గ్రావెల్, కంకర ప్రభుత్వ భూములుకాజేయడం వెనుక మంత్రి అమర్నాధ్ ప్రమేయం ఉన్నట్లు స్పష్టమవుతుందని నాగ జగదీష్ అన్నారు. మూడు న్నర సంవత్సరాలలో అనకాపల్లి జిల్లాలో అభివృద్ధి లేకుండా వైసీపీ పాలకులు నిర్వీర ్యం చేశారని ఉన్న పరిశ్రమలనుకాపాడలేని అసమర్థత మంత్రులుగా నిలిచిపోతారని పరిశ్రమల శాఖ మంత్రి విలువైన పరిశ్రమలు తెచ్చి నిరుద్యోగులను ఆదుకోవాలని గాని ఎక్కడదోచేద్దాం ఎక్కడ దాచేద్దాం అన్న ప్రణాళికతో ఉన్నారు. తప్ప అభివృద్ధి చేయలేకపోతున్నారు.మింది నుంచి అనకాపల్లి, అనకాపల్లి నుంచి మింది ప్రయాణం చేస్తున్నారు. తప్ప రోడ్డ నిర్మించాలని ఇంగిత జ్ఞానం మంత్రికి లేకపోవడం సిగ్గుచేటని వారంరోజుల్లో నుంచి వైసీపీ నాయకులు, కార్పొరేటర్లు పై నమోదు అవుతున్న కేసులు మంత్రి ప్రమేయం లేకుండా కేసులు నమోదు చేయొద్దని చేస్తే తీవ్ర పరిణామాలకు ఎదుర్కొంటారనిపోలీసులు హెచ్చరించడం, ప్రజాస్వామ్యన్ని ఖూనీ చేయడమేనని నాగజగదీష్ అన్నారు. చంద్రబాబు నాయుడుని చంపుతానని దూషించడమే కాకుండా లోకేష్, ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాలు పనిచేసి చంద్రబాబుపై మాట్లాడటం దురా ్మగం చర్యఅని నాయకులు, కార్యకర్తలు, మనుషులు గాయపరిచే విధంగా సభ్య సమాజం తలదించుకునే విధంగా రెచ్చగొట్టే విధంగా అధికార మందంతో మాట్లాడు నీచపు దోరణితో వ్యహరించిన ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఆయన తమ్ముడు చంద్రశేఖర్‌రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని టీడీపీఅనకాపల్లి జిల్లా అధ్యక్షులు నాగజగదీష్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా లో పార్టీ జనరల్ సెక్రటరీ లాలం కాసింనాయుడు , మాడుగుల ఇంచార్జి కుమార , కాంద్రేగుల సత్యనారాయణ, రాష్ట్ర టిఎన్‌టియుసి ఉపాధ్యక్షులు ధనాల విష్ణు చౌదరి రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి సూర్య సతీష్‌కుమార్, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కోట్ని బాలాజీ, అనకాపల్లి జిల్లా టిఎన్టియుసి అధికార ప్రతినిధి గుర్రాల వాసు, జిల్లా టిఎన్టియుసి జిల్లా సెక్రటరీ బుద్ధ భువనేశ్వర్‌రావు, కార్యనిర్వహక కార్యదర్శి కుప్పిలి జగన్, అనకాపల్లి టిఎన్టియుసి కార్యనిర్వహణ కార్యదర్శి దాడి అప్పారావు, జిల్లా వాణిస్య విభాగం అధికార ప్రతినిధి విళ్లురి రమణబాబు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు చంద్రబాబుకు చెంపపెట్టు

## పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి వెల్లడి



అల్లిపురం, నవంబర్ 29, ప్రభాతవార్త

పరిపాలన వికేంద్రీకరణకు సంబందించిన పలు అంశాలపై సోమవారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బట్టి చూస్తే ప్రభుత్వం నిర్ణయాలను స్వాగతిస్తున్నట్టుగా తీర్పునివ్వడం చాలా ఆనందదాయకంగా ఉందని విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. ఈ తీర్పు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబు కు చెంపపెట్టు లాంటిదని ఆయన అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును బట్టిచూస్తే రాజధాని నిర్ణయంచాల్సిందే రాష్ట్ర ప్రభుత్వామేనని స్పష్టమైందని కేంద్రీకృతం కావడం వల్ల రాష్ట్రానికి నష్టం జరుగుతుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యాలను బట్టి తెలుస్తుందని అన్నారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే మంచి ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలన వికేంద్రీకరణ ద్వారా మూడు రాజధానులు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని ఇది ప్రజల అందరి అభిప్రాయాలు మేరకే ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఇప్పటికే చంద్రబాబు నాయుడుకు జ్ఞానోదయం అయి పరిపాలన వికేంద్రీకరణ అడ్డు తగలకుండా మద్దతు తెలిపేందుకు ముందుకు రావాలని ఆడారి ఆనంద్‌కుమార్ కోరారు.

# ఉత్తర నియోజకవర్గం అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షా సమావేశం




అల్లిపురం, నవంబర్ 29, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజక వర్గం మాధవధార మాధవస్వామి కళ్యాణ మండపంలో విశాఖ ఉత్తర నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తరనియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు జీవీంఎసీ కమిషనర్ రాజబాబు, ఆర్డీఓలు సాహెబు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా కలెక్టర్ మల్లికార్జున నియోజకవర్గ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు పెండింగ్ పనులపై సమీక్షించారు. మురికివాడలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా సామాజిక భవనాల నిర్మాణ పనులు, ఆయా వార్డుల్లో ఉన్న రహదారులు కల్వర్టులుపై పూర్తిస్థాయిలో ప్రాధాన్యత నివ్వాలని అధికారులను ఆదేశించారు. వార్డు డెవలప్మెంట్‌లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి కొంతమేర పనులు పూర్తయ్యాయని మిగతా పనులు పూర్తి చేస్తామని అధికారులు కలెక్టర్‌కి వివరించారు. ముఖ్యంగా హౌసింగ్ లబ్దిదారులు వారి సమస్యల జూనియర్ కాలేజ్ కోసం స్కూల్ ఆప్ గ్రేడ్ కోసం అంగనవాడి భవనాలు నిర్మాణం, స్కూల్స్ కోసం సామాజిక భవనాలు, నిర్మాణం కోసం కొండవాలు ప్రాంతాల్లో రక్షణగోడలు మెట్లు నిర్మణం, బరియల్ గ్రౌండ్, ఎలక్ట్రికల్ పార్కులు ఇతర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, ఉత్తర నియోజకవర్గం పరిధిలోగల కార్పొరేటర్లు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఆధునీకరణ చేయబడిన సచివాలయం ప్రారంభించిన ఆడారి

అల్లిపురం, నవంబర్ 29, ప్రభాతవార్త



మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి ప్రజల జీవన ప్రమాణ స్థాయిలను బడుగు బలహీన వర్గాల ఆర్థిక సామాజికి అభ్యున్నతికై జగనన్న ప్రభుత్వం కృషి చేస్తుందని పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. 59వ వార్డులో ఆధునీకరణ చేయబడిన 1086331, 1086332 చేయబడిన (6 మెడలింగ్) సచివాలయంను సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్, కార్పొరేటర్, అధ్యక్షులు పుర్రె సురేష్‌యాదవ్, చేతుల మీదుగా ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఎక్స్ సర్వీస్మెన్ కాలనీలో ఎన్టీఆర్ సుజల ప్లాంట్ మరమ్మత్తులు నిమిత్తం ఆడారి ఆనంద్‌కుమార్ సొంత నిధులతో 60 వేల రూపాయలు ఖర్చుచేసి బాగు చేయుటవలన ఆరు కాలనీలో ప్రజలకు ఉపయోగపడేలా మంచినీటి ప్లాంట్‌ను సిద్ధం చేయడం జరిగింది ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ వార్డు ఇన్‌ఛార్జి కాలనీవాసులు, నాయకులు ఆడారి ఆనంద్‌కుమారుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పుర్రె సురేష్, వార్డు ఇంచార్జి, సత్యనారాయణ, సీనియర్ నాయకులు మీసాల పెంటారావు, సోషల్ మీడియా స్పందన బాబురావు సంపత్, కిరణ్, 90వ వార్డు నాయకులు అమరావతి, గౌరీ రెడ్డి సన్యాసిరావు, పొట్టి మూర్తి, అప్పలరాజు, గిరి, రాజు, అర్జున్ పెద్దిరాజు, అప్పారావు, సరోజ, కుందారావు, సచివాలయ అడ్మిన్ సుదీప్, సుధీర్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విజేతలను అభినందించిన దేవన్‌రెడ్డి

గాజువాక, నవంబర్ 29, ప్రభాతవార్త



జగనన్న క్రీడా సంబరాలలో భాగంగా సోమవారం ఏయూ గ్రౌండ్‌లో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో విశాఖ జిల్లా అన్ని నియోజకవర్గాల టీములతో ఆడి గాజువాక టీం ఘన విజయం సాధించింది. ఈ టీంను గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా దేవన్‌రెడ్డి మాట్లాడుతూ ముందుగా ఈ యొక్క టీంని సెలక్షన్ చేసిన దగ్గర నుంచి గెలిచే వరకూ ముఖ్య పాత్ర పోషించి ముందుండి నడిపించినందుకు 64వ వార్డు వైసీపీ ఇంచార్జి ధర్మాల శ్రీనివాస్, టీమ్ కోచ్ పల్లేటి పెంటయ్యలను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో తిప్పల గోపిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఎస్ఎండీ గౌస్, బొడ్డ గోవింద్, ద్రిరాద వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# పంచకర్లకు తిప్పల దేవన్‌రెడ్డి శుభాకాంక్షలు

గాజువాక, నవంబర్ 29, ప్రభాతవార్త



గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ఆధ్వర్యంలో విశాఖ జిల్లా వైసీపీ నూతన అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబుని పార్టీ కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ధర్మాల శ్రీనివాస్, ఎస్ఎండీ గౌస్, బొడ్డ గోవింద్, తిప్పల గోపిరెడ్డి, వీవీఎన్ఎం రాజా, రాదూద్, రాజేష్, మూతి సర్దార్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుబ్రమణ్యస్వామి షష్ఠి అభిషేకాలు పాల్గొన్న బిజెపి నేత కెఎన్ఆర్ జ్యోతి దంపతులు



గాజువాక, నవంబర్ 29, ప్రభాతవార్త.

గాజువాక పాతకర్ణవానిపాలెం రామాలయంలో శ్రీ సుబ్రమన్యస్వామి అభిషేకం, పుష్పార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. బిజెపి గాజువాక కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు, జ్యోతి దంపతులు పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణార్థం ఆలయ కమిటీ నాయకులు సిరసపల్లి అప్పారావు, గొంతిన దేవుడు ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించామని నూతన ఆలయంలో విగ్రహ దాతలుగా ఉత్సవ విగ్రహాలకు తమ చేతుల మీదుగా పంచామృతాలతో అభిషేకం చేయడం పూర్వజన్మ శుక్రుతమని అన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశారు. అందరూ ఆరోగ్యంగా అష్టైశ్వర్యాలతో ఉంటూ సంతోషంగా ఉండాలంటే సుబ్రమణ్య షష్టి చేయడం చాలా మంచిదని అందులోనూ మంగళవారం షష్టిరావడం ఇంకా మంచి ఫలితాలు ఇస్తుందని అన్నారు. కార్యక్రమంలో సాలాపు అప్పలరాజు, మడగల కన్నయ్య, కరణం రామకృష్ణ, నూకరాజు, సాలాపు రాము, జనపరెడ్డి మని, సుజాత, నాగేశ్వరరావు, బాటా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అవగాహన కల్పించేందుకు మొబైల్ వాహనం ప్రారంభం

## జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి

అనకాపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లాలో టీవీ, పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా జిల్లాలో స్కూల్స్ కాలేజ్, పట్టణాలు గ్రామాలకు ముఖ్య కూడళ్లలో ప్రచార వాహనంతో అవగాహన కల్పిస్తారు. జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతమి శాలి, జిల్లాలో మహిళలపై నేరాలు మహిళల భద్రత బాలల వేధింపులు, బాల్యవివాహాలు దిశ యాప్, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా చర్యలు, ట్రాఫిక్ అవగాహన, మాదకద్రవ్యాల వ్యతిరేకంగా అవగాహన, చట్టాలపై అవగాహన వివిధ సామాజిక దురాచారాల నిర్మూలన వంటి వివిధ రకాల విషయాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. అంతేకాక ఈ ప్రచార వాహనం గ్రామాల్లో నాటుసారా, జూదం కోడిపందాలు మొదలైన ప్రజలు తీసుకోవలసిన నివారణ చర్యలు గూర్చి తెలియజేస్తారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సులువుగా అప్పు దొరకుతుందనే అత్యాశతో అక్రమ లోన్ యాప్‌ల ద్వారా అప్పు తీసుకొని ఎంతోమంది ఇబ్బందులకు గురవుతున్నారు. నేరాలు నిరోధించడానికి చట్టాలపై అవగాహన కల్పించేందుకు, మోసం జరిగితే తీసుకోవల్సిన చర్యలు, తదితర పోలీసు సేవలు పొందేందుకు ఈ ప్రచార రథం ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో తొలిసారిగా ప్రజలకు అవగాహన కలిపించేందుకు ప్రత్యేకంగా రూపొందించి ప్రచార వాహనం జిల్లాలోని ప్రతి గ్రామం, పట్టణం, పాఠశాలలు, కళాశాలల్లో వెళ్ళి అవగాహన సదస్సులు నిర్వహిస్తారు. ఈ ప్రచార రథం ద్వారా మహిళలపై జరిగే నేరాలు సంబందించి వీడియోలు ప్రదర్శించడం ద్వారా ఇటువంటి నేరాలకు ఎటువంటి కఠిన శిక్షలు పడతాయనే విషయం తెలుస్తుందన్నారు. నేరాల నియంత్రణకు అనకాపల్లి పోలీసులచే విజిటర్స్ మానిటరింగ్ సిస్టమ్ హోటళ్ళు, లాడ్జిల్లో అమర్చిన సూపర్‌వ్యూ అనే మొబైల్ అప్లికేషన్ ద్వారా పోలీసు కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశారు. సందర్శకులు హోటల్ లేదా లాడ్జిలో తనిఖీ చేసిన వెంటనే వారి ఫోటోగ్రాఫర్లు, ఆధార్ కార్డ్ నంబర లేదా డ్రైవింగ్ లైసెన్స్ ఐడి వంటి ఇతర వివరాలు అప్‌లోడ్ చేయబడతాయి వాటిని పోలీసు ంట్రోల్ రూమ్ నుండి యాక్సెస్ చేయవచ్చు సర్వర్ డేటాబేస్‌కు కనెక్ట్ చేయబడింది. క్రిమినల్ హిస్టరీ ఉన్న వ్యక్తితో వివరాలు సరిపోలిన క్షణం సందర్శకుడిపై నిఘా ఉంచబడుతుంది. దీనిద్వారా నేరాలు నిరోధించబడతాయి తప్పిపోయిన వ్యక్తులను కనుగొనవచ్చునన్నారు. మొబైల్ ఫోన్ పోగోట్టుకున్న ఎవరైనా ఏకెపిమొబైల్‌ట్రాకర్.ఇన్‌లో ఫిర్యాదు చేయవచ్చు, లేదా వాట్సాప్ ద్వారా 9505200100కు సందేశం పంపవచ్చు, అప్పుడు పోలీసులు నెట్‌వర్క్ ప్రొవైడర్‌లలో సమన్వయం చేసుకోవడం ద్వారా మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చసి రికవరీ చేస్తారు. దువ్వాడలోని విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆప్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్ విద్యార్థులు ప్రొఫెసర్లు, చాట్‌బోట్ సేవలకు సాంకేతిక సహాయాన్ని అందించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ విద్యార్థులకు అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి విజయభాస్కర్, ఇన్స్పెక్టర్లు నరసింహారావు, చంద్రశేఖర్, లక్ష్మణమూర్తి, అప్పలనాయుడు, వెంకట్రావు, ఎస్సైలు చక్రదర్, రామకృష్ణ, రామారావు, రఘు వర్మ, ఆదినారాయణ, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీషిరిడి సాయి బాబా వార్షికోత్సవం

## -బాబా వారి దివ్యాశీస్సులు పొందిన ఆడారి ఆనంద్‌కుమార్



అల్లిపురం, నవంబర్ 29, ప్రభాతవార్త

90వ వార్డు లక్ష్మీనగర్ ఎఫ్-బ్లాక్ నందుగల శ్రీ షిరిడి సాయి బాబా వారి ఆలయాన్ని దర్శించుకుని స్వామివారి దివ్య ఆశీస్సులు పొంది అనంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వామివారి ప్రసాదాన్ని స్వయంగా భక్తులకు అందజేశారు. తదనంతరం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని ఆయన మాట్లాడుతూ బాబా వారి ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని అందరూ సంపూర్ణ ఆరోగ్యంతో సుభిక్షంగా ఉండాలని బాబా వారిని కోరుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నమ్మి శ్రీను, షిరిడి సాయి సేవా సంఘం గౌరవ అధ్యక్షులు వై.గోవింద్, ప్రెసిడెంట్ వై.రాంబాబు, వైస్ ప్రెసిడెంట్ డి అప్పారావు, జి రమేష్, ఆర్కే కేశవరావు, కనకారావు, ఏ రవి, ఎం శ్రీనివాసరావు, పి వెంకటరమేష్, కె నాయుడు, బి శివకుమార్, సత్య, ఆర్పీలు, యువత, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఆనందం-అందరికీ శాశ్వత నివాసం కల్పించడమే జగనన్న ధ్యేయం

## పశ్చిమ నియోజవకర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్

అల్లిపురం, నవంబర్ 29, ప్రభాతవార్త



52వ వార్డు నందువ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ చేతుల మీదుగా 826మందికి జగనన్న ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఖచ్చింతంగా మన జగనన్న ప్రభుత్వం గృహవసతి కలిస్తుందని, ప్రస్తుతం వివిధ కారణాలవల్ల ఇల్లు కొరకు అర్హత సాధించలేని వారందరికీ వారి సమస్యలు తీర్చి, వారికి కూడా ఇల్లు మంజూరు చేస్తామని ఇది జగనన్న వాగ్దానమని తెలిపారు. అలాగే పశ్చిమ నియోజకవర్గంలో గల సివిల్ సమస్యలు, ఏ ఇతర సమస్యలైన రాబోవు రెండు మూడు నెలల కాలంలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు శ్రీనివాసరావు, సిఓ సుధాకర్, ఆర్పీలు, వాలంటీర్లు, మహిళలు, యువత, అభిమానులు, లబ్దిదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# తడి-పొడి చెత్తలను వేరు చేద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

గాజువాక, నవంబర్ 29, ప్రభాతవార్త



మన ఇంటిలో ఉన్న తడి-పొడి చెత్తలపై 74వ వార్డు దయాల్‌నగర్ లోవ ప్రాంతంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు కార్పొరేటర్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం, ఏఎంహెచ్ఓ డా.కిరణ్‌కుమార్‌లు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ మన ఇంటిలో ప్రతి రోజు ఉన్న తడి చెత్తలు పొడి చెత్తలు వేరు చేయాలని అలాగే ప్లాస్టిక్ నిర్మూలనలో కూడా బాధ్యతగా పాటుపడాలని ప్రభుత్వం నిర్వహిస్తోన్న స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బొడ్డు గోవిందు, పసుపురెడ్డి లోకేష్, కొండమంచలి పాపారావు, బురిడికురుమనాయుడు, లాలం అప్పలనాయుడు, సత్యనారాయణ, సత్యం, రొంగలి రమేష్, మది అప్పారావు, జీవీఎంసీ ఏఈ ఎస్ వెంకటరావు, సీఓ సూర్యనారాయణ, వర్క్ ఇన్స్‌పెక్టర్ శ్రీహరి, జీవీఎంసీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఉక్కు క్రీడా విభాగాధిపతికి సత్కారం



గాజువాక, నవంబర్ 29, ప్రభాతవార్త

స్టీల్‌ప్లాంట్‌లో క్రీడా రంగాన్ని ప్రోత్సహించి ఎంతో మందిని జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేసిన ఘనత క్రీడా విభాగాధిపతి, జనరల్ మేనేజర్ ఎంఎస్‌కుమార్‌కు దక్కుతుందని ఇంటక్ జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. ఈనెలలో పదవి విరమణ చేయనున్న కుమార్‌ను ఇంటక్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ పోటీలు జరిగిన స్టీల్‌ప్లాంట్ క్రీడాకారులు పాల్గొని పతకాలు సాధించడం గొప్ప విషయమన్నారు. క్రీడా విభాగానికే ఎంఎస్ కుమార్ వన్నె తెచ్చారన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు, నాయకులు కారు రమణ, బి.నాగరాజు, ఎల్‌వీ రమణయ్య, పీవీ నగేష్, రాజారావు, రామారావు, గంగవరం గోపి, నగేష్, ఉక్కు నూకరాజు, ఎస్‌ఏ నాయుడు, క్రీడా విభాగం అధికారులు పాల్గొన్నారు.

# బూత్‌స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

గాజువాక, నవంబర్ 29, ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గం 64వ వార్డు గంగవరంలో మండల అధ్యక్షులు పేర్ల అప్పారావు ఆధ్వర్యంలో పర్యటించిన బిజెపి గాజువాక కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు నేటి నుండి ప్రతీ వార్డులో పర్యటించి ఆయా వార్డుల్లో గల పోలింగ్ బూత్ కమిటీలను పూర్తిస్థాయిలో బలోపేతం చేయడానికి ప్రతిరోజు రెండు వార్డులు 305పోలింగ్ బూత్‌లకు కమిటీలు వేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు గరికిన పైడ్రాజు, రంజిత్, రామస్వామి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలు మెరుగుపరచడమే ధ్యేయంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్

అల్లిపురం, నవంబర్ 29, ప్రభాతవార్త



మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచేవిధంగా జగనన్న ప్రభుత్వం కృషి చేస్తుందని దీనిలో భాగంగా గడప గడపకు మన ప్రభుత్వంలో స్థానిక ప్రజానీకం కోరిన అభివృద్ధి కార్యక్రమాలు సిమెంట్ రోడ్డులు, డ్రైయిన్లు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొణతాల సుధా జగన్‌మోహన్‌రావు, పిలకా రామ్మోహన్‌రెడ్డి, బోగవెల్లి నాగభూషనం, దాడి సత్యనారాయణ, 90వ వార్డు నాయకులు నమ్మి శ్రీను, కొల్లి నూకరెడ్డి, చట్టి నూకరాజు, కర్రి బాలు, భూషా అప్పలరెడ్డి, పాండ, శ్రీనువాసరావు, దాసర రవి, సూరాడ అనిదీపు, మల్ల వాసు, ఆడారి నాగరాజు, స్వప్న, మంగ, వరలక్ష్మీ, సోషల్ మీడియా స్పందనబాబురావు, కిరణ్‌రెడ్డి, సచివాలయం సిబ్బంది, జీవీఎంసీ సివిల్ వర్క్స్ వార్డు పెద్దఎత్తున కార్యకర్తలు మహిళలు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



# 90వ వార్డు సెంట్ యాన్స్ స్కూల్ హ్యాండ్ బోర్‌కు శంకుస్థాపన చేసిన ఆడారి

అల్లిపురం, నవంబర్ 29, ప్రభాతవార్త



బుచ్చిరాజుపాలెం సెంట్ యాన్స్ స్కూల్‌లో ఉన్న పిల్లలకు తాగడానికి నీరు సరిపోవడం లేదని యాజమాన్యం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ దృష్టికి గతంలో సమస్యను తీసుకొని వెళ్ళగా ఆయన సంబందిత అధికారులతో మాట్లాడి సుమారు రూ. 1,10,000/-తో హ్యాండ్ బోర్ మంజూరు చేయించి మంగళవారం ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేసినందకు సెంట్ యాన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ బెల్సి, యాజమాన్యం ఆడారి ఆనంద్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 90వ వార్డు వైఎస్ఆర్ సీపీ ఇంచార్జి చుక్కప్రసాద్‌రెడ్డి, సీనియర్ నాయకులు నమ్మి శ్రీను, వార్డు ప్రధాన కార్యదర్శి దొడ్డి సతీష్, సత్య, సత్యవతిఅమ్మ, సోషల్ మీడియా కిరణ్‌రెడ్డి, ముఖ్య నాయకులు, స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల జాబితా సవరణ-మార్పులు-చేర్పులు ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్లదే ప్రధానపాత్ర



గాజువాక, నవంబర్ 29, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గాజువాక నియోజకవర్గంలో ఉన్న 305 పోలింగ్ బూత్‌లకూ ఓటర్ల జాబితా నిశిత పరిశీలనకు, చేర్పులు, మార్పులు ప్రక్రియలో చురుగ్గా పాల్గొనేందుకు ప్రతీ బూత్‌కు బీఎల్‌ఏ బూల్ లెవల్ ఏజెంట్ నియామకం చేపట్టాలని తదనుగుణంగా జాబితా పూర్తి చేసి కేంద్ర కార్యాలయానికి పంపడం జరుగుతందని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో రాజాన రామారావు, కేబూల్‌మూర్తి, పల్లా చినతల్లి, చందు, భూపతిరాజుశ్రీనివాసం రాజు, అప్పికొండ మహాలక్ష్మీనాయుడు, ధర్మాల శ్రీను, కోమటి శ్రీను, సిరట్ల వాసు, బోగాది సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుబ్రమణ్యస్వామి షష్ఠి

గాజువాక, నవంబర్ 29, ప్రభాతవార్త.



సుబ్రమణ్య స్వామి షష్టి వడ్లపూడి నిర్వాశిత కాలనీలో ఘనంగా నిర్వహించారు.

అయ్యప్ప మాలధారణ వేసుకున్న స్వాములు జీవీఎంసీ 87వ వార్డు వడ్లపూడి కుంచమాంభ ఆలయం నుండి ఉక్కునగరం అయ్యప్పస్వామి ఆలయం వరుకు పాల కడలిలతో పాదయాత్రగా వెళ్లారు. ముందుగా స్థానిక ఆలయాలు వడ్లపూడి రామాలయం, దానప్పతల్లి ఆలయం దర్శించుకొని అయ్యప్ప స్వామి ఆలయంకు వెళ్లారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాదం పాల్గొని పాల కడలితో పాదయాత్ర చేశారు. కార్యక్రమంలో గురుస్వామి ఖాతా సూరిబాబు, ఎస్.అప్పారావు, శంకర్‌రావు, నరసింహరాజు, శ్రీను, గణేష్, మణికంఠ, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
APGVB
రిటైల్ అస్సెట్స్, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ సెంట్రలైజ్డ్ క్రెడిట్ సెంటర్, విశాఖపట్నం. ఇ-మెయిల్ : rasmec9906@apgvbank.in

స్వాధీనత ప్రకటన రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రిటైల్ అస్సెట్స్ అండ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ సెంట్రలైజ్డ్ క్రెడిట్ సెంటర్ (RASMECCC), విశాఖపట్నం వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ ...

తేది : 28.11.2022
ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

## ఆదివాసి సేన నాయకుల హౌస్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

**ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు సాయిబాబా, రాజు**



**అరకులోయ నవంబర్ 29 ప్రభాతవార్త**
శ్రీకాకుళం జిల్లా ఆదివాసి సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌక్కా వరహాల కృష్ణతో పాటు మరికొంతమంది ఆదివాసి సేన నాయకులను హౌస్ అరెస్టు చేయడాన్ని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీటీసీ దురియా సాయిబాబా, జిల్లా నాయకులు రాజు తీవ్రంగా ఖండించారు. మంగళవారం విలేకరుల తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమాలను అణిచివేసే ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. గిరిజనుల హక్కులు, చట్టాలను, సమస్యలను పరిష్కరించాలని ఛలో టెక్కలి కార్యక్రమంలో భాగంగా పిలుపునిచ్చిన ఆదివాసి సేన నాయకులను అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయడం పద్ధతి కాదన్నారు. దీనికై అల్లూరి సీతారామరాజు ఆదివాసి సేన జిల్లా కమిటీ తరఫున తీవ్రంగా ఖండి స్తున్నామని ఆదివాసి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు తెలిపారు. గిరిజనులపై ప్రభుత్వం తీరు మార్చుకోవాలని గిరిజనుల చట్టాలను హక్కులను పటిష్టంగా అమలు చేయాలని, లేని పక్షంలో రానున్న రోజుల్లో గిరిజనులు వైసీపీ ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకించవలసిన పరిస్థితి నెలకొందని తెలిపారు. ఆదివాసి జిల్లా నాయకులు సతీష్, సుబ్బారావు, పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సర్పంచ్ పూర్ణిమ పరామర్శ

**హుకుంపేట, నవంబర్ 29 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో గల స్థానిక పంచాయితీ డి.చింతల వీధి గ్రామంలో కొర్ర సన్యాసమ్మ (32) అనారోగ్యంతో గత 2 రోజులు క్రితం మరణించింది. విషయం తెలుసుకుని స్థానిక సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ మృతురాలి కుటుం బాన్ని పరామర్శించి ప్రభుత్వ వైస్సార్ బీమా ద్వారా మం జూరైన రూ.1 లక్ష మృతురాలి కుమార్తె కొర్ర దేవికు రూ.10లు సర్పంచ్ చేతుల మీదుగా మంగళవారం అంద జేశారు. మిగత రూ.90 వేలు మృతురాలు కుమార్తె అకౌంట్‌లో జమ చేస్తాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు అనిల్, నాగేష్, వాలంటీర్ కస్తూరి, సచివాలయం సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ శిరోమణి పాల్గొన్నారు.

## సంఘాలు, స్వచ్ఛంద సంస్థలకు ప్రవేశ అనుమతి ఇవ్వాలి



**పాడేరు, నవంబర్29, ప్రభాతవార్త**
గిరిజన సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి జారీ చేసిన సర్క్యులర్ ఆర్సీ నెం.బిఓడబ్ల్యు-170 213 142/2022-0 ఎస్-ఈసీ సీఓటిడబ్ల్యు 01.11.11.2022ను రద్దు చేయాలని కోరు తూ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండల రావు వినతిపత్రం అందజేసినట్టు గిరిజన సంఘం కేంద్ర కమిటీ కార్యవర్గ సభ్యులు పి.అప్పల నర్స పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో గిరిజన విద్యార్థులకు రక్షణ కల్పించు టకు ఇతరులను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ అనుమతితోనే పాఠశాలలో ప్రవేశం కల్పించాలని గిరిజన సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి సర్క్యులర్ జారీ చేశారు. సర్క్యులర్ ఆధారంగా చేసుకొని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థులకు పౌష్టికా హారం పాఠశాల యాజమాన్యం అందించడం లేదని అప్పలనర్స ఆరోపించారు. అనారోగ్యం, మౌళిక వసతుల సమస్యలతో గిరిజన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. గిరిజ సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో సుమారు 3000 మందిని పరీక్షించగా 40% మందికి పైగా చర్మవ్యాధుల బారిన పడుతున్నారని వారికి ఉచితంగా వైద్యం అందించుటకు విశాఖపట్నం వైద్య బృందాల సహకారంతో మెడికల్ క్యాంప్‌లు నిర్వహించుటకు వైద్యబృందం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, లోచలి పుట్‌లో పరిశీలించుటకు వెళ్లగా ప్రధానోపాధ్యాయులు పిఓ, డి.డి అనుమతి లేనిదే ప్రవేశం లేదని పేర్కొనడం సరికాదన్నారు. గిరిజన చిన్నారులకు సేవలందించే ప్రక్రియను కొనసాగించుటకు గిరిజన సంఘం వైద్యబృందం పాఠశాలలో ప్రవేశానికి అనుమతిని ప్రధానోపా ధ్యాయులిచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అప్పలనర్స కోరారు. గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పల నరస, సి.ఐ.టి.యు జిల్లా కార్యదర్శి వి.ఉమా మహేశ్వర రావు, ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి కొర్ర ప్రభుదాస్, చిన్నారావు, జీవన్, కార్తిక్, వైద్యబృందం పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర షష్టి పూజలు

**పాడేరు, నవంబర్29,ప్రభాతవార్త**



శ్రీశ్రీశ్రీ అయ్యప్ప ఆలయంలో గల వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర షష్టి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజలు పాడే రు పట్టణ ప్రజలు భక్తులు పాల్గొని ఘనంగా పూజలు చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు వెల్లి వెలివెల కొం డబాబు శర్మ, రాపర్తి ప్రవీణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## 1న సమానత్వం ప్రపంచ ఎయిడ్స్ దినం




**పి.ఎం.పాలెం, నవంబర్ 29 ప్రభాతవార్త**
డా.విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి, విశాఖపట్నం అధ్యక్షతన మంగళ వారం విశాఖపట్నం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డా.కె.విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినం 1 డిసెంబర్‌న జరుగు సందర్భంగా సమానత్వం ప్రపంచ ఎయిడ్స్ దినం మొదట సారిగా 1988 సంవత్సరంలో డిసెంబర్ 1న 189 దేశాలు జరుపుకున్నాయని ఇప్పుడు 34వ ప్రపంచ ఎయిడ్స్ దినం జరుపుకుంటున్నామని ప్రపంచ వ్యాప్తంగా 38 మిలియన్ల ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఉండగా ఇండియాలో 23 లక్షలు, ఆంధ్రప్రదేశ్‌లో 4 లక్షల మంది ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు జీవిస్తున్నారని అసురక్షితమైన లైంగిక అసురక్షితమైన లైంగిక సంబంధాల ద్వారా వ్యాధి సోకిన వారు 91 శాతం, 90 శాతం వ్యాధి కలిగిన వారు 15-49 సం. వారు కలరని విశాఖ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ ఆధారంగా 2016-2017 నుండి 2022 వరకు 0.01% తగ్గుదల ఉందని జిల్లాలో హెచ్ఐవి పాజిటివ్ 0.91శాతం ఉందని వారు హెచ్ఐవి ట్రీట్మెంట్ పొందుతున్నారని గర్భిణులు హెచ్ఐవి పరీక్షలు చేయించుకున్నవారు 34,281 మంది, పాజిటివ్ తో ప్రసవాలు చేసినవారు 19 మంది, హెచ్ఐవి తో టిబి కలవారు, 365 మంది పిల్లల్లో హెచ్ఐవి అర్ట్ మందులు వాడుతున్నారన్నారు. ఈ వ్యాధికి వ్యతిరేకంగా పోరాటం సాగించాలని అసమాన తలను తొలగించాలని వివాహేతర సంబంధాలు పెట్టుకోకూడదని తెలియజేశారు. ఈ సమా వేశంలో డా.సూర్యేంద్ర బాబు, డిఐఎల్‌టిఓ డా.పాషా డిఎంహెచ్ఓ పాడేరు, డా.ఎన్.జీవనరాణి, డిఐఓ, డా.ఎన్.రమారెడ్డి, డిపిఎంఓ-ఎన్‌హెచ్ఎం, డా.బి.ఉమావతి, డబ్ల్యుహెచ్ఓ బి.నాగేశ్వర రావు, డెమో, శైలజ డిపిఎం ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు మంచినీటి బాటిళ్ల పంపిణీ

**భీమునిపట్నం, నవంబర్ 29 ప్రభాతవార్త**



భీమిలి మండలం చిప్పాడలో ఉన్న దివిస్ లేబొరేటరీస్ సంస్థ సామాజిక బాధ్యత కార్యక్రమం లో భాగంగా భీమిలి మండలం జెడ్పీహెచ్ మజ్జి వలస ప్రభుత్వ పాఠశాలలో 130 మంది విద్యార్థులకు రూ.1,30,380 విలువైన హార్లిక్స్, 55 మంచినీటి బాటిళ్లను పాఠశాల ప్రధానోపాధ్యా యులకు అంద జేశారు. ప్రధానోపాధ్యాయులు ఎంఎం పట్నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక, శారీరక ఎదుగుదల పోషకాహారం ఎంతో ఉపయోగపడుతుందని, 55 మంచినీటి బాటిళ్లను ఉపయోగించుకోవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఎం పట్నాయక్, ఉపాధ్యాయులు, దివిస్ సామాజిక బాధ్యత అధికారి డి.సురేష్‌కుమార్, ప్రతినిధులు పి.శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సీతంలో ఇన్నోవేషన్ వ్యాలీ కార్యక్రమం



**మాధవధార, నవంబర్ 29 ప్రభాతవార్త**
అంకుర పరిశ్రమలకు కావాల్సిన అన్నీ వస తులను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆవిష్క రణ సంఘం ద్వారా సమకూరు స్తుందని టి.అనిల్ కుమార్, సిఇఒ, ఇన్నో వేషన్ సొసైటీ వివరించారు. సీతం ఇంజ నీరింగ్ కళాశాలలో జరిగిన అవగాహన సదస్సులో ప్రసంగిస్తూ వ్యవస్థాపక, సృజనాత్మక శక్తి పెంపొందించటానికి కావాల్సిన వసతులు, సలహాలు, ప్రభుత్వం తరపున పెట్టుబడితో సహాయం అందజేయగలమని అనిల్ కుమార్ వివరించారు. ఈ సభలో ఎస్ఆర్‌డిసి డైరెక్టర్ డా.బి.కె. సాహు విద్యార్థులలో అంతిమమైన సృజనాత్మక శక్తి దాగి ఉన్నదని దానిని ప్రకా శింప చేయడమే తమ ముఖ్యోద్దేశమని అన్నారు. సీతమ్ కాలేజ్ లో డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు ప్రసంగిస్తూ విద్యార్థులు కేవలం ఉద్యోగాన్వేషణ మాత్రమే కాక స్వయంప్రతిభతో సొంత పరిశ్రమలను నెల కొల్పి దేశాభివృద్ధికి పాటు పడాలని అన్నారు. ఈ సభలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వి. రామమూర్తి, వైస్ ప్రిన్సిపల్ చెలసాని వెంకట లక్ష్మి, డా.డి.దామోదర్, డీన్ రీసెర్చ్ డా.నరేంద్ర, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇటువంటి సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహి స్తున్నందుకు అభినందిస్తూ కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీ లక్ష్మి, సత్య విద్యాసంస్థల చైర్మన్ బొత్స సత్యనారాయణ సందేశం పంపించారు.

## ఉద్యోగం సాధించేవరకు శ్రమించాలి: డి.ఎస్.పి



**నర్సీపట్నం, నవంబర్ 29 ప్రభాతవార్త**
పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగులంతా తమ లక్ష్యాన్ని చేరుకునే వరకు శ్రమించాలని నర్సీ పట్నం డి.ఎస్.పి ప్రవీణ్ కుమార్ సూచించారు. ఉత్త రప్రదేశ్ రాష్ట్రం వారణాసి శాంతిభద్రతల విభాగం ఐజి కిల్లాడ సత్యనారాయణ నర్సీపట్నం శాఖ గ్రం థాలయానికి పంపిన రూ.30 వేలు విలువైన పోటీ పరీక్షల పుస్తకాల విభాగాన్ని మంగళవారం డిఎస్పి ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో నిరుద్యోగులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 6511 పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసిన రోజునే ఐపీఎస్ అధికారి సత్యనారాయ ణ ఈ పుస్తకాలను పంపడం నిరుద్యోగులకు ఎంతో ఉపయోగమని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చవలసిన బాధ్యతను గుర్తుంచుకొని కష్టపడి లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు. పుస్తకాలతో పాటు అంతర్జాలాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. ఒక్క పోస్టు ఉంటే దాన్ని తనే దక్కించుకుంటానన్న బలమైన విశ్వాసంతో ప్రణాళిక ప్రకారం చదువుకోవా లని సూచించారు. నేటి అవసరాలకు అనుగుణంగా వివిధ సామర్థ్యాలను పెంచుకోవాలన్నారు. నర్సీపట్నంలో పనిచేస్తూ ఐపీఎస్‌కు ఎంపికై ఉత్తరప్రదేశ్లో అధికార హోదాలో తీరిక లేకుండా ఉన్నప్పటికీ ఇక్కడి నిరుద్యోగులకు ఉపయోగపడేలా ఐ.జి సత్యనారాయణ వివిధ కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమావేశానికి ఉపాధ్యాయుడు రమణ అధ్యక్షత వహించారు. పట్టణ సీఐ సీజహెచ్ గణేష్, గ్రంథాలయ అధికారి రాజబాబు, వ్యాయామ ఉపాధ్యా యులు వరహాలబాబు తదితరులు పాల్గొన్నారు. పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను తమకు అందుబాటులో ఉంచడం పట్ల నిరుద్యోగులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

## సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**గొలుగొండ, నవంబర్ 29 ప్రభాతవార్త**




కేడి పేటలో సిఐటియు మండల కమిటి ఆధ్వర్యంలో మహాసభలు పోస్టర్ ఆవిష్క రణ జరిగింది. ఈ సందర్భంగా సిఐటి యు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ కార్మిక, ఉద్యోగల సమస్య లపై నిరంతరం పోరాడుతున్నా సిఐటి యు జిల్లా 12వ మహసభలు డిసెంబర్ 18,19తేదీలలో పరవాడలో జరుతున్నాయని ఈ మహా సభకు జిల్లా వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. 18న భారీ ర్యాలీ, బహిరంగ సభ జరుగుతుందని ఈ మహాసభలకు రాష్ట్ర సిఐటియ నాయకురాలు, మేధావులు ముఖ్యవక్తులుగా హాజరకావడం జరుగుతుందని గత మహసభ నుండి నేటి వరకు జరిగిన ఉద్యమాలను సమీక్షించి భవిష్యత్ కర్తవ్యాలు రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం సిఐటియు మండల కార్యదర్శి ఎం.మంగతాయారు, పంచాయితీ కార్మిక సంఘం నాయకులు ఎం.దేవత, పి.లోవరాజుల పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్య కళ్యాణం



**మాధవధార, నవంబర్ 29 ప్రభాతవార్త**
మాధవధారలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామి షష్టి సందర్భంగా మంగళవారం ఉదయం శ్రీ వల్లి దేవసేన శరవణ సాహిత శ్రీ సుబ్రహ్మణ్య కళ్యాణం అర్చకులు శ్రీనివాస్ శర్మచే నిర్వహించారు.

## జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ లబ్ధి

**-గడప గడప మన ప్రభుత్వ కార్యక్రమం -ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి**

**గూడెంకొత్తవీధి నవంబర్ 29 ప్రభాతవార్త**



మండలంలో జగనన్న ప్రభుత్వంలో ప్రతి గడపలో లబ్ధి చేకూరిందని పాడే రు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్య లక్ష్మి పేర్కొన్నారు. గూడెంకొత్తవీధి మండలంలో వంచుల గ్రామ సచివాల యం పరిధిలోని కొడిసింగి, మురగడా పల్లి, సిరిబాల, చామగెడ్డ, గుర్రాల గొంది, చెరపల్లి మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 350 గడప లను శాసనసభ్యులు సందర్శించి ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పార్టీలు చూడకుండా తారతమ్య భేదాలు లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రతి ఇంటికీ రాష్ట్రంలోనే తొలిసారిగా సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఆమె తెలిపారు. పిల్లల దగ్గర నుంచి పండు ముసలి వారి వరకు వివిధ పథకాల రూపంలో అందించి వారి ఆర్థిక పురోభివృద్ధికి కృషి చేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని చెప్పారు. ప్రతిపక్షాలు అభివృద్ధిని చూసి ఓర్వలేక లేనిపోని విమర్శలు చేస్తున్నాయని వీటన్నిటినీ ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో మేలు జరిగింది అని భావిస్తేనే మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని ఆమె కోరారు. గడపగడపకు వెళ్లిన ప్రతిచోటా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి అపూర్వ స్వాగతం లభించింది. ప్రతి ఒక్కరితో ఆప్యా యంగా మాట్లాడుతూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ వాటి పరిష్కా రానికి ప్రయత్నం చేశారు. సర్పంచ్ వనపల కాసులమ్మ, ఎంపీటీసీ జోరంగి సరస్వతి, ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీలు ఆనంద్, దేముడు ఎంపిటిసి నాగమణి, వైసీపీ మండల అధ్య క్షులు బొబ్బిలి లక్ష్మణ్, సర్పంచులు కుందేరి రామకృష్ణ పాంగి కృష్ణారావు, ఎం పీటీసీ అడపా లోవకుమారి, పిఏసిఎస్ వాసుపరి ప్రసాద్, ఎఎంసి వైస్‌చైర్మన్ ఇరమయ్య, రింతాడ సర్పంచు బొబ్బిలి లక్ష్మి, పిఏసిఎస్ చైర్మన్ ప్రసాద్ సీనియర్ నాయకులు వనపాల రాజేష్, అరి కట ఆంజ నేయులు, వంతల అరుణ్ కుమార్, జోరంగి ప్రసాద్, గెమ్మిలి జోగిరాజు, ఆరడ సత్తి బాబు, పొత్తూరు గంగరాజు, వైస్ సర్పంచ్ గణపతి, శ్రీధర్ చల్లంగి, కంకిపల్లి నడిపడాల్ పాల్గొన్నారు.

## కొర్ర మోనిమ మరణం కుటుంబానికి తీరని లోటు

**దారెల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి**

**ముంచంగిపుట్టు, నవంబర్ 29 ప్రభాతవార్త**



ముంచింగిపుట్ మండలం దారెల పంచాయితీ రంగెలిసింగి గ్రామానికి చెందిన కొర్ర మోనిమ అనారోగ్యం తో మృతి చెందారు. అయితే వీరి భర్త గత ఎనిమిది మసాలా ముందు మృతి చెం దారు. వీరికి ఇద్దరు చిన్న పిల్లలు దిక్కులేని స్థితిలో ఉండడం తో రంగెలిసింగి గ్రామంలో విషాద ఛాయలు కమ్ముకున్నాయి. కొర్ర మోనిమా మృతి చెందిందని తెలిసి దారెల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరా మర్శించి ఓదా ర్చారు. ఇంటి నుండి స్మశానం వరకు పాడే మోసి, దగ్గర ఉండి అంతక్రియలను జరిపించారు. కొర్ర మోనినకు బీమా ఉందని పిల్లల పేర్ల మీద అకౌంట్ చేయించిన తరువత బీమా జమ అవుతుందని, ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ పాండు రంగ స్వామి కుటుంబానికి భరోసా ఇచ్చారు. వార్డు మెంబర్ గణపతి, శోభ సోమేష్, మాణిక్యం పాల్గొన్నారు.

## 14 మందితో విశ్వబ్రాహ్మణ నూతన కార్యవర్గం

**రాష్ట్రస్థాయిలో విశ్వబ్రాహ్మణులకు న్యాయం జరిగేందుకు కృషి : నూతన అధ్యక్షులు, శివ కోటి శ్రీనివాసరావు**

**విశాఖపట్నం, నవంబర్ 29 ప్రభాతవార్త**



విశాఖజిల్లా విశ్వబ్రాహ్మణ సం ఘం నూతన కార్యవర్గాన్ని రి.నెం. 563/73 రాష్ట్ర సంఘ అధ్యక్షులు పాలూరి హనుమంతరావు ఎన్ని కల రిటర్నింగ్ అధికారి ధనాల కోట శోభన్‌బాబు ప్రకటించారు. వారిలో అధ్యక్షులుగా శివకోటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి గిరిజాల పార్వతీశం, ఉపాధ్యక్షులు బందరు శివప్రసాద్, కణితి అప్ప లరాజు, రాయల లక్ష్మణరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పక్కి కొండ బాబు, కార్యదర్శి గుత్తికొండ గంగాధర్, అరటికట్ల ఆచారి, బంగారు సురేష్, కోశాధికారి మున బర్తి సత్యచంటిబాబు, మహిళా అధ్యక్షురాలు అనుపోజు సీతామహాలక్ష్మి, మహిళా కార్యదర్శి కొత్తల తిరుమల రాణి, కన్వీనర్ టేకి కృష్ణలు ఉన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శివ కోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ అందరం ఐక్యతతో ముందుకు వెళ్లి రాష్ట్రంలో విశాఖ జిల్లాకు మంచి పేరు తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు.

## పిసిసి అధ్యక్షులుగా రుద్రరాజు నియామకంపై హర్షం



**యలమంచిలి, నవంబర్ 29 ప్రభాతవార్త**
నూతన పీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గిడుగు రుద్రరాజు నియామకంపై అనకాపల్లి జిల్లా యలమంచిలి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావిరామ సత్యం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పా టు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో యల మంచిలి నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి చెందిందని అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ఎమ్మె ల్యేలుగా గెలుపొందడమే కాకుండా నియోజకవర్గానికి మంత్రి పదవి కూడా దక్కిందన్నారు. రుద్రరాజు నాయకత్వంలో యలమంచిలి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి కాంగ్రెస్ పార్టీకి వైభవం తీసుకొస్తామని ఆయన ఆశాభావం చేశారు.

## అభివృద్ధి పనులపై సమీక్ష జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర

**అనంతగిరి, నవంబర్ 29 ప్రభాతవార్త**



మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై విశాఖపట్నం జడ్పీ చైర్మన్ జల్లి పల్లి సుభద్ర మండల పరిష్యత్ కార్యా లయంలో మంగళవారం మండల పరి షత్ అధికారులు పంచాయితీ కార్యద ర్శులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా పరిషత్ నిధులతో జరుగుతున్న అభి వృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పంచా యితీ కార్యదర్శిలు సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యేల సేవాలందిం చాలన్నారు. మండల అభివృద్ధికి తోడ్పడుతున్న ఎంపీడీఓ హర్షిత్‌ను అభినందించారు.

## పండ్లతోటలు పరిశీలించిన డిప్యూటీ కమిషనర్



**అనంతగిరి, నవంబర్ 29 ప్రభాతవార్త**
గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో జరు గుతున్న పండ్ల తోటలు భూమి చదును పను లను అమరావతి సిఆర్డి ప్లాంటేషన్ సెక్షన్ డిప్యూటీ కమిషనర్ భవాని మంగళవారం ఏన్ఆర్ పురం పంచాయితీలో పరిశీలించారు. గిరిజన రైతులు ఆమెతో మాట్లాడుతూ హార్టిక ల్చర్ మొక్కలు సకాలంలో వర్షాలు కురిసే సమయంలో అందించాలని కోరారు. ఆమె మాట్లాడుతూ వచ్చే ఏడాది సకాలంలో నిమ్మ, జామ, కొబ్బరి, సపోటా మొక్కలను రైతులు నేరుగా తీసుకొనే విధంగా చర్యలు చేపడతామని రైతులకు భరోసా ఇచ్చారు. 100 రోజుల నుంచి 150 పని దినాలు కల్పించాలని ఉపాధి కూలీలు ఆమెను కోరారు. మండల కేంద్రంలోని ఏన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో సమావేశమైయ్యారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఏపీడి పవన్, టీపీ లు కొండలరావు, చంటి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌కు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పరామర్శ

**జి.మాడుగుల, నవంబర్ 29 ప్రభాతవార్త**



బోయితిలి పంచాయితీ మాజీ సర్పంచ్ తమర్బ రాంబాబు వదిన తమర్బ జానకమ్మ, అలాగే పుట్ట వరహాలబాబు అనారోగ్యంతో పాడేరు జిల్లా ఆసుపత్రిలో చేరిన విషయం తెలుసు కొన్న పాడేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పరామ ర్శించారు. ఆసుపత్రి డాక్టర్‌తో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను సూచించారు. కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని చెప్పారు. రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ అరకు పార్లమెంట్ మహిళ అధికార ప్రతినిధి అల్లంగి సుబ్బలక్ష్మి ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షులు బుద్ధ జ్యోతి కిరణ్ పాల్గొన్నారు.

## హమాలీల సమస్యలు పరిష్కరించాలి

**జి.మాడుగుల, నవంబర్ 29 ప్రభాతవార్త**




జి.సి.సి.లో పని చేస్తున్న హమాలీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నుండి అల్లూరి సీతారామరాజు జిల్లాలో సమ్మె నిర్వహిం చారు. స్థానిక జీసిసి కార్యాలయం ప్రాం గణంలో గిరిజన హమాలీల సంక్షేమ సం ఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమ్మెలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి వంతాల పండుబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గత 11నెలలుగా చెల్లించాల్సిన బకాయిలను ఎరియర్స్ ద్వారా వెంటనే చెల్లించాలని, పెరిగిన రేట్లకు అనుకూలంగా హమాలీల కులీ రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ నాయకులు అమర్, తెదేపా నాయకులు నాగబయి, భీంబాబు, కళ్యాణం, కొండల రావు, తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు.

## వైఎస్సార్ చేయూత లబ్ధిదారులకు ఉపాధి మార్గాలు : ఏపిఎం వి.ప్రభాకర్

**పద్మనాభం, నవంబర్ 29 ప్రభాతవార్త**




విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండ లం కృష్ణాపురం గ్రామపంచాయితీలో మూడో విడతలో వైఎస్సార్ చేయూత ద్వారా లబ్ధి పొందిన కొత్త లబ్ధిదారులతో పద్మనాభం మండల ఏపీపీ ప్రభాకర్ వెటర్నరీ డాక్టర్ మహేష్ సమావేశమ య్యారు. ఈ సమావేశంలో 599 మంది కి 18,750 చొప్పున వైఎస్సార్ చేయూత కింద ప్రభుత్వం లబ్ధి చేకూర్చిందని వైఎస్సార్ క్రాంతి పథకం, వెటర్నరీ డిపార్ట్మెంట్ వారి భాగ స్వామ్యంతో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్ క్రాంతి పథకం వెటర్నరీ డిపార్ట్‌మెంట్ ఇరువురు భాగస్వామ్యంతో జరిగిన ఈ సమావేశంలో లబ్ధిదారుల జీవనోపాధులను మెరుగుపరుచుకోవాలని కావలసిన అదనపు నిధులను వారి సంఘం ద్వారా లోను ఇప్పించడం జరుగుతుందని వెటర్నరీ డిపార్ట్మెంట్ ద్వారా గ్రేడింగ్ చేయడం జరుగు తుందని ఈ విషయమై వివిధ గ్రామాల్లో వైఎస్సార్ క్రాంతి పథకం సిబ్బంది వెటర్నరీ డిపార్ట్ మెంట్ సిబ్బందిల భాగస్వామ్య గుర్తింపు జరుగుతుందని కృష్ణాపురం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో చెప్పారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందించిన వైఎస్ఆర్ చేయూత లబ్ధిని ఉపయో గించుకొని కావలసిన అదనపు పెట్టుబడిని అందించడం జరుగుతుందని ఆవులు గేదెలు, మేక లు, గొర్రెలు కొనుట వలన తమ యొక్క ఆదాయాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. వెట ర్నరీ డాక్టర్ మహేష్ మాట్లాడుతూ లైవ్ స్టాక్ పెంపొందించుకొనుటకు వారి పెంపకాన్ని కావలసిన మెళకువలను తెలియజేశారు. వైఎస్సార్ చేత లబ్ధిదారులు సీసీ పద్మ వివోఏలు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి గ్రామపంచాయితీ బాబాజీ మఠంలో సుబ్రహ్మణ్య షష్టి

**పద్మనాభం నవంబర్ 29 ప్రభాతవార్త**
విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం రెడ్డిపల్లి గ్రామపంచాయితీలో ఉన్న బాబాజీ మఠం దగ్గర సుబ్రహ్మణ్య షష్టి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రామశర్మ వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులకు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో తులతూగాలని స్వామివారిని కోరారు. ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మద్ది పద్మనాభం తునివలస పొట్నూరు చిన్నాపురం కొయ్యపేట నేరెళ్లవలస గ్రామాల నుండి భక్తులు సుబ్రహ్మణ్య స్వామి దర్శనానికి వచ్చారు.

## బాల్యవివాహాలు, పౌష్టికాహారం మత్తు పానీయాలపై అవగాహన



**అరకులోయ, నవంబర్ 29 ప్రభాతవార్త**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకువేలి జాతీయ సేవా పథకం యూనిట్ 1,2 ఆధ్వర్యంలో యూని సెఫ్ (ఆర్‌సీసీఈ) ప్రాజెక్టులో భాగంగా మంగళ వారం మాడగడ గ్రామంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. భరత్‌కుమార్ నాయక్, ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, మత్తుపానీయాలు, పౌష్టి కాహారం, ఋణయాప్‌పై అవగాహన కల్గించే విధంగా ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ వి.అభిషేక్ మాట్లాడుతూ అతను కూడా ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌గా అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారని గిరిజన గ్రామా ల్లో విద్యార్థులు ముందుండి బాల్య వివాహాలు, మత్తుపానీయాల వలన వచ్చే నష్టాలను వివరిం చాలన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బాల్య దశ నుంచి పౌష్టికాహారాన్ని తప్పక తీసుకోవాల న్నారు. ఎన్ఎస్ఎస్ పీఓలు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా గిరిజనులకు చైతన్యం కల్గించే అవ కాశం రావడం చాలా సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూలు టీచర్స్, వి.తిరుపతిరావు, కె.దుర్గ్గో, సర్పంచ్ ఎం.కె.బాలాజీ యూనిసెఫ్, 20 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి

## - భారీగా తరలివచ్చిన భక్తులు





నక్కపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి సందర్భంగా శివాలయాల్లో నిర్వహించిన హోమం, కళ్యాణం కార్యక్రమాలకు మండలం లోని ఆయా శివాలయాలకు పెద్దఎత్తున భక్తులు హాజరై, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పండితులు ఉపమాక, గొడిచర్ల, గొడిచర్ల కొత్తూరు, వేంపాడు కొత్తూరు, వేంపాడు, చినదొడ్డిగల్లు, తదితర శివాలయాల్లో భక్తులు పూజలు చేశారు. భక్తులకోసం నిర్వాహకులు అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ స్వామివారిని దర్శించుకున్నారు.

# గొడిచర్ల శివాలయాన్ని దర్శించుకున్న అనిత



నక్కపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి సందర భంగా మండలంలోని గొడిచర్ల శివాలయాన్ని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్‌బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే , నియోజకవర్గ ఇన్‌ఛార్జి వంగలపూడి అనిత మంగళవారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ వైస్ ఎంపిపి వైబోయిన రమణ, నల్లల దొరబాబు, కొయ్య రాజబాబు, మొల్లి నాగరాజు, అల్లు చంటి, నల్లల నారాయణరావు, కొంతం సతీష్, కోటాన రామకృష్ణ, బొండా రవిశంకర్, జగదీష్, నూక రాజులు ఏర్పాటుచేసిన సమారాధనలో అనిత పాల్గొని, ప్రసాదాలు స్వీకరిం చారు. అనితతో పాటు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ ఎంపిపి దేవర సత్యనారాయణ, అయినం పూడి అప్పలరాజు దర్శించుకున్నారు.



# పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



కశింకోట నవంబర్ 29, ప్రభాతవార్త

మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు జన్మదిన వేడుకల్లో భాగంగా బయ్యవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తెలుగుదేశం నాయకులు స్టడీ మెటీరియల్ అంద జేశారు. ఈ కార్యక్రమంలో కొట్ని బాలాజీ, మాజీ వైస్ ఎంపీపీలు ఉగ్గిన రమణమూర్తి, వేగి గోపి, సిదిరెడ్డి శ్రీను, కలగ సోమేశ్వరరావు, కలగా శివానంద, చెట్టుపల్లి అప్పలనాయుడు, గొల్లవిల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కోతులు.. బాబోయ్ కోతులు

## పెరిగిపోతోన్న 'వానరులు'. హడలెత్తిపోతోన్న 'నరులు'



కొయ్యూరు, నవంబర్ 29, ప్రభాతవార్త

మండల కేంద్రంలో రోజు రోజుకూ కోతుల బెడద ఎక్కువైపోతోంది. గణనీయంగా పెరిగిపోతోన్న కోతులను నియంత్రించే కోణం కానరాక మండల కేంద్రంతోపాటు చుట్టు పక్కల గ్రామాలప్రజలు నిస్సహాయతతో నిట్టూర్చు తున్నారు. ఆదమర్చితేచాలు ఇళ్లలోనికి, వ్యాపార దుకాణాల్లోనికి ఈ కోతులు ప్రవేశించి ఇళ్లలోని గృహోపకరణాలతోపాటు ఆహారపదార్థాలను ధ్వంసంచేస్తున్నాయి. అంతేగాక చిన్నపిల్లలపై దాడిచేసి గాయాలు చేస్తుండటంతో ఇప్పటికే పలువురు చిన్నారులలు ఆసుపత్రులపాలైన సంఘటనలున్నాయి. కొత్తగా మండలకేంద్రానికి వచ్చేవ్యక్తులు ఈ కోతులను చూసి హడలిపోతున్నారు. కోతులబారి నుండి రక్షణపొందేందుకు గృహాలకు, వ్యాపారసముదాయాలకు అదనంగా డబ్బులువెచ్చించి రక్షణవలయాలను ఏర్పాటుచేసుకోవాల్సి వస్తోంది. ప్రజలుపడుతున్న ఈ ఇబ్బందులను గుర్తించిన వివిధ పార్టీల నేతలు ఎన్నికల సమయంలో కోతులను నియంత్రించే చర్యలు చేపడతామంటూ ఎన్నికలహామీలో ఒకటిగా చేర్చుతూ లబ్ధిపొందుతున్నారు తప్పా, ఎన్నికలు ముగిసాక ఈ కోతుల నియంత్రణకు ఎటువంటి చర్యలు చేపట్టకపోతుండటం ప్రజలను ఆగ్రహానికి గురిచేస్తోంది. ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కోతుల సమస్యను తీవ్రంగా పరిగణించి నియంత్రణాచర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రదర్శన




విశాఖపట్నం, నవంబర్ 29 ప్రభాతవార్త

వసంతం పేరిట క్రాఫ్ట కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు హస్తకళల, చేనేతల వార్షికోత్సవం నగరంలోని ఓ హోటల్లో డిసెంబర్ 1,2 తేదీల్లో నిర్వహిస్తున్నామని ఈ ప్రదన్శన చేనేతలు, హస్తకళలకు సంబంధించిన వాటిని ఒకే చోట అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత వర్గాలవారు, హస్తకళలవారు, కళాకారులు డిజైనర్లు ఎన్‌జీఓలు పాల్గొంటారని తెలిపారు.

# శ్రీభీమేశ్వరస్వామి వారి ఆలయంలో వల్లీదేవసేన

7వపేజీ తరువాయి

పుష్పాలతో విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీస్వామివారికి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీస్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు.

# యు.డి.ఎ ప్రాంత ప్రజలకు సొంత స్థలాల్లో గృహ నిర్మాణానికి అనుమతి

7వ పేజీ తరువాయి

సంపాదించగలిగామన్నారు. గృహ నిర్మాణాలకు అవసరమైన సామాగ్రి జగనన్న కాలనీలలో రోడ్లు తాగునీరు విద్యుత్ మొదలైన మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖ మంత్రికి స్వాగతం పలికారు. పేదవారికి శాశ్వతమైన ఆస్తి కల్పించే పేదలందరికి ఇల్లు పథకంలో అధికారులు ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, శాసనసభ్యులు గొల్లబాబూరావు, అన్నంరెడ్డి అదీప్‌రాజ్, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, గృహ నిర్మాణ, పంచాయితీరాజ్, ఆర్.డబ్ల్యూఎస్ శాఖల ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# తంగేడుబిల్లిలో జగనన్న కాలనీ నిర్మాణాలపై పర్యవేక్షణ

7వపేజీ తరువాయి

కాదు ఏకంగా నగరం కట్టి ఇస్తున్నారు. అని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఓ యజ్ఞంలా తీసుకున్నారని ప్రజల సంక్షేమమే నిజమైన అభివృద్ధి అనే సిద్ధాంతం ఆయనది అని గత ప్రభుత్వాల పథకాలు ఎలా ఎగ్గొట్టేలా అని ఆలోచించేవని ఇప్పటి ప్రభుత్వం అయితే అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ పైసా లంచం అవినీతి లేకుండా గడప వద్దకే పాలన అందిస్తున్న విధంగా అందిస్తున్నాయని పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా అనుసరించేలా ఆలోచించడం జగన్ పాలనకు నిదర్శనం అని ఇళ్లు అన్ని త్వరితగతిన పూర్తి చేసేలా చూస్తామని అన్నారు. అనంతరం ముత్తంశెట్టి శ్రీనివాసరావు మూచ్చెర్ల పంచాయితీలో కణమాంకి మూచ్చెర్ల కలిపి ఒకటే సచివాలయంకు ఉండటంతో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పుడున్న ఈ సచివాలయం వచ్చి పోవాలంటే 20 కిమీ దూరం రావాల్సివుంది కాబట్టి కణమాంకి మూచ్చెర్లలో ఒక సచివాలయం ఏర్పాటు చేయాలని కోరారు. భీమిలి నియోజకవర్గం మూడు మండలాలు లోనుమారు 3వేలు మంది సొంత స్థలం కలిగి ఉండి ఇళ్లు కట్టుకొనే పరిస్థితి లేని వారు ఉన్నారు. వారు ఇళ్ళునిర్మాణాలు చేసుకునే అవకాశం కల్పించాలి అని ఈ నాలుగు విషయాలను మంత్రి జోగి రమేష్ దృష్టిలో పెట్టడం జరిగింది. ముత్తంశెట్టి శ్రీనివాసరావు చెప్పిన వాటికి మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగింది. వేములవలసలో ఆనందపురం మండలంలో అయినాడలో జగనన్న ఇళ్లు విషయంలో సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యను పరిష్కరించాలి. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ఇంచార్జి ముత్తంశెట్టి మహేష్, ప్రిన్సిపల్ సెక్రటరీ అజేయ్‌జైన్, జేయం డి శివప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె విశ్వనాథ్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దొరబాబు ప్రభుత్వ అధికారులు మండల వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 75వ వార్డు సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం

అల్లిపురం, నవంబర్ 29, ప్రభాతవార్త

75వ వార్డు సచివాలయం పరిధి సీతానగరం సచివాలయం పరిధిలోను పలి వీధి, చిన్న కోరాడ, సీతానగరంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించడం జరిగింది ఏ ఒక్క ఇంటిని ఏ ఒక్క లబ్ధిదారుడిని వదలకుండా అందరినీ కలవాలనే ఉద్దేశంతో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆలోచనలకు అనుగుణంగా కార్యక్రమం ముందుకు సాగుతుంది స్థానిక సమస్యలు రోడ్లు కాలువలు, సచివాలయంలో గ్రౌండ్ వాకింగ్ ట్రాక్ గా చేయాలని ప్రజలు కోటడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, 75వ వార్డు అధ్యక్షుడు గొందేశి శ్రీనివాస్‌రెడ్డి, వెంపడ అప్పారావు, గొందేశి రమణారెడ్డి, ములకలపల్లి వెంకటేష్, గేదల మాధుసూదన్ రనెడ్డి గొందేశి ప్రభాకర్‌రెడ్డి, పిట్టా రెడ్డి, తోకడ అప్పారావు, చెర్రిపోతుల గోవిందు, వంశీకృష్ణ, పెంటయ్యరెడ్డి, కోరుబిల్లి గోవింద్ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ళు మంజూరు

7వపేజీ తరువాయి

జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గంలో పేర్కొన్న సమస్యలు తమ పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వైఎస్సార్ ఇళ్ళ పథకంలో ఇప్పటికీ ఇంకా అర్హత ఉండి ఇళ్ళు మంజూరు కానట్టయితే దరఖాస్తు చేసిన 90 రోజుల్లో తప్పక మంజూరు కాబడతాయని, స్థానిక సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని వెల్లడించారు. ఖాళీగా వాలంటీర్ల పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని అన్నారు. జెఎన్ఎన్‌యుఆర్ఎం, వాంబే ఇళ్ళ కు మరమ్మతులకు సంబంధించి ప్రధాన కార్యాలయం నుంచి అనుమతి రాగానే చేపడతామన్నారు. టిడ్కో ఇళ్ళు గతంలో దరఖాస్తు చేసిన వారికే అర్హత మేరకు మంజూరు అవుతాయన్నారు. వార్డులో పలు సమస్యలపై చర్చించారు. నియోజకవర్గ సమస్యలపై రెవెన్యూ అధికారుల దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గంలో కొండ ప్రాంతాలు అధికంగా ఉన్నాయని, రిటైనింగ్ వాల్స్ నిర్మించవలసి ఉందని వార్డు అభివృద్ధి నిధులతో కాకుండా జనరల్ ఫండ్ ద్వారా నిర్మించాలని కోరారు. వార్డుల్లో పలుచోట్ల వీధిదీపాలు వెలగటం లేదని, కొత్త దీపాలు మార్చాలన్నారు. పలు అవార్డుల్లో రోడ్లు, కాలువలు, రోడ్ల వెడల్పు, రైతు బజార్లు ఏర్పాటు, జూనియర్ కాలేజీ మంజూరు, సచివాలయ సమస్యలపై పరిష్కారం కోరారు. జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు మాట్లాడుతూ జీవీఎంసీకి సంబంధించి ముఖ్యమైన పనులు తక్షణమే ప్రారంభించాలని, సమస్యల పరిష్కారానికి అధికారులందరూ కృషి చేయాలని ఆదేశించారు. యూజీడీ పనులు, రోడ్లు, కాలువలు, అంగవ్వాడీ, శ్మశాన వాటికలు, కల్యాణ మండపాలు, కరెంట్ కనెక్షన్స్ తదితర పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వివిధ వార్డులకు చెందిన ప్రజలు కలెక్టర్‌కు వినతిపత్రాలు అందించారు. కార్యక్రమంలో ఆర్డీవోలు, హుస్సేన్ సాహెబ్, భాస్కర్‌రెడ్డి, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ బాణాల శ్రీను, కార్పొరేటర్ ఆర్. వెంకటరమణ, రెవెన్యూ, హౌసింగ్, ఆర్ అండ్ బి, వైద్య ఆరోగ్య, దేవాదాయశాఖ, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాల కుస్తీ పోటీల్లో కశింకోట విద్యార్థులు



కశింకోట నవంబరు 29, ప్రభాతవార్త

కొయ్యూరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఉమ్మడి జిల్లాల కుస్తి పోటీల్లో కశింకోట డి.పి.ఎన్. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అండర్ 17 బాలుర ఫ్రీ స్టైల్ 60 కేజీల విభాగంలో కె.దిలీప్ స్వర్ణపతకం, అండర్ 14 బాలుర 57 కేజీల విభాగంలో ఎన్.నవీన్‌కు స్వర్ణపతకం, 35 కేజీల విభాగంలో బి.రోహిత్‌కు రజిత పతకం సాధిం చినట్టు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎ.శ్రీధర్ రెడ్డి తెలిపారు. స్వర్ణ పతకం సాధించిన విద్యార్థులు చిత్తూరు జిల్లాలో త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల పి.డి.వి ప్రభాకరరావు తెలిపారు. వీరిని పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ బి.దీప ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

# మహా కాలభైరవ స్వామి దర్శనం.. పవిత్రం

విశాఖపట్నం, ప్రభాతవార్త

సింహాచలంలో భైరవకోనలో కాలభైరవస్వామి దర్శనం సర్వ పాప నాశినిగా భక్తులు భావిస్తారు. కాలభైరవా నమోస్తుతే... కాశీ విశ్వేశ్వరా నమో స్తుతే... ఈ కాలభైరవ స్వామి పుట్టుకకు సంబంధించిన ఆసక్తికరమైన కథ శివపురాణం ద్వారా తెలియవచ్చినది.

### కాలభైరవ ఆవిర్భావం...

ఒకసారి శివుడు బ్రహ్మలు మాట్లాడుకుంటున్నారు. ఆ మాటలు కాస్తా వాదోపవాదాలుగా మారాయి. బ్రహ్మ దేవుడు నేను సృష్టికర్తను... పరబ్రహ్మ స్వరూపుడను.. నేను చెప్పినట్లుగానే మీరంతా నడుచుకోవాలి... అన్నాడు. దానికి శివుడు సమ్మతించలేదు. దాంతో వారి మధ్య వాదం పెరిగింది. బ్రహ్మదేవుడు శివుని తూలనాడడం ప్రారంభించాడు. శివుడి కోపం పట్టలేక హూంకరించాడు. ఆ హూంకారం నుంచి ఒక భయంకరమైన రూపం ఆవిర్భవించింది. మహోన్నత కాయముతో మూడు నేత్రాలతో, త్రిశూలము, గద, ఢమరుకం వంటి ఆయుధాలను చేతులతో ధరించి కనిపించిన ఆ మహోన్నత రూపమే శ్రీ కాలభైరవుడు. హూంకారంతో జన్మించిన కాలభైరవుడు తన జననానికి కారణం చెప్పమని శివుడ్ని కోరాడు. శివుని ఆజ్ఞ మేరకు కాలభైరవుడు బ్రహ్మదేవుని ఐదు శిరస్సులలో మధ్యన ఉన్న ఐదవ శిరస్సును ఖండించాడు. దీనితో బ్రహ్మదేవుని గర్వం అణిగిపోయింది. తిరిగి కాలభైరవుడు శివుని చెంత నిలిచాడు. నీవు బ్రహ్మదేవుని శిరస్సును ఖండించడం వల్ల నీకు బ్రహ్మహత్యాపాతకం సోకింది. కనుక నీవు బ్రహ్మ కపాలాన్ని చేతిలో ధరించి తీర్థయాత్రలు చేయు... అని శివుడు సలహా ఇచ్చాడు. నీవు బ్రహ్మదేవుని శిరస్సును ఖండించడం వల్ల నీకు బ్రహ్మ హత్యాపాతకం సోకింది. కనుక నీవు బ్రహ్మ కపాలాన్ని చేతిలో ధరించి తీర్థయాత్రలు చేయి అని శివుడి సలహా ఇచ్చాడు.

### కాలభైరవుడు కాశీ క్షేత్రపాలకుడు..

కాలభైరవుడు బ్రహ్మ హత్యాపతకాన్ని తొలగించుకోవడం కోసం బ్రహ్మ కపాలాన్ని చేతిలో ధరించి క్షేత్ర పర్యటన ప్రారంభించాడు. ఎన్ని క్షేత్రాలు పర్యటించినా తనకు సోకిన పాతకం విడవనందున మహావిష్ణువు వద్దకు వెళ్లి ఆయన్ను ప్రార్థించుతాడు. అందుకు కాలభైరవా నీవు శివుని పుత్రుడివి. కనుక శివునితో సమానం. బ్రహ్మదేవుని గర్వం అణచడానికి జన్మించిన వాడవు. నీవు ఎన్ని యాత్రలు చేసినా ఉపయోగం ఉండదు. నీవు కాశీ క్షేత్రానికి వెళ్లు, కాశీక్షేత్రంలో అడుగు పెట్టినంతనే నీ బ్రహ్మహత్యాపాతకం భస్మమైపోతుంది. అని సలహా మహావిష్ణువు ఇచ్చాడు. దీంతో కాలభైరవువుడు కాశీ చేరుకున్నాడు. ఆయన బ్రహ్మహత్యాదోషం పోయింది.

# బెల్ట్ దుకాణాలపై కొరడా...

## - పలువురిపై కేసులు - మత్తు పదార్థాల విక్రయాపై నిఘా... దాడులు



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

విశాఖ నగరంలో నేరస్తులపై స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు పంజా విసిరారు. పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు సెబ్ అధికారలు సిబ్బంది ఈనెల 29న ఇసుక మద్యం, ఎన్.డి.పి.ఎస్ కేసులు, పేకాట వంటి



గేమింగ్లు టౌన్ న్యూసెన్స్ కేసులు బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కర్యాకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. నరంలో సర్కిల్ వన్ సబ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పాత నేరస్తులకు కౌన్సెలింగ్ నిర్వహించి మండల తహశీల్దార్ వద్ద 110 సీఆర్పీసీ కింద లక్ష రూపాయలు బైండ్ ఓవర్ చేశారు. సర్కిల్ టు స్టేషన్ పరిధిలోని జూనియర్ కళాశాలలో 14500 నవంబర్ పై అవగాహన నిర్వహించారు. అనుమానిత ప్రదేశాల, వ్యక్తులపై సమారచారం ఇవ్వాల్సిందిగా సూచించారు. సర్కిల్ త్రీ సబ్ స్టేషన్ పరిధిలో సింహాద్రిపురం దుర్గానగర్ ప్రాంతాల్లోని అనుమానితులు ఇళ్లు, వ్యాపార సముదాయాల్లో ఏస్డీపీఎస్, గంజాయి, మత్తు పరార్థాల వినియోగం, అమ్మకాలపై విస్తృత దాడులు నిర్వహించారు. సర్కిల్ ఫోర్ సబ్ స్టేషన్ పరిధిలో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించారు. సర్కిల్ ఫోర్ సెబ్ స్టేషన్ పరిధిలో బెల్ట్ పాపులపై దాడులు న్విహిరించి ఆరు బాటిళ్లతో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పెందుర్తి సబ్ స్టేషన్ పరిధిలో వాంబే కాలనీలో బెల్ట్ పాపులపై దాడులు నిర్వహించి 19 బాటిళ్లతో ఒక మహిళను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. భీమిలి సబ్ స్టేషన్ పరిధిలోని ఆనందపురం మండలంలో గిడిజాల వేమగొట్టిపాలెం గ్రామాల్లో అనుమానిత ప్రదేశాల్లో గంజాయి అక్రమ రవాణా అక్రమ మద్యం అమ్మకాలపై తనిఖీలు నిర్వహించారు.

# ఐఐఎం శిక్షణ పూర్తిచేసుకున్న హెచ్ఎం రాణి లలిత

## - సత్కరించిన ఉపాధ్యాయులు - నక్కపల్లి హైస్కూల్‌కు దక్కుతున్న అరుదైన గౌరవం




నక్కపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

మండలంలోని నక్కపల్లి ఉన్నత పాఠశాలకు అరుదైన గౌరవం దక్కుతుంది. జిల్లాలోనే నక్కపల్లి ఉన్నత పాఠశాలకు ఒక ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది. అందులో భాగంగా ఇండియన్ ఇనిస్టూ యట్ఆఫ్ అహ్మదాబాద్ నిర్వహించిన లీడర్ షిప్ ఎక్సలెంట్ ఓరియంట్ కార్యక్రమానికి జిల్లాలోనే ఎంపికైన ఆరుగురు ప్రధాన ఉపాధ్యాయుల్లో నక్కపల్లి బాలురు హైసూ ్కల్ హెచ్ఎం రాణిలలితకు అరుదైన అవకాశం లభించింది. ఈ మేరకు శిక్షణ పూర్తిచేసుకొని నక్కపల్లి వచ్చిన రాణిలలితను సాటి ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఇదిలా ఉండగా, ఇదే హైస్కూల్‌లో తెలుగు ఉపాధ్యాయులుగా ఉన్న ఎన్‌వివిఎస్ ఆచార్యులకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం, వ్యాయామ ఉపాధ్యాయుడు కుందూరు రాజుకు జిల్లా అవార్డు రావడం, అహ్మదాబాద్ ఐఐఎం శిక్షణకు హెచ్ఎం రాణిలలిత వెళ్లడం పెద్దఎత్తున ఉపాధ్యాయులను అభినందిస్తున్నారు.

# డిసెంబర్ 2 నుంచి 8 వరకూ ఎఒబి జోన్ వ్యాప్త పిఎల్‌జిఎ 22వ వార్షికోత్సవాలు

## ఆంధ్రా-ఒడిశా బోర్డర్ స్పెషల్ జోనల్‌కమిటీ కార్యదర్శి గణేష్

పాడేరు, నవంబర్ 29, ప్రభాతవార్త

డిసెంబర్ 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకూ ఎఒబి జోన్ వ్యాప్తంగా పిఎల్‌జిఎ 22వ వార్షికోత్సవాలను విప్లవోత్సహంతో జరుపుకుందాం అంటూ భారతకమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)ఆంధ్రా-ఒడిశా బోర్డర్ స్పెషల్ జోనల్‌కమిటీ కార్యదర్శి గణేష్ స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. లేఖ సారాంశం ఈవిధంగా ఉంది. ప్రజా సైన్యం లేకుండా ప్రజలకు ఉండేదేమి లేదు అన్నారు.దోపిడీ వర్గాల చేతుల్లో ఉన్న అధికారాన్ని పీడిత ప్రజల హస్తగతం చేసుకునే లక్ష్యంతో మన పార్టీ నాయకత్వంలో ఏర్పడిన వీర పిఎల్‌జిఎకు రాబోయే డిసెంబర్ 2కు 22 సంవత్సరాలు పూర్తి కావస్తుందని కార్యదర్శి గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా డిసెంబర్ 2వ తేదీ నుంచి పిఎల్‌జిఎ వార్షికోవాలను ఎఒబి జోన్ వ్యాప్తంగా గ్రామీణ, పట్టణప్రాంతాల్లో విప్లవోత్సవంతో జరుపుకోవలసిందిగా ఎఒబి ఎస్‌జెడ్‌సి ప్రజలకు పిలుపు నిస్తుందన్నారుప్రజా యుద్ధ నిర్మూలనకు శత్రువు కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతుక సమాధాన్ దాడికి తిప్పికొట్టాల్సిందిగా వర్గపోరాటాన్ని -గెరిల్లా యుద్ధాన్ని అభివృద్ధి చేస్తూ ఎఒబి విప్లవోద్యమాన్ని పురోగమింపజేయాల్సిందిగా గణేష్ పిలుపు నిచ్చారు. గత సంవత్సరం కాలంగా శత్రువు విప్లవ ప్రతీఘాతుక మారధాన్ ప్రహార్ దాడిని ప్రతిఘటిస్తూ ఓడించడానికి పోరాడుతున్న యావత్తు పార్టీ కమిటీలకు కమాండ్‌లకు.పిఎల్‌జిఎ యోధులకు,పార్టీ సభ్యులకు, ప్రజా సంఘాల నాయకులకు కార్యకర్తలకు ప్రజా మిలీషియా సభ్యులకు విప్లవాభివందనాలు తెలియజేస్తున్నామని కార్యదర్శి గణేష్ అన్నారు. ఈ కాలంలో శత్రువు మన పార్టీ పిఎల్‌జిఎ బలగాలపై ప్రజలపై చేసిన దాడులను సాహసోపేతంగా ప్రతిఘటించే క్రమంలో పార్టీ పిఎల్‌జిఎ నాయకత్వ కామ్రేడ్స్‌నూ బలగాలను ప్రజలనూ కాపాడుతూ ఎన్‌కౌంటర్‌లలో బూటకపు ఎన్‌కౌంటర్‌లలో విద్రోహాలలో దుర్ఘటనలలో జైళ్లోలో అనారోగ్యంతో ఇంకా ఇతర కారణాలతో దేశవాప్తంగా 138 మంది వివిద స్థాయిలలో కామ్రేడ్స్ ప్రజలు అమరులయ్యారని గణేష్ తెలిపారు. అందులో ఎఒబిలో అనారోగ్యంతో కామ్రేడ్ సుందరి,కామ్రేడ్ మంగోలు, అసువులు బాసారన్నారు. ఈ కామ్రేడ్స్ అందరికీ తలవంచి వినమ్రంగా జోహార్లర్పిదా ం.. వారి త్యాగాలను ఎత్తి పడుతూ వారి ఆశయ సాధన కోసం చివరి శ్వాస వరకూ పోరాడుతాం అంటూ శపథం చేద్దాం అమలూ లేఖలో పేర్కొన్నారు.విప్లవోద్యమం సమూల నిర్మూలన లక్ష్యంతో కంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వివిద పేర్లతో కొనసాగిస్తున్న దుష్ట పథకాలను ప్రతిఘటిస్తూ ఓడించడం ద్వారా శత్రు లక్ష్యాన్ని నెరవెరనివ్వక పోగా విప్లవోద్యమాన్ని వివిద రూపాలలో పురోగమింప చేస్తూ ముందుకు సాగుతున్నామని గణేష్ అన్నారు.ముఖ్యంగా 2017 మే నెలలో 5 ఏళ్ల గడువుతో కూడిన విప్లవ ప్రతిఘాతుక సమాధాన్ దాడిని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభించికొనసాగిస్తున్నాయని గణేష్ అన్నారు.2019 చివరిలో ఆ దాడిని సమీక్షించి 2020 జనవరి నుండి విప్లవోద్యమ బలమైన కేంద్రాలపై 10 ఎత్తుగడలతో కూడిన ప్రహార్ నిర్ణయాత్మక దాడినిప్రారంభిచాయని ఆయన తెలిపారు. ఈ దాడిని ప్రతిఘటిస్తూ శత్రువు పథకాన్ని ఓడించి వమ్ము చేయగలిగామన్నారు.రవ భారత నిర్మాణం పేరుతో బ్రహ్మనీయ,హిందుత్వ ఫాసిస్టు రాజ్యాన్ని నెలకొల్పడానికి బిజెపి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పూనుకుందన్నారు.దేశంలోని పిడికెడు మంది దోపిడి వర్గాల ప్రయోజనం కోసం ఉద్దేశించింది కావడమే రాజకీయంగా దాని వ్యూహాత్మకబలహీనత,సామ్రాజ్య వాద దళారీ నిరంకుశ నెట్టుబడి దారి,భూ స్వామ్య వర్గాల దోపిడీ పీడనలుఎంత తీవ్రతరమైతే దాని వెన్నెంటి విశాల ప్రజా రాశుల జీవితం దుర్భరమౌతూ ప్రజా పోరాటాలు వెల్లు ఎత్తడం ఖాయమన్నారు. ఆ పోరాటాలలో కదిలే ప్రజా నీకాన్ని పార్టీ ,పిఎల్‌జిఎ ఐక్య సంఘటన నిర్మాణాలలో సంఘటితం చేస్తూ శత్రువుదాడిని ఓడిద్దాం గతంలో మనం పోరాడి సాధించుకున్న విజయాలను నిలబెట్టుకోవడానికి మరింత తెగించి సాహసంగా పోరాడుదాం..పార్టీని కంటికి రెప్పలా కాపాడుకుందాం,వర్గపోరాటాన్ని తీవ్ర తరం చేస్తూ ప్రజా యుద్ధాన్ని అభివృద్ధి చేద్దాంస్వీయాత్మక వక్తులను రక్షించుకుంటూ పిఎల్‌జిఎలోకి యువతీ యువకులను రిక్రూట్ చేద్దాం..శత్రువు కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతుకసమాధాన్ దాడిని ఓడిద్దాం అంటూ మావోయిస్టు పార్టీ ఆంధ్రా-ఒడిశా బోర్డర్ స్పెషల్ జోనల్‌కమిటీ కార్యదర్శి గణేష్ పిలుపు నిచ్చారు.

# ఉమెన్ సేఫ్టీ, పోస్కో యాక్ట్‌పై విద్యార్థులకు అవగాహన



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు మంగళవారం దిశా పోలీస్ స్టేషన్ ఏసిపి సిహెచ్.వివేకానంద ఆధ్వర్యంలో దిశ పోలీస్ స్టేషన్ ఏఎస్సై సత్యరావు రామాటాకీస్ ప్రాంతంలో ఓ జూనియర్ కళాశాలలో విద్యార్ధులకు అవేర్నస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్, ఉమెన్ సెఫ్టీ, పోస్కో యాక్ట్, సైబర్ నేరాలు, లోన్ యాప్స్ దిశా యాప్ ప్రాముఖ్యత గురించి వివరించి వారితో యాప్ ఇన్సల్ చేయించారు.



## నూతన బోర్‌వెల్ పనులు ప్రారంభం

హుకుంపేట, నవంబర్ 29 ప్రభాతవార్త



మండలం పరిధిలో సూకూరు పంచాయితీ ములుశోభ, దాలింపుట్టు గ్రామాలలో ప్రభుత్వం చేపట్టిన జలజీవన్ మిషన్ పథకం ద్వారా నూతన బోర్‌వెల్ పనులను మంగళవారం స్థానిక సర్పంచ్, ధనసాని సత్యవతి, ఎంపిటిసి కిలగడ, సింహాచలం ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ జలజీవన్ పథకం ద్వారా ఈ రెండు గ్రామాలకు సుమారు రూ.16 లక్షలతో ఇంటింటికి కొళాయిలు పెట్టి నీళ్లు అందిస్తున్నామని ఆమె తెలిపారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని సూకూరు పంచాయితీలో అన్ని గ్రామాలకు మంచినీటి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నానని ఆమె తెలిపారు. స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులు మురళి, వాలెంటీర్ బుజ్జితల్లి, గ్రామపెద్దలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు సేవా దృక్పథం

పాడేరు, నవంబర్29, ప్రభాతవార్త



పాడేరు మండలం, ఐనడ పంచాయితీ టిఏం గురువు గ్రామంలో బిసంగి ఆశమ్మ ఇల్లు ప్రమాదం కారణంగా కాలిపోవడం వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు వారికి రెండు నెలలు సరిపోయినంత రైస్ బ్యాగులు పప్పు, ఆయిల్ ఇచ్చారు. చైర్మన్‌తో స్థానిక సర్పంచ్ ఎంపిటీసీ. ఎర్రయమ్మ, సూపర్ సర్పంచ్ జరిగిపోయిన ఈశ్వరరావు పార్టీ సీనియర్ నాయకులు గంగరాజు మాజీ ఎంపిటిసి వేమల గోపి సూపర్ సర్పంచ్ కృష్ణ రబ్బా కృష్ణారావు మాజీ సర్పంచ్ కర్రి బోయిన దేవుడు మాజీ మండల అధ్యక్షులు కూడా సింహాచలం పాడేరు టౌన్ ప్రెసిడెంట్ డిపి రాంబాబు పెద్ద బడ సర్పంచ్, సమిడె గోపాల్ బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ బడ్డు సందీప్ చిన్న నాయకులు లక్ష్మయ్య, గ్రామస్తులు వైఎస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 18న సింహగర్జన.. గోడ పత్రిక ఆవిష్కరణ

పాడేరు, నవంబర్29,ప్రభాతవార్త



ఏపీసీపీఎస్ఈఎ అల్లూరి జిల్లా అధ్యక్షులు మసాడా ఈశ్వరరావు ఆధ్వర్యంలో సీపీఎస్ రద్దు కోరుతూ పాత పెన్షన్ సాధనకై డిసెంబర్ 18న అల్లూరి జిల్లాలో ఉద్యోగ ఉపాధ్యాయులు చేస్తున్నా అల్లూరి సింహ గర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ గోడపత్రిక ఆవిష్కరణలో గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ముఖి శేషాద్రి, గిరిజన ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు కుడుముల కాంతారావు, ఏపీటిఎఫ్ అధ్యక్షులు రావుల జగన్మోహన్‌రావుకి మిగతా సంఘ నాయకులకు ఈశ్వర్రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కెవి రమణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి బొత్స వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

పాడేరు, నవంబర్29, ప్రభాతవార్త

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ గ్రామ వార్డు సచివాలయ సభలో మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ సంఘాలు కాళ్లు పట్టుకునే నేర్పు ఉండాలని వ్యాఖ్యానించడం ఆయన దురహంకారానికి నిదర్శనమని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి అన్నారు. ఈ వ్యాఖ్యలను అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం తీవ్రంగా ఖండిస్తుందని, ఈ వ్యాఖ్యలను మంత్రి వెంటనే వెనక్కి తీసుకొని, ఉద్యోగులకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగులు ఉద్యమాల ద్వారానే సమస్యలకు పరిష్కారం సాధించుకున్నాయే తప్ప ఏనాడూ ఎవరి కాళ్లు పట్టుకోలేదని ఉద్యోగుల సహకారం లేనిదే ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని మంత్రి గుర్తెరిగి మాట్లాడాలని అన్నారు. ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా అర్థం చేసుకుని పరిష్కారం కోసం కృషి చేయాలి తప్ప ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని ముఖి శేషాద్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి బోయపల్లి సింహాచలం పాల్గొన్నారు.

## తోపుదుర్తి ప్రకాష్‌పై చర్యలు తీసుకోవాలి : మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

పాడేరు, నవంబర్29,ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని దుర్భాషలాడిన తోపుదుర్తి ప్రకాష్‌పై వెంటనే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పాడేరు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ వంజంగి కాంతమ్మ, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గంగపూజారి శివ కుమార్, ఐటిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ బుద్ద జ్యోతి కిరణ్, రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి, అరకు పార్ల మెంట్ అధికార ప్రతినిధి అనంత్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం, బుక్క జగదీష్, విశ్వనాధం, అల్లంగి సుబ్బలక్ష్మి, గబ్బాడ కుమారి, దేవల్లి వెంకటరమణ, కాడేరి శ్రీను, సరమండ సుమన్, కుడుముల కోటేశ్వరరావు, మర్ల మణి, బొడ్డేటి వరలక్ష్మి, పారిజాతం, శంకర్ పాల్గొన్నారు.

## కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం.. ఓ ఇంటర్ విద్యార్థిని బలి


### ఎస్ఎఫ్ఐ అల్లూరి జిల్లా కార్యదర్శి ప్రభు

పాడేరు, నవంబర్29,ప్రభాతవార్త

కంకిపాటి హారిక పాడేరు ఏపిఆర్ కాలేజీలో మొదటి సంవత్సరం ఎంపిసి ఒకేషనల్ కోర్సు చదువుతుంది. ఈనెల 21వ తేదీ నుంచి అనారోగ్యానికి గురైంది. ఆ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సెలవు మంజూరు చేయాలని యాజమాన్యాన్ని అడిగితే, ఎందుకు మేం చూసుకుంటాము, పంపేది లేదని ఖరాఖండిగా చెప్పారని కుటుంబ సభ్యులు తెలిపారు. అనారోగ్యం క్షీణించిన తరువాత బ్రతిమాలితే, 25వ తేదీన ఇంటికి పంపించడం జరిగింది ఆ తర్వాత కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా పచ్చకామెర్ల వ్యాధి ఎక్కువై, 28న ఉదయం మరణించిందని తెలిపారు. జిల్లాలు విభజన జరిగినా ప్రయోజనం శూన్యమని ఇది కేవలం ఈ వైసిపి రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రధాన నిర్లక్ష్యమని ఎందుకంటే, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో హెల్త్ అసిస్టెంట్లను తీసేసిన ఫలితమే ఘటన ప్రభుత్వానిదేనన్నారు. దీనికి ప్రభుత్వ అధికారులు, కళాశాల, పాఠశాలల యాజమాన్యాలు నిర్లక్ష్యం, మౌనం కారణం అన్నారు. ఇప్పటికైనా ఈ వైసిపి రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని, హెల్త్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేసి, విద్యార్థిని విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని అల్లూరి జిల్లా కార్యదర్శి ప్రభు తదితరులు డిమాండ్ చేశారు.

## విద్యార్థి హారిక మృతి పట్ల ప్రభుత్వం బాధ్యత వహించాలి : ఏబీవీపీ

పాడేరు, నవంబర్29,ప్రభాతవార్త



పాడేరు గిరిజన గురుకుల కళాశాలకు చెందిన కంకిపాటి హారిక మృతి పట్ల ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు బాధ్యత వహించాలని ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏబీవీపీ నాయకులు గురుకుల కళాశాలకు వెళ్లి విద్యార్థి మృతి పట్ల కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌ని కలిసి వివరాలు అడిగి తెలుసు కోవడం జరిగింది. ఈ సందర్భంగా అంగనైని ఆనంద్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజన ఆశ్రమ, గురుకుల పాఠశాల, కళాశాలలో రోజు రోజుకు అనారోగ్యంతో విద్యార్థులు మరణిస్తున్నా ప్రభుత్వం గాని ఐటిడీఏ అధికారులు గాని ఇప్పటి వరకు పాఠశాల, కళాశాలలో పర్యటించి అడిగి తెలుసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని, అలాగే పాఠశాల, కళాశాలలో అనారోగ్యంతో అనేక మంది ఇబ్బంది పడుతున్నా విద్యార్థుల ఆరోగ్యం పట్ల అధికారులకు కనీసం బాధ్యత లేకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా పాఠశాలలో విద్యాశాఖ అధికారులు పర్యటించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని గిరిజన ఆశ్రమ, గురుకుల పాఠశాల కళాశాలలో హెల్త్ వర్కర్స్ నియమించాలని, అనారోగ్యంతో మృతి చెందిన కంకిపాటి హారిక మృతి పట్ల సమగ్ర విచారణ జరిపి ఇటువంటి సంఘటనలు దృష్టిలో పెట్టుకొని పునరావృతం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గెమ్మెలి కళ్యాణ్, సోషల్ మీడియా ఇన్‌చార్జి అల్లంగి మహేష్ బాబు, హుకుంపేట మండల కన్వీనర్ సీసా సత్తిబాబు, ఏబీవీపీ నాయకులు పాంగి మోహన్ కిముడు మల్లేష్, కిముడు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 12న తోటల శ్రీ వరాహాలక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం ఫలసాయానికి వేలం

మాధవధార, నవంబర్ 29 ప్రభాతవార్త

శ్రీ వరాహాలక్ష్మి నృసింహ స్వామి దేవస్థానానికి చెందిన కొండ దిగువ, మాధవధార నందు గల వివిధతోటల ఫలసాయాన్ని అప్పగింత తేదీ నుండి మూడు సంవత్సరాల జలపరిమితికి ఫలసాయాన్ని అనుభవించి లీజు హక్కులకు తేదీ 12వ తేదీన ఉదయం 11 గం.లకు బహిరంగ వేలం, విజయరామ రాజు కళ్యాణ మండపంలో నిర్వహించబడునని ఈ వేలంలో పాల్గొనదలచిన వారు రూ.50,000లు పై బడిన ప్రథమ ధరావత్తు సొమ్మును డి.డి. రూపేణ కార్యనిర్వాహణాధికారి, సింహాచలం వారి పేరున ఏదైనా జాతీయ బ్యాంకు నుండి డి.డి. రూపంలో తియ్యాలని వారి అడ్రస్ ప్రూఫ్ నిమిత్తం, ఓటర్ ఐడి కార్డు, రేషన్ కార్డ్, ఆధార కార్డు, పాన్ కార్డు తప్పని సరిగా సమర్పించాలని స్వామివారికి చెందిన మాధవధార నందు పుష్ప తోట, మూర్తి రాజు ప్రతి తోట, మల్లికార్జున ప్రతి తోట, బంగారు రాజు ప్రతి తోట. సెక్టర్ 315లో చలివేంద్రం ప్రతి తోటకు ఆక్షన్ జరగనున్నదని కార్యనిర్వాహక అధికారి సింహాచలం దేవస్థానం తెలియజేశారు.

## విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలి : గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్

పాడేరు, నవంబర్29,ప్రభాతవార్త

పాడేరు ఏపీఆర్జేసి బాలికల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కంకిపాటి హారిక (17) గతవారం 24న తలనొప్పి జ్వరం వస్తుందని చెప్పడంతో హౌస్ టీచర్, హెల్త్ టీచర్ ఆమెకు పెరాసిటమాల్ టాబ్లెట్ ఇచ్చి తగ్గిపోతాది పరవాలేదు అన్నారు. అప్పటికే ఆమె ఆరోగ్యం బాగా క్షీణించి నిరాశంగా ఉందని అప్పటికైనా కళాశాల ప్రిన్సిపల్ హౌస్ టీచర్ హెల్త్ టీచర్ స్పందించకపోవడం దురదృష్టకరమని, హారిక తల్లిదండ్రులకు తెలియపరిచామని వారు అన్నార న్నారు. 25న హాస్పటల్‌కు తీసుకువెళ్లి రక్తపరీక్షలు చేపించి ఉంటే ఆ అమ్మాయి బ్రతికి ఉండేదేమోనని కానీ అలా జరగలేదని ఇది చాలా దారుణమని అంటూ గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు బి.సుమన్ బి.మాధవరావు వి.నానిబాబు అన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో గురుకులల్లో చాలావరకు పిల్లలు అనారోగ్యాల పాలవుతున్నారు. దీనికి గల కారణాలు విద్యార్థులకు నాణ్యమైన భోజనం వేడి నీరు ప్రభుత్వం వారిచ్చిన మెనూ ప్రకారం పిల్లలకు సాధ్యమైనంతవరకు అందినట్లయితే విద్యార్థులు ఆరోగ్యంగా శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారు. హెల్త్ వాలంటీర్లును నియమించినట్లయితే పిల్లలకు జ్వరం జబ్బు మలేరియా మొదలైన వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా చూసుకుంటారు. కాబట్టి జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీఓ డిడి మొదలైన అధికారులు గిరిజన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి హెల్త్ వాలంటీర్స్‌ను నియమించాలని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మరణించిన కంకిపాటి హారిక కుటుంబాన్ని ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు ఆదుకోవాలని గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర, ప్రభాకర్, డేవిడ్, ఉదయ్ కిరణ్, వెంకటరావు, రామకృష్ణ దేవదాసు, ప్రసాద్, నవదీప్, దిలీప్, ఏసుదాస్ పాల్గొన్నారు.

## రామగడ్డ మలుపు వద్ద పెట్రోల్ ట్యాంకర్ బోల్తా

### ఎన్ని ప్రమాదాలు జరిగినా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయని ఆర్ అండ్ బి అధికారులు

గూడెంకొత్తవీధి నవంబర్ 29 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలో రామగడ్డ మలుపు వద్ద మంగళవారం ఉదయం జీకేవీధి వైపుగా వెళుతున్న పెట్రోల్ ట్యాంకర్ లారీ మలుపులో అదుపుతప్పి బోల్తా పడింది. ట్యాంకర్లో ఉన్న పెట్రోల్ అంతా నేలపాలవడంతో స్థానికులు వాహన చోదకులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. అదృష్టవశాత్తు డ్రైవరు ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ప్రాంతంలో గతంలో చాలా ప్రమాదాలు జరిగిన దాఖలాలు ఉన్నాయి. ఎన్ని ప్రమాదాలు జరుగుతున్న కనీస హెచ్చరిక బోర్డులు, రక్షణ గోడలు ఏర్పాటు చేయకపోవడంపై ఆర్ అండ్ బి అధికారులపై తీవ్ర విమర్శలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ప్రమాదాలు నివారించు చర్యలు చేపట్టాలని వాహన చోదకులు కోరుతున్నారు.

## గిరిజన విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి నిర్లక్ష్యం సరికాదు

### జీకేవీధి టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు బుజ్జిబాబు ముక్కలి కళ్యాణి



గూడెంకొత్తవీధి నవంబర్ 29 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈ మధ్య కాలంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మరణాలపై ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణమని మరణాలపై పూర్తి బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని జికేవిధి టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు గుంట బుజ్జిబాబు, యువజన సంఘం అధ్యక్షురాలు ముక్కలి కళ్యాణి డిమాండ్ చేశారు. తాజంగి కస్తూరిబ పాఠశాలలో బాలిక మరణం పాడేరులో బాలుడు మరణం, పాడేరు ఏపీఆర్ కళాశాలలో బాలిక కంకిపాటి హరిత మరణించడం చాలా బాధాకరమని అన్నారు. ఆశ్రమ పాఠశాలలో, కళాశాలలో ఏఎన్ఎం హెల్త్ అసిస్టెంట్లను నియమించక పోవడం విద్యార్థి సంఘాలు గాని ప్రభుత్వం గానీ స్పందించకపోవడం చాలా బాధాకర అంశమని ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆశ్రమ పాఠశాలలో కళాశాలలో ఏఎన్ఎమ్స్ హెల్త్ అసిస్టెంట్లు ఖాళీల భర్తీ చేపట్టి ఏపిఆర్ కళాశాలలో చదువుతూ అనారోగ్యంతో మరణించిన కంకిపాటి హరిత కుటుంబాన్ని ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రభుత్వ హత్యలేనని ఇంత జరుగుతున్న అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరించడం బాధాకరమని అన్నారు. అధికారులు స్పందించే గిరిజన విద్యార్థుల మరణాలపై విచారణ జరిపించాలని కోరారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన

ముంచంగిపుట్టు, నవంబర్ 29 ప్రభాతవార్త



ముంచింగిపుట్టు మండలం దారెల గ్రామ పంచాయితీ పెట మలిపుట్ గ్రామంలో జిల్లా పరిషత్ నిధుల నుండి రూ1.04 లక్షలతో 26 మీటర్ల సీసీ రోడ్డును స్థానిక సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి శంకుస్థాపన చేశారు. అనంతరం చికుచింత గ్రామంలో ఏంజిఎన్ఆర్జీఎస్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాంగి పాండు రంగస్వామి మాట్లాడుతూ ఏంజిఎన్ఆర్జీఎస్ ఏ పనులు చేస్తున్నామో క్లస్టర్ వైజ్‌గా ప్రజలకు వివరించి చెప్పవలసిన బాధ్యత మెట్లు మరియు విఆర్పీలదని, ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పంచాయితీలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటించడంలో ఏంజిఎన్ఆర్జీఎస్ సిబ్బంది పూర్తిగా విఫలం అయ్యారని సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజలు శిస్తు కడితే జీతం తీసుకొనే ప్రతి ఉద్యోగి ప్రజలకు జవాబు దారి తనంగా ఉండాలని అలాగే కాఫీ రైతుల సమస్యలపై పంచాయితీలో దృష్టి సారించి వారి సమస్యల పరిష్కారం కోసం అధికారులు కృషి చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక దారెల సిగ్మెంట్ ఏంపీటిసి పాంగి మల్లికార్జున్ రావు, పంచాయితీ సెక్రెటరీ వి.చిన్నన ఇంజినీరింగ్ అసిస్టెంట్ సమల గిరీష్ దొర, ఎన్ఆర్జీఎస్ టిఏ విఆర్పీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొండపడలో నూతన బోర్‌వెల్

ముంచంగిపుట్టు, నవంబర్ 29 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి గ్రామ పంచాయితీలో గల కొండపడ గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 7.4లక్షలతో నూతన బోర్‌వెల్ వేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శిరగం నరసింగరావు, సుజన కోట సెగ్మెంట్ ఎంపీటీసీ మజ్జి సుబ్బలక్ష్మి, భర్త బి.దామోదరం, ఆర్.డబ్ల్యు.ఎస్. సిబ్బంది, గణపతి, వాలంటీర్, రాధాకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న పప్పల చలపతిరావు

యలమంచిలి, నవంబర్ 29 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో 22వ వార్డులో గల శ్రీ దుర్గా దేవి అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ టిడిపి అధ్యక్షులు గొర్లె నానాజీ, సెక్రెటరీ ఆడారి రమణ బాబు, ఐటీడీపీ పెయ్యల రామకృష్ణ, క్లస్టర్‌లు ఆడారి ఆదిమూర్తి, బోద్దపు శ్రీనివాసరావు, సూరకాసుల రమణబాబు, కరణం రవి, సుబ్బయ్యానాయుడు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపద్దు : ట్రాఫిక్ ఎస్సై

యలమంచిలి, నవంబర్ 29 ప్రభాతవార్త

మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 10మందికి యలమంచిలి న్యాయస్థానం జైలు శిక్ష, జరిమానా విధించినట్లు మంగళవారం ట్రాఫిక్ ఎస్సై డి.ఈశ్వరరావు తెలిపారు. ఎస్సై తెలిసిన వివరాల ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇటీవల నమోదు చేసిన 10కేసులకు కోర్టు జైలు శిక్ష, జరిమానా విధించినట్లు తెలియజేశారు. వీటిల్లో ముగ్గురికి 5 గురికి ఒక రోజు జైలు శిక్ష, 5గురికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.50,000 జరిమానాగా విధించారన్నారు. మద్యం సేవించి వాహనం నడిపడం వలన ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని మద్యం సేవించి వాహనాలు నడపరాదని ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు.

## ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి వేడుకలు

యలమంచిలి, నవంబర్ 29 ప్రభాతవార్త



పట్టణంలో మంగళవారం కొత్త పేట శివాలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. కళ్యాణ క్రతువును వేద పండితులు బ్రహ్మేశ్వర సుబ్రహ్మణ్య శర్మ, కాలనాధ పట్ల వెంకటేశ్వరశర్మలు శాస్త్రోక్తంగా నిర్వహించగా శిష్టా సాయి, ప్రసన్న దంపతులు కళ్యాణం చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ క్రతువును తిలకించిన భక్తులకు ఆలయ అర్చకులు మేకా భగవాన్ శర్మ అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు.

## జల జీవన్ మిషన్ పనులు త్వరగా పూర్తి చేయండి

### నాణ్యతలో రాజీ సహించేది లేదు -కాంట్రాక్టర్‌కు ఐదు పనులకు మించి అప్పగించవద్దు: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, నవంబర్ 28,ప్రభాతవార్త

జల జీవన్ మిషన్ కింద చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేసి గిరిజనులకు రక్షిత మంచి నీటి సదుపాయం కల్పించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో పాడేరు డివిజన్ జలజీవన్ మిషన్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 56 కింద మంజూరైన 8789 పనులలో 1550 పనులు పూర్తి కాగా మిగిలిన పనుల ప్రగతిపై కలెక్టర్ ఆరా తీశారు. మండలాల వారీగా నిర్వహించిన సమీక్షలో పాడేరు సహాయ ఇంజనీర్ సరైన వివరాలతో హాజరు కాకపోవటంపై కలెక్టర్ అసహనం వ్యక్త పరుస్తూ తదుపరి సమావేశానికి పూర్తి వివరాలతో హాజరు కావాలని ఆదేశించారు. 15 రోజులకు ఒకసారి నిర్వహించే సమావేశానికి కూడా పూర్తి వివరాలు తీసుకు రాకపోతే ఎలా అని ఆగ్రహం వ్యక్త పరిచారు. అదే విధంగా పనులు సరిగా లేకుంటే కాంట్రాక్టర్ నుండి రికవరీ చేయటం జరుగుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 818 235 పనులు ప్రగతిలో ఉండగా మరో 1079 పనులకు టెండర్లు పిలవగా 800 వరకు టెండర్లు ఖరారయ్యాయని, వాటిలో ఏ ఒక్క కాంట్రాక్టర్‌కు కూడా ఐదు పనులకు మించి అప్పగించవద్దని కలెక్టర్ ఆదేశించారు. అప్పగించిన పనులు పూర్తి చేశాక మాత్రమే కొత్త పనులు అప్పగించాలన్నారు. ఎక్కువ పనులకు టెండర్లు పొంది సబ్ కాంట్రాక్టర్‌కు ఇవ్వటం వల్ల నాణ్యతా లోపాలు జరుగుతాయని, ఎట్టి పరిస్థితులలోనూ నాణ్యతా లోపాలు ఉంటే సహించేది లేదని హెచ్చరించారు. అదేవిధంగా ఎక్కువ పనులు తీసుకున్న కాంట్రాక్టర్ పనుల మీద సరైన శ్రద్ధ పెట్టలేక పోవటం వల్ల ఆలస్యం జరుగుతుందని కలెక్టర్ అభిప్రాయపడుతూ సకాలంలో పనులు పూర్తికి అందరూ సహకరించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 8789 క్రింద ఇటీవల మంజూరైన పనులకు సంబంధించి మండలాల వారీగా నివేదికలు తయారు చేసి సమర్పించాలన్నారు. ఐదు లక్షల రూపాయలు మించి చేపట్టిన పనులను సంబంధిత సాంకేతిక సిబ్బందితో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి ఇఇ ఖరారు చేయాలని, ప్రతి విషయం డిఇఇ, ఇఇల దృష్టిలో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఇటీవల కలెక్టర్ జామిగూడ పర్యటనలో భాగంగా 14 గ్రామాలకు సంబంధించి రూ.56 లక్షలతో చేపట్టిన మంచి నీటి పథకం ముగ్గురు కాంట్రాక్టర్లకు అప్పగించాలని చెప్పిన విషయం గుర్తు చేస్తూ ప్రగతిపై ఆరా తీశారు. జలజీవన్ మిషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ లీలాక్రిష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు గోపాలకృష్ణ, జయరాం, ఆర్.రాజు, ప్రకాష్, మండల సహాయ ఇంజినీర్లు పాల్గొన్నారు.

## గిరిజన గురుకులంలో పూర్తి స్థాయి లెక్చరర్స్‌ను నియామంచాలి: ఎస్ఎఫ్ఐ

పాడేరు, నవంబర్29,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి గిరిజన బాలికల గురుకుల కళాశాలలో ఎస్ఎఫ్ఐ సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోవటం జరిగిందని తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.ప్రభుదాస్ మాట్లాడుతూ గురుకులాల్లో పూర్తి స్థాయి లెక్చరర్స్‌ని నియమించాలన్నారు. కాలేజీలు ప్రారంభం అయ్యి 6 నెలలు కావస్తున్నా లెక్చరర్స్‌ను నియమించక పోవడం దారుణమని, వెంటనే ఎంపీసీ గ్రూప్‌కి మ్యాథ్స్, హెచ్ఇసి గ్రూప్‌కి హిస్టరీ, ఎకనామిక్స్, ఒకేషనల్ విద్యార్థులకు పూర్తి స్థాయిలో లెక్చరర్స్ లేరని వెంటనే నియమించాలని అదే విధంగా పాఠ్యపుస్తకాలు నేటికీ ఇవ్వలేదని తలరాసింగి బాలుర ఆశ్రమ పాఠశాల నుంచి గురుకుల కళాశాల ముందుకు డ్రైనేజీ నీరు వస్తున్నదని అన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి గిరిజన విద్యార్థులకు సరైయిన సదుపాయాలు కల్పించకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు ఏమి చేస్తున్నారని వెంటనే ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పై డిమాండ్లను పరిష్కరించ లేని యెడల విద్యార్థులతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. గిరిజన విద్యార్థుల పట్ల ఇంత నిర్లక్ష్యం వహించడం గిరిజన విద్యార్థులను చదువుకు దూరం చేయడం సరియైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.ప్రభుదాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.జీవన్, జిల్లా నాయకులు పి.వరహాలు, కార్తీక్, ప్రసాద్, మండల నాయకులు పాల్గొన్నారు.

## తునివలస పంచాయితీలో కాలువలపై అక్రమ నిర్మాణాలు

పద్మనాభం నవంబర్ 29 ప్రభాతవార్త






విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం తునివలస గ్రామపంచాయితీలో పూర్వం నుండి ఉన్న కాలువలపై అనాధికారికంగా ఆక్రమించి ఇంటి నిర్మాణాలను చేపడుతున్నారు. ఈ నిర్మాణాలను రాజకీయ నాయకుల అండ చూసుకొని అక్రమ నిర్మాణాలకు బరితెగిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలను అరికట్టవలసిన ప్రభుత్వ యంత్రాంగం నిమ్మకు నీరెత్తనట్లు చోద్యం చూస్తూ ఉంది. గ్రామంలో స్థానికంగా నివసిస్తున్న వారు సిసి రోడ్లకు ఆనుకొని ఉన్న ఖాళీ ప్రదేశాల ఆక్రమించుటచే భవిష్యత్తులో సైడ్ కాలువలను నిర్మించలేక కాలనీవాసులు ఇంటి ముందు నుండి వెళ్లే వాడకపు నీరు స్టాక్‌గా ఏర్ప డి దుర్గంధం వెదజల్లుతుంది. ఈ దుర్గంధం వల్ల కాలనీవాసులకు అనారోగ్యకరమైన సమస్యలు ఏర్పడి వ్యాధులతో ఆసుపత్రి పాలవుతున్నారు. అందుచే ఈ అక్రమ నిర్మాణాలను తొలగించి మురుగునీరు నిల్వ లేకుండా చేసి పారిశుద్ధ్యం మెరుగుపడేటట్లు చేయాలని గ్రామ ప్రజలందరూ అధికారులను కోరుచున్నారు.

## నేడు బుడ్డివలస అగ్రహారంలో భీమిలి ఎమ్మెల్యే అవంతి పర్యటన

పద్మనాభం నవంబర్ 29ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం బుడ్డివలస అగ్రహారం పంచాయితీలో రైతులకు జగనన్న శాశ్వత భూహక్కు పత్రాలను భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు చేతుల మీదుగా మధ్యాహ్నం మూడున్నర గంటలకు అందజేస్తారని ఈ సందర్భంగా అధికారులందరూ హాజరు కాగలరని పద్మనాభం తహశీల్దార్ తెలిపారు.



## నేడు పద్మనాభం మండలంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత పర్యటన

పద్మనాభ నవంబర్ 29 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం తునవలస గ్రామంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మాటామంతి కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత పాల్గొంటారని మండలంలోని కార్యకర్తలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరాడ రమణ తెలిపారు.

## కోడి కత్తితో పొడిచిన సంఘటనలో వ్యక్తి అరెస్ట్

చింతపల్లి నవంబరు 29 ప్రభాతవార్త

చింతపల్లి మండలం లోతుగెడ్డ గ్రామంలో ఈనెల 25న ఒక వ్యక్తిని కోడి కత్తితో పొడిచిన సంఘటనలో ఆ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈసంఘటనకు సంబంధించి చింతపల్లి సిఐ రమేష్ అందించిన వివరాలు ప్రకారం లోతుగెడ్డ గ్రామంలోని పేరూరి శ్రీనివాసరావు నివాసం ఉంటున్నాడు. సరమండ దిలీప్ కుమార్ అలియాస్ బాబీ అనే వ్యక్తి కూడా నివాసం ఉంటున్నాడు. అతనికి పాతిక సంవత్సరాలు వయసు ఉంటుంది. 25న మధ్యాహ్నం శ్రీనివాసరావు ఇంటికి మద్యం సేవించడానికి వెళ్ళాడు. శ్రీనివాసరావుతో గొడవపడ్డాడు. కుటుంబ సభ్యుల మధ్య కూడా తగాదా జరిగింది, ఆగ్రహించిన బాబీ కోపంతో ఊగిపోతూ కోడిపందాలకు ఉపయోగించే కత్తిని తీసుకొని వచ్చి పేరూరి శ్రీనివాసరావును గుండెలో బలంగా పొడిచి గాయపరిచాడు. ఈ దెబ్బతో వెనక్కి తిరిగిన శ్రీనివాసరావును మరోమారు పొట్టలో ఎడమవైపు పొడవడంతో తీవ్రంగా గాయపడిన శ్రీనివాసరావును కుటుంబ సభ్యులు హుటాహుటిన నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే శ్రీనివాసరావు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ విషయం తెలుసుకున్న సరమండ దిలీప్ కుమార్ (బాబి) ద్విచక్ర వాహనంపై పరారయ్యాడు. ఈ క్రమంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా మంగళవారం స్థానిక వీఆర్వో సహాయంతో బాబి స్వయంగా చింతపల్లి పోలీస్‌స్టేషన్లో లొంగిపోవడంతో కేసు నమోదు చేసి బాబిని అరెస్టు చేయడం జరిగిందని సిఐ తెలిపారు. ఈ సమావేశంలో అన్నవరం, చింతపల్లి ఎస్ఐలు సాయికుమార్, ఆలీ, ఎఎస్ఐ మూర్తి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అవంతి

భీమునిపట్నం, నవంబర్ 29, ప్రభాతవార్త



భీమిలి మండలం బోడమెట్టపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు పాల్గొన్నారు. మొదటిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం- పంచాయితీ రాజ్ శాఖ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద బోడమెట్టపాలెం పంచాయితీ ముద్దాడ మణమ్మ ఇంటి నుంచి రామానాయుడు పేట వరుకూ 70 లక్షలు నిధులతో తారురోడ్డు నిర్మించడం జరిగింది. దానిని అవంతి శ్రీనివాసరావు చేతులు మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. సంక్షేమ పథకాలు అమలు రివ్యూలో భాగంగా గడపగడపకు 252 ఇళ్ళు తిరిగి జగనన్న 3 ఏళ్ల పరిపాలనా కాలంలో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ పథకాలు అందాయని చెప్పడం జరిగింది. పంచాయితీలో ఇంకా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని స్థానికులను అవంతిని అడుగగా స్థానికులు సమస్యలను అవంతి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో సమస్యలు విని పరిష్కారం అయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపిపిలు వైస్ ఎంపిపిలు జెడ్పిటిసిలు ఎంపిటిసిలు సర్పంచ్‌లు ఆయా పదవుల్లో ఉన్న వారు మండలం ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
బుధవారం, 30 నవంబర్ 2022

## వైభవంగా వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం



**ఇచ్ఛాపురం, నవంబర్ 29 ప్రభాతవార్త :**
బెల్లుపడ ఆనందగిరిపై కొలువుదీరిన సుబ్రహ్మణ్యేశ్వరాలయంలో వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. త్రినాధస్వామి ఆలయ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ పూజలు జరిగాయి. పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం పెద్దఎత్తున జరిగింది. పిఎసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్రయాదవ్, వైస్ ఎంపిపి దువ్వు వివేకానందరెడ్డి, కౌన్సిలర్‌బచ్చు జగన్, ఈదుపురం సర్పంచ్ ప్రతినిధి నర్తు ప్రేమ్ కుమార్ తదితరులను ఆలయ కమిటీ ఘనంగా సత్కరించింది. మహిళలు ఈ కళ్యాణ మహోత్సవంలో పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జీడి ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరు



**సీతంపేట, ప్రభాతవార్త నవంబర్ 29 :**
ఐటిడిఎ పరిధిలోని టిపిఎంయు మండలాలకు ఏడు జీడి ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరైనట్లు ఐటిడిఎ పీవో బి నవ్య అన్నారు. మంగళవారం స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో టిపిఎంయు మండలాల ఏపిఎంలు, పరిశ్రమల శాఖ అధికారులు, విద్యుత్ శాఖాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతు జీడి ప్రాసెసింగ్ యూనిట్లు గ్రౌండింగ్ చేసేటప్పుడు విద్యుత్, పరిశ్రమల శాఖాధికారులతో సమన్వయం చేసుకోని చేయాలన్నారు. గ్రౌండింగ్ చేసేటప్పుడు సాధ్యమైనంత వరకు లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా విద్యుత్‌శాఖ అధికారులు సహకరించాలని సూచించారు. పరిశ్రమల శాఖ నుండి అవసరమైన ధృవపత్రాలను లబ్ధిదారులకు త్వరితగతిన అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీవో రోసిరెడ్డి, ట్రాన్స్‌కొ డిప్యూటి డిఇఇ తిరుమలరెడ్డి, పరిశ్రమల శాఖ ఏడి, వైకేపి ఏపిడి నారాయణరావులు పాల్గొన్నారు.

**ఈకేవైసి వివరాలు నమోదు చేయండి :**
రైతులకు చెందిన పిఎం కిసాన్ ఈకేవైసి వివరాల నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని ఐటిడిఎ పీవో బి.నవ్య అన్నారు. మంగళవారం అగ్రికల్చర్ అసిస్టెంట్స్, డిజిటల్ అసిస్టెంట్లతో ఐటిడిఎ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతు ఈకేవైసి డేటాను సచివాలయం వారీగా తయారుచేసి వాలంటీర్లకు పంపిణి చేసి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఏ ఒక్క రైతు నష్టపోకూడదని అన్నారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్క రైతు వివరాలు ఈకేవైసి చేయాలన్నారు. చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్లిపోయిన వారి వివరాలను తొలగించాలని సూచించారు. ఈ సమావేశంలో పిఎవో హరిక్రిష్ణ, ఏవో తిలక్‌లు పాల్గొన్నారు.

## మందసలో జెటిఆర్ పర్యటన



**మందస, నవంబర్ 29 ప్రభాతవార్త :**
మందస మండలం పర్యటనలో భాగంగా పూర్వ గ్రూప్‌వన్ అధికారి, ప్రతిభావంతులు, మత్స్యకార సామాజిక వర్గ అధినేత జుత్తు తాతారావు బుడారిసింగి గ్రామంలో మురళీ మోహన్ మాలి అనే అబ్బాయికి రెండుకిడ్నీలు పాడైపోయి శ్రీకాకుళం మెడికవర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం స్థానిక యువత, పెద్దలు ద్వారా తెలుసుకుని ఆ కుటుంబాన్ని పరామర్శించిన జుత్తు తాతారావు అక్కడికి వెళ్లిన తర్వాత స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు, ఉపాధ్యాయులు ద్వారా వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకుని 50వేల రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించారు. అదే విధంగా పలాస మండలం సుమ్మాదేవి గ్రామంలో పోతనపల్లి వారి కుటుంబంలో పది సంవత్సరాలు పాపకు ఆరోగ్యం బాగోలేదని తెలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి ఆసరాగా నిలిచారు. అదే విధంగా మందస మండలం బహడపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన సాలిన దుర్యోధనరావు కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన తాతారావుకి పలాస నియోజకవర్గపు తెలుగుదేశం పార్టీ టికెట్ ఇవ్వాలని మత్స్యకార మేధావులు తెలిపారు.

## బంగారం షాపులో చోరీ



**కోటబొమ్మాళి, నవంబర్ 29 ప్రభాతవార్త :**
మండల కేంద్రం కోటబొమ్మాళి ప్రధానరోడ్డులో తంగుడు నాగభూషణరావుకు చెందిన అరుణ జ్యూయలరీ షాపులో సోమవారం అర్ధరాత్రి సమయంలో షాపు తాళాలు బద్దలు కొట్టి దొంగలు చొరబడ్డారు. మంగళవారం ఉదయం యజమాని కుమారుడు సంతోష్ షాపు వద్దకు వచ్చి చూడగా షాపు తాళం విరగ్గొట్టినట్లు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. 220గ్రాముల బంగారం, 20 కేజీల వెండి దొంగతనం పాల్పడినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళి, స్థానిక ఎస్సై షేక్ ఖాదర్‌భాషా, సంతబొమ్మాళి ఎస్సై మధుసూదనరావులు చోరీ జరిగిన చోటుకు హుటాహుటిన చేరుకున్నారు. క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్ దర్యాప్తు నిర్వహించారు. సమీపంలోని సిసి కెమెరాల్లో పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టెక్కలి సిఐ చంద్రమౌళి, ఎస్సై షేక్ ఖాదర్‌బాషా తెలిపారు.

## పదవ తరగతిలో మంచి ప్రతిభ సాధించాలి

### – డిప్యూటీ డిఇఓ నల్ల తిరుపతినాయుడు



**సంతకవిటి, నవంబర్ 29 ప్రభాతవార్త :**
ఈ ఏడాది నిర్వహించనున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని విజయనగరం జిల్లా డిప్యూటీ డిఇఓ నల్ల తిరుపతినాయుడు అన్నారు. మంగళవారం మండలంలో బొద్దూరు, సంతకవిటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను వాసుదేవపట్నం, కెజిబివి పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పదోతరగతి చదువుతున్న విద్యార్థులతో మమేకం అయ్యారు గ్రామీణ ప్రాంతం కావడంతో పాటు తల్లిదండ్రులు ఎక్కువగా వారు కష్టపడి తమ పిల్లల భవిష్యత్తు ఉన్నత స్థితిలో ఉండాలని ఆశిస్తారని అందువల్ల వారి కోసం బాగా చదివి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. కష్టపడి చదివితే ఎంతటి విజయం అయినా పొందవచ్చునని విద్యార్థులకు సూచించారు.

## కబడ్డీ, వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు



**సోంపేట, నవంబర్ 29 ప్రభాతవార్త :**
సోంపేట మండలం బారువ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మంగళవారం జరిగిన మండలస్థాయి గ్రిగ్స్ కబడ్డీ మరియు వాలీబాల్ పోటీలు ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, జెడ్పీటిసి సభ్యులు తడక జోగారావు. ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థునులకు విద్యాబోధనతో పాటు ఆటలు కూడా చాలా అవసరమని వీటి వలన శారీరక, మానసిక ఉల్లాసము ఉంటుందని తెలిపారు. అనంతరం బారువ డిగ్రీ కళాశాలను సందర్శించి అక్కడ ఉండే మౌళిక వసతులు అధ్యాపక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎంపిపి దాసుతో పాటు వైస్ ఎంపిపి గుర్రాల శ్రీను, ఎంపిటిసి ప్రతినిధి బుజ్జి, ఈశ్వరరావు, సోంపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ నగిరి ప్రభావతి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సలీం భాష, ఎంఇఓ జోరాడు, అధ్యాపక సిబ్బంది, పీడీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్‌ను కలిసిన బిపినాయుడు



**వీరఘట్టం, నవంబర్ 29 ప్రభాతవార్త :**
జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌ను వీరఘట్టం మండలంలోని నడుకూరు గ్రామానికి చెందిన ఉత్తరాంధ్ర జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు బిపినాయుడు మంగళవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం వీరఘట్టం మండలంలోని ప్రధాన సమస్యలను పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లారు. మండల కేంద్రంలో ఎన్నో ఏళ్లుగా ఊరిస్తున్న ఆర్‌టిసి బస్టాండ్ లేదని, దీని వలన ప్రయాణీకులు మండుటెండలోనే వేచి చూడాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఉన్నప్పటికి జూనియర్ కళాశాలలో షిప్ట సిస్టంతో నడుస్తుందన్నారు. శాశ్వత భవనాలు లేవన్నారు. అలాగే కిమ్మి-రుషింగి గ్రామాల మధ్య నాగావళి నదిపై 2018లో వంతెన నిర్మాణ పనులు చేపట్టినప్పటికీ నేటికి పనులు పూర్తి కాలేదని తెలిపారు. అలాగే నాగావళి ఎడమ కాలువ, పిల్లకాలువ పనులను ఆధునీకరణ చేపట్టాలని, మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా మార్చాలని తదితర సమస్యలను పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు బిపినాయుడు తెలిపారు.

## సురక్షిత భవనాలను కేటాయించాలి

### – విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**టెక్కలి, నవంబర్ 29 ప్రభాతవార్త :**
టెక్కలిలో శిధిలావస్థలో ఉన్న ప్రస్తుత కోర్టు భవనాలు తమకు ప్రాణ సంకటంగా మారాయని, సురక్షిత భవనాలు కేటాయించాలని కోరుతూ టెక్కలిలో మంగళవారం న్యాయవాదులు రోడ్డెక్కారు. కోర్టు నుంచి సురక్షిత భవనాలకు తరలించే వరకు రిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తామని అధికారులకు హెచ్చరించారు. గతంలో టెక్కలి ఆర్‌డిఓ కార్యాలయం దగ్గరలో ఉన్న కోర్టు శాశ్వత భవనాలు పెచ్చులూడి పలు సందర్భాల్లో న్యాయవాదులకు, కక్షిదారులకు గాయాలు కావడంతో కోర్టును తాత్కాలికంగా పాత ఎంపిడిఓ కార్యాలయానికి తరలించారని, అయితే ఆ భవనం కూడా పాతది కావడంతో స్లాబ్ పెచ్చులూడి వర్షానికి కారుతుండడంతో సురక్షిత భవనాన్ని మంజూరు చేయాలని రాష్ట్ర హైకోర్టుకు విజ్ఞాపన చేయడంతో సానుకూలంగా స్పందించిన రాష్ట్ర హైకోర్టు అంగీకరించిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ దృష్టికి ఈ విషయాన్ని వెల్లడించగా పాత ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఒక భాగమైన ప్రసూతి వార్డును కోర్టు భవనానికి వాడుకోమని పాక్షిక మరమ్మతులు కోసం నిధులు కూడా కేటాయించినట్లు తెలిపారు. అయితే తమకు ప్రభుత్వం నుంచి అధికారికంగా ఉత్తర్వులు అందకపోవడంతో విధులు బహిష్కరించి రిలే నిరాహారదీక్షలు చేపట్టినట్లు న్యాయవాదుల అధ్యక్షులు సంజీవి ధర్మారావు, సెక్రటరీ సంపతిరావు సూర్యరాజు, ఉపాధ్యక్షులు దాడి ధర్మారావు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో న్యాయవాదులు ఈశ్వరరావు, పేడాడ బాబూరావు, బాలకృష్ణ, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

### ఇసుక మేటలు తొలగించుటకు

## అవసరమైన చర్యలు చేపడతాం



**కొత్తూరు, నవంబర్ 29 ప్రభాతవార్త :**
కొత్తూరు మండలం కుంటిభద్ర గ్రామంలో ప్రతియేటా వంశధార నదిలో వచ్చిన వరదల వల్ల రైతు పొలాల్లో ఏర్పడిన ఇసుక మేటలు వలన రైతులు పడుతున్న సమస్యలను తొలగించాలంటూ ఇది వరకు గ్రామ సర్పంచ్ ప్రతినిధి అగతముడి రంజిత్ కుమార్ మరియుగ్రామ రైతులు కలెక్టర్‌తో పాటు డ్వామా పీడీ దృష్టికి తీసుకు వెళ్లి విన్నవించిన సంగతి అందరికీ తెల్సిందే. కుంటిభద్ర రైతుల సమస్యలు తెలుసుకున్న జిల్లా అధికారులు కుంటిభద్ర రైతుల సమస్యల పరిశీలనకు డ్వామా అడిషనల్ పీడీ ఎం.జయరాంకు ఆదేశించగా మంగళవారం డ్వామా ఎపిడి కుంటిభద్ర గ్రామాన్ని సందర్శించారు. విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ప్రతినిధి అగతముడి రంజిత్ మరియు గ్రామస్తులు ఎపిడి జయరాంను కలిసి వరదల సమయంలో ఇసుక వలన రైతులు పడుతున్న సమస్యలను వివరిస్తూ ఇసుక మేటలు వేసిన పొలాలను చూపించారు. స్వయంగా పొలాలను చూసిన ఎపిడి జయరాం మాట్లాడుతూ రైతుల సమస్యను పై అధికారులతో మాట్లాడి పొలాల్లోని ఇసుక మేటలు తొలగించుటకు అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇవ్వడంతో సర్పంచ్ ప్రతినిధి రంజిత్ గ్రామస్తులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి ఎ.రంజిత్‌కుమార్ ఉపాధి ఈసి శ్రావణి టిఎ రమణ, ఎఫ్‌ఎ షన్ముఖ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ హ్యాకథాన్‌లో విజేతగా జిఎంఆర్ఐటి విద్యార్థిని




**రేగిడి, నవంబర్ 29 ప్రభాతవార్త :**
రాజాం జిఎంఆర్ఐటి విద్యార్థిని మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ మరియు ఎఐసిటిఈ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన అంతర్జాతీయ యునెస్కో ఇండియా ఆఫ్రికా హక్తాన్‌కు జిఎంఆర్ఐటిలో కంప్యూటర్ సైన్స్ చదువుతున్న ఇద్దరు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ నెల 23, 24 తేదీల్లో గ్రేటర్ నోడియాలో జరిగిన హ్యాకథాన్‌లో 24 దేశాలకు చెందిన 600 మంది విద్యార్థులు వివిధ రకాల సమస్యలకు కంప్యూటర్ కోడింగ్ ద్వారా 36 గంటల్లో పరిష్కారాలను రూపొందించారు. ఇందులో స్థానిక జిఎంఆర్ఐటి విద్యార్థిని భార్గవి, ఇతర దేశాలకు చెందిన విద్యార్థి బృందం రూపొందించిన ఎ వన్ బేస్డ్ కెరీర్ గైడెన్స్ టూల్ అనే ప్రాజెక్ట్ ఉత్తమ ప్రాజెక్ట్‌గా ఎంపికై ప్రసంశాపత్రాన్ని మరియు 3 లక్షల నగదు బహుమతిని గెలుచుకున్నారు. ఈ బహుమతిని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ అవార్డును అందుకున్నందుకు జిఎంఆర్ఐటి కళాశాల డైరెక్టర్ డాక్టర్ జె.గిరీష్, ప్రిన్సిపాల్ డాక్టర్ సిఎల్‌విఆర్‌ఎస్‌వి ప్రసాద్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ అట్టాడ వెంకటరమణ మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## మా భూములు మాకిప్పించండి

### – తహశీల్దార్‌ను కోరిన బూరగాం రైతులు



**కంచిలి, నవంబర్ 29 ప్రభాతవార్త :**
కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన రైతులు అమరావతి రెవెన్యూ గ్రామంలో గల భూములు ఇప్పించాలని తహశీల్దార్‌కు కోరారు. తహశీల్దార్‌ను కలిసి సర్పంచ్ ప్రతినిధి బొడ్డు అప్పారావు వినతిపత్రం అందిస్తూ బూరగాం గ్రామంలో గల రైతులు అందాల లక్ష్మిదేవి, డొక్కరి యశోదమ్మ, కొరికాల పున్నాలు, గురు తిరుపతిలకు చెందిన భూములు అమరావతి రెవెన్యూ పరిధిలో ఉన్నాయని కాని సోంపేటకు చెందిన వెంకటరావు బెహరా, బూరగాం గ్రామానికి చెందిన బొట్ట సోమయ్య ఇంకొందరు కలిసి తమ భూములను తమకు తెలియకుండా గోల్డెన్ ల్యాండ్ డెవలపర్స్‌కు 2009-10 సంవత్సరంలో అమ్మకాలు చేశారని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జరిపిన సర్వేలో సర్వే అధికారుల ద్వారా తెలిసిందని అందుచేత అధికారులు విచారణ జరిపి తమ భూములు తమకు ఇప్పించాలని కోరారు. రైతులతో పాటు గ్రామపెద్దలు మద్ది ఢిల్లీరావు, చల్ల శాంతారావు పాల్గొన్నారు.

## ప్రజల దాహం తీర్చడానికే ఇంటింటా కుళాయిలు

### – స్పీకర్ తమ్మినేని సీతారాం



**బూర్జ, నవంబర్ 29 ప్రభాతవార్త :**
మారుతున్న కాలానికి అనుగుణంగా పెరుగుతున్న జనాభాకి సరిపడా నీటి వనరులను సృష్టించి ప్రజల దాహం తీర్చడానికే ఇంటింటా కుళాయిలు ఏర్పాటు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. పనుకుపర్తు గ్రామంలో 24లక్షలు, లక్కుపురం గ్రామంలో 63లక్షల నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయిలు ఏర్పాటుకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం లక్కుపురం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పిల్లలో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ మంచి నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కర్నేనా దీప, జెడ్పీటిసి బెజ్జిపురపు రామారావు, డిసిఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎంపిటిసి గుమ్మడి రాంబాబు, ఎంపిడిఓ కిరణ్‌కుమార్, తహశీల్దార్ రమణ, జెజెమిషన్ ఎఇ నాగరాజ్, సర్పంచ్ వియ్యపు కృష్ణ, వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతి పత్రాలులేని పాఠశాలలు రద్దు చేస్తాం

### –ప్రైవేటు పాఠశాలల్లో తగిన వసతులు ఉండాలి

### –రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం వెల్లడి



**ఆమదాలవలస, నవంబర్ 29 ప్రభాతవార్త :**
పాఠశాలల నిర్వహణకు ప్రభుత్వం నుంచి తగిన అనుమతి పత్రాలు లేకుండా తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. పట్టణంలో గల రవీంద్రభారతి ప్రైవేటు పాఠశాలలో మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న వసతులు, వసూలు చేస్తున్న ఫీజులు, గుర్తింపు పత్రాలు వంటి వివరాలు తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణకు అనుమతులు లేకపోవడంతో యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా తరగతులు నిర్వహిస్తున్నా మండల విద్యాశాఖ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై మండిపడ్డారు. ఫీజుల వివరాలు నోటీసు బోర్డులో ప్రదర్శించకపోవడం, విద్యార్థులకు సౌకర్యాలు, తగిన వసతులు లేకపోవడంతో నోటీసులు జారీ చేయాలని విద్యాశాఖ అధికారులను సూచించారు. నెల రోజుల్లో పాఠశాల అనుమతి పత్రాలు రెన్యువల్ చేసుకోకుంటే గుర్తింపును రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రైవేటు పాఠశాలలో గుర్తించిన లోపాలనురాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ముందుకు తీసుకువెళ్లి తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## నర్సిపురంలో గడపగడపకు మన ప్రభుత్వం



**పలాస, నవంబర్ 29 ప్రభాతవార్త :**
పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 8వ వార్డు నర్సిపురంలో కౌన్సిలర్ పిచ్చుకుల అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మరియు పల్లె నిద్ర కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. నర్సిపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ఈ మూడేళ్ల కాలంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా అందరికీ మంచి చేయాలనే తలంపుతో అందించే సంక్షేమ పథకాలు ఇస్తున్నారో వాటిని పరిశీలించాలని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మీ దగ్గరికి రావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ సీదిరితో పాటు మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైస్ చైర్మన్ బోర బుజ్జి, మీసాల సురేష్‌బాబు, ఎఎంసి చైర్మన్ పివి సతీష్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీ శంకర్, మున్సిపల్ విప్ శంకర్ పాండ, మున్సిపల్ కమిషనర్ రాజగోపాల్, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ మల్లా రవికుమార్, కోఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



**జలుమూరు, నవంబర్ 29 ప్రభాతవార్త :**
అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించిన ఏకైక సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని మాజీ డిప్యూటీ సిఎం, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు తెలిపారు. మండలంలోని లింగాలవలస గ్రామంలో రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం ఆయన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపిటిసి సభ్యులు బుక్కా తేజోమణి లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతన్నల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు అన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలను పాటిస్తూ ప్రభుత్వపథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వాన గోపి, వైస్ ఎంపిపి తంగి మురళీకృష్ణ, అల్లాడ, చల్లవానిపేట పిఎసిఎస్ అధ్యక్షులు ముసలినాయుడు రాజప్పలనాయుడు, మండల వైఎస్సార్ పార్టీ కన్వీనర్ ఎం.శ్యామలరావు, మండల ప్రత్యేక సలహాదారు పైడి విఠల్‌రావు, సర్పంచ్ జుత్తు నేతాజీ, నాయకులు కామేశ్వరరావు, గోవిందరావు, కోన దామోదరరావు, సర్పంచ్ దామ మన్మధరావు, వాన నాగేశ్వరరావు, పిఎసిఎస్ డైరెక్టర్ మూకళ్లసత్యం, సర్పంచ్‌లు, ఎంపిటిసి నాయకులు పాల్గొన్నారు.

## సొండిపూడి వ్యక్తికి ఆర్థిక సహాయం

**సోంపేట, నవంబర్ 29 ప్రభాతవార్త :**
సోంపేట మండలం ఎర్రముక్కాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మందస మండలంలో సొండిపూడి గ్రామానికి చెందిన ప్రశాంత్ అనే వ్యక్తికి కిడ్నీలు పాడవ్వడంతో అతనికి సహాయం చేయాలని కోరికతో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు గ్రామంలో ఇంటింటికి వెళ్లి అతని కోసం 21,725 రూపాయలు కలెక్ట్ చేసి మంగళవారం ప్రధానోపాధ్యాయులు సమక్షంలో గాయత్రి చారిటబుల్ ట్రస్టు అధినేత కన్నారావుకి అందజేశారు.

# 'పఠాన్' ట్రైలర్ కంటే ముందుగానే ఆడియో

బాలీవుడ్ బాద్షా షారూక్‌ఖాన్ టైటిల్ పాత్రలో నటిస్తున్న పవర్ ప్యాక్డ్ ఎంటర్ టైనర్ 'పఠాన్'.. బాలీవుడ్‌స్టార్ ప్రొడ్యూసర్ ఆదిత్య చోప్రా, ఏస్ డైరెక్టర్ సిద్ధార్థ్ ఆనంద్ కలిసి ఈచిత్రాన్ని ఇండియా బిగ్గెస్ట్ యాక్షన్ చిత్రంగా , విజువల్ వండర్‌గా మార్చటానికి అడుగులువేస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిలింస్ ఈచిత్రాన్ని అద్భుతమైన విజువల్స్‌తో ఆశ్చర్యపరిచే యాక్షన్‌తో రూపొందిస్తోంది.. ఆదిత్య చోప్రా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ స్పై యూనివర్సల్ మూవీలో ఇండియా బిగ్గెస్ట్ సూపర్‌స్టార్స్ షారూక్‌ఖాన్, దీపికా పదుకొనే, జాన్ అబ్రహం తదితరులు నటిస్తు న్నారు..వచ్చే ఏడాది జనవరి 25న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ కానుంది.. రిసెంట్‌గా విడుదలైన టీజర్ సోషల్‌మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేసింది.. నాలుగేళ్ల తర్వాత షారూక్ ఖాన్



నటిస్తున్న ఈచిత్రంలో పిచ్చెక్కించే యాక్షన్ సన్నివేశాలను చూసి ఆడియెన్స్ ఊగిపోయారు.. దీపికా పదుకొనే ఇంతకు ముందెన్నడూ చూడని పాత్రలో కన్పించనున్నారు. దేశాన్ని కాపాడటానికి షారూక్, జాన్ అబ్రహం మధ్యం నడిచే ఫైట్స్ ఇంతకు ముందు సిల్వర్‌స్క్రీన్‌పై చూడని విధంగా ఉంటాయని మేకర్స్ ప్రామిస్ చేస్తున్నారు.. పఠాన్ మూవీ కథంశం దాని చుట్టూ రూపొందించిన ఇతర ఎలి మెంట్స్ ఆడియెన్స్‌ను అబ్బురపరిచేలా ఉంటాయి. ఇప్పటికే సినిమా కోసంప్రేక్షకులు ఎలా ఎదురచూ స్తున్నారనే విషయాన్ని రీసెంట్‌గా వచ్చిన టీజర్, పోస్టర్స్‌కు వచ్చిన స్పందన చూస్తేనే అర్ధమవు తుంది.. ఇప్పటికే పఠాన్ ప్రమోషన్స్ జోరుగాసాగుతున్నాయి.. సినిమాపై ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్‌ను మరింతగా పెంచేలా ట్రైలర్‌ను విడుదల చేయటానికి కంటే ముందే జనవరిలో రెండు అద్భుతమైన పాటలను విడుదల చేయాలని నిర్మాతలు నిర్ణయించుకున్నారు. దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ మాట్లా డుతూ, ఈచిత్రంలో రెండు అద్భుతమైన పాటలున్నాయని అన్నారు. ప్రేక్షకులు ఊహించలేనంత గొప్పగా ఉండటమేకాదు.. ఆ ఏడాదిలో చార్ట్‌బస్టర్‌లో అవే టాప్‌సాంగ్స్‌గా నిలుస్తా యన్నారు. కావున ఆ పాటలనుప్రేక్షకులు ఆస్వాదించటాఇనకి కావాల్సినంత సమయం కూడ ఉండాలని మేం భావించా మని, అందుకునే ట్రైలర్ కంటే ముందే పాటలను విడుదలచేస్తున్నామని తెలిపారు. డిసెంబర్‌లో ప్రపంచమంతా పార్టీ, హాలిడే మూడ్‌లోఉంటుందని,కాబట్టి పాటలను విడుదల చేయటానికి అది కూడ ఓ కారణం అన్నారు. సినిమాపై ఉన్నఅంచనాలను పెంచుతూ, సినిమా రిలీజ్ వరకు ఆ ఎక్స్ పెక్టేషన్స్‌ను క్యారీ చేయటం మా ప్రమోషనల్ స్ట్రాటజీలో ఓభాగం కాబట్టి పఠాన్ మ్యూజిక్‌కు డాన్సులు చేయటానికి సిద్ధంగా ఉండండి..అని అన్నారు.

# ఒకరిని బాధపెట్టే ఉద్దేశ్యం మాకు లేదు:

సమంత టైటిల్ పాత్రలో హరి, హరీష్ దర్శకత్వంలో శ్రీదేవిమూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన చిత్రం 'యశోద'.. నవంబర్ 11న ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో అద్భుతమైన విజయాన్ని సాధిం చిన సంగతి తెలిసిందే.. ఈసినిమాలో ఈవా పేరు ఉపయోగించటంతో హైదరా బాద్‌లో ఈవా ఐవీఎఫ్ అసుపత్రి వర్గాలు కోర్టుకు వెళ్లాయి. వాళ్లతో నిర్మాత కృష్ణ ప్రసాద్ మాట్లాడి సమస్యనుసామరస్య పూర్వకంగా పరిష్కరించినట్టు ఆయనతెలిపారు. సినిమాలోఈవా పేరును తొలగించినట్టు పేర్కొనారు.. సమస్య పరిష్కారం కావటంతోఈవా ఐవీఎఫ్ ఎండి మోహన్‌రావుతోకలిసి మంగళవారం

**'ఈవా ఐవీఎఫ్' ఆసుపత్రితో సమస్య సమసిపోయింది: 'యశోద' చిత్ర నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్**





కృష్ణప్రసాద్ మీడియాతో మాట్లాడారు. కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, యశోద సినిమాలో మేం సరోగసీ ఫెసిలిటీ అని చూపించామని, దానికి ఈవా అని పేరుపెట్టామన్నారు. దానికి మేం ఇచ్చిన నిర్వచనం వేరని, అయితే హైదరాబాద్ వరంగల్‌కు చెందిన ఈవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ ఆసుపత్రివారు సినిమా అనేది పవర్‌ఫుల్‌మీడియా కావటంతో యశోదలో ఈవా అని చూపించటంతో తమకు ఇబ్బంది కలుగు తుందని కోర్టు ద్వారాన్యాయం కోసం ప్రయత్నించారన్నారు. థియేటర్లలో కాకుండా ఓటిటి వరకు ఆ పేరు వాడకూడదని కోర్టు ఆర్డర్స్ ఇచ్చిందన్నారు.ఆమకుఈ విషయం తెలియదు అని, ఒకరిని బాధ పెట్టే ఉద్దేశ్యం గానీ, ఇతరు మనోభావాలను కించపరిచే ఆలోచన గానీ మాకు అస్సలు లేదని అన్నారు. అందుకని వెంటనే ఈవా ఐవీఎఫ్ ఆసుపత్రి వర్గాలను సంప్రదించానని, సినిమా ఇండస్ట్రీ పట్ల మాకు గౌరవం ఉంది. మమ్మల్ని హర్ట్‌చేసే విధంగా ఉందని అందుకని ఇలా చేశాం అని చెప్పారన్నారు. ఈవా పేరు తీసేస్తామని నేనుచెబితే.. అపుడు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వారు తెలిపారని అన్నారు. పాజిటివ్ స్పందన వచ్చిందన్నారు. అందుకు గానూ ఈవా ఐవీఎఫ్ యాజమాన్యానికి, ఆసుపత్రి వర్గాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. సినిమాలోఈవా అనే దాన్ని తొల గించామని భవిష్యత్తులో యశోద సినిమాలో ఎక్కడా ఈవా పేరు కన్పించదని అన్నారు. అయితేథియేటర్లలో సినిమా నడుస్తోందని, థియేటర్లలో పేరు మార్చాలంటే సెన్సార్ జరగాలని, ఆ తర్వాత కేడీఎంలు ఛేంజ్ చేయాలని, దానికి కొంత సమయం పడుతుందని ఈ విషయాన్ని ఆసుపత్రి వర్గాలకుచెప్పగా, వారుఅంగీకరించినట్టు తెలిపారు. ఇపుడు సమస్యకు పరిష్కారం లభించిందని, మేం ఇద్దరం హ్యాపీ అని అన్నారు. కార్యక్రమంలో ఈవా ఐవీఎఫ్ ఎండి మోహనరావు మాట్లాడుతూ, యశోద చిత్రంలో నిర్మాత చేసిన మార్పులతో సంతృప్తిగా ఉన్నామని అన్నారు. అలాగే కేసును ఉపసంహరించుకుంటున్నట్టు తెలిపారు. ఇరువర్గాల అంగీకారంతో కేసు విత్‌డ్రా అయ్యిందన్నారు.



## చీరకట్టులో గోవా బ్యూటీ

అందాల భామ ఇలియానా.. ఈ గోవా బ్యూటీ తన హవా ఏమ్రాత్రం తగ్గించటం లేదు. సినిమా ఆఫర్లు ఎలా ఉన్నా తన హాట్ ఫొటో షూట్స్‌తో అమ్మడు అదరగొట్టేస్తుంది. .ఇటీవల బీచ్‌సైడ్ బికినీ స్టిల్స్‌తో హంగామాచేసిన సంగతి తెలిసిందే. నిత్యం ఆమె ఇన్‌స్టాలో బికినీ ఫొటోషూట్‌లే కన్పిస్తూ బెంబేలెత్తిసు ంటాయనే విషయంతెలిసిందే. దీంతో దేశవ్యాప్తంగా ఆడియెన్స్‌కు మరీముఖ్యంగా కుర్రకారుకు కంటి మీదకునుకు లేకుండా చేసింది బ్యూటీ... తాజాగా శారీ లుక్‌తో అమ్మడు అభిమానులకు ఒకింత షాకిచ్చింది. ఇలియానా శారీ లుక్‌నుచూసిన వారు ఎన్నాళ్లకు అమ్మడు శారీలోకన్పించింది..అంటూ కామెంట్లు పెడుతున్నారు.

## తెలుగు నుంచి వస్తున్న మరో క్వాలిటీ మూవీ 'హిట్-2'

# తప్పకుండా హిట్ అవుతుంది: రాజమౌళి

అడివి శేష్ హీరోగానటించిన లేటెస్ట్ ఇన్వెస్టిగేషన్ క్రైమ్‌థ్రిల్లర్ హిట్2... ది సెకండ్ హౌస్.. నాని సమర్పణలో వాల్ పోస్టర్ సినిమాపై శైలేష్ కొలను దర్శకత్వంలోప్రశాంతి త్రిపురనేని నిర్మాతగా రూపొందించిన చిత్రమిది.. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించింది. డిసెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈసందర్భంగా తాజాగా ఈమూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. రాజమౌళి మాట్లాడుతూ, ఇన్ని రోజులు ఇంగ్లీష్‌లో మాట్లాడి మాట్లాడి చిరాకేసిందన్నారు. ఇపుడు తెలుగులో మాట్లాడుతుంటేచాలా హాయిగా ఉందన్నారు. హిట్ అనేది సినిమాలా కాకుండా ఫ్రాంఛైజీగా తయారు చేసిన నాని, ప్రశాంతి, శైలేష్‌లకు కంగ్రాట్స్ అన్నారు. అదంత ఈజీ కాదని, హిట్ సినిమా చేయొచ్చు కానీ, ఫ్రాంఛైజీ చాలా కష్టం అన్నారు. సాధారణంగా హీరోకో, దర్శకుడికో అభిమానులు ఉంటారని, కానీ ఓ ఫ్రాంఛైజీకి ఫ్యాన్స్ ఉండటం అనేది ఇండియాలోనే ఫస్ట్‌ఐటమ్ అని అనుకుంటున్నానని అన్నారు.. అలాంటి గొప్ప ఫ్రాంఛైజీ చేసినందుకు టీమ్‌కుఅభినందనలు అన్నారు.. హిట్ 1లో విశ్వక్‌సేన్, హిట్ 2లో చేసిన అడివి శేష్ ఓ ఎనర్జీని తీసుకొచ్చారన్నారు. హిట్ 2 ట్రైలర్ చూశానని, చాలా చాలా బాగా నచ్చిందన్నారు. ట్రైలర్ చూస్తుంటేనే సినిమాలోని హత్యలను చేసే హంతకుడెవరు , వెంటనే సినిమాచూడాలనిపించిందన్నారు. అలాంటి ఎగ్జయిట్ మెంట్ కల్గించటమే థ్రిల్లర్ జోనర్ మూవీ స్టైల్ శైలేష్ అందులో కంప్లీట్‌గా సక్సెస్ అయ్యాడని అన్నారు. హిట్2 చాలా పెద్ద హిట్ అవుతుందన్నారు.. అందులో డౌట్ అక్కర్లేదని అన్నారు. హిట్3, హిట్4 హిట్5 వరుసగా వస్తాయని అన్నారు. అయితే ప్రతి సినిమా ఒకే సినిమాలో లో రావాలి అని, ఇది హిట్ సీజన్ కావాలన్నారు. అది జనాలకు అర్ధం కావాలి అన్నారు. సేమ్ డేట్, సేమ్ వీక్ రావాలి అన్నారు. అందరూ చాలా బాగా చేశారన్నారు.



టెక్నికల్ వాల్యూస్ బాగున్నాయని అభినందించారు. తెలుగుసినిమా నుంచి వస్తున్న మరోక్వాలిటీ సినిమా అనానరు.. డిసెంబర్ 2న ఈచిత్రంతో థియటర్లలో కలుద్దాం అన్నారు. నాని మాట్లాడుతూ, హిట్ 2 సినిమా గురించిఇపుడు ఏమీ మాట్లాడనని, అందరూ అన్నీ విషయాలను చెప్పారని అన్నారు. డిసెంబర్ 2న రిలీజ్ అవుతుందన్నారు.ఈసినిమాపై అందరి ప్రేమ, గౌరవం ఎలా ఉందో చూసే ఉంటారన్నారు. అదే ప్రేమ, రెస్పెక్ట్‌తోహిట్ సినిమాను చేశామన్నారు.. ప్రపంచమంతా తిరిగిన రాజమౌళి గారు రాలేనని చెప్పొచ్చు.కానీ ఈవెంట్‌కు రావాలని అనగానే వచ్చారన్నారు. ఆయన సొంత బ్యానర్‌లా ఫీల్ అవుతారని అన్నారు..ఆయన ఈ వేడుకకు రావటం గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. శేష్ టెర్రిఫిక్ యాక్టర్ అని అన్నారు. అలంటియాక్టర్‌కు శైలేష్ లాంటి ఓ డైరెక్టర్ కలిసినపుడు ఎలా ఉంటుందోఅర్ధంచేసుకోవచ్చు అన్నారు.. దీని తర్వాత హిట్ 3 నుంచి హిట్ 7 వరకు ఉంటుందన్నారు. హిట్7లో అందరినీ కలుపుతానని శైలేష్ ఇప్పటికే చెప్పేశాడని అన్నారు.. నేను నిర్మాతగా కంటే ఆడియెన్‌గా చాలా ఎగ్జయిట్ మెంట్‌తో వెయిట్ చేస్తున్నానని అన్నారు. శైలేష్ కొలను మాట్లాడుతూ, ఎక్కడో కూర్చొని ఓయూనివర్స్‌ను క్రియేట్ చేయాలని ఆలోచించానని, ఇపుడది నిజమైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో అడివి శేష్, హీరోయిన్ మీనాక్ష చౌదరి, చిత్ర నిర్మాత ప్రశాంతి త్రిపురనేని, ప్రొడ్యూసర్ శోభు యార్లగడ్డ, హిట్1లో హీరోగా నటించిన విశ్వక్‌సేన్, దర్శకుడు ప్రశాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

**హీరో విష్ణువిశాల్ హీరోగా చెల్లా అయ్యావు దర్శకత్వంలో తెరకెక్కిన ఫ్యామిలీ, స్పోర్ట్స్ డ్రామా మట్టి కుస్తీ. ఐశ్వర్యలక్ష్మి హీరోయిన్‌గా నటించింది.. ఆర్‌టీ టీమ్ వర్క్స్, విష్ణు విశాల్ స్టూడియోస్ బ్యానర్లపై మాస్ మహారాజా రవితేజతో కలిసి విష్ణు విశాల్ నిర్మించిన చిత్రం డిసెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతోంది.. ఈనేపథ్యంలో హీరోయిన్ ఐశ్వర్యలక్ష్మితో ఇంటర్వ్యూ విశేషాలు.**



# కెరీర్‌లోనే ఛాలెంజింగ్ పాత్ర

**మట్టికుస్తీ కథను ఎపుడు విన్నారు?**

మూడేళ్ల క్రితం కోవిడ్‌కు ముందే మట్టి కుస్తీ కథ విన్నాను.. నాకు చాలా నచ్చింది.. అయితే ఇందులో హీరోయిన పాత్ర చాలా సవాల్‌తో కూడుకున్నది. ఆపాత్రకు న్యాయం చేయలేనని అన్పించింది. ఇదే విషయం దర్శకుడికి చెప్పా.. తర్వాత కోవిడ్ వచ్చింది.. మూడేళ్ల తర్వాత స్క్రిప్ట్ మళ్లీ నా దగ్గరకే వచ్చింది.. ఈ గ్యాప్‌లో కొన్ని సినిమాలు చేయటం వలన కాన్ఫిడెన్స్ వచ్చింది.. దీంతో మట్టికుస్తీని చేయాలని నిర్ణయించుకున్నా..

**మీ పాత్ర అంత సవాల్‌గా అన్పించిన అంశాలేంటి?**

పాత్ర చాలా ఫిజికల్ వర్క్‌ను డిమాండ్ చేస్తుంది.. దానికి ఫిజికల్ ప్రిపరేషన్ కావాలి... ట్రైలర్‌లో స్టంట్స్ చూసి ఉంటారు.. ఎమోషనల్ సీన్స్ చేయటం నాకు ఇష్టమే.. కామెడీ అనేది నా వరకు చాలా కష్టం.. మొదటిసారి ఇందులో కామెడీని ప్రయత్నించా.. ఇదివరకు నేను చేసిన పాత్రల్లో కామెడీ లేదు.. మట్టి కుస్తీ.. నాకు ఓ సవాల్ .. ప్రేక్షకులు ఎలా తీసుకుంటారో తెలీదు.. దర్శకుడు నా పెర్ఫామెన్స్ పట్ల చాలా ఆనందంఅ ఉన్నారు.ప్రేక్షకులకు కూడ నచ్చుతుందనే నమ్మకం ఉంది..

**తెలుగుప్రేక్షకుల గురించి మీ అభిప్రాయం?**

తెలుగు ప్రేక్షకులు సినిమాను గొప్పగా ప్రేమిస్తారు.అందుకే తెలుగు చిత్ర పరిశ్రమ ఇండియాలోనే బిగ్గెస్ట్ ఇండస్ట్రీగాఎదిగింది.. టాలీవుడ్, ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీని రూల్ చేస్తోంది.. తెలుగు నుంచి వస్తున్న ప్రతి ప్రాజెక్టుకు గొప్ప ఆదరణ వస్తోంది.. చాలా పరిశ్రమలు తెలుగు ఇండస్ట్రీని ఫాలో అవ్వటం గమనించాను.. తెలుగుప్రేక్షకులకు సినిమా పట్ల ఉన్న అభిమానం , ప్రేమే దీనికి కారణం..

**రవితేజగారు ఈసినిమాకు ఒక నిర్మాత. ఆయన్ని కలిశారా?**

రవితేజగారు షూటింగ్‌కు రాలేదు.. విష్ణువిశాల్‌ని పూర్తిగా నమ్మి కావాల్సింది సమకూర్చి ఫైనల్ ప్రోడక్టును మాత్రమే చూపించమన్నారు..ఫైనల్ అవుట్‌పుట్‌ని చూసి చాలా హ్యాపీగా ఫీలయ్యారు.. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో రవితేజగారిని కలిశాను.

**ఎలాంటి సినిమాలు ఎంపిక చేసుకోవటానికి ఇష్టపడతారు?**

తమిళ్, తెలుగు, మలయాళీ ప్రేక్షకుల అభిమానం లభించింది.. సినిమాల ఎంపికలో నాకుఎలాంటి తొందరలేదు.. మంచి కథ, గుర్తుపెట్టుకునే పాత్రలు చేయాలనేది నా ప్రయత్నం.

# నాని గారితో కచ్చితంగా సినిమా తీయాలి..హిట్ ఇవ్వాలి: శైలేష్ కొలను

**హిట్ ది ఫస్ట్ కేస్.. అనే క్రైమ్ థ్రిల్లర్‌తో దర్శకుడిగా తెరంగేట్రం చేసి టైటిల్‌కు తగ్గట్టే హిట్ సాధించారు శైలేష్‌కొలను.. ఇపుడు ఆయన హిట్ యూనివర్స్‌ను రూపొందించారు.. అందులోభాగంగా హిట్ సినిమాకు ఫ్రాంఛైజీగా రూపొందించిన మరోచిత్రం హిట్ 2.మూవీ డిసెంబర్ 2 గ్రాండ్ లెవల్లో విడుదలవుతుంది.. ఈసందర్భంగా దర్శకుడు శైలేష్ కొలను ఇంటర్వ్యూ విశేషాలు ఆయన మాటల్లోనే...**

హిట్ ఫస్ట్ పార్ట్‌లోని విశ్వక్‌సేన్ రుద్రరాజుకథ కూడ ఉంది.. కానీకొత్తగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ఇలా ఫ్రాంఛైజీ ప్లాన్‌చేశామన్నారు.. కథను బట్టే క్యారెక్టర్లను ఎంచుకుంటాను.. సెకండ కేస్ కథ క్లైమాక్స్ టైం శేష్ అయితే బాగుంటుందని అనుకున్నాను.. శేష్‌కు కథ చెప్పిన తర్వాత నచ్చింది.. ఆయన ఒకే చెపాపడు. ఓ ఆఫీసర్‌గా పరెక్ఫ్ సెట్ అవుతాడు..ఇందులో కాస్త వెటకారం కూడజోడించాను.. శేష్‌ను కొత్తగా చూపించొద్దు అని అనుకున్నాను.. ముందుగా ఈ ఫ్రాంఛైజీని కొత్తలా ప్లాన్‌చేశాం.. ఒక్కో ఆఫీసర్‌ను పరిచయం చేయటం, ఆయన స్టోరీని చెప్పాలని అనుకున్నాను.. కానీ ఇపుడు ఒక్కో ఆఫీసర్‌ను పరిచయం చేస్తూ... చివరకు అందరూ ఆఫీసర్లను కలిపేద్దామని ఫిక్స్ అయ్యాను.. అవెంజర్స్‌లా రాసుకుంటే బాగుంటుందని అనుకున్నాను.. ఇదే విశ్వక్‌సేన్‌కు చెప్పాను.. ఓకే అన్నారడు. ముమ్ముందు విశ్వక్ కూడ కన్పిస్తాడు. హిట్ 2 లో చాలా ట్విస్టులుంటాయి..



ట్రైలర్ ఎంత బాగా కట్ చేస్తే సినిమా మీద అంత బజ్ ఏర్పడుతుంది. ట్రైలర్‌లో ఆ ట్విస్టులు చెప్పటం వల్ల సినిమాకు ఏమీ ఇబ్బంది ఉండదని పించింది.. హిట్‌ఫస్ట్ కేస్ సమయంలో దిశ జరిగింది.. సెకండ్‌కేస్ సమయం లో మళ్లీ ఇలాంటి (శ్రద్ధావాకర్) ఓ ఘటన జరిగింది.. అలాంటి క్రిమినల్స్ సమాజంలో ఉన్నారు. వారి పట్ల మనం అప్రమత్తంగా ఉండాలనే ఆలోచన జనాలకు వచ్చినా నాకు సంతోషమే.. హిట్ సీజన్ క్రియేట్‌చేయమని రాజమౌళిగారు ఇచ్చిన సలహా మాకు కూడ నచ్చింది.. కానీ ప్రతీ ఏడాది ఇక హిట్ సినిమానే తీయాల్సి వస్తుంది.. క్రైమ్ స్టోరీలుచేసినా కూడ ఆసినిమాకోసం నేను చేసే రీసెర్చ్ కొత్తగా ఉంటుంది.. పోలీసు వాళ్లు ఒక్క బుల్లెట్ కాల్చినా కూడ లెక్క చెప్పాల్సి ఉంటుది. అందుకే నా సినిమాలో హీరోల చేతిలో గన్స్ ఉన్నా కూడ ఎక్కువగా కాల్చరు.నాని గారిని కన్విన్స్ చేయటం నాకు పెద్ద కష్టంగా అన్పించలేదు. సినిమా గురించి మా ఆలోచనలు ఒకేలా ఉంటాయి.. ఇద్దరం సింక్‌లోఉంటా.. కానీ శేష్‌ను మాత్రం చాలా కన్విన్స్‌చేయాల్సి వచ్చింది.. కథ చెప్పినపుడు ఎన్నో ప్రశ్నలు అడిగారు. ఐదారు సిట్టింగ్స్ వేశాం.. ఆ తర్వాతే శేష్ ఓకే చెప్పాడు.. క్రిమినల్స్ ఎందకు ఇలా మారతారు? అనే చర్చ ఈసినిమాలోఉంటుంది. ఇది కరెక్ట్ ..ఇది తప్పు అని మాత్రం నేనుచెప్ప లేదు.. ఆడియెన్సే ఆ సీన్‌లోని తప్పేంటి? రైట్ ఏంటి? అన్నది తెలుసుకుంటారు. క్లైమాక్స్‌లో కొత్త శేష్‌నుచూస్తారు. ఎంతోకసిగా చేశారు.కథపరంగా శేష్ నాకు ఎలాంటి సలహాలు అయితే ఇవ్వలేదు.. కానీ ఎందుకు? అనే ప్రశ్న వేసేశాడు.. దాంతో సమాధానాల కోసం నేను వెతుక్కునేవాడిని.. కోడి బుర్ర అనేది నా ఊత పదం.. అదే డైలాగ్‌ను ఇందులోపెట్టాం.. అది హీరో కావాలని అన్నాడా? ఎందుకు అన్నాడు ? అనే విషయంసినిమాచూస్తేతెలుస్తుంది. లవ్‌స్టోరీ కూడ కావాలని పెట్టింది కాదు.. ఒకేసును పోలీసు ఆఫీసర్ టేకప్ చేస్తే ఆయన పర్సనల్ లైఫ్‌లో ఎలాంటి పరిస్థితులు ఏర్పడతాయి? అనేది కూడ చూపించాం. థ్రిల్లర్ జానర్ అయినా కూడ ఫ్యామిలీ అంతా కనెక్ట్ అయ్యేలా కథను రెడీ చేశాను. ముందుగా నేను నానిగారికే కథ చెప్పాను.. ఆయనతోనే సినిమా తీయాలని అనుకున్నాను.. కానీ ఆయన మాత్రం నిర్మిస్తాను అన్నారు.. కానీ ఆయనతో ఒక సినిమా చేయాలి.. కచ్చితంగా ఆయనకు హిట్ ఇవ్వాలి. మూడో పార్ట్ కోసం పెద్దగా ప్లాన్ చేస్తున్నాం.. త్వరలోనేచెబుతా. వేరే కథలుకూడ రెడీగా ఉన్నాయి. డిఫరెంట్ జానర్స్ కథలున్నాయి.. బౌండ్ స్క్రిప్టులు కూడ ఉన్నాయి.. డిసెంబర్ 2 తర్వాత నెక్స్ట్ ప్రాజెక్టు ఏంటోచెబతాను.

**టాలెంటెడ్ వెర్సటైల్ యాక్టర్ యంగ్‌హీరో సత్యదేవ్, మిల్కీ బ్యూటీ తమన్నా, కావ్యశెట్టి , మేఘా ఆకాష్, ప్రియదర్శి, సుహాసిని తదితరులు నటించిన సినిమా 'గుర్తుందా శీతాకాలం'.. కన్నడ దర్శకుడు, నటుడు నాగశేఖర్ తెలుగుకు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రాన్ని వేదాక్షర ఫిల్మ్స్, నాగశేఖర్ మూవీస్, మణికంఠ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై నిర్మాతలు చింతపల్లి రామారావు, భావనరవి, నాగశేఖర్‌లు సంయుక్తంగా నిర్మించారు.. ఈసినిమాను చినబాబు, ఎం.సుబ్బారెడ్డి సమర్పించగా, కాలభైరవ సంగీతం అందిస్తున్నారు. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని డిసెంబర్ 9న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలచేస్తున్న సందర్భంగా ఈచిత్రంలో సెకండ్ లీడ్‌రోల్‌లో హీరోయిన్‌గా నటించిన కావ్య శెట్టి మీడియాతో మాట్లాడారు.**

మాది కన్నడ,. ఇప్పటి వరకు నేను ఎక్కువగా కన్నడ సినిమాలు చేశాను. రీసెంట్‌గా కన్నడలో నేను నటించినలవ్ మార్కెట్ సినిమా నాకు మంచి పేరు తీసుకొచ్చింది. తెలుగు ఆడియెన్స్‌కుకూడ ఈసినిమా నచ్చింది. అలాగే మలయాళంలో ఒకటి, తమిళంలో3 సినిమాలు చేశాను. అయితే తెలుగులో మాత్రం నాకిది మొదటి చిత్రం.. మనకు స్కూల్ నుండి వింటర్ సీజన్ ఉన్నట్టే చాలా నాచురల్‌గా మూడు లవ్‌స్టోరీస్ (త్రీ ఏజ్ గ్రూప్స్) కలిపిన ఒక మంచి లవ్‌స్టోరీనే ఈచిత్రం.. ఇందులోముగ్గరు హీరోయిన్లు ఉన్నా కూడ ఇందులో ఉండే లవ్‌స్టోరీస్ ఏదోనార్మల్‌గా ఉండవు.. మీ హార్ట్‌ని టచ్‌చేసేలా ఉంటాయి.. ఇందులో నేను కాలేజ్ గర్ల్‌గా అమ్ములు పాత్రలో నవ్విస్తాను.. కాలేజ్ నేపథ్యంలో సాగే నా పాత్ర మాత్రం ప్రేక్షకులకు చాలా ఎంజాయ్‌మెంట్ ఇస్తుంది.. ఆ తర్వాత తమన్నాతోఎమోషనల్ , ఆ తర్వాత ఏజ్ గ్రూప్‌మోర్ ఫన్ ఇందులో ఉంటుంది.. నేను డీ గ్లామర్ పాత్రలో ఒక సినిమా చేశాను కానీ నాకు గ్లామర్‌రోల్స్ అంటేనే ఎక్కువ ఇష్టం.. అయితే గుర్తుందా శీతాకాలం మాత్రం నా కెరేర్‌కి చాలా ఇంపార్టెంట్ చిత్రంగా నిలుస్తుందని భావిస్తున్నాను.. ఈసినిమా విడుదలకోసంచాలా ఎక్సయిటింగ్‌గా ఉన్నాను. అలాగే ఇపుడు తెలుగులో విడుదల

# 'మనందరి లవ్‌స్టోరీస్ గుర్తొస్తాయి:

అవుతున్న ఈసినిమా నాకు పర్ఫెక్ట్ లాంచ్ అనుకుంటున్నాను.. నా కోస్టార్ సత్యదేవ్‌గారు చాలా హార్డ్‌వర్కర్.. ఈసినిమాలో నాకున్న డైలాగ్స్‌కుఎక్కువగా తనే హెల్ప్ చేశారు.. తనతోనటించటం చాలా హ్యాపీగాఉంది.. అయితే తమన్నాతోనాకు ఎటువంటి సీన్స్‌లేవు.. కానీ ప్రియదర్శితో సీన్స్ ఉన్నాయి.. కాలభైవర సంగీతం అద్భుతంగా ఉంటుంది..ఇందులోనాకురెండు సాంగ్స్ ఉంటాయి. కోవిడ్‌కారణంగా ఈసినిమా డిలే అయినా నిర్మాతలు రామారావు చింతపల్లి, భావన రవి, నాగశేఖర్, వాటలన్నింటినీ తట్టుకుని నిలబడ్డారు. నాకుకూడ ఎంతో సపోర్ట్‌గా నిలిచారు. ఈసినిమా ఎక్కువగా హైదరాబాద్, బెంగళూరుల్లో మంచి మంచి లొకేషన్స్‌లో షూట్ చేశారు. యూత్‌కు కావాల్సిన అన్ని ఎలిమెంట్స్ ఉన్న సినిమాలో నటించేఅవకాశం కల్పించిన దర్శక,నిర్మాతలకు ధన్యవాదాలు.. కమర్షియల్‌గా ఈచిత్రం పెద్దవిజయం సాధిస్తుందని నమ్ముతున్నా.. ఈసినిమా తర్వాత నెక్స్ట్ మూడు కన్నడ సినిమాలు, అమెజాన్‌లో ఒక వెబ్‌సిరీస్ ఉంది. ఇంకా కొన్ని లైనప్‌లో ఉన్నాయి. ఈ డిసెంబర్9న శీతాకాలంలో వస్తున్న మా 'గుర్తుందా శీతాకాలం' సినిమాను థియేటర్లలోచూడండి ..మీ గుండెల్లో నిలిచిపోతుంది.



## పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు



గజపతినగరం, నవంబర్ 29 ప్రభాతవార్త :

పార్టీలకతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న ప్రభుత్వం తమదేనన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని మధుపాడ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే అప్పలనర్సయ్య, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాలపై ప్రజలను ప్రశ్నించారు. గృహాల మంజూరులో తమకు జాప్యం చేస్తున్నారని కొందరు ఎమ్మెల్యేదృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకా వర్తింపునకు అర్హతే ప్రమాణిక మన్నారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ గతంలో ఏప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికల ముందు ప్రజలను ఓట్లు కోసం మభ్యపెట్టి సంక్షేమ వరాలు కురిపించి, ఆ తరువాత వాటిని మరిపోయే నాయకులను చూశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి నారాయణమూర్తిరాజు, సర్పంచ్ కె.పైడపునాయుడు, వైకాపా నాయకులు బూడి వెంకటరావు, మండల సురేష్, కరణం ఆదినారాయణ, స్వామినాయుడు, నారాయణమూర్తి, పల్లి సంజీవరావు, రేగ గోవింద, ఎంపిడిఒ కె.కిశోర్‌కుమార్, తహశీల్దార్ అరుణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్టి వేడుకలు





శృంగవరపుకోట, నవంబర్ 29 ప్రభాతవార్త :

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్టి సందర్భంగా ఎస్.కోట దారగంగమ్మ తల్లి ఆలయం వద్ద మంగళవారం శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణ మహోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, సతీమణి సుధా రాజులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కూడా వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద మధ్యాహ్నం అన్న సంతర్పణ కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దారగంగమ్మ, శివాలయం, పుణ్యగిరి దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయ పురోహితులు ఆచార్య ఎ.రాజగోపాల్, బాస్కరశర్మ, మనోజ్‌ల సమ క్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటలక్ష్మి, పుణ్యగిరి దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ పొలమరశెట్టి రామకృష్ణ, పలువురు ట్రస్టు సభ్యులు, పలువురు వైసిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రకృతి వ్యవసాయ విధానాల అధ్యాయనంలో

## ప్రపంచ మహిళా సాధికార బృందం



గరుగుబిల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త :

గత రెండు రోజులుగా ప్రపంచ మహిళా సాధికార సంస్థ బృందం జట్టు ట్రస్టు ద్వారా పార్వతీపురం మన్యం ప్రాంతంలో చేపడుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించారు. వ్యవసాయంలో నిర్ణయాధికారంలో, పాలనలో మహిళల పాత్ర అనే అంశంపై అద్యయనం చేయుటకు వచ్చినట్లు తెలిపారు. ముందుగా జట్టుట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రకృతి వ్యవసాయ విస్తరణపై తెలుసుకున్నారు. బయో గ్రామాలుగా రైతులు ఎలా మారారో తెలుసుకున్నారు. జట్టు ట్రస్టు ముఖ్య సలహదారు డాక్టర్ డి.పారినాయుడు ద్వారా మొట్టమొదటగా 1988లో ఏర్పాటు చేసిన మహిళా సంఘాలు, వి.టి.డి.ఎలు ఎలా బలోపేతం మయ్యాయో తెలుసుకున్నారు. పంటల నమూనా ద్వారా నాలుగు వేల మంది మహిళా రైతులు సుస్థిర, సురక్షిత ఆహారం పొందుతున్నారని, ఆరోగ్య భద్రతకు ఈ నమూనా ఎంత అవసరమో వివరించారు. అనంతరం అన్నపూర్ణ పంటల నమూనా సందర్శించారు. ప్రభుత్వం ద్వారా రైతుకోసం రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి దీని ద్వారా అలందుతున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం



బొబ్బిలి, నవంబర్ 29 ప్రభాతవార్త :

ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్నలనాయుడు అన్నారు. మంగళవారం మండలంలో రంగరాయపురం గ్రామంలో గడప గడపకు కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెల్లి ప్రజలకు ప్రభుత్వం నుంచి వచ్చిన సంక్షేమ పథకాలు గుర్తు చేసారు. మీకు ఏమి సమస్యలు ఉన్నా మాకుతెలియ జేయండి అని అన్నారు. ప్రభుత్వం అందేవిదంగా సచివాలయ సిబ్బంది చూడాలని అన్నారు. కులమత రాజకీయాలకు తావు లేకుండా సంక్షేమ పథకాలు అంద జేయు ప్రభుత్వం ఒక్క వైఎస్ఆర్ ప్రభుత్వం అన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసి సంకిలి శాంతకుమారి ఎంపిడిఓ అల్లు బాస్కరరావు, తాహశీల్ధార్ నమ్మి రాజారావు గ్రామ పెద్దలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కల్వర్టులు లేక కోతకు గురైన సీసీ రోడ్డు



మక్కువ, నవంబర్ 29 ప్రభాతవార్త :

మండలంలో నంద పంచాయతీలో గల బొడ్డవలస గిరిజన గ్రామంలో నిర్మించిన సిసి రోడ్లుకి కల్వర్టు లేక పోవడంతో కోతకు గురైందని గిరిజ నులు వాపోయారు. మారుమూల గిరిజన గ్రామమైన బొడ్డవలసలో నిర్మించిన సిమ్మెంట్ రోడ్లకు ఇరువైపులా కల్వర్టులు నిర్మించకపోవడం వలన లక్షలాది రూపాయలు విలువ చేసే సీసీ రోడ్డు పూర్తిగా నాశనం అవుతుందని గ్రామస్తులు తెలిపారు. సిసి రోడ్డు కోతకు రావడంతో వీధిలో ఆడుతున్న పిల్లలు రోడ్డు దాటుతుండగా పడిపోయి గాయాలు తగులుతున్నాయని గిరిజనులు వాపోయారు. అధికారులు కలుగుజేసుకుని వీధి సిసి రోడ్లుకి కల్వర్టులు వేయాలని కోరుతున్నారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ



దత్తిరాజేరు, నవంబర్ 29 ప్రభాతవార్త :

మండల పరిధిలో గల స్టేషన్ బూర్జివలస, పెదమానాపురం పోలీస్‌స్టేషన్‌లను ఎం.దీపికా పటేల్ మంగళవారం మద్యాహ్నం రెండు గంటల సమయంలో ప్రతి సంవత్సరం జరిగే సాధారణ తనిఖీల్లో భాగంగా సందర్శించారు. ప్రధమంగా స్టేషన్ పరిధిలో పోలీసులు వందనాన్ని స్వీకరించారు. రికార్డులు సిడి ఫైల్స్‌ను తనిఖీ చేశారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను నిబంధనలను అనుసరించి వీలైనంత త్వరగా డిస్పోస్ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ మైనర్లకు ద్విచక్ర వాహనాలు నాలుగు చక్రవాహనాలు ఇస్తే అటువంటి వాహన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. విజువల్స్‌ను రోడ్లపై పెట్టడ ద్వారా రహదారి భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రమాదాలు నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచన చేశారు. ఈ తనిఖీలలో భాగంగా బొబ్బిలి డిఎస్పీ మోహనరావు, గణపతిరావు, సిఐ ఎల్.అప్పలనాయుడు, ఎస్ఐలు భాగ్యం, రాజేష్ పాల్గొన్నారు.

## వార్డు సచివాలయ కార్యదర్శుల మధ్య కోల్డ్‌వార్!

విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 29 ప్రభాతవార్త :

నగరపాలక సంస్థ పరిధిలోని ఐదవ సచివాలయం కార్యదర్శుల మధ్య కోల్డ్‌వార్ జరుగుతోంది. సచివాలయ అడ్మిన్ కార్యదర్శి, ఇతర కార్యదర్శుల మధ్య గత కొన్ని రోజులుగా విబేధాలు నెలకొన్నాయి. ఈ మేరకు పరస్పరం నగరపాలక సంస్థ కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడుకు ఫిర్యాదులు చేసుకున్నట్లు తెలిసింది. అడ్మిన్ కార్యదర్శి తమను అనేక ఇబ్బందులు పెడుతున్నారని పలువురు కార్యదర్శులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళారు. తమపట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నారని మహిళా కార్యదర్శులు కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. తమపట్ల మితిమీరిన అజమాయిషీ చెలాయిస్తున్నారని, తోటి ఉద్యోగులు అని చూడకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే గత కొన్నిరోజులుగా ఈ సచివాలయంలో కార్యదర్శుల మధ్యనివురుగప్పిన నిప్పులా నలుగుతున్న వివాదం ఒక్కసారి రోడ్డెక్కడంతో అధికారులు కూడా తలలు పీక్కుంటున్నారు. వార్డు సచివాలయ కార్యదర్శుల మధ్య విబేధాలు ఉండడం నిజమేనని నాలుగోవార్డు కార్పొరేటరు మారోజు శ్రీనివాసరావు చెప్పారు. కార్యదర్శుల వ్యవహార శైలిపై అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావుకు గతంలో కార్పొరేటర్ శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. ఇప్పుడు కార్యదర్శుల మధ్య తాజాగా నెలకొన్న విబేధాలపై కమిషనర్ శ్రీరాములునాయుడు దృష్టికి కూడాతీసుకువెళ్లారు. తక్షణమే అధికారులు జోక్యం చేసుకుని కార్యదర్శుల మధ్య నెలకొన్న మనస్పర్థలను, విభేదాలను పరిష్కరించకపోతే మరిన్ని ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం ఉందని పలువురు అంటున్నారు.

## మిరాకిల్ అసోసియేషన్ సేవలు అభినందనీయం

### – రాష్ట్ర టూరిజం డైరెక్టర్ రేగాన



నెల్లిమర్ల, నవంబరు 29 ప్రభాతవార్త :

విశాఖపట్నానికి చెందిన మిరాకిల్ మినిస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాస రావు అన్నారు. మండల కేంద్రం నెల్లిమర్ల రామతీర్థం జంక్షన్ లోని డానియల్ చర్చి వద్ద ఆ సంస్థ ఏర్పాటుచేసిన మంచినీటి బోరును రేగాన శ్రీనివాసరావు మంగళవారం లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మిరాకిల్ సంస్థ నెల్లిమర్లతో పాటు పెదతరిమి, గుర్ల ప్రాంతాల్లో కూడా బోర్లను ఏర్పాటు చేసిందని వివరించారు. సేవా కార్యక్రమాలకు ఆ సంస్థ ముందుంటుందని ప్రశంసించారు. ఆ సంస్థ ప్రతినిధి ఎస్‌విఎన్ మూర్తిని ఈ సందర్భంగా శ్రీనివాసరావు అభినందించారు. ఈ బోర్లను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంతోష్, స్టీఫెన్ పాల్, సురేష్, దానియేలు,యోసేపు,స్థానికులు పాల్గొన్నారు.

## ఆంధ్రుల ఏకైక రాజధాని అమరావతి : సంధ్యారాణి



సాలూరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త :

జగన్మోహన్‌రెడ్డి పాలనలో మూడున్న రేళ్ల గడిచిపోయాయయని అభివృద్ధి లేదు, సంక్షేమం లేదు, జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన, అటవిక విధానాల వల్ల రాష్ట్రం అప్పులు ఊబిలో కూరుకుపోయిందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు జి.సంధ్యారాణి ఆరోపించారు. మంగళవారం ఉదయం టిడిపి శ్రేణులతో ఆమె నివాసం వదద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పాలన చేతకాక అభివృద్ధి చేయలేక మూడు రాజధానులు కడతామని గొప్పలు చెప్పుకుంటూ ప్రజల దృష్టిని మళ్ళించడానికి సిఎం తెగ ఆరాటపడుతున్నారని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా కుల, మత ప్రాంతాల మధ్య చిచ్చి పెట్టి రాజకీయ పబ్బం గడుపుతున్నారని, జగన్మోహన్‌రెడ్డి స్వార్థ రాజకీయాలకు రాష్ట్ర ప్రజలు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని ఆవేదన చెందారు. సుప్రీంకోర్టు స్పష్టంగా ఏకైక రాజధాని అమరాతిని, హైకోర్టును, శాసనమండలిని మార్చే హక్కు ప్రభుత్వానికి లేదని కోర్టులు స్పష్టం చేశాయన్నారు. కోర్టులు ఎన్ని మొట్టికాయలు వేసిన సిగ్గు లేదని ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం బుద్ది తెచ్చుకుని అమరావతి ఆంధ్రుల ఏకైక రాజదాని అని కోర్టు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. టిడిపి పట్టణ అధ్యక్షులు నిమ్మాది తిరుపతి, కౌన్సిలర్ బందాపు సీతమ్మ, మాజీ కౌన్సిలర్స్ శోభారాణి, అప్పయ్యమ్మ, రాజేశ్వరి, అన్నపూర్ణ, మోహన్, పైడిరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నను మరోసారి ఆదరించాలి : డిప్యూటీ సీఎం



పాచిపెంట, నవంబర్ 29 ప్రభాతవార్త :

గడపగడప కార్యక్రమంలో పాంచాలి గ్రామానికి చెందిన ప్రజలు డిప్యూటీ సీఎం రాజన్నదొరకు మంగళవారం పూలమాలలతో బ్రహ్మరథం ప్రజలు పట్టారు. తొలుత గ్రామంలో ఉన్న బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి డిప్యూటీ సిఎం కార్యకర్తలతో పూలదండలు వేసి నమస్కరించారు. తదుపరి పాంచాలి ప్రధాని వీధి నుంచి గడపగడప కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఎస్.నారాయణరావు ఆధ్వర్యంలో జరిగింది. ఇంటింటికి డిప్యూటీ సీఎం వెళ్ళి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజల్లో అవసరాలను గుర్తించి సీఎం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నవరత్నాలను అందించారని ప్రజలకు తెలిపారు. ప్రజల గమనించి మరోసారి జగనన్నని ఆదరించాలని డిప్యూటీ సీఎం కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కొత్రజన్ని సింహాచలం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొరిపల్లి రవీంద్ర, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు టి.గౌరీశ్వరరావు, ఎంపిపి ప్రతినిధి కోటికిపెంట సర్పంచ్ అప్పలనాయుడు, ఎంపిడిఒ లక్ష్మీకాంత్, సాలూరు రూరల్ సిఐ ధనుంజరావు తదితరులు పాల్గొన్నారు.

## వన్‌వే ట్రాఫిక్‌తో రహదారి సమస్యకు తాత్కాలిక పరిష్కారం



గరివిడి, నవంబర్ 29 ప్రభాతవార్త :

రైల్వే వంతెనకు దిగువ సర్వీస్ రోడ్డు, గరివిడి నుంచి గర్భాం వెళ్ళే రహదారిపై వాహన రాకపోకల సమస్య కు అధికారులు తాత్కాలిక పరిష్కారం చూశారు. ఈ రహదారిపై నుంచి గర్భాం వైపు వెళ్ళే వాహనాలు, గర్భాం నుంచి గరివిడి మీదుగా విజయనగరం వెళ్ళే వాహనాలు రాకపోకలతో రహదారికి సమీపంలో ఉంటే గృహ నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి అద్వాన్నానికి అద్దం పడుతోంది. అడుగుకో మడుగు, మడుగుకో గొయ్యి అన్న చందంగా ఉంది. రహదారి రహదారులల భవనాలు శాఖది అని పంచాయతీవారు, కాదు పంచాయతీది అని ఆర్.అండ్.బి వారు పేర్కొంటున్నారు. రహదారిపై వాహన రాకపోకలతో దుమ్ము, దూళి విపరీతంగా వెదజల్లే పరిస్థితి ఉంది. దీనికితోడు ట్రాఫిక్ పెరిగింది. వాహనరాకపోకలు కాలుష్య సమస్యపై స్థానికులు ఆందోళన చేపట్టడంతో అధికారులు రంగ ప్రవేశం చేసి ట్రాఫిక్‌ని మంగళవారం నుంచి నియంత్రించారు. వన్‌వే ట్రాఫిక్‌గా గరివిడి ఎస్.ఐ మురళి పర్యవేక్షణలో ప్రవేశ పెట్టారు. విజయనగరం నుంచి గర్భాం వైపు వెళ్ళే వాహనాలు రైల్వే వంతెన దిగువ సర్వీసు రోడ్డు నుంచి వెళ్ళాలి. గర్భాం వైపు నుంచి వచ్చే వాహనాలు రైల్వే పట్టాలుకి సమీపం నుంచి గల రహదారిపై వెళ్ళాలని నిర్దేశించారు. ఈ మేరకు మంగళవారం నుంచి వాహనాలు రాకపోకలకు తాత్కాలిక పరిష్కారం లభించింది. స్థానికులు ఉపశమనం పొందారు. అయితే రహదారి మరమ్మతులు చేపట్టాల్సిన సమస్యపై అపరిష్కృతంగానే ఉంది. స మస్య పరిష్కారానికి తహశీల్దార్ టి.గోవింద్, ఎంపిడిఒ గొర్లె బాస్కరరావు ఉన్నతాధికారులు చొరవ చూపారు.

శ్రీకాకుళం విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
బుధవారం, 30 నవంబర్ 2022

## అక్కాచెల్లెమ్మల సొంతింటి కలను సాకారం చేస్తాం

### – జగనన్న కాలనీల్లో శరవేగంగా గృహ నిర్మాణాలు

### – రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి జోగి రమేష్



విజయనగరం (ప్రభాత వార్త) :

అక్కాచెల్లెమ్మల సొంతింటి కలను నెరవేర్చడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి జోగి రమేష్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.3 లక్షల కోట్ల విలువైన ఆస్తిని, 30 లక్షల మంది అక్కాచెల్లెమ్మలకు పట్టాల రూపంలో పంపిణీ చేశారని చెప్పారు. వీటితో తొలివిడత 21 లక్షల, 30 వేల ఇళ్లను నిర్మిస్తున్నామని చెప్పారు. జగనన్న కాలనీల్లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాల ప్రగతిని చూసిన తరువాతే ప్రతిపక్ష నేతలు మాట్లాడాలని మంత్రి సూచించారు. కళ్లబొల్లి కబుర్లతో ప్రజల మనసుల్లో విషబీజాలను నాటడానికి ప్రయత్నించొద్దని వారికి హితవు పలికారు. పట్టణ పేదల కోసం గుంకలాం వద్ద రూపొందించిన అతి పెద్ద జగనన్న కాలనీని మంత్రి జోగి రమేష్ మంగళవారం సాయంత్రం సందర్శించారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాన్ని స్వయంగా పరిశీలించారు. సిమ్మెంట్, ఇటుక, పేనల్స్ తయారీ పరిశ్రమలను సందర్శించి, ఉత్పత్తి పెంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గుంకలాంలో సుమారు 10,600 మందికి ఇళ్లు మంజూరు చేయగా, ఇళ్లు నిర్మాణం జోరుగా జరుగుతోందని చెప్పారు. కొద్ది రోజుల క్రితం ఈ లేఅవుట్‌కు వచ్చిన జనసేన నేత పవన్ కళ్యాణ్‌కు జరుగుతున్న ప్రగతి కనిపించలేదా అని ప్రశ్నించారు. ఒక్క లబ్దిదారుడైనా పవన్‌ను కలిసి తమ ఇబ్బందులు ఏమైనా చెప్పారా అని నిలదీశారు. లేఅవుట్‌లో జరుగుతున్న ప్రగతిని పరిశీలించకుండా చౌకబారు విమర్శలకు దిగారని ధ్వజమెత్తారు. జగనన్న ఇళ్ల నిర్మాణంపై పవన్‌కళ్యాణ్ ఎక్కడ చర్చకు వచ్చినా సిద్ధంగా ఉన్నామని మంత్రి ప్రకటించారు. పేదలందరికీ సొంతంటి భాగ్యాన్ని కల్పించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తపన పడుతుంటే దానిని వివిధ మార్గాల్లో అడ్డుకోవడానికి చంద్రబాబు, తన అనుచర గణం ఎన్నో కుయుక్తులు పన్నారని ఆరోపించారు. ఈ పర్యటనలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్ర శేఖర్, ఎమ్మెల్సీలు డాక్టర్ పి.రమేష్ బాబు, ఇందుకూరి రఘురాజు, దాసరి కార్పొరేషన్ చైర్మన్ ఆర్.రమాదేవి, హౌసింగ్ బోర్డు చైర్మన్ దొరబాబు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, కలెక్టర్ ఎ.సూర్యకుమారి, జెఎండి శివప్రసాద్, జెసి మయూర్ అశోక్, ఆర్‌డిఓ సూర్యకళ, మున్సిపల్ కమిషనర్ ఆర్.శ్రీరాములు నాయుడు, హౌసింగ్ పిడి ఎన్‌వి రమణమూర్తి, ట్రాన్స్‌కో ఎస్ఇ నాగేశ్వరరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఉమాశంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఖలీల్ బాబు పుట్టిన రోజు వేడుకలు

### – పేదలకు, వృద్ధులకు దుప్పట్లు, వస్త్రాలు, పండ్లు పంపిణీ



విజయనగరం (ప్రభాత వార్త) :

పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మిక సూఫీ పుణ్య క్షేత్రం హజరత్ ఖాదర్ వలీ బాబా దర్గా, దర్బార్ షరీఫ్ ముతవల్లి (ధర్మకర్త), ఆస్థాన్ ఏ తాజ్ ఖాదరియా (ఏటికే) సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, అలుపెరుగని అన్నదాత హజరత్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా ప్రియ తనయుడు, ప్రముఖ సామాజిక సేవకులు డాక్టర్ మహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ సాబ్రీ (ఖలీల్ బాబు) పుట్టిన రోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సోమవారం అర్థరాత్రి ఖలీల్ బాబు పెద్ద కుమారుడు అహ్మద్ బాబు, బాబా సేవిక, ప్రేమిక బృందంతో కలిసి ఆయనకు పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి తమ సంతోషాన్ని చాటుకున్నారు. మంగళవారం ఉదయం ఏటికే వెలుగు వృద్ధాశ్రమంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సీతం విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ శశిభూషణ్‌రావుతో కలిసి ఖలీల్ బాబు ప్రారంభించారు. బాబా మెట్ట పరిసర ప్రాంతాల నుంచి వందల మంది ప్రజలు వచ్చి ఉచిత కంటి పరీక్షలు చేయించుకున్నారు. అదేవిధంగా పరిసర ప్రాంతాల్లోని నిరుపేదలకు, వృద్ధులకు ఖలీల్ బాబు తన సేవా కార్యక్రమాల్లో భాగంగా దుప్పట్లు, వస్త్రాలను పంపిణీ చేశారు. ఏటికే వెలుగు ఆశ్రమంలోని వృద్ధులకు, వైద్య శిబిరానికి విచ్చేసిన వారికి, డబుల్ కాలనీలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులకు, ఉపాధ్యాయులకు పళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేజీబీవీ విద్యార్థినులు ఖలీల్ బాబుకి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన విద్యార్థినులను ఆశీర్వదించారు. బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని, తల్లిదండ్రులను ఆరాదించాలని, గురువులను పూజించాలని వారికి హితబోధ చేశారు. ఈ కేజీబీవీ విద్యార్థినుల్లో పోటీతత్వంను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో పది, ఇంటర్ అకడమిక్ ఫైనల్ పరీక్షల్లో టాపర్‌గా నిలిచిన వారికి తమ సంస్థ ద్వారా సత్కరిస్తూ, మంచి బహుమతిని కూడా ఇస్తామని ఖలీల్ బాబు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (విఆర్) మంగవేణి, బీఏ రావు దంపతులు ఏజీబీవీలో చదివే నిరుపేద విద్యార్థిని ఒకరికి వచ్చే ఏడాది ఎటువంటి ఫీజు లేకుండా తమ సుజాత విద్యా సంస్థలో పూర్తి ఉచితంగా ఉన్నత విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రకటనతో అక్కడి విద్యార్థినులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. సాయంత్రం స్థానిక ప్రజలకు, తమ ఆత్మీయులు, ప్రేమికులకు ఖలీల్ బాబు, అన్న సమారాధన నిర్వహించి తన ఆప్యాయత అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఖలీల్ బాబు మాట్లాడుతూ మనిషికి నిస్వార్థంగా చేతనైన సాయం అందించడమే భగవంతునికి ఇష్టమైన మార్గమన్నారు. తన తండ్రి అతావుల్లా బాబా వారు 65 ఏళ్లు నిర్విరామంగా సామాజిక సేవా మార్గంలో పయనిస్తూ తమకి మార్గ దర్శకులుగా, దిశా నిర్దేశకులుగా నిలిచారని కొనియాడారు. ఈ వేడుకల్లో ఏటికే కార్యదర్శి విజయభాస్కర్, గాంధీ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో యువతకు బంగారు భవిష్యత్ : ఎంపీ



విజయనగరం కార్పొరేషన్,నవంబర్ 29 ప్రభాతవార్త :

క్రీడల ద్వారా యువతకు బంగారు భవిష్యత్ లభిస్తుందని విజయనగరం ఎం.పీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. సిఎం కప్ పేరుతో రాజీవ్ క్రీడా మైదానంలో జిల్లా క్రీడా పోటీలను ఎంపీ చంద్రశేఖర్‌తో పాటు నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి,ఎంఎల్‌సి సురేష్‌బాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందన్నారు.గ్రామీణ యువతలో దాగిఉన్న నైపుణ్యతను వెలికి తీసేందుకు జగనన్న క్రీడా సంబరాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతీదేవి,జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కౌశిక్,జిల్లా యువజన అధికారి విక్రమాదిత్య,సెట్విజ్ సిఇఒ రామానందం,డిఎస్‌డిఒ అప్పలనాయుడు పాల్గొన్నారు.

30-11Pg10:Layout 1 11/30/22 12:00 AM Page 1



# బాంబు పేలుడుతో ఇంగ్లండ్ జట్టుకు భద్రత పెంపు






**కరాచి:** సుదీర్ఘవిరామంతర్వాత పాకిస్థాన్‌లో ఇంగ్లండ్‌జట్టు టెస్టు క్రికెట్‌కు వచ్చింది. 2005లో పాక్‌గడ్డమీద టెస్టుసిరీస్ ఆడిన ఇంగ్లీష్ జట్టు మూడు టెస్టుల సిరీస్‌లో పాకిస్థాన్‌తో తలపడింది. రెండునెలలక్రితమే ఇంగ్లండ్‌జట్టు పాకిస్థాన్‌లో ఏడు టి20ల సిరీస్ ఆడింది. గత ఏడాదే ఇంగ్లండ్ జట్టు పాక్‌లో పర్యటించాలి. కానీ న్యూజిలాండ్ జట్టుభద్రతా కారణాలతో తొలి వన్డేకుముందే చివరినిమిషంలో తమ పర్యటనను రద్దుచేసుకోవడంతో ఇంగ్లండ్ కూడా రద్దుచేసుకుంది. ఇప్పటికే పాకిస్థాన్‌లో భద్రత అంతంతమాత్రంగానే ఉంది. పంజాబ్‌ప్రావిన్స్‌లోని వజీరాబాద్‌లో మాజీ ప్రధాని ఇమ్రాన్‌పై కాల్పులు జరపడం ప్రపంచ వ్యాప్తంగా సంచలనం కలిగిన సంగతి తెలిసిందే. 2008లో లాహోర్‌లోని గడాఫీ స్టేడియం సమీపంలో శ్రీలంక ఆటగాళ్లు వెళుతున్న బస్సుపై ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన తర్వాత పాకిస్థాన్‌లో క్రికెట్ ఆడేందుకు ఏదేశం కూడా సిద్ధపడలేదు. ఇపు డిపుడే పాక్‌లో క్రికెట్ ఆడేందుకు ప్రపంచదేశాలు ముందుకొస్తున్నాయి. ఇంగ్లండ్ పాక్ టెస్టు సిరీస్ ప్రారంభానికి ముందు తెహ్రీక్ ఎ తాలిబన్ పాకిస్తాన్ సంస్థబాంబు పేల్చింది. గతజూన్‌లో ప్రభుత్వం కుదుర్చుకున్న కాల్పులవిరమణ ఒప్పందం రద్దుచేసుకుంటున్నట్లుప్రకటించింది. దేశమంతటా దాడులుచేయాలని టిటిపి తన సభ్యులకు ఆదేశాలుజారీచేసింది. ఇంగ్లండ్‌జట్టు చేరుకున్న మరుసటి రోజే పాక్ తాలిబన్లు ఈ ప్రకటన చేయడం పిసిబిని కలవరపరుస్తోంది. పాకిస్థాన్ వ్యాప్తంగా ఇస్లాంను కఠినంగా అమలుచేయడమే లక్ష్యమని టిపిపి 2007లో ఆవిర్భవించింది. వచ్చేనెల 1వ తేదీ రావల్పిండి వేదికగా టెస్టు ప్రారంభం అవుతుంది. తాలిబన్లు కాల్పులవిరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించాలని చేసిన ప్రకటనతో ఇంగ్లండ్‌క్రికెటర్ల భద్రతను పాక్‌ప్రభుత్వం మరింత పటిష్టంచేసింది. ఇక జట్టుపరంగా పాక్‌లో బాబర్‌ఆజమ్, వమ్మద్‌రిజ్వాన్, సర్ఫరాజ్ అహ్మద్, అబ్దుల్లా షఫీక్, అబ్రార్ అహ్మద్, అజహర్‌అలీ, ఫహీమ్ అష్రాఫ్, హారీస్ రవూఫ్, ఇమామ్ ఉల్‌హక్, మహ్మద్ అలీ, మహ్మద్‌నవాజ్; మహ్మద్ వసీం జూనియర్, నసీమ్‌షా, నౌమన్ ఆలీ, సల్మాన్ ఆలీ ఆఘా, సౌద్ షకీల్ షాన్‌మసూద్, జహీద్ ముమ్మూద్‌లుంటారు. ఇక ఇంగ్లండ్ జట్టులో బెన్‌స్టోక్స్, జేమ్స్ ఆండర్సన్, హ్యారీబ్రూక్, జాక్‌క్రాలీ, బెన్‌డకెట్, బెన్‌ఫోక్స్, విల్‌జాక్స్, కీటన్ జెన్నింగ్స్, జాక్‌లీచ్, లియామ్ లివింగ్‌స్టోన్, జెమీ ఓవర్టన్, ఓలిపోప్, ఓలిరాబిన్‌సన్, జోరూట్ మార్క్‌వుడ్‌లుంటారు.



# క్రికెట్ నాకెంతో ఇచ్చింది.. కొంతైనా తిరిగివ్వాలికదా!

## పాక్ వరద బాధితులకు బెన్‌స్టోక్స్ మ్యాచ్‌ఫీజు విరాళం

**లండన్:** ఇంగ్లండ్‌క్రికెట్‌జట్టు కెప్టెన్ బెన్‌స్టోక్స్ తన మంచి మనసును చాటుకున్నాడు. పాక్‌లో టెస్టుసిరీస్‌కు వచ్చిన ఈ బ్యాట్స్‌మాన్ తన మ్యాచ్‌ఫీజు మొత్తం పాక్ వరదబాధితులకు విరాళంగా ప్రకటించాడు. మూడు టెస్టుల సిరీస్‌లోభాగంగా తాను తీసుకోబోయే మ్యాచ్‌ఫీ మొత్తం వరదబాధితులకు ఇస్తున్నట్లు ట్వీట్‌చేసాడు. ఆట నాకు చాలా ఇచ్చింది. తిరిగి ఇవ్వాలికదా అంటూ తన మంచి తనం హుందా తనాన్ని చాటుకున్నాడు. 17 ఏళ్లతర్వాత పాక్‌లో ఓటెస్టుసిరీస్ ఆడేందుకు స్టోక్స్ నాయకత్వంలోని ఇంగ్లండ్‌జట్టు ఆగడ్డమీద అడుగుపెట్టింది. ఈసిరీస్‌కోసం మొదటిసారి పాకిస్థాన్‌కు రావడం గొప్పగా ఉంది. ఆటపై బాధ్యతతోపాటు అదనపు బాధ్యతకూడా ఉంది. తోటి ఆటగాళ్ల, మాకు ఆతిథ్యం ఇస్తున్న ఆటగాళ్ల బాధ్యతలను పంచుకోవడం మనల్ని మరింతప్రత్యేకంగా మారుస్తుందని బెన్‌స్టోక్స్ తనపోస్టులో వెల్లడించాడు. ఈ టెస్టుసీరిస్‌నుంచి నామ్యాచ్‌ఫీజుమొత్తం పాక్ వరదబాధితులకు విరాళంగా ఇస్తానని స్టోక్స్ ట్వీట్‌చేసాడు. మొదటి టెస్టు రావల్పిండిలో ఒకటవ తేదీ, రెండోటెస్టు ముల్తాన్‌లో డిసెంబరు తొమ్మిదినుంచి 13వరకూ మూడో టెస్ట్ కరాచిలో డిసెంబరు 17నుంచి 21వ తేదీవరకూ జరగనున్న సంగతి తెలిసిందే.

# బిసిసిఐ సెలక్టర్లకోసం 50 దరఖాస్తులు



**న్యూఢిల్లీ:** చేతన్‌శర్మ నేతృత్వంలోని సెలక్షన్‌కమిటీని బిసిసిఐ రద్దుచేసిన సంగతి తెలిసిందే. కొత్త సెలక్టర్లకోసం దరఖాస్తులను ఆహ్వానించగా 50 మందికిపైగా దరఖాస్తుచేసారు. వీరిని సిఏసి ఇంటర్వ్యూచేసి ఎంపికచేయనున్నది. దరఖాస్తు గడువు సోమవారం సాయంత్రం ఆరు గంటలతోముగిసింది. ఐదుపోస్టులకోసం 50మందికిపైగా దరఖాస్తు చేసారు. మాజీ లెఫ్ట్ ఆర్మ్‌స్పిన్నర్ మనిందర్‌సింగ్; మాజీ ఓపెనర్ శివ్‌సుందర్‌దాస్, వినోద్ కాంబ్లిలున్నారు. ఇక మాజీపేసర్ అజిత్ అగార్కర్ సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అయ్యే ఛాన్స్ ఉంది. అయితే అగార్కర్ దరఖాస్తుచేసిందీ లేనిదీ తెలియలేదు. ముంబయి జోన్‌నుంచి కాంబ్లితోపాటు సీనియర్‌ముంబయి జట్టు ప్రస్తుత ఛైర్మన్ సలీల్ అంకోలా, మాజీ వికెట్‌కీపర్ సమీర్‌లు దరఖాస్తుచేసారు. 50 మందిలో మనిందర్‌సింగ్ 35 టెస్టులు, 59 వన్డేలు,ఎస్ఎస్‌దాస్ 21 టెస్టులు, నాలుగు వన్డేలు ఆడినట్లు అందరికీ తెలిసిందే. వినోద్‌కాంబ్లి 17 టెస్టులు, 104 వన్డేలు ఆడాడు. మనిందర్‌సింగ్ 2021లోనూ దరఖాస్తుచేయగా ముఖాముఖిపోటీలో అర్హత సాధించలేదు. మదన్‌లాల్ నాయకత్వంలోని క్రికెట్ సలహా కమిటీ చేతన్‌శర్మకు మొగ్గుచూపించింది. చేతన్, మనిందర్ ఒకేకాలంలో క్రికెట్ ఆడారు. ఈసారి సెలక్టర్‌పదవికోసం దరఖాస్తుచేసానని మనిందర్‌జెప్పాడు. దక్షిణజోన్‌నుంచి హైదరాబాద్ మాజీ స్పిన్నర్ కున్వాల్‌జీత్‌సింగ్ దరఖాస్తుచేసారు.

# ఒకేరోజు ముగ్గురు శ్రీలంక క్రికెటర్ల పెళ్లిళ్లు

**కొలంబో:** ముగ్గురు శ్రీలంక క్రికెటర్లు ఒకేరోజుపెళ్లిళ్లు చేసుకున్నారు. అదికూడా ఆఫ్ఘనిస్థాన్‌తో సిరీస్‌మధ్యలో కావడం విశేషం. ప్రస్తుతం శ్రీలంక జట్టు ఆఫ్ఘన్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడుతుండగా రెండో వన్డే ముగిసాక మూడురోజుల రెస్ట్ లభించింది. ఈ బ్రేక్‌లో శ్రీలంక క్రికెటర్లు కసున్ రజిత, పతుమ్‌నిస్సంక, చరిత్ అసలంకలు పెళ్లిళ్లు చేసుకున్నారు. ఈ ముగ్గురికి శ్రీలంక క్రికెట్‌బోర్డు ట్విట్టర్‌ద్వారా అభినందనలు తెలిపింది. పెళ్లి తంతు ముగిసిన తర్వాత శ్రీలంక జట్టు గ్రాండ్‌గా వేడుకలునిర్వహించింది. ఆటగాళ్లు హిందీ పాటలకు డ్యాన్స్‌చేస్తూ సరదాగా గడిపారు. పార్టీకి సంబంధించిన ఫోటోలు విడియోలను శ్రీలంకక్రికెటర్ లాహిరు మధుశంక షేర్‌చేసాడు. బాలీవుడ్ చార్ట్‌బస్టర్ దేశీ గర్ల్ పెళ్లికొడుకు రజితతోపాటు రమేష్ మెండిస్, ప్రవీణ్‌జయవిక్రమ, దిల్షాన్ ముదషంక,లసిత్ ఎంబల్డేనియా స్టేప్పులేస్తుండటాన్ని విడియోతీసారు. ఈస్టెప్పులు నెట్టింట్ వైరల్ అయ్యాయి. శ్రీలంక అఫ్ఘనిస్థాన్‌మధ్య చివరివన్డే బుధవారం క్యాండీలో జరగనుంది. తొలిమ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్ విజయం సాధించగా రెండోమ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. దీనితో ఆఫ్ఘన్ జట్టు 1:0 ఆధిక్యంలో ఉంది. చివరిమ్యాచ్‌లో శ్రీలంక గెలిస్తేనే సిరీస్ సమం అవుతుంది. తొలి వన్డేలో శ్రీలంక ఓడినప్పటికీ నిస్సంక 85 పరుగులతో ఒంటరిపోరాటంచేసాడు. అయిన4ఆ ఆతిత్యజట్టు 60 పరుగులతేడాతో ఓటమి పాలయింది.



# టి20 జట్టు ప్రక్షాళనపై బిసిసిఐ కసరత్తు




**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్‌లో టీమిండియా సెమీస్‌లోనే ఇంటిదారిపట్టడంపై సీరియస్‌గా ఉన్న బిసిసిఐ టి20 జట్టులో పూర్తి ప్రక్షాళనకు నిర్ణయించింది. సీనియర్లను పూర్తిగ ఆపక్కన పెట్టి వచ్చే టి20 ప్రపంచకప్‌నాటికి కుర్రాళ్లతో పోరుకు సిద్ధంకావాలనినిర్ణయించింది. సీనియర్ల భవిష్యత్తుపై హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్ మౌనంగా ఉన్నప్పటికీ టి20లనుంచి సీనియర్లను తప్పించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది. టి20ల్లో జట్టు పగ్గాలను హార్థిక్ పాండ్యకు అప్పగిస్తారని అంచనా వేస్తున్నారు. జట్టులోని సీనియర్లు టెస్టులు, వన్డేలపై ఫోకస్‌పెడతున్నారు. క్రికెటర్లు ఎవరినీ రిటైర్‌కావాలని కోరకపోయినా నెమ్మదిగా దశలవారీగా సీనియర్ ఆటగాళ్లను టి20లనుంచి పక్కనపెట్టిఫ్రెష్ టీమ్‌ను 2024 టీ20 ప్రపంచకప్‌కి రెడీచేయాలని బిసిసిఐ నిర్ణయించింది. రిటైర్మెంట్ అనేది క్రికెటర్ల వ్యక్తిగతమని 2023లో పెద్దగా టి20 సిరీస్‌లేవీ లేవని, సీనియర్లు చాలామంది వన్డేలు టెస్టుమ్యాచ్‌ల్లోఫోకస్‌పెడతారని బిసిసిఐ అధికారి చెప్పారు. రిటైర్‌కావొద్దనుకుంటే రిటైర్మెంట్‌ప్రకటించాల్సిన పనిలేదని, వచ్చే ఏడాది చాలామంది సీనియర్లు టి20లు ఆడబోరని ఆయన అన్నారు. 2023లో వన్డేవరల్డ్‌కప్‌తో ఫోకస్‌మొత్తం 50వ ఓవర్ల ఫార్మాట్‌పై ఉంది. ఈ టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్న భారత్‌ఫేవరేట్‌గా బరిలోకి దిగుతుంది. టి20ల్లోలాగే ఇప్పటికీ వన్డేల్లోనూ టీమిండియాకు కచ్చితమైన ప్లేయింగ్ ఎలెవన్ లేకపోవడం సమస్యగా మారనున్నది. 30 ఏళ్లుపైబడిన ఆటగాళ్లను టి20లనుంచి తప్పిస్తారని గతంలోకూడా ప్రచారంజరిగింది. అదేజరిగితే రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీతోపాటు సూర్యకుమార్‌యాదవ్‌సైతం టి20లకు దూరం కావాలి. బంగ్లాదేశ్‌తో సిరీస్‌ముగిసిన తర్వాత టి20 కెప్టెన్సీనుంచి రోహిత్ వైదొలిగే ఛాన్స్‌లేకపోలేదు.

# ఫిఫా స్టేడియంలోకి దూసుకొచ్చిన నిరసనకారుడు



**దోహా:** ఇరాన్‌లో హిజబ్ వ్యతిరేకంగా మహిళల హక్కులకోసం జరుగుతున్న పోరాటం ఇప్పుడు ప్రపంచకప్‌టోర్నీకి తాకింది. సోమవారం పోర్చుగల్, ఉరుగ్వేమధ్య జరుగుతున్న మ్యాచ్‌లో ఒక వ్యక్తి మైదానంలోకి దూసుకొచ్చి ఇరాన్ ఆందోళనలు సహా పలు అంశాలపై నిరసన తెలిపాడు. మ్యాచ్‌రెండో అర్థభాగంలో ఓవ్యక్తి మైదానంలోకి దూసుకొచ్చాడు. ఇరాన్ మహిళలను గౌరవించండి అని రాసి ఉన్న టీషర్ట్‌ధరించి రెయిన్‌బో రంగులజెండాపట్టుకుని దాదాపు 30 సెకన్లపాటు మైదానంలో పరుగెత్తాడు. ఆతడి టీషర్ట్ ముందుభాగంపై సేవ్ ఉక్రెయిన్ అని కూడా రాసి ఉంది. వెంటనే అప్రమత్తం అయిన భద్రతా సిబ్బంది వెంబడించి మైదానం వెలుపలికి తీసుకొచ్చారు. ప్రపంచకప్పుచుట్టూ ఏంజరుగుతుందో మాకు తెలుసు. ఇలాంటి ఘటనలు మామూలే. ఆ నిరసనకారుడి ఉద్దేశ్యాన్ని మేం అర్థంచేసుకున్నాం. మనందరం ఇరాన్, ఇరాన్‌మహిళలకు మద్దతుగా ఉన్నాం. ఇలాంటివి మరోసారి జరగవని ఆశిస్తున్నాం అని పోర్చుగల్ ఆటగాడు రూబెన్ అన్నాడు. మైదానంలో నిరసన చేపట్టిన వ్యక్తిని ఇటలీకి చెందిన మారియో ఫెర్రీగా గుర్తించారు. గతప్రపంచకప్‌టోర్నీల్లోకూడా ఆతడు అలాగే నిరసనలు చేసాడన్నారు. స్వలింగ సంపర్కం ఖతార్‌లో చట్టవిరుద్ధం. వారి హక్కులకోసం ఇలా రెయిన్‌బో జెండాతో ఈప్రపంచకప్‌లో నిరసనలు చేపట్టడం నిర్వాహకులకు తలనొప్పిగా మారింది.


# బిలియనీర్స్‌లో కొత్తగా 9 మంది!

**న్యూఢిల్లీ, నవంబరు 29:** ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులు అసాధారణంగా ఉన్నప్పటికీ కుబేరుల సంపద మాత్రం పెరుగుతూనే ఉంది. ఫోర్బ్స్ 100 మంది సంపన్నుల ఉమ్మడి విలువ 25 బిలియన్ డాలర్లు పెరిగి మొత్తం 800 బిలియన్ డాలర్లకు చేరకుంది. రూపాయి బలహీనపడుతున్న తరుణంలో కొంత ప్రతికూల వాతావరణం ఉంది. తొలిపది మంది సంపన్నుల జాబితాలో గౌతమ్ అదానీ రూ.1,211,460.11 కోట్ల సంపదతో మొదటి స్థానంలో నిలిచారు. 2022లో తొలిసారిగా భారతదేశంలో ధనవంతుల జాబితాలో మొదటి స్థానంలో నిలిచారు. ఆ తర్వాతి స్థానంలో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ విలువ రూ.7,10,732.26 కోట్లుగా ఉంది. 2013 తర్వాత తొలిసారిగా ఆయన రెండవ స్థానానికి దిగజారారు. ఇక మూడవ స్థానంలో డీమార్ట్ రిటైల్ చైన్ అధిపతి రాధాకిషన్ ధమానీ రూ.2,22,908.66 కోట్ల సంపదతో నిలిచారు. ప్రస్తుతం డీమార్ట్ కంపెనీ దేశవ్యాప్తంగా 271 రిటైల్ స్టోర్లను కలిగి ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సిన్ తయారీదారు సిరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా చైర్మన్ సైరస్ పూనావాలా ఆస్తుల విలువ రూ.1,73,642.62 కోట్లుగా ఉంది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ చైర్మన్ శివ్ నాడార్ నాలుగో స్థానంలో రూ.1,72,834.97 కోట్ల సంపదను కలిగి ఉన్నారు. ఒపి జిందాల్ గ్రూప్ చైర్మపర్సన్ మాత్రమే మహిళా బిలియనీర్ సావిత్రి జిందాల్ మొత్తం ఆస్తుల విలువ రూ.1,32,452.97 కోట్లుగా ఉంది. టాప్ పది మందిలో ఉన్న సన్‌ఫార్మాస్యూటికల్‌స వ్యవస్థాపకుడు దిలీప్ షాంఘ్వీ నికర విలువ 1,25,184.21 కోట్లుగా ఉంది. ఇక ఎనిమిదో స్థానంలో ఉన్న హిందూజాబ్రదర్స్ ఆస్తుల విలువ రూ.1,22,761.29 కోట్లుగా ఉంది. తొమ్మిదో స్థానంలో టెక్స్‌టైల్స్ నుంచి సిమెంట్ వరకు అనేక వ్యాపారాలను కలిగి ఉన్న కుమార మంగళం బిర్లా ఆస్తుల నికర విలువ ఫోర్బ్స్ ప్రకారం రూ.1,21,146.01కోట్లుగా ఉంది. చివరగా బజాజ్ కుటుంబం రూ.1,17,915.45కోట్ల ఆస్తులతో పదవస్థానంలో నిలిచింది. 2022 ఫోర్బ్స్ జాబితాలో కొత్తగా తొమ్మిదిమంది చోటు సంపాదించుకున్నారు. ఫల్గుణి నాయర్ జాబితాలో 44వ స్థానంలో ఉండగా, ఎథ్నిక్ గార్మెంట్ మేకర్ రవి మోడీ 50వ స్థానంలో నిలవగా, మెట్రోబ్రాండ్‌లను లిస్ట్ చేసిన షూ మేకర్ రఫీక్ మాలిక్ 89వ స్థానంలో ఉన్నారు.



# పెట్రోడీజిల్ ధరలు ఇలా..


**ముంబై, నవంబరు 29:** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర స్వల్పంగా తగ్గింది. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కొంటికి 84.05 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియల్‌లో ఈ దర 77.24 డాలర్ల వద్ద ట్రేడింగ్ నమోదైంది. క్రితం ముగింపుతో పోలిస్తే రెండు చోట్ల రెండు నుంచి మూడు డాలర్ల మేర పెరుగుదల కనిపించింది. ఇదివరకటితో పోలిస్తే ఈ ధర చాలా తక్కువే. ఈ పరిస్థితుల మధ్య ఆయిల్ కంపెనీలు పెట్రోల్ డీజిల్ ధరలు జారీచేశాయి. ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.96.72, డీజిల్ ధర రూ.89.62, ముంబైలో లీటరు పెట్రోల్ ధర రూ.111.35 నుంచి 106.35కు దిగివచ్చింది. డీజిల్ ధర రూ.97.27 నుంచి 94.28కి తగ్గింది. కోల్‌కతాలో లీటరు పెట్రోల్ ధర రూ.106.03, డీజిల్ ధర రూ.92.76, చెన్నైలో లీటరు పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24, బెంగళూరులో లీటరు పెట్రోల్ ధర రూ.101.24, డీజిల్ ధర రూ.87.89, లక్నోలో లీటరు పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76, విశాఖపట్నంలో పెట్రోల్ ధర రూ.110.48, డీజిల్ ధర రూ.98.38లుగా రికార్డయింది. అహ్మదాబాద్‌లో పెట్రోల్ ధర రూ.96.63, డీజిల్ ధర రూ.92.38లుగా రికార్డయింది. హైదరాబాద్‌లో పెట్రోల్ రూ.109.66 డీజిల్ ధర రూ.97.82, పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24, డీజిల్ ధర రూ.94.04, తిరువనంతపురంలో పెట్రోల్ 107.87, డీజిల్ ధర రూ.96.67గా నమోదైంది.



**ముంబై, నవంబరు 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఆరో సెషన్‌లోనూ లాభపడ్డాయి. మంగళవారం ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు ఇంట్రాడేలో సరికొత్త జీవనకాల గరిష్టాన్ని నమోదు చేశాయి.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

సెన్సెక్స్ 62,887.40 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరి చివరికి 177.84 పాయింట్లు పెరిగింది. నిఫ్టీ కూడా 55.30 పాయింట్లు పెరిగి 18,618.05 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.67 వద్ద నిలిచింది. హిందుస్థాన్ యూనిలీవర్, సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, డాక్టర్ రెడ్డీస్, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, టైటాన్ కంపెనీ, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఐటిసి వంటి షేర్లు లాభపడ్డాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫిన్ సర్వ్, మారుతి సుజుకి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టి, బజాజ్ ఫైనాన్స్, ఏసియన్ పెయింట్స్, కోటక్ మహీంద్రా బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టపోయాయి. చమురు ధరలు దిగిరావడం, రూపాయి విలువ స్థిరంగా నమోదవడం వంటివి మార్కెట్లకు దోహదం చేశాయి. మరోవైపు మంగళవారం ఐసిఐసిఐ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి వంటి దిగ్గజషేర్లు రాణించడం కూడా మార్కెట్లకు అండగా నిలిచింది. గత రెండు రోజుల్లో జెకె టైర్ స్టాక్ ధర 18శాతానికిపైగా లాభపడింది. గత ఐదు నెలల్లో ఈ స్టాక్ విలువ రెండింతలు కావడం విశేషం. ఇంట్రాడేలో ఈ షేరు 3.5శాతం పెరిగి రూ.204 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. చివరకు 0.90 శాతం పెరిగి రూ.195.30 వద్ద నిలిచింది. భవిష్యత్తు వృద్ధి ఆందోళనల నేపథ్యంలో లారస్ ల్యాబ్ షేర్లకు మంగళవారం అమ్మకాల సెగ తగిలింది. దీంతో షేరు ధర 9.29 శాతం క్షీణించి రూ.408.50 వద్ద నిలిచింది. ఐడిబిఐ బ్యాంకు ప్రైవేట్ రంగ బ్యాంకుగానే కొనసాగుతుందని ఆర్థికశాఖ పునరుద్ఘాటించిన నేపథ్యంలో సంస్థ షేరు గత నాలుగు రోజుల్లో 15శాతం పెరిగింది. ఇంట్రాడేలో 55.60 రూపాయల వద్దకు చేరి యేడాది గరిష్టాన్ని అధిగమించింది.




**న్యూఢిల్లీ, నవంబరు 29:** స్విట్జరాండ్ కంపెనీ ఎస్ఆర్ టెక్నిక్స్ నుంచి కొన్నేళ్లపాటు అమల్లో ఉండే కాంట్రాక్ట్‌ను కుదుర్చుకున్నట్లు దేశీయ ఐటి దిగ్గజం హెచ్‌సిఎల్ టెక్నాలజీ తాజాగా పేర్కొంది. ఆర్డర్‌లో భాగంగా టెక్నిక్స్ కార్యకలాపాలను డిజిటల్ రూపేణా మార్పు చేసేందుకు అనుగుణమైన సర్వీసులు అందించనున్నట్లు తెలియ చేసింది. వైమానిక నిర్వహణ, రిపేర్, ఓవర్‌హాల్ సర్వీసు లందించే టెక్నిక్స్ కొన్ని భాగస్వామ్య సంస్థలతో కలిసి పనిచేస్తోంది. యూరప్, అమెరికా, ఆసియా, మధ్యప్రాచ్యంలో బిజినెస్ డెవలప్‌మెంట్ కార్యాలయాలను కలిగి ఉంది. ప్రపంచవ్యాప్తంగా 500 కస్టమర్లకు విమానాల ఇంజిన్లు, ఎయిర్‌ఫ్రేమ్, విడిభాగాలు, సాంకేతిక మద్దతుతో పాటు అవసరమైన సేవలు సమకూరుస్తోంది. కాగా హెచ్‌సిఎల్ టెక్నాలజీ డీల్ విలువను వెల్లడించలేదు.

# హెచ్‌సిఎల్ టెక్‌కు స్విస్ సంస్థ భారీ ఆర్డర్




# వాణిజ్యం

# యుకెలో వారానికి నాలుగు రోజులే పని

**లండన్, నవంబరు 20:** మల్టీ నేషనల్ కంపెనీలలో వారానికి ఐదు రోజుల పనిదినాలు అమలు కావడం తెలిసిందే. కానీ యునైటెడ్ కింగ్‌డమ్‌లోని వంద కంపెనీలు దీనిని మరింత కుదించాయి. వారానికి నాలుగు రోజులు పని చేస్తే చాలని తమ ఉద్యోగులకు ఆఫర్ ఇచ్చాయి. అది కూడా జీతంలో ఎలాంటి కోత పెట్టకుండా, పని గంటలను సర్దుబాటు చేయకుండా, నాలు గంటే నాలుగు రోజులు మాత్రమే పనిచేయాలని సూచించాయి. ఈ కొత్త విధానాన్ని కంపెనీలో శాశ్వత ప్రాతిపదికన అమలు చేయాలని నిర్ణయించాయి. దీని వల్ల ఉద్యోగులు సంతోషంగా ఉన్నారని, కంపెనీ ఉత్పాదకతలో మార్పులేదని వెల్లడించాయి. నాలుగు రోజుల పని విధానాన్ని అమలు చేస్తున్న వంద కంపెనీల్లో రెండు ప్రముఖ కంపెనీలు కూడా ఉన్నాయని 'ది గార్డియన్' ఓ కథనాన్ని ప్రచురించింది. అవి ఆటమ్ బ్యాంకు, గ్లోబల్ మార్కెటింగ్ కంపెనీ అవిన్. ఒక్కో కంపెనీలో సుమారు 450 మందికిపైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ కొత్త పాలసీని అమలు చేశాక కంపెనీ పనితీరు ఎలా ఉందనేది అవిన్ సిఇఒ ఆడమ్ రాస్ వెల్లడించారు. ఉద్యోగుల పనివేళలను నిజాయితీగానే తగ్గించినట్లు రాస్ చెప్పారు. ఐదు రోజుల పని గంటలను కుదించి నాలుగు రోజులను సర్దుబాటు చేయలేదని వివరించారు. ఈ కొత్త పాలసీని అమలు చేశాక కంపెనీ ఉత్పాదకత కొంచెం కూడా తగ్గలేదని తెలిపారు. తమ ఉద్యోగులు సంతోషంగా, ఆరోగ్యంగా ఉన్నారని, నిపుణులైన ఉద్యోగులు సంస్థలోనే కొనసాగుతున్నారని చెప్పుకొచ్చారు. ఉద్యోగుల వలసలను ఇది అడ్డుకుంటుందని వివరించారు. కాగా యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జి, ఆక్స్ ఫర్డ్, బోస్టన్ యూనివర్సిటీలకు చెందిన పరిశోధకులు సుమారు 3,300 మంది ఉద్యోగులు ఉన్న 70 కంపెనీలలో ఈ కొత్త విధానాన్ని అమలు చేస్తూ, ఫలితాలను పరిశీలిస్తున్నారు.



**న్యూఢిల్లీ, నవంబరు 29:** దేశవ్యాప్తంగా రిలయన్స్ జియో నెట్‌వర్క్‌లో సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. కొంత మంది యూజర్లు సోమవారం నుంచే ఈ అనుభవాలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో తమ ఇబ్బందులను సోషల్ మీడియా వేదికలపై ఇతరులతో పంచుకుంటున్నారు. కాల్స్, ఎస్ఎంఎస్‌లు చేసుకునేందుకు నెట్‌వర్క్ పనిచేయడం లేదు. అలాగే ఇంటర్నెట్ బ్రౌజింగ్‌లోనూ సమస్యలు ఉన్నట్లు యూజర్లు మొత్తుకుంటున్నారు. వోల్టే సింబల్ మంగళవారం ఉదయం

# దేశవ్యాప్తంగా జియో సేవలకు బ్రేక్

నుంచి కనిపించడం లేదు. దీంతో కాల్స్ చేసుకోలేని పరిస్థితి ఉంది. సాధారణంగా కాల్స్‌కే సమస్యలు ఎదురవుతున్నప్పుడు 5జి సేవలను అందించేందుకు మీరు ఎలా ప్లాన్ చేస్తున్నారు? అంటూ ఓ యూజర్ ప్రశ్నించాడు. కొందరు యూజర్లకు ఇంటర్నెట్ బ్రౌజింగ్‌లోనూ సమస్యలు ఉన్నట్లు చెబుతున్నారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు జియో నెట్‌వర్క్‌లో సమస్యలు ఎదురైనట్లు తెలుస్తోంది. మొబైల్ నెట్‌వర్క్‌లో సమస్యలను ట్రాక్ చేసే డౌన్ డిటెక్టర్ పోర్టల్ చెబుతున్న దాని ప్రకారం, 37 శాతం మంది యూజర్లు తమకు సిగ్నల్ రావడం లేదంటున్నారు. 37శాతం మంది కాల్స్, ఎస్ఎంఎస్‌లు చేసుకోలేక పోతున్నట్లు, 26శాతం మంది యూజర్లు మొబైల్ ఇంటర్నెట్‌లోనూ సమస్యలు ఉన్నట్లు చెబుతున్నారు. ప్రధానంగా ఢిల్లీ, అహ్మదాబాద్, ముంబై, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా పట్టణాల నుంచి యూజర్లు ఈ సమస్యలను ఎత్తి చూపుతున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.